శ్రీమతే నమః

శ్రీ వేంకటేశాయ నమః

శ్రీ వికారినామ సంవత్సర

సిద్ధాన్త పంచాఙ్గము

2019 - 2020



తిరుమల తిరుపతి దేవస్థానముల ఆస్థాన సిద్ధాంతి

శ్రీ తంగిరాల వేంకటకృష్ణ పూర్ణ ప్రసాద సిద్ధాంతిగారిచే విరచితము

వైఖానసాగమ చూడామణి

ప్రొఫెసర్ వేదాన్తం శ్రీ విష్ణుభట్టాచార్యుల వారిచే పరిష్కృతము

తిరుమల తిరుపతి దేవస్థానముల కార్యనిర్వహణాధికారి వారగు

మహారాజశ్రీ **శ్రీ అనిల్ కుమార్ సింఘాల్**, ఐ.ఎ.ఎస్., గారిచే ప్రకటితము

తిరుపతి

2019

ఓం నమో వేంకటేశాయ



శ్రీ వేంకటేశ భగవాన్

ఓమ్॥ మత్పాదౌ శరణం వ్రజేతి చరణౌ సంసారసిన్ధుస్తదా
జానుం సంస్పృశతీతి జానుమపి పాణిభ్యాం స్వయం దర్శయన్।
శేషాద్రౌ జగతోఽస్య రక్షణధియాఽతిష్ఠద్దయాసాగరః
సశ్రేయాంసి చతుర్భుజః కలయతాం శ్రీ శ్రీనివాసః ప్రభుః॥

కీ.శే. శ్రీమాన్ పండిత వేదాన్తం జగన్నాథాచార్యుః
తిరుమల తిరుపతి దేవస్థాన ఆస్థాన విద్వాన్

ఓం పద్మావత్యై నమః



శ్రీ పద్మావతీ దేవి

ఓమ్॥ ఈశానాం జగతోఽస్య వేంకటపతేర్విష్ణోః పరాం ప్రేయసీం
తద్వక్షఃస్థల నిత్యవాసరసికాం తత్క్షాంతి సంవర్ధినీమ్।
పద్మాలంకృతపాణిపల్లవయుగాం పద్మాసనస్థాం శ్రియం
వాత్సల్యాదిగుణోజ్జ్వలాం భగవతీం వందే జగన్మాతరమ్॥

పూర్వాచార్యాః

నిత్యధ్యాన శ్లోకములు

శ్రీ వేంకటేశ్వర స్తోత్రం :

శ్లో॥ శ్రియఃకాన్తాయ కళ్యాణ నిధయే నిధయేఽర్థినాం।
శ్రీ వేంకట నివాసాయ శ్రీనివాసాయ మంగళం॥

శ్రీ సరస్వతీ స్తోత్రం:

శ్లో॥ సరస్వతీ త్వియందృష్ట్వా వీణాపుస్తకధారిణీ।
హంసవాహన సంయుక్తా విద్యాదానకరీమమ॥

శ్రీ హయగ్రీవ స్తోత్రం :

శ్లో॥ జ్ఞానానంద మయం దేవం నిర్మల స్ఫటికాకృతిమ్।
ఆధారం సర్వ విద్యానాం హయగ్రీవముపాస్మహే॥

శ్రీ వికనసాచార్య స్తోత్రం :

శ్లో॥ శ్రౌతస్మార్తాదికం కర్మ నిఖిలం యేన సూత్రితం।
తస్మై సమస్త వేదార్థవిదే వికనసే నమఃఽ॥

శ్రీ గురు ప్రార్థన :

శ్లో॥ నిత్యానందైక కందాయ నిర్మలాయ చిదాత్మనే।
జ్ఞానోత్తమాయ గురవే సాక్షిణే బ్రహ్మణే నమఃఽ॥

నవగ్రహ ప్రార్థన :

శ్లో॥ ఆదిత్యాయచ సోమాయ మంగళాయ బుధాయచ।
గురు శుక్ర శనిభ్యశ్చ రాహవే కేతవే నమఃఽ॥

సూర్యస్తవం :

శ్లో॥ ఉదయే బ్రహ్మరూపశ్చ మధ్యాహ్నేతు మహేశ్వరః।
అస్తకాలే స్వయం విష్ణుః త్రిమూర్తిశ్చ దివాకరఃఽ॥

చంద్ర దర్శనం (నెలపొడుపు) :

శ్లో॥ క్షీరసాగర సంపన్న లక్ష్మీప్రియ సహోదర।
హిరణ్య మకుటాత్ భానిన్ బాలచంద్ర నమోఽస్తుతే॥

కర దర్శనం :

శ్లో॥ కరాగ్రే వసతే లక్ష్మీః కరమధ్యే సరస్వతీ।
కరమూలే స్థితా గౌరీ ప్రభాతే కరదర్శనం॥

నిద్రలేచునపుడు (భూప్రార్థన) :

శ్లో॥ సముద్ర వసనే దేవీ పర్వతస్తన మండితే।
విష్ణుపత్ని నమస్తుభ్యం పాదస్పర్శం క్షమస్వమే॥

పరాశర ప్రార్థన :

శ్లో॥ ధర్మజ్ఞం ధార్మికం ధీరం ధర్మాత్మానం దయానిధిం।
ధర్మశాస్త్ర ప్రవక్తారం పరాశరమునింభజే॥

పరమ భాగవతోత్తములు :

శ్లో॥ ప్రహ్లాద నారద పరాశర పుండరీక వ్యాసాంబరీష శుక శౌనక। భీష్మ దాల్భ్యాన్,
రుక్మాంగదార్జున వశిష్ఠ విభీషణాదీన్ పుణ్యానిమాన్ పరమభాగవతాన్ స్మరామి॥

గోమాత ప్రార్థన :

శ్లో॥ గావో మేమాతరస్సర్వా గావోమే పితరస్సదా।
గావో మమాగ్రతస్సంతు గావోమే సంతుపృష్ఠతఃఽ।
గావోమే పార్శ్వతస్సంతు గవాంబ్రుందే వసామ్యహం॥

తులసీ ప్రార్థన :

శ్లో॥ యన్మూలే సర్వతీర్థాని యన్మధ్యే సర్వదేవతాఃఽ।
యదగ్రే సర్వ వేదాశ్చ తులసీంత్వాం నమామ్యహమ్॥

అశ్వత్థ ప్రార్థన (రావిచెట్టు) :

శ్లో॥ మూలతో బ్రహ్మరూపాయ మధ్యతో విష్ణురూపిణే।
అగ్రత శ్శివరూపాయ వృక్షరాజాయతే నమఃఽ॥

బిల్వవృక్ష ప్రార్థన (మారేడు) :

శ్లో॥ త్రిదళం త్రిగుణాకారం తినేత్రంచ త్రియాయుధం।
త్రిజన్మ పాపసంహారం ఏకబిల్వం శివార్పణం॥

శ్రీ వేంకటేశ వజ్రకవచ స్తోత్రమ్

నారాయణం పరబ్రహ్మ సర్వకారణ కారణమ్,
ప్రపద్యే వేంకటేశాఖ్యం తదేవ కవచం మమ.

సహస్రశీర్షా పురుషో వేంకటేశ శ్శిరోఽవతు
ప్రాణేశః ప్రాణనిలయః ప్రాణాన్ రక్షతు మే హరిఃఽ.

ఆకాశరాట్ సుతానాథ ఆత్మానం మే సదావతు,
దేవదేవోత్తమో పాయాద్దేహం మే వేంకటేశ్వరఃఽ.

సర్వత్ర సర్వకార్యేషు మంగాంబాజాని రీశ్వరఃఽ,
పాలయేన్మాం సదా కర్మసాఫల్యం నఃఽ ప్రయచ్ఛతు.

య ఏతద్వజ్రకవచ మభేద్యం వేంకటేశితుఃఽ,
సాయం ప్రాతఃఽ పఠేన్నిత్యం మృత్యుం తరతి నిర్భయఃఽ.

* * *

శ్రీ లక్ష్మ్యష్టోత్తరశతనామ స్తోత్రమ్

దేవ్యువాచ :

దేవదేవ మహాదేవ త్రికాలజ్ఞ మహేశ్వర,
కరుణాకర దేవేశ భక్తానుగ్రహకారక.
అష్టోత్తరశతం లక్ష్మ్యాఃఽ శ్రోతు మిచ్ఛామి తత్వతఃఽ.

ఈశ్వర ఉవాచ :

దేవి సాధు మహాభాగే మహాభాగ్య ప్రదాయకమ్,
సర్వైశ్వర్యకరం పుణ్యం సర్వపాప ప్రణాశనమ్.

సర్వదారిద్ర్యశమనం శ్రవణాద్భుక్తి ముక్తిదమ్,
రాజవశ్యకరం దివ్యం గుహ్యాద్గుహ్యతరం పరమ్.

దుర్లభం సర్వదేవానాం చతుష్షష్టికళాస్పదమ్,
పద్మాదీనాం పరానాంతానాం నిధీనాం నిత్యదాయకమ్.

సమస్తదేవ సంసేవ్య మణిమాద్యష్ట సిద్ధిదమ్,
కిమత్ర బహునోక్తేన దేవీ ప్రత్యక్షదాయకమ్.

తవ ప్రీత్యాద్య వక్ష్యామి సమాహితమనాఃఽ శృణు,
అష్టోత్తర శతస్యాస్య మహాలక్ష్మీస్తు దేవతా.

క్లీం బీజ పదమిత్యుక్తం శక్తిస్తు భువనేశ్వరీ,
అఙ్గన్యాసఃఽ కరన్యాసఃఽ స ఇత్యాది ప్రకీర్తితఃఽ.

ధ్యానమ్ :

వన్దే పద్మకరాం ప్రసన్న వదనాం సౌభాగ్యదాం భాగ్యదాం
హస్తాభ్యా మభయప్రదాం మణిగణైర్నానావిధైర్భూషితామ్,
భక్తాభీష్టఫలప్రదాం హరిహరబ్రహ్మాదిభిఃఽ సేవితాం,
పార్శ్వే పఙ్కజ శఙ్ఖ పద్మ నిధిభిర్యుక్తాం సదా శక్తిభిఃఽ.

సరసిజనయనే సరోజహస్తే ధవళతరాంశుకగన్ధమాల్యశోభే,
భగవతి హరివల్లభేమనోజ్ఞే త్రిభువనభూతికరి ప్రసీదమహ్యామ్.

ప్రకృతిం వికృతిం విద్యాం సర్వభూతహితప్రదామ్,
శ్రద్ధాం విభూతిం సురభిం నమామి పరమాత్మికామ్. 1

వాచం పద్మాలయాం పద్మాం శుచింస్వాహాం స్వధాంసుధామ్,
ధన్యాం హిరణ్మయీం లక్ష్మీం నిత్యపుష్టాం విభావరీమ్. 2

అదితిం చ దితిం దీప్తాం వసుధాం వసుధారిణీమ్,
నమామి కమలాం కాన్తాం క్షమాం క్షీరోదసమ్భవామ్. 3

అనుగ్రహపరాం బుద్ధి మనఘాం హరివల్లభామ్,
అశోకా మమృతాం దీప్తాం లోకశోకవినాశినీమ్. 4

నమామి ధర్మనిలయాం కరుణాం లోకమాతరమ్,
పద్మప్రియాం పద్మహస్తాం పద్మాక్షీం పద్మసున్దరీమ్. 5

పద్మోద్భవాం పద్మముఖీం పద్మనాభప్రియాం రమామ్,
పద్మమాలాధరాం దేవీం పద్మినీం పద్మగన్ధినీమ్. 6

పుణ్యగన్ధాం సుప్రసన్నాం ప్రసాదాభిముఖీం ప్రభామ్,
నమామి చన్ద్రవదనాం చన్ద్రాం చన్ద్రసహోదరీమ్. 7

చతుర్భుజాం చన్ద్రరూపా మిన్దిరా మిన్దుశీతలామ్,
ఆహ్లాదజననీం పుష్టిం శివాం శివకరీం సతీమ్. 8

విమలాం విశ్వజననీం తుష్టిం దారిద్ర్యనాశినీమ్,
ప్రీతిపుష్కరిణీం శాన్తాం శుక్లమాల్యామ్బరాం శ్రియమ్. 9

భాస్కరీం బిల్వనిలయాం వరారోహాం యశస్వినీమ్,
వసున్ధరా ముదారాఙ్గాం హరిణీం హేమమాలినీమ్. 10

ధనధాన్యకరీం సిద్ధిం స్త్రైణసౌమ్యాం శుభప్రదామ్,
నృపవేశ్మగతానన్దాం వరలక్ష్మీం వసుప్రదామ్. 11

శుభాం హిరణ్యప్రాకారాం సముద్రతనయాం జయామ్,
నమామి మఙ్గళాం దేవీం విష్ణువక్షఃస్థలస్థితామ్. 12

విష్ణుపత్నీం ప్రసన్నాక్షీం నారాయణసమాశ్రితామ్,
దారిద్ర్యధ్వంసినీం దేవీం సర్వోపద్రవవారిణీమ్. 13

నవదుర్గాం మహాకాళీం బ్రహ్మవిష్ణుశివాత్మికామ్,
త్రికాలజ్ఞానసంపన్నాం నమామి భువనేశ్వరీమ్. 14

లక్ష్మీం క్షీరసముద్రరాజతనయాం శ్రీరఙ్గధామేశ్వరీం
దాసీభూత సమస్తదేవవనితాం లోకైక దీపాఙ్కురామ్,
శ్రీమన్నన్దకటాక్షలబ్ధవిభవ బ్రహ్మేన్ద్రగంగాధరాం
త్వాం త్రైలోక్యకుటుమ్బినీం సరసిజాం వన్దే ముకున్దప్రియామ్. 15

మాతర్నమామి కమలే కమలాయతాక్షి
శ్రీవిష్ణుహృత్కమలవాసిని విశ్వమాతః,
క్షీరోదజే కమలకోమలగర్భగౌరి
లక్ష్మి ప్రసీద సతతం నమతాం శరణ్యే 16

త్రికాలం యో జపేద్విద్వాన్ షణ్మాసం విజితేన్ద్రియః,
దారిద్ర్యధ్వంసనం కృత్వా శ్రియమాప్నోత్యయత్నతః.

దేవీనామ సహస్రేషు పుణ్యమష్టోత్తరం శతమ్,
యేన శ్రియ మవాప్నోతి కోటిజన్మదరిద్రతః.

భృగువారే శతం ధీమాన్ పఠేద్వత్సరమాత్రకమ్,
అష్టైశ్వర్యమవాప్నోతి కుబేర ఇవ భూతలే.

దారిద్ర్యమోచనం నామ స్తోత్ర మన్యాపరం శతమ్,
యేన శ్రియ మవాప్నోతి కోటిజన్మ దరిద్రతః .

భుక్త్వాతు విపులాన్భోగానస్యాః సాయుజ్య మాప్నుయాత్,
ప్రాతఃకాలే పఠేన్నిత్యం సర్వదుఃఖోపశాన్తయే,
పఠంస్తు చిన్తయే ద్దేవీం సర్వాభరణభూషితామ్.

ఇతి లక్ష్మ్యష్టోత్తర శతనామ స్తోత్రం సంపూర్ణమ్.

* * *

సూర్యాష్టకమ్

ఆదిదేవ! నమస్తుభ్యం ప్రసీద మమ భాస్కర !
దివాకర! నమస్తుభ్యం ప్రభాకర నమోస్తుతే. 1

సప్తాశ్వరథ మారూఢం ప్రచండం కశ్యపాత్మజమ్,
శ్వేతపద్మధరం దేవం తం సూర్యం ప్రణమామ్యహమ్. 2

లోహితం రథ మారూఢం సర్వలోకపితామహమ్,
మహాపాపహరం దేవం తం సూర్యం ప్రణమామ్యహమ్. 3

త్రైగుణ్యం చ మహాశూరం బ్రహ్మ విష్ణు మహేశ్వరమ్,
మహాపాపహరం దేవం తం సూర్యం ప్రణమామ్యహమ్. 4

బృంహితం తేజసాం పుంజంవాయురాకాశమేవ చ
ప్రభుస్త్వం సర్వలోకానాం తం సూర్యం ప్రణమామ్యహమ్. 5

బంధూక పుష్ప సంకాశం హారకుండల భూషితమ్,
ఏకచక్రరథం దేవం తం సూర్యం ప్రణమామ్యహమ్. 6

విశ్వేశం విశ్వకర్తారం మహాతేజః ప్రదీపనమ్,
మహాపాపహరం దేవం తం సూర్యం ప్రణమామ్యహమ్. 7

శ్రీ విష్ణుం జగతాంనాథం జ్ఞానవిజ్ఞాన మోక్షదమ్,
మహాపాపహరం దేవం తం సూర్యం ప్రణమామ్యహమ్. 8

సూర్యాష్టకం పఠేన్నిత్యం గ్రహపీడా ప్రణాశనమ్,
అపుత్రో లభతే పుత్రం, దరిద్రో ధనవాన్ భవేత్. 9

ఆమిషం, మధుపానం చ యః కరోతి రవేర్దినే,
సప్తజన్మ భవే ద్రోగీ జన్మజన్మ దరిద్రతా. 10

స్త్రీ తైల మధుమాంసాని యే త్యజంతి రవేర్దినే
న వ్యాధి శోక దారిద్ర్యం సూర్యలోకం చ గచ్ఛతి.

* * * *

నవగ్రహస్తోత్రములు

సూర్య: జపాకుసుమ సంకాశం। కాశ్యపేయం మహాద్యుతిం।
తమోఽరిం సర్వపాపఘ్నం। ప్రణతోఽస్మి దివాకరం।।

చంద్ర: దధిశంఖ తుషారాభం। క్షీరోదార్ణవ సంభవం।
నమామి శశినం సోమం। శంభోర్మకుట భూషణం।।

కుజ : ధరణీగర్భ సంభూతం। విద్యుత్కాంచన సన్నిభం।
కుమారం శక్తి హస్తం తం మంగళం ప్రణమామ్యహం।।

బుధ : ప్రియంగు కళికాశ్యామం। రూపేణ ప్రతిమం బుధం।
సౌమ్యం సత్వగుణోపేతం। తం బుధం ప్రణమామ్యహం।।

గురు : దేవానాంచ ఋషీణాంచ। గురుం కాంచన సన్నిభం।
బుద్ధిమంతం త్రిలోకేశం। తం నమామి బృహస్పతిం।।

శుక్ర : హిమకుంద మృణాళాభం। దైత్యానాం పరమం గురుం।
సర్వశాస్త్ర ప్రవక్తారం। భార్గవం ప్రణమామ్యహం।।

శని : నీలాంజన సమాభాసం। రవిపుత్రం యమాగ్రజం।
ఛాయామార్తాండ సంభూతం। తం నమామి శనైశ్చరం।।

రాహువు: అర్ధకాయం మహావీరం। చంద్రాదిత్య విమర్దనం।
సింహికా గర్భసంభూతం। తం రాహుం ప్రణమామ్యహం।।

కేతు : ఫలాశ పుష్పసంకాశం। తారకాగ్రహ మస్తకం।
రౌద్రం రౌద్రాత్మకం ఘోరం। తం కేతుం ప్రణమామ్యహం।।

* * *

తిరుపతి (శ్రీ వేంకటాద్రి) నగర్యాః

విషువచ్ఛాయాంగుళాని 2-55	అక్షాంశాః + 13.44
భూమధ్యాత్ దేశాంతరకాలః	అయనాంశాః భ. 24-7-32
ఘ।।0-29 గం. + 0-12 ని.లు	వార్షికాయన గతిః 0-0-51.26

స్ఫుటలగ్న ప్రమాణ, పుష్కరకాలాః

లగ్నం	ఘ.వి.	గం.ని.సె.	ఘ.వి.	గం.ని.
మేషం	౪-౨౮	1-47-12	౩-౭	1-15
వృషభం	౫-౦౪	2-01-36	౨-౨౨	0-57
మిథునం	౫-౩౦	2-12-00	౪-౨౪	1-46
కర్కాటకం	౫-౨౮	2-11-12	౧-౦౬	0-30
సింహం	౫-౦౦	2-04-00	౩-౨౮	1-27
కన్యా	౫-౦౬	2-02-24	౨-౨౩	0-57
తులా	౫-౦౮	2-07-12	౪-౦౪	1-42
వృశ్చికం	౫-౩౦	2-12-24	౧-౦౭	0-31
ధనుస్సు	౫-౦౯	2-07-36	౩-౪౩	1-29
మకరం	౪-౪౪	1-53-36	౨-౦౩	0-53
కుంభం	౪-౦౪	1-41-36	౩-౨౩	1-21
మీనం	౪-౦౮	1-39-12	౦-౫౮	0-23

శ్లో।। సర్వజ్ఞుఁ సకలామరార్చితపదస్సప్తాచలాధీశ్వరః
సర్వాభీష్ట ఫలప్రదాన నిపుణః శశ్వత్ప్రసన్నాననః।
వేదాన్తైరనుమేయ సుందరవపు ర్మోహాభిగమ్యస్సదా,
కళ్యాణం భవతాం కరోతు భగవాన్ పద్మావతీ వల్లభః।।

తా।। సర్వజ్ఞుఁడును సమస్త దేవతలచే పూజింపబడు పాదపద్మములు కలవాడును ఏడుకొండలకు అధిపతియు సమస్తములైన (అందఱి) కోరికలను నెరవేర్చుటయందు సమర్థుడును, చిఱునవ్వుతో విరాజిల్లు ముఖారవిందుడును, "ధ్యేయస్సదా" "ఆ ప్రణఖాత్ సర్వ ఏవ సువర్ణః" మొదలగు ఉపనిషద్వాక్యములచే నూహింపదగిన సుందరమైన దేహము కలవాఁడును, పుంసాం మోహన రూపుడు గావుననే ఎన్ని మాఱులు చూచినను తనివితీరనివాడును, శ్రీపద్మావతీ వల్లభుండునైన శ్రీ శ్రీనివాస భగవానుడు మీకు మంగళములను అనుగ్రహింతురు గాక.

కీ.శే. పణ్ణిత వేదాన్తం దేశికాచార్యుఁ,
అప్పికట్ల.

శ్రీయైనమః
శ్రీనివాసాయ నమః
శ్రీమద్విఖనస మహాగురుభ్యో నమః

శ్రీ వికారినామ సంవత్సర పంచాఙ్గ విషయసూచికా

		పుట
1.	పీఠికారంభః	.. 8
2.	అథః బ్రహ్మణః ఆయుఃప్రమాణాదికం	.. 9
3.	శ్రీ వికారినామ సంవత్సర ఫలితము	.. 10
4.	చాంద్రమానాబ్ద ఫలాదులు	.. 13
5.	కర్తరి మౌఢ్య నిర్ణయం	.. 13
6.	పశుపాలక వర్ష, వర్షాధక నిర్ణయము	.. 13
7.	పుష్కర, గ్రహణ నిర్ణయములు	.. 15
8.	రాజాది నవనాయక ఫలములు	.. 15
9.	గ్రహసంచారములు	.. 17
10.	మకరసంక్రాన్తి పురుషలక్షణం	.. 18
11.	కందాయ ఫలములు, ఆదాయ వ్యయములు రాజపూజ్యావమానములు	.. 19
12.	కార్తెలు, వృష్టి నిర్ణయములు, వ్రతదిన పట్టిక	.. 20
13.	వర్షయోగములు	.. 21
14.	సరకుల ధరలు	.. 22
15.	మాసాధిపతులు ఫలితములు	.. 23
16.	మేషాది ద్వాదశరాశుల ఫలితములు	.. 24
17.	వివాహాది శుభముహూర్తములు	.. 44
18.	దేశాంతర కాల పట్టిక	.. 51
19.	శుభముహూర్తములకు యోగ్యమగు తిథి, వార, నక్షత్రాదులు	.. 52
20.	అష్ట సిద్ధాంతసార శుక్ర ఘడియలు - ఫలములు	.. 53
21.	పంచాఙ్గ విషయ విజ్ఞానమార్గము	.. 54
22.	దివాహోరా చక్రం	.. 59
23.	వధూవర గుణమేళన చక్రము	.. 64
24.	వధూవరుల పొంతనములు	.. 65
25.	వివాహ ప్రకరణము	.. 66
26.	వింశతి కూట వర్గములు	.. 67
27.	పంచకరహితమును చేయుట	.. 72
28.	కుజదోషము - తత్పరిహారము	.. 73
29.	శిశుజననము - నక్షత్రపాద దోషములు	.. 76
30.	జనన ప్రకరణము	.. 77
31.	నిత్యకృత్యములలో ఆచరింపదగినవి	.. 79
32.	కరిదినములు	.. 80
33.	వింశోత్తరీ దశాచక్రము	.. 81
34.	ప్రశ్నప్రకరణము	.. 82
35.	ప్రథమార్తవ ఫలితములు, రాహుకాలములు	.. 83
36.	ఆశౌచ నిరూపణం	.. 84
37.	ఏల్నాటి శనిప్రభావము	.. 87
38.	ప్రయాణమునకు ఆనందాదియోగములు	.. 88
39.	గౌళీపతన ఫలములు	.. 89
40.	గౌరీ పంచాంగము, వాస్తు పురుష స్థితి	.. 90
41.	వృషభకలశ చక్రములు	.. 94
42.	గోచారఫలము, నవగ్రహ శాంతి	.. 96
43.	నవగ్రహముఖ పట్టిక	.. 97
44.	ఏకవింశతి మహాదోషములు	.. 98
45.	చైత్రాది మాసముల దినచర్య, గ్రహస్ఫుట సవ్య చక్రములు, లగ్నాంతకాలములు	.. 100
46.	ఉత్సవాదుల పట్టిక	149
47.	ఉత్సవ క్రమములు	.. 159

ఈ పంచాంగము నందలి తిథి, నక్షత్ర, యోగ, కరణముల సమయములు అంత్యమును,
గ్రహప్రవేశ సమయములు ప్రారంభమును, అమృతాది, వర్జ్యములు ప్రారంభాంత్యములను తెలుపును.

శ్రీరస్తు
శ్రీలక్ష్మీ వేంకటేశః ప్రసన్నో భవతు!
శ్రీ శ్రీనివాస పరబ్రహ్మణేనమః!

పీఠికారంభః

శుక్లాంబరధరం విష్ణుం శశివర్ణం చతుర్భుజమ్ ।
ప్రసన్నవదనం ధ్యాయేత్సర్వ విఘ్నోపశాంతయే ॥

యస్యద్విరదవక్త్రాద్యాః పారిషద్యాఃపరశ్శతమ్ ।
విఘ్నం నిఘ్నంతి సతతం విష్వక్సేనం తమాశ్రయే ॥

శ్రీమాన్ శ్రీ శేషపృధ్వీ ధరశిఖరపరిస్పందిపాదారవింద-
ద్వంద్వో మందీకృతేందుద్యుతిరుచిరుచిరస్వాస్తనస్సంత నోతు ॥

లక్ష్మీం లక్ష్మీ వియోగాసహ నిజహృదయఃకో పిఒ కారుణ్యపూర్ణో
దేవాధీశఃప్రపుల్లాంబుజదళనయనస్సర్వదా సర్వదోనః ।
కందర్పకోటి సదృశం కమనీయవేషం ముక్తావళీలలితకంఠ ముదారహారమ్ ।
పీతాంబరద్యుతి విరాజిత దివ్యదేహం శ్రీ వేంకటేశ వపురాత్మని సన్నిధత్తామ్ ॥

మానాతీత ప్రథిత విభవాం మంగళం మంగళానాం
పక్షఃపీఠీం మధువిజయినో భూషయన్తీం స్వకాన్యా।
ప్రత్యక్షానుశ్రవిక మహిమా ప్రార్థినీనాం ప్రజానాం
శ్రేయోమూర్తిం శ్రియమశరణస్త్వాం శరణ్యాం ప్రపద్యే ॥

శ్రీ విష్ణుచిత్తకుల నందనకల్పవల్లీం శ్రీ రంగరాజహరిచందన యోగధృశ్యామ్।
సాక్షాత్ క్షమాం కరుణయా కమలామివాన్యాం గోదామనన్యశరణశ్చరణం ప్రపద్యే॥

విశదోర్ధ్వపుండ్రవిలసన్ముఖాంబుజం లలితోపవీతకలితోరువక్షసమ్ ।
కరపద్మవజ్రకలితత్రిదండకం కలయే యతీంద్రమహనీయవిగ్రహమ్ ॥

ఆరోగ్యం పద్మబంధుర్వితరతు సతతం సంపదం శీతరోచిః ।
భూలాభం భూమిపుత్రస్సకలగుణయుతాం వాగ్విభూతిం చ సౌమ్యుఃll

సౌభాగ్యం దేవమంత్రీ వితరతు సతతం భార్గవశ్చైర్యమార్కిః ।
ధైర్యం రాహుశ్చకీర్తిం సకలశుభ యుతాం కేతురిష్టార్థ సిద్ధిమ్ ॥

అబ్దాదౌ బంధుసంయుక్తో మంగళస్నానమాచరన్ ।
వస్త్రైరాభరణైర్దేహమలంకృత్య తతశ్శుచిః ॥

శ్రీ వేంకటాచలాధీశం శ్రీనిధిం కరుణానిధిమ్ ।
నమస్కృత్యహృషీకేశం యతిరాజం చ నిత్యశఃll

సంవత్సరఫలం సమ్యగ్యశ్శృణోత్యేకమానసఃll
దద్యుర్మనోరథం సర్వం దేవతాఃఫలముత్తమమ్ ॥

జ్యోతిశ్శాస్త్రం మహాపుణ్యం ప్రమాణత్వేన నిశ్చితమ్ ।
చంద్రార్కౌత్రసాక్షిత్వం భజేతేనిశ్చలంయతఃll

యథాశిఖామయూరాణాంనాగానాంమణియో యథా ।
తథా వేదాంగశాస్త్రాణాం జ్యోతిషం మూర్ధ్ని సంస్థితమ్ ॥

శ్రీపత్స జన్మాఒ ఖిల సౌరతంత్ర సిద్ధాంత విజ్ఞానమతిర్వనూమాన్ ।
శ్రీ తంగిరాలాన్వయజోఒ హ మార్యఃశ్రీ శేషశైలేశ కృపావిశేషఃll

సోయం యథామతి మతాని విమృశ్య విద్వదాచారరీతిమవిలంఘ్య గురూపదేశమ్।
శ్రీ వేంకటేశకృపయా వితనోమి సాంగం పంచాంగమత్ర విబుధాస్సదయా భవంతుll

గురువందనమ్

దైవజ్ఞ ప్రథమస్య పూర్ణ యశసశ్శ్రీబాలపూర్ణస్య యఃll
పుత్రశ్శ్రీ పిడపర్తి వంశజని సుబ్రహ్మణ్యశాస్త్రీ కృతీ ।
సూర్యాద్యాది పురాతనాద్యతనసిద్ధాంతేషు గోలాదివిఒ
త్తిస్కంధాంబుధిపారగం మమ గురుం వందే సదాశ్రేయసే ॥

దైవజ్ఞ ప్రశంసా, దైవజ్ఞ నివాసః

శ్రీ వేంకటేశాప్ప నృసింహతాట కేశాదిదేవై రభిరక్ష్యమాణమ్ ॥
గోదావరీ పశ్చిమయోజనాంత శ్రీ గోస్తనీతీర విరాజమానమ్ ॥
శ్రీ వేదవేదాంగ విదుత్తమైర్భుదైః జ్యోతిర్విదగ్రేసర పండితైశ్చ ॥
ఈద్రోర్వదాన్వైరభిభూషితం చ చకాస్తి రేలంగిపురం సురమ్యమ్ ॥
యద్వంశే బహవశ్శ్రుతిస్మృతివిధౌ సజ్యోతిషే పండితాఃll
శ్రీవత్సాభిధగోత్రజాస్త దనుమత్పైతామహోఒ త్యంతధీఃll
శ్రీమత్పండిత సార్వభౌమ హనుమాన్వేదార్థవిత్సాత్విక-
స్తత్తత్కర్మసుకాలనిర్ణయకృతే పంచాంగకర్తా పురా ।
తస్యాత్మజో వేంకటకృష్ణ సోమయాజీసుసిద్ధాన్తవిదగ్రగణ్యఃll
శ్రీరామభక్తఃప్రతివత్సరం సత్పంచాంగమత్యంతముదాఒ కరోచ్చ
జ్యాయాన్ వేంకటహనుమాన్ ద్వైతీయాకస్తు పూర్ణదైవజ్ఞఃll
తార్తీయోఒ యంహనుమాన్ వేంకటకృష్ణాఖ్యదైవవిత్పుత్రాఃll
చత్వారస్తనూజాఃll హనుమత్సిద్ధాంతినఃll తృతీయస్తేషు
ప్రభాకరపూర్ణశర్మోఒ యం శ్రీనివాసకరుణాకాంక్షీ, ప్రభాకరానూజఃll
శ్రీమాన్ ప్రభాకర పథానుగఃll వేంకటేశ పదధ్యాతా,
వేధాధ్యయననైష్ఠికఃll గణితే బహూళ ప్రజ్ఞఃll గణకేషు విచక్షణఃll
ధీమాన్ మౌహూర్తికశ్చాపి జ్యోతిర్విద్యావిశేషవిత్ll

పూర్ణో వేంకట కృష్ణశ్చ ప్రసాదేన సమన్వితఃll
ఆసూర్యం చ్యవనోంగిరోఒ త్రిముఖరానభ్యర్చమాన్యాస్మనీ
నాచార్యానపరాన్మయా సుమనసా శ్రీతాతపాదం గురుమ్
పంచాంగంసు విరచ్య వేంకటవిభోఃll పాదాబ్జయోరర్పితం
సశ్రేయాంసి దయామయఃll కలయ తాం శ్రీ వేంకటేశఃll ప్రభుఃll


- తిరుమల తిరుపతి దేవస్థానముల ఆస్థాన సిద్ధాంతి

పంచాంగకర్త

తి.తి.దే. ఆస్థాన సిద్ధాంతులు కీ.శే. దైవజ్ఞ శేఖర బ్రహ్మశ్రీ తంగిరాల చినహనుమత్సిద్ధాంతిగారి కుమారుడు మరియు దైవజ్ఞ కీ.శే. శ్రీ ప్రభాకర పూర్ణయ్య సిద్ధాంతిగారి సోదరుడు

శ్రీ తంగిరాల వేంకటకృష్ణ పూర్ణప్రసాద సిద్ధాంతి,
తిరుమల తిరుపతి దేవస్థానముల ఆస్థాన సిద్ధాంతి
(శ్రీ పూర్ణ జ్యోతిర్నిలయం), రేలంగి - 534 225
ప.గో.జిల్లా, ఆంధ్రప్రదేశ్.
మొబైల్ : 94405 95873

శ్రీరస్తు శుభమస్తు అవిఘ్నమస్తు



శ్రీ వికారినామ సంవత్సర పంచాంగము 2019 - 20

శ్లో॥ శ్రీ వేంకటాచలాధీశం శ్రియాధ్యాసితవక్షసం।
శ్రిత చేతన మందారం శ్రీనివాసమహంభజే॥

శ్రీకళ్యాణగుణావహం రిపుహరం దుస్స్వప్న దోషాపహం
గంగాస్నాన విశేషపుణ్యఫలదం గోదాన తుల్యంనృణాం।
ఆయుర్వృద్ధిదముత్తమం శుభకరం సంతాన సంపత్ప్రదం
నానాకర్మ సుసాధనం సముచితం పంచాంగ మాకర్ణ్యతాం॥

కలియుగాబ్దములు	5120	శ్రీ శంకరాచార్యాబ్దములు	2091
విక్రమార్క శకాబ్దములు	2076	శాలివాహన శకాబ్దములు	1941
హిజరీ శకాబ్దములు	1439-40	శ్రీరామానుజాబ్దములు	1002
శ్రీమధ్వాచార్యాబ్దములు	903	భారత స్వతంత్రాబ్దములు	72
అమరావతి ఆంధ్రరాష్ట్రావతరణాబ్దములు	5	ఇంగ్లీషు	2019-2020

అథ బ్రహ్మణః ఆయుః ప్రమాణాదికం

శ్రీమద్భగవద్దివ్యనాభికమల జాతస్య పరార్ధద్వయజీవినః చతుర్ముఖ బ్రహ్మణః పరమాయుః వర్ష శతమేవ । తత్ప్రమాణ సౌరాబ్దాః **31104000** కోటయః । ద్వితీయ పరార్ధే ప్రథమవాసరే గతఘటికాదయః ఘడి **17** విఘ **42** ప్రాణకాల **(0)** గుర్వక్షరోచ్చారణకాలః **3** నిమేషః **19** లవత్రుటయః **3** సంప్రతి చతుర్థేత్రుటౌ గతసౌర మాసాదయః **21,42,732** ఇదానీం శ్వేతవరాహకల్పే స్వాయంభువాద్యాః షణ్మనవో గతాః, సప్తమే వైవస్వత మన్వంతరే **27** మహాయుగాని గతాని. అధునా **28** తమే మహాయుగే వర్తమానం కలియుగం వ్యవహ్రియతే.

"యుగంభవేత్ వత్సర పంచకేన యుగాని తు ద్వాదశ వర్ష షష్ట్యాం" అను ప్రమాణముచే ప్రభవాది **5** సంవత్సరములు ఒక యుగము చొప్పున **(5x12=60) 12** యుగములుగా నగుచున్నవి. ఇట్లుగ కృష్ణయుజుర్వేద తైత్తిరీయ బ్రాహ్మణము **10** ప్రపాఠకము, **4**వ అనువాకము చెప్పుచున్నది.

1 2 3 4 5

సంవత్సరోఽసి పరివత్సరోఽసి ఇదావత్సరోఽసి ఇదువత్సరోఽసి ఇద్వత్సరోఽసి ॥ ఇతి ॥

ఇందులకు విద్యారణ్య భాష్యము.....!

ప్రభవాదిషు షష్ఠి సంవత్సరేషు ఏకైకస్మింశ్చక్రమేణ సంవత్సర పరివత్సరాది శబ్దాః వర్తన్తే..... ..... హే అగ్నేత్వం సంవత్సరోఽసి ప్రభవాది రూపోఽసి, పరివత్సరోఽసి విభవ రూపోఽసి, ఇదావత్సరోఽసి శుక్లరూపోఽసి, ఇదువత్సరోఽసి, ప్రమోదరూపోఽసి, ఇద్వత్సరోఽసి, ప్రజాపతిరూపోఽసి, పంచస్వేతేషు అనుగతాకారః వత్సరః ఏతద్రూపోఽసి, ఏవమంగిరశ్శ్రీముఖ భావ యుగాదిషు ఏకాదశసు పంచకేషు యోజయితవ్యం.

అనగా, ప్రభవాది అయిదు సంవత్సరములలో "1. సంవత్సరము, 2. పరివత్సరము, 3. ఇదావత్సరము, 4. ఇదువత్సరము, 5. ఇద్వత్సరము" అను నామములు కలవై యున్నవి. ఇటులనే ప్రతి అయిదు సంవత్సరములకు నామములు తెలియదగియున్నవి. **ఇప్పుడు ఇజ్య దేవతాకమగు 7వ యుగమున (వర్తమానమున పంచవత్సరాత్మకమగు సప్తమ యుగమున), 3వది అగు 'ఇదావత్సర' నామముగల ఈ వికారినామ సంవత్సరము చంద్ర దేవతాకమైనందున ఇందు వస్త్రదానము విశేషపుణ్య ఫలప్రదము.**

దయాసముద్రుడగు శ్రీ వేంకటేశ ప్రభువు అన్నియును శుభప్రదములుగను,
సుఖప్రదములుగను ఉండునట్లు అనుగ్రహింతురుగాక!

శ్రీ వికారినామ సంవత్సర ఫలితము

ఈ సంవత్సరమున రాజు – శని, మంత్రి – అర్ఘాధిపతి, సేనాధిపతి రవి, పూర్వ సస్యాధిపతి బుధుడు, అపర సస్యాధిపతి చంద్రుడు, రసాధిపతి శుక్రుడు, నీరసాధిపతి బుధుడు, మేఘాధిపతి శని, రవి రాత్రియందార్ద్ర ప్రవేశముచే భూమి జలమయమవుతుంది. సాయంకాలమున రవి మేషరాశి ప్రవేశముచే తృణ, సస్యనాశనం మరియు నాయకులు పరస్పరం అసూయా ద్వేషాలతో కూడుకుని, భీతి మనస్సులై అన్యాయకర్మలపై ఆసక్తి చూపెదరు. పశుపాలకుడు, గోష్టాగార ప్రాపకుడు, గోష్టాధ్యక్షహిష్కర్త బలరాముడే అయినందున పశువులకు శుభం. రాజు శని కావున ఈ సంవత్సరమందు తూమెడు వర్షము. మంచి వర్షములు ఉండును. మొత్తం 20 భాగములు సముద్రమునందు 10 భాగములు, పర్వతములందు 9 భాగములు, భూమియందు 1 భాగము వర్షించును. 16 వీసముల పంటలో 6 వీసములు మాత్రమే పంట ఫలించును. నల్లని ఎర్రని భూములు బాగుగా ఫలించును. తొలకరి పంటల కన్నా దాళవా పంటలు బాగుగా ఫలించును. జ్యేష్ఠ శుద్ధమున ది.8-6-2019 శనివారం మృగశిర కార్తె ప్రారంభమగును. జ్యేష్ఠ శుక్ల పంచమి నాటికి తొలకరి వానలు కురియును. **అస్మిన్దేశే లోక వ్యవహారతః చాంద్రమాన వశాదయ: "వికారి" నామ సంవత్సరః బార్హస్పత్యమానేన (కాశీప్రాంతే) "విరోధికృన్నామ" సంవత్సరః గురూదయవశాత్ వైశాఖాద్యం** అని వ్యవహరించబడును. ప్రభవాది 60 సంవత్సరములలో 33వది శ్రీ వికారినామ సంవత్సరము ప్రభవాది 60 సంవత్సరములను ఒక యుగమునకు 5 సంవత్సరముల చొప్పున 12 యుగములుగా విభజించిరి. చంద్రదేవతాకమగు శ్రీ వికారి నామ సంవత్సర 7వ యుగమున మూడవదియగు ఇదావత్సర నామకము అగునది. అధిపతి చంద్రుడు, ఇందు వస్త్రదానము మహాపుణ్యఫలము, వికార్యాబ్దాధిపతి చంద్రుడు. చంద్రుడుని ఆరాధించిన మనసు, బుద్ధి ప్రశాంతముగా ఉండును. నవనాయకులలో నలుగురు శుభులు, ఐదుగురు పాపులు, 21 మంది ఉపనాయకులలో శుభులు 10 మంది, పాపులు 11 మంది. ఈ సంవత్సరము వర్షలగ్నము కర్కాటకము, జగల్లగ్నము సింహం. వర్షలగ్నమును పరిశీలించగా.

రవి చం		కు	రా
బు శు	వర్ష లగ్నము		ల
గు కే శ			

బు	ర	కు	రా
శు	జగ ల్లగ్నము		చం
			ల
కే గు శ			

1. లగ్నాధిపతి యగు చంద్రుడు లగ్నమునుండి భాగ్య కోణమున మిత్ర క్షేత్రమున ఉండుట ధనాధిపతి యగు రవి యుతి లగ్నాధిపతి భాగ్య కోణమున ఉండుట శుభమే అయినను రవి యుతిచే బలమును కోల్పోవుటచే రాష్ట్ర ప్రజల ఆరోగ్యము సామాన్యముగా ఉండును. జీవనము ఒడిదుడుకులతో కూడి ఉండును. గౌరవము నామమాత్రముగా ఉండు అధికారులు పాలన స్థిమితముగా సాగించలేరు.

2. ధనాధిపతి యగు రవి భాగ్యమున మిత్ర క్షేత్రము చేతను లగ్నాధిపతి యగు చంద్రుని యుతి చేతను రాష్ట్ర ప్రభుత్వమునకు ఆదాయము మిక్కిలి బాగుండును. ప్రజలు ప్రభుత్వ ఆజ్ఞలను పాలింతురు. ప్రజలు నాయకుల పట్ల అనుకూలముగా ఉందురు. బ్యాంకుల ఆదాయం బాగుండును. ఆహార ధాన్యముల నిల్వలు సమృద్ధిగా ఉండును. స్టాక్ మార్కెట్లు ఒడిదుడుకులు లేక సాఫీగా అభివృద్ధి పథములో ముందుకు సాగును. నాయకులు ఐకమత్యముతో పాలన సాగింతురు.

3. తృతీయ వ్యయాధిపతి అగు బుధుడు మిత్ర క్షేత్ర స్థితి శుక్ర యుతి వలన ప్రజలు తమ ప్రయాణములను సుఖముగా సాగింతురు. విహార, పర్యాటక శాఖలు, రైళ్ళు, ఆర్.టి.సి., విమాన యానములు, కమ్యూనికేషన్స్, వార్తా విభాగములు రేడియో, టి.వి. రంగములు సమర్థవంతముగా అభివృద్ధి పథములో సాగును. ఈ రంగములకు మధ్య మధ్య ప్రభుత్వ పరముగా కొత్త అవరోధములు కలుగును.

4. చతుర్థ లాభాధిపతి యగు శుక్రుడు అష్టమమున మిత్ర క్షేత్రములో నుండుట చేతను, తృతీయాధిపతి బుధుని యుతి చేతను పంచాయతీ రాజ్, మున్సిపాలిటీలు, గృహ నిర్మాణ శాఖలు, వ్యవసాయము, పాడి పరిశ్రమలు, పౌల్ట్రీ ఫారములు, ఈ శాఖలు పని తీరు అభివృద్ధిగా నుండదు. భూసంస్కరణలు తలచిన విధముగా పూర్తి కావు. విద్యా సంస్థలలో ఆశించిన విధముగా ఫలితములు ఉండవు. పరిశోధనా సంస్థల పనితీరు మెరుగుగా ఉండును.

5. పంచమ రాజ్యాధిపతి యగు కుజుని లాభస్థితి, అధిపతి స్థానమును వీక్షించుటచే సాంఘిక సంక్షేమ హాస్టల్స్ పనితీరు బాగుండును. శిశు సంరక్షణకు తగిన చర్యలు తీసుకొనబడును. కుటుంబ నియంత్రణ చట్టములు అమలు చేయబడును. చలన చిత్ర, నాటక రంగములకు ప్రభుత్వ ప్రోత్సాహము మెండుగా నుండును. క్రీడా రంగమునకు అధిక నిధులను ప్రభుత్వము కేటాయించును, జూదములు అరికట్టబడును.

6. పోలీసు రక్షణ శాఖల అధికారులు సమర్థవంతముగా పని చేయుదురు. రౌడీయిజం అరికట్టబడును. దేశరక్షణకై రక్షణ అధికారులు సమర్థవంతముగా పనిచేయుదురు. ప్రభుత్వోద్యోగుల జీతభత్యములు సకాలములో చెల్లింపబడును. నావిక, సైనిక యుద్ధ మారణాయుధములు క్రొత్తవి కనుగొనబడును.

7. సప్తమాధిపతి యగు శని షష్ఠ స్థితి చేతను గురుయుతియై షష్ఠ మందుండుటచే ప్రేమ వివాహములు కొంత తగ్గును. విదేశీయులతో మైత్రి యుండును.

8. అష్టమాధిపతి యగు శని షష్ఠ స్థితిచేతను గురు, కేతు యుతిచేతను ప్రభుత్వమునకు ప్రజా వ్యతిరేకత యుండదు. ప్రతి పక్షములు అనుకూలముగా వ్యవహరింతురు. మాట పరముగా కొంత మరణములు సంభవించును.

9. భాగ్యాధిపతి గురుడు స్వక్షేత్ర షష్ఠ స్థితిచేతను అష్టమాధిపతి శని కేతు యుతి చేతను భాగ్యమున లగ్నాధిపతి, ధనాధిపతి రవి యుతి చేతను, రాష్ట్రాభివృద్ధి యుండును. ఇరుగు, పొరుగు రాష్ట్రముల సహకారముండును. వ్యాపార రంగము అభివృద్ధి నొందును. నాయకులు మిక్కిలి గౌరవమును పొందెదరు. మధ్య మధ్య నాయకులకు గౌరవహాని వ్యాపార రంగమునకు హాని.

10. రాజ్యాంగ నిర్ణయములు ప్రజలకు సంతృప్తిగా నుండును. పాలక పక్షము సమర్థవంతంగా పనిచేయును.

11. ప్రభుత్వ ఆదాయము బాగుండును. దేవాలయముల ఆదాయము బాగుండును. వైద్యశాలల యందలి అధికారులు సమర్థవంతముగా పనిచేయుదురు.

12. వ్యయస్థానము నందు రాహువు ఉండుటచేతను, వ్యయస్థానమును శని చూచుచుండుట చేత కొంత సద్వ్యయమగును.

శ్రీ వికారినామ సంవత్సర జగల్లగ్నం : సింహ లగ్నం :

జగల్లగ్నం పరిశీలించగా.....!

1. దేశ సార్వభౌమాధికారమును సంరక్షించు ఉత్తమ వ్యక్తులు ప్రభుత్వాధికారం కలిగియుండి, ప్రభుత్వ పరిపాలన కొనసాగించెదరు. జగల్లగ్నం సింహలగ్నం అగుట, లగ్నాధిపతి భాగ్యస్థానమందు ఉచ్ఛస్థితిని పొందుట రాజ్యస్థానమందు కుజుడు సమర్థతగల వ్యక్తులు మంత్రులుగా అధికారంలోనికి వచ్చి ప్రజాదరణ పొందిన అంశములపై తమదైన ముద్రవేసి పాలనా విషయములలో విశేష కృషిచేసి దేశం గర్వించదగిన వ్యక్తులుగా గుర్తింపు పొందెదరు. న్యాయసంబంధమగు విషయములపై నియంత్రణను ప్రభుత్వం కలిగి ఈ విషయములో ప్రభుత్వ జోక్యం ఉంటుంది.

2. ద్వితీయాధిపతి బుధునికి అష్టమ స్థితి, లగ్నమునకు శుభగురుని వీక్షణ ఆర్థిక వ్యవహారములు. వాణిజ్య బ్యాంకుల పనితీరు సామాన్యము జాతీయ సంపద కొంతమేరకు తగ్గును. ప్రభుత్వ ఆదాయమునకు కొంత భంగము వాటిల్లును. సభలలో ప్రతిపక్షమువారి వాగ్వాదములు పెచ్చు పెరుగును. వస్తు నిల్వలు తగినంతగా ఉండవు. బ్యాంకుల ఆదాయము స్వల్పముగా తగ్గును.

3. ఇతర దేశములతో పటిష్టమైన దౌత్య సంబంధాలు కలిగి దేశమునకు అవతలి నుండి సంభవించగల ముప్పులను సమర్థవంతముగా తిప్పికొట్టగలదు. రవాణా కమ్యూనికేషన్స్ సంబంధ శాఖల పనితీరు బాగుంటుంది. సాంకేతిక సమాచార శాఖలు అభివృద్ధి పథములో నడచును.

4. పంచాయితీలు, మున్సిపాలిటీలు గృహనిర్మాణ శాఖలు, వ్యవసాయము పాడి పరిశ్రమ పౌల్ట్రీలు మత్స్య సంబంధ శాఖల పంటలు అభివృద్ధిగా నడుచును. స్థానిక సంస్థలపై స్వతంత్ర ప్రతిపత్తి గల ప్రభుత్వేతర సంస్థలపై ప్రభుత్వ జోక్యములు పెరుగును. విద్యా విషయములలో నూతన ఆవిష్కరణలు చోటుచేసుకొనును. నిర్మాణములు అధికమగును. ఇంధన ప్రత్యామ్నాయ వాహనములకు ప్రాధాన్యత పెరుగును.

5. క్రీడారంగము అభివృద్ధిగా యుండును. జూదములు వ్యసనములు అరికట్టబడును. ఈ విషయములలో మధ్య మధ్య అవాంఛనీయ సంఘటనలు జరుగును. శిశువుల ఆరోగ్య సంక్షేమ విషయములలో ప్రత్యేక శ్రద్ధలు గైకొనబడును. పాలకుల మానసిక స్థితులలో హెచ్చు తగ్గులుండును.

6. అంటు వ్యాధులు ప్రజారోగ్యం విషయంలో శ్రద్ధ వహిస్తారు. ఎన్నికలు పోటీల విషయములలో జయాపజయములతో నాయకులు తలమునకలౌతారు. మిలటరీ, జల, వాయు రక్షణ నిపుణులు దేశరక్షణకు సమర్థవంతమైన వ్యూహములు అమలు పరుస్తారు.

7. ఇతర దేశములతో సంబంధాలు, విదేశీ వ్యవహారాలు, ప్రేమ వ్యవహారాలు అధికమవుతాయి.

8. ప్రభుత్వమునకు కొంతమేర ప్రజా వ్యతిరేకత యున్ననూ అన్నింటిని అధిగమించగలదు. ప్రజానురంజకముగా పాలన సాగించును.
9. కుటుంబ పాలనలు పెరుగును. నాయకుల గౌరవమునకు కొంతమేరకు భంగము కల్గును. వాణిజ్య రంగములలో కొంత నష్టము వాటిల్లును.
10. ప్రభుత్వ వ్యయములు పెరుగును. పటిష్ఠమైన వ్యూహములతో చట్టసభలలో గెలిచి నాయకులు తమ ఉనికిని నిలబెట్టుకుని ప్రజలకు అనుకూలముగా నడుచుకొందురు. ప్రభుత్వములు తమ ఉనికిని నిలబెట్టుకునే ప్రయత్నములలో సంకీర్ణముల కొరకు చేయిచాపుతాయి.
11. విదేశీ సంబంధ వర్తక వాణిజ్య విషయములలో ప్రభుత్వమునకు ఆకస్మిక ధనలాభములు కలుగును. ద్రవ్యలోటుండదు ప్రభుత్వములకు, ఆశ్రమములకు, ధార్మిక సంస్థలకు విశేష ధనాదాయముండును. ఇంధనము, బొగ్గు, రైల్వే మొదలగు ప్రధాన ప్రభుత్వ శాఖల పనితీరు బాగుండి, అధిక నిల్వలతో పురోగతి సాధించును.

ఏప్రిల్ 6-22, నవంబరు 5, జనవరి 24ల మధ్య తిరిగి సంవత్సరాంతము వరకు గురుడు శని రాహు కేతువుల సంబంధము కలిగి శని, కేతువులతో ఏకరాశి సంచారముచే చండాలయోగము **"గురుణా సౌరిణావాపి రాహుయుక్తేఽధవాశిఖీ యోగశ్చండాల నామోఽయం రాజారాష్ట్ర వినాశనం"** ఆచార వ్యవహారములకు భంగము కలగడం, కర్మకాండలకు భ్రష్ఠత్వము కలగడం. మన భారతదేశం లాంటి కర్మభూమిలో సత్సంప్రదాయములు, సదాచారములు పాటించడం ముఖ్యం. 2020 ఫిబ్రవరి 8 నుండి మార్చి 22ల మధ్య కుజ రాహువుల సమసప్తక సంచారము **"రాహురంగారకో యత్రమిథస్సప్తమగోయది స్వదేశపీడాదుర్భిక్షం మహార్ఘంచాన్న వస్త్రకం"**చే దేశపీడా జనపీడా, దుర్భిక్షం, అన్నవస్త్రాదుల ధరలు పెరగడం, వైద్య సంబంధ రంగాలలో నూతన పోకడలు చోటు చేసుకుంటాయి దైవగురుడు తన స్వక్షేత్రమైన ధనూరాశిలో సంచారము ఉన్నత విద్యాభివృద్ధి, శాస్త్ర సాంకేతిక రంగాలలో ముందంజ వేయడం, పరిశోధనాత్మక నూతన ఆవిష్కరణలు సాధించడం స్వాగతించదగిన విషయం. అయితే ఇదే సమయంలో గురు చండాలయోగం వలన భారతీయ సంస్కృతీ ఆచార వ్యవహారాలకు తీవ్ర అఘాతం కలగబోతోంది. శాస్త్ర సాంకేతిక రంగాలలో విజయం సాధిస్తూనే మన సంస్కృతీ సత్సంప్రదాయాలను దెబ్బతీసే అంశాలను గుర్తించి సత్సంప్రదాయాలతో ముందుకు వెళ్ళడం ముఖ్యం. **"ఏకరాశౌ యదాయాంతి చత్వారఃపంచఖేచరాఃప్లావయంతో మహీం స్సర్వాం రుధిరేణ జలేనవా"** జులై 23-ఆగష్టు 8వ తేదీల మధ్య కర్కాటకరాశిలో, ఆగష్టు 27-సెప్టెంబర్ 9 తేదీల మధ్య కన్యారాశిలో, సెప్టెంబర్ 25-29 తేదీల మధ్య కన్యారాశిలోను చతుర్గ్రహ కూటమి, తదుపరి 2020 జనవరి 14 వరకు పంచగ్రహ కూటములు శుభపరిణామం కాదు. ప్రజలకు అనారోగ్య భయం, రాష్ట్ర పీడ తొలగుటకు మృత్యుంజయ మంత్ర పూర్వక రుద్రాభిషేకములు, విష్ణు, సూర్య ఆరాధనలు చేయుటచే మంచి కలుగును. మనసా కర్మణా వాచా శ్రీరాముని గుణగానములను నాయకులు, ప్రజలు సైతం చేయుట వలననూ, ధర్మకార్యాచరణ చేయుటవలన, ఈ వికారినామ సంవత్సరమున సమస్త మనోవికారములు తొలగి మనోవికాసములు కలుగును.

శ్రీరామాశ్రిత జీవినాం భయమహోనాస్తీతి సంవేద్య శ్రీ
సీతారామ పదద్వయం భజమన స్సంరక్షణోద్యోగినం
దూరీభూత మనోవికార విషయైః లోకాస్సమస్తాఃపరం
శ్రేయఃపాంతు కృపావలోకిత వికారీనామ సంవత్సరే

స్వామి పుష్కరిణీ స్నానం, శ్రీ వేంకటేశ్వర దర్శనం, మహాప్రసాద స్వీకారం త్రయం త్రైలోక్య దుర్లభం,
వరాహ క్షేత్రంలో శ్రీ వేంకటేశ్వరుని దర్శించి సమస్త శుభములు పొందగలరు.
లోకకర్త సూర్యభగవానుడు, కలియుగ దైవం శ్రీ వేంకటేశ్వరస్వామి సమస్త జనులను సన్మార్గములో నడిపించి,
లోకమునకు శాంతి, రక్షణ, సమస్త సన్మంగళములను అనుగ్రహించుదురు గాక!
శుభంభూయాత్! శ్రీశ్రీశ్రీశ్రీశ్రీ

చాంద్రమానాబ్ద ఫలములు - 2019 - 20

శ్లో॥ అల్పోదకోభవేన్మే ఘో ధాన్యమౌషధి పీడితం।
దుర్భిక్షం జాయతే సర్వం వికారి వత్సరేభువి॥
వికారిణో వికార్యబ్దే పైత్య రోగాదిభిర్నరాः।
మేఘో వర్షతి సంపూర్ణం ఫలం భవతినాన్యథా॥

కొన్ని ప్రదేశములలో అల్ప మేఘములు, సస్యహాని, దుర్భిక్షం కలుగును. మరికొన్ని ప్రదేశములలో పైత్య రోగ పీడలు, అధిక వర్షములు, వరదలు, కలరా వ్యాధియు ప్రబలును. వర్షాధిక్యత చేత పంటలు నశించును. దుర్భిక్ష భీతి యుండును. వికార్యబ్ధాధిపతి చంద్రుడు – ఆహార ధాన్యముల ధరలు పెరుగును. ఆషాఢ శ్రావణ మాసములందు అధిక వర్షములు, భాద్రపద, ఆశ్వయుజములందు అల్పవృష్టి రోగపీడలు, ఉత్పాతములుండును. సమస్త వస్తువుల ధరలు పెరుగును. కార్తికాది మాసద్వయమున ధాన్యాదులకు ధరలు మందము. పౌషమున రోగపీడలు, మాఘ ఫాల్గుణములందు ధాన్యాదులకు ధరలు పెరుగును.

బార్హస్పత్యమానాబ్ద ఫలము

శ్లో॥ కలహో నిఖిల జనానా మీతిభయం స్యాద్విరోధి కృద్వర్షే।
ధరణీ సస్య సమృద్ధా ప్య వికలఫలదాయినీ సతతం॥

బార్హస్పత్య మానంచే పరీధావి సంవత్సరం అగుటచే ప్రజలు పరస్పరం కలహించుచుందురు. ఈతి భయములుండును. పంటలు చక్కగా ఫలించును. రాజకీయ కల్లోలములు, కొట్లాటలుండును. నాగపూర్, కన్యాకుబ్జ దేశములందు సస్యహాని, ప్రజాక్షోభ ఉండును.

సావనవర్షాధిపతి గురుడు ఫలము

శ్లో॥ వర్షాధిపతే జీవే వర్షాభిక్ష్మహి సర్వసస్యానాం।
ధాన్యార్ఘానాం వృద్ధి సుభిక్షమతులం సుఖం ప్రజానాం॥

సర్వసస్యములకు వర్షములు సమృద్ధిగా నుండును. పంటలు బాగుండును. ధరలు తగ్గియుండును, సుభిక్షము, ప్రజలకు సాటిలేని సుఖము, రాజకీయాభివృద్ధిగయుండును.

గురూదయాబ్ద ఫలము

శ్లో॥ ఆషాఢే జాయంతే సస్యాని, క్వచిద వృష్టి రన్యత్ర।
యోగక్షేమం మధ్యం వ్యగ్రాశ్చ భవంతి భూపాలాः॥

ఆషాఢాబ్దమున సస్యములు బాగుగా ఫలించును. కాని కొన్ని చోట్ల అల్పవృష్టి, పంటలు నశించును. అలభ్యవస్తు సేకరణయూ, లభ్య వస్తువుల రక్షణయు మధ్యమముగా ఉండును. రాజులు వ్యగ్ర చిత్తులై ఉందురు.

కర్తరీ నిర్ణయము

ది.04-05-2019

చైత్ర బహుళ అమావాస్య స్థిరవారం
రాత్రి గం॥5-34 ని॥లకు డొల్లు కర్తరి ప్రవేశం

ది.11-05-2019

వైశాఖ శుద్ధ సప్తమీ స్థిరవారం రాత్రి గం॥3-26 ని॥లకు
నిజకర్తరీ ప్రారంభం

ది.29-05-2019

వైశాఖ బహుళ దశమి బుధవారము
ప.గం.12-30 ని॥లకు నిజ కర్తరీ త్యాగము.

మౌఢ్య నిర్ణయము

ది.08-7-2019 శ్రీ వికారి నామ సంవత్సర ఆషాఢ శుద్ధ సప్తమీ సోమవారం రా.గం.2-39 ని॥లకు ప్రాగస్తమిత శుక్రమౌఢ్యారంభము.

ది.20-9-2019 శ్రీ వికారి నామ సంవత్సర భాద్రపద బహుళ షష్ఠి శుక్రవారం ఉ.గం.6-06 ని॥లకు పశ్చాదుదిత శుక్రమౌఢ్య త్యాగము.

ది.13-12-2019 శ్రీ వికారి నామ సంవత్సర మార్గశిర శుద్ధ విదియా శుక్రవారం రా.గం.1-12 ని॥లకు పశ్చాదస్తమిత గురుమౌఢ్యారంభము.

ది.10-01-2020 శ్రీ వికారి నామ సంవత్సర పుష్య శుద్ధ పూర్ణిమా గురువారం రా.గం.10-25 ని॥లకు ప్రాగుదిత గురుమౌఢ్య త్యాగము.

పశుపాలక వర్ష - వర్షాధక నిర్ణయము

పశుపాలకాది నిర్ణయः అస్మినబ్దే పశుపాలకः బలరామः

1. పశుపాలకः బలరామः

సువృష్టిర్సర్వదేశేషు సర్వ సస్య సమృద్ధయः।
మధ్యదేశే సుభిక్షంస్యాద్రామేతు పశునాయకే॥

2. గోష్ఠాగార ప్రాపకः స్థానసంరక్షకः బలరామः

సువృష్టి స్సస్యవృద్ధిశ్చ మధ్యమం క్షేమమేవచ।
గోష్ఠాగార ప్రాపణంతు బలరామకృతం యది॥

3. గోష్ఠాధ్యహిష్కర్తా బలరామः

సువృష్టిస్సస్యసంపత్తి స్సుభిక్షంచ క్వచిత్క్వచిత్।
భవేద్గోష్ఠాధ్యహిష్కర్తా బలభద్రోభవేద్యది॥

పశుపాలకుడు, గోష్ఠాగార ప్రాపకుడు, గోష్ఠాధ్యహిష్కర్త బలరాముడగుటచే దేశమందంతటను సస్యానుకూల వర్షములు కలిగి

సస్యములు చక్కగా ఫలించును. మధ్యదేశమందు విశేషముగా సుభిక్షము పాడి పంటల సమృద్ధి ఉండును. పాడి పంటల సమృద్ధి యున్నను. ప్రాణికోటి క్షేమారోగ్యములు మధ్యమముగా ఉండును. ధరలు మధ్యమము. సువృష్టి సస్య సమృద్ధి, సుభిక్షము అచ్చటచ్చట కొన్ని ప్రాంతములందు కలుగును. ధరలు హెచ్చు తగ్గులుగా ఉండును.

వర్ష నిర్ణయం

సంవత్సరాది నుండి ది.23-01-2020 వరకు శని ధనూరాశి సంచారముచే వృద్ధ బ్రాహ్మణుని చేతిలో వర్షకుంచం ఉండును. ఫలం దుర్భిక్ష భయోత్పాతములు.

ది.24-01-2020 నుండి సంవత్సరాంతము వరకు శని మకరరాశి సంచారముచే ఆధకము బాల్య వయసు గల గోపాలబాలుని చేతిలో నుండును. ఫలం సుభిక్ష క్షేమారోగ్యములు.

రోహిణి నివాసం

ఈ సంవత్సరము రోహిణి నక్షత్రము సముద్రపు ఒడ్డున నివాసం ఉండును. ఫలం: రోహిణి నక్షత్రము సముద్రపు ఒడ్డున నివసించుటచే సువృష్టి ఉండును. సస్యవృద్ధి, ధనవృద్ధి, తృణవృద్ధి, పాడిపంటల సమృద్ధి ఉండుటచే ధరలు సరసముగా ఉండును.

వర్షాధక నిర్ణయం

సంవత్సరాది నుండి జనవరి 23 వరకు యవ్వన వయస్సు గల బ్రాహ్మణుని చేతియందునూ తదాది సంవత్సరాంతము వరకూ వృద్ధ వయస్సు గల బ్రాహ్మణుని చేతియందునూ వర్షకుంచముండును. ఫలితము సామాన్యము.

మేఘాది నిర్ణయములు

నవమేఘ పక్షములో పుష్కల నామక మేఘం. పుష్కల నామక మేఘము మేరు పర్వతమునకు ఈశాన్య దిశగా పుట్టుచున్నది. భావం: మేఘములకు అల్ప జలములు కలిగి యుండుట చేత స్వల్పవృష్టిని కలుగజేయును. గాలి ఎక్కువ, కందమూల ఫలాదులకు హాని. దుంపకూరలకు ధరలు అధికం అగును.

చతుర్మేఘ పక్షములో - ద్రోణనామక మేఘం ద్రోణనామక మేఘము సర్వదా వర్షములను కలుగజేయును. వాయు నిర్ణయం - సువహ నామక వాయువు. మురుగు వర్షములు, విద్యుత్ (మెరుపు) నిర్ణయం - నిశ్చలానామ్నీ విద్యుత్: ధరలు పెరుగును, గర్జిత(ఉరుము) నిర్ణయం - సౌమ్య నామక గర్జితం: అతివృష్టి సముద్ర నిర్ణయం - ఘృత సముద్రము, ఇంద్ర ధనుస్సులు ఏర్పడును. వర్షములు మిక్కిలి స్వల్పముగా కలుగును, భూవాహక శేష నిర్ణయం - కుళికో నామక శేష: భూవాహక: ఖండవృష్టి, అతివృష్టి మూలకముగా పంటలు నశించును, పాడి పంటలు తగ్గును. ధరలు పెరుగును. మతకలహములు ఉండును. మతవిషయకముగా ప్రజాక్షోభ యుండును.

భరణ్యాది చంద్రమండల ఫలము

ఈ సంవత్సరం చంద్రుడు ఆర్ద్రా ప్రవేశ కాలమునకు భరణ్యాది మూడవ మండలమందు ఉండెను. ఫలం వర్షాభావం.

జ్యేష్ఠ పంచక ఫలం :

1. జ్యేష్ఠ శుక్ల ప్రతిపత్ సోమవార ఫలం :

సుభిక్షం క్షేమమారోగ్యం సస్యవృద్ధి ప్రవర్షణం
ఆనంద నిరతా ధాత్రీ జ్యేష్ఠాదౌ సోమవాసరే ॥

జ్యేష్ఠ శుక్ల ప్రతిపత్ సోమవారం అయినందున దేశమున సుభిక్షం, ప్రజలకు క్షేమమారోగ్యములు, సస్యానుకూల వర్షములు, పాడిపంటల సమృద్ధిగా యుండుటచే జనులు సంతోషించెదరు.

2. ఆషాఢ శుక్ల పంచమీ ఆదివార ఫలం :

ఆషాఢ పంచమీ శుక్లా రవివారౌ యధాభవేత్।
దుర్భిక్షం భయ భీతాహమనావృష్టిర్భవేద్ధ్రువమ్॥

ఆషాఢ శుక్ల పంచమీ ఆదివారమైనందున దుర్భిక్షము, భయము, భీతి, అల్పవృష్టి.

3. ఆషాఢ శుక్ల స్వాతీయుక్త తిథి దశమీ గురువారం :

ఆషాఢే శుక్లపక్షేతు దశమీయది సంయుతా।
స్వాతియుక్తేన చంద్రేణ మహద్వర్షం భవేద్ధ్రువమ్॥

ఆషాఢ శుక్ల పక్షమున స్వాతీ నక్షత్రము దశమీ తిథి యందు వచ్చుట చేత అధిక వర్షములుండును.

4. ఆషాఢ కృష్ణ రోహిణి యుక్త తిథి బహుళ ఏకాదశి ఆదివారం:

ఏకాదశ్యాంతు మాధ్యమా

ఆషాఢ కృష్ణ పక్షమున రోహిణి యుక్త తిథి ఏకాదశి అయినందున సస్యములు మధ్యమముగా ఫలించును.

5. పుష్య బహుళ అమావాస్య శుక్రవారం :

తస్కరోపద్రవాన్నిత్యం శుక్రేణామవసీదినే :

పుష్యబహుళ అమావాస్య శుక్రవారం రోజు అయినందున చోరుల వల్ల బాధలు, దుర్భిక్షము, దుర్మార్గులచే ధన, మాన, ప్రాణహానులు, దు:ఖములు కలిగి భయకంపితులై ఉందురు.

* * * *

బ్రహ్మపుత్ర (పుష్కరవాహినీ) నదీపుష్కర నిర్ణయము
(5-11-2019 నుండి 16-11-2019)

ది.04-11-2019 శ్రీ వికారినామ సంవత్సర కార్తిక శుద్ధ అష్టమీ సోమవారం రాత్రి గం॥5-18 ని॥లకు అనగా తెల్లవారితే మంగళవారం దేవగురుడు బృహస్పతి తన స్వక్షేత్రమగు ధనూరాశి యందు ప్రవేశించడంతో ప్రవేశాత్పరదినే అనగా ది.5-11-2019 మంగళవారం నుండి బ్రహ్మపుత్ర నది అనగా పుష్కరి వాహినీ నది పుష్కరములు ప్రారంభమగును. ఈ నది పుష్కరములలో స్నానం చేయు ఆచారము ఉన్నవారు పై పండ్రెండు దినములలో పుష్కరవాహినీ నదిలో సంకల్ప పూర్వకముగా స్నానమాచరించి జపతర్పణ పిండ ప్రదానములు నియమ పూర్వకముగా చేయుట ముఖ్యము.

పాక్షిక చంద్రగ్రహణము

ది.16-7-2019 ఆషాఢ పూర్ణిమా మంగళవారం రాత్రి కేతుగ్రస్త పాక్షిక చంద్రగ్రహణం సంభవించును. వాయువ్య దిశలో స్పర్శ, ఆగ్నేయ దిశలో మోక్షం, ఉత్తరాషాఢ నక్షత్రంలో ఈ గ్రహణము సంభవించును గాన. ధనూ, మకరరాశివారు ఈ గ్రహణమును వీక్షించరాదు. మరుసటి రోజు గ్రహణ శాంతి చేసుకొనదగును. 16వ తేదీ మంగళవారం గ్రహణస్పర్శ అర్ధరాత్రి దాటిన తదుపరి గనుక భోజన ప్రత్యాబ్ధికాదులు 16వ తేదీ మంగళవారం మధ్యాహ్నం యధావిధిగా ఆచరించదగును.

గ్రహణ స్పర్శకాలం రాత్రి గం.1-31 ని.లకు
గ్రహణ మధ్యకాలం రాత్రి.3-01 ని.లకు
గ్రహణ మోక్షకాలం తె.గం.4-29 ని.లు
ఆద్యంత పుణ్యకాలం గం.2-58 ని.లు

పాక్షిక సూర్యగ్రహణము

ది.26-12-2019 మార్గశిర బహుళ అమావాస్య గురువారం ఉదయం కేతుగ్రస్త పాక్షిక సూర్యగ్రహణము. ఉత్తర, ఈశాన్య స్పర్శ, నైరుతిలో మోక్షం. మూలా నక్షత్ర మందు ఈ గ్రహణము సంభవించును గాన, ధనూరాశివారు యధావిధిగా శాంతి చేసుకొనదగును. గ్రహణ సూర్యుని ప్రత్యక్షముగా వీక్షించుట కంటికి ప్రమాదము గావున చూడరాదు అని గ్రహించగలరు. నిత్య భోజన ప్రత్యాబ్ధికాదులు గ్రహణ మోక్షానంతరమునందే ఆచరించదగును.

గ్రహణ స్పర్శకాలం ఉ.గం.8-08 ని.లకు
గ్రహణ మధ్యకాలం ఉ.గం.9-33 ని.లకు
గ్రహణ మోక్షకాలం ప.గం.11-16 ని.లు
ఆద్యంత పుణ్యకాలం గం.3-08 ని.లు

నవనాయక నిర్ణయము

రాజా	శనిః	మంత్రీ	రవిః
సేనాధిపతి	రవిః	సస్యాధిపతి	బుధః
ధాన్యాధిపతి	చంద్రః	అర్ఘాధిపతి	రవిః
మేఘాధిపతి	శనిః	రసాధిపతి	శుక్రః
నీరసాధిపతి	బుధః		

శుభులు 4 + పాపులు 5 = మొత్తం 9

పురోహితాది ఉపనాయక నిర్ణయము

పురోహిత, గణక, పరీక్షకాది ఉపనాయక గ్రహములు
శుభులు శుభఫలితములను, పాపులు పాప ఫలితములను ఇచ్చుదురు

పురోహితః	బుధః
పరీక్షకః	బుధః
గణకః	గురుః
గ్రామనాయకః	బుధః
దైవజ్ఞుః	శనిః
రాష్ట్రాధిపః	శనిః
సర్వదేశోద్యోగి	రవిః
అశ్వాధిపః	రవిః
గజాధిపః	బుధః
పశ్వాధిపః	రవిః
దేవాధిపః	బుధః
నరాధిపః	రవిః
గ్రామపాలకః	రవిః
వస్త్రాధిపః	శుక్రః
రత్నాధిపః	రవిః
వృక్షాధిపః	చంద్రః
జంగమాధిపః	బుధః
సర్వాధిపః	గురుః
మృగాధిపః	శనిః
శుభాధిపః	శనిః
స్త్రీణామధిపతిః	శనిః

శుభులు 10 + పాపులు 11 = మొత్తం 21

* * * *

రాజాది నవనాయక ఫలములు

1. రాజు : శని:

శ్లో॥ శనైశ్చరే భూమిపతౌ సకృజ్జలం ప్రభూత రోగైః పరిపీడ్యతే జనః।
యుద్ధం నృపాణాం గదతస్కరాద్యైర్భ్రమంతిలోకాః క్షుధితాశ్చ దేశాన్॥

రాజు శని అగుటచే వర్షము స్వల్పము. రాజులకు యుద్ధము, రోగములు, చోరులు, ఆకలి బాధలచే ప్రజలు కృశించి నశింతురు. కొందరు పరదేశముల పాలౌదురు. కారపుదినుసులు మసాలవస్తువులు, రసాయిన పదార్థములు, బొగ్గు, తారు,

నువ్వులు, నువ్వలనూనె, నల్లని ధాన్యములు, మినుములు, అవిసెలు, చర్మములు, వగరు వస్తువులు, కంబళ్ళు, జీర్ణ వస్త్రములు, ఎముకలు, ఇనుము, సీసము, కట్టెలు, కల్లు, సరాయి, నల్లమందు, పశువులు, గేదెలు, అల్యూమినియం, వేరుశెనగ, పసుపు, ఎరువుల ధరలు పెరుగును. ఆహార ధాన్యములకు కంట్రోల్ ఏర్పడును. రాజకీయ ఒడిదుడుకులు అధికము. దుర్మార్గులు (గూండాలు) ప్రబలుదురు. నోటిదురుసు వలన కలహములు ఏర్పడును.

2. మంత్రి : రవిః

శ్లో॥ రాజ్ఞా మన్యోన్య వైరత్వ మనావృష్టిశ్చ సంగరః
అధర్మ నిరతా మర్త్యా భాస్కరస్యచ మంత్రితః॥

శ్లో॥ సూర్యే ప్రధానే జ్వలితా ధరిత్రీక్షుధాభి భూతం జగదల్ప సస్యం:
మహార్గతా రోగభయం జనానాం యుద్ధం నృపాణామతులం న వృష్టిః॥

రాజులకు పరస్పర శత్రుత్వము, యుద్ధములు, అధర్మ బుద్ధియు కలుగును. అనావృష్టిచే పంటలు తగ్గును ధాన్యాదుల ధరలు పెరుగను. రోగములు ప్రబలును. ఆకలి బాధలు ఉండును. ఆహార ధాన్యములు అందుబాటులో ఉండవు. రసవస్తువుల ధరలు, నూనె గింజెల, నూనెల ధరలు తగ్గియుండును. ధాన్యములు, విద్యుచ్ఛక్తి పరికరములు, యంత్రములు, ఇనుము, ఇత్తడి, సత్తు ధరలు బాగుగా పెరుగును. వెండి బంగారు ప్రత్తి దూది ధరలు పెరుగను.

3. పూర్వ సస్యాధిపతి : బుధః

శ్లో॥ శశి తనయే సస్యపతోత్వ పరం ధాన్యం ప్రభూత ఫలదం
అనిల హతం సస్యచయం త్వీతి మధ్యమ వృష్టి సంపన్నం॥

శ్లో॥ మధ్య వృష్టి సస్యమల్పం మేఘా వాతేన పీడితాః
త్రాసస్సర్వ నరాణాంస్యా ద్బుధే సస్యాధిపేసతి॥

బుధుడు పూర్వ సస్యాధిపతి అగుటచే పూర్వ సస్యములకు వాయుపీడలు, ఈతిబాధలు, తెగుళ్లు ఏర్పడును. అల్పవృష్టి, అపర సస్యములు బాగుగా ఫలించును. నెయ్యి, నూనె గింజలు, నూనెలు, రసాయనిక ఎరువులు, ప్రత్తి, కలప, దూది, నూలు వస్త్రములు, నార, పసుపు, గోనె సంచులు, వ్యాపార వాటాలు, కాగితము, పెసలు, వెన్న, వెండి, బంగారు ధరలు పెరుగును. మధ్యమ వృష్టి, పంట తక్కువ, ప్రజలకు భీతి అధికము, మబ్బులు గాలిచే పోవుచుండును. తెల్లని భూములు, తెల్ల ధాన్యములు బాగుగా ఫలించును.

4. సైన్యాధిపతి : రవిః

శ్లో॥ అన్యోన్య యుద్ధం ధరణీ శ్వరాణా మల్పాం బుధావారి ధరా స్వవాతః
రక్తాని సస్యాని ఫలంతి భూమౌ సైన్యాధి నాధే దివసేశ్వరస్య॥

ప్రభువులకు అన్యోన్య యుద్ధములు, మేఘములు గాలితో గూడినవై స్వల్పవృష్టి నొసంగును. ఎఱ్ఱని ధాన్యములు, ఎఱ్ఱని భూములు బాగుగా ఫలించును.

5. (అపర సస్యాధిపతి) ధాన్యాధిపతి : చంద్రుఃశ్లో॥ బహుక్షీర ప్రదాగావ స్సర్వే వ్యాధి వివర్జితాః
సుభిక్షంచ మహద్వర్షం చంద్రే ధాన్యాధి పేసతి॥

చంద్రుడు (అపర సస్యాధిపతి) ధాన్యాధిపతి అగుటచేత గోవులు బాగుగా పాలనిచ్చును. ప్రజలారోగ్యవంతులుగా ఉందురు. సుభిక్షము, గొప్ప వర్షములు కలుగును. వెన్న, పాలు, పెరుగు, మజ్జిగ, వెండి, బంగారం, బియ్యం చెరకు, పంచదార ధరలు సరసమై ఉండును.

6. అర్ఘాధిపతి : రవిః

శ్లో॥ అల్పవృష్టిరనర్ఘశ్చ, క్షుద్భయం, సమరాద్భయం
రక్త ధాన్యాభి వృద్ధిశ్చ, సూర్యే ఽర్ఘాధిపతౌ యది॥

వర్షములు తక్కువ, ధరలు హెచ్చు, ప్రజలకు ఆకలి బాధలు, యుద్ధ భయము, గూండాల వల్ల భయము, రాజకీయ ఒడిదుడుకులు, ఎఱ్ఱని ధాన్యములకు వృద్ధియు కలుగును. వెండి, బంగారు ధరలు హెచ్చుగనే యుండను. వేరుశెనగ కాయలు, నూనెలు, కొబ్బరికాయలు, మిర్చి, మిరియాలు, వక్కలు, ఎర్రని రంగులు, ముదుక, నూలు వస్త్రములు, ఎర్రని ధాన్యములు, గులాబి రంగులు మొదలగు వాని ధరలు హెచ్చును. రాజకీయ పరివర్తన పరిస్థితులుండును.

7. మేఘాధిపతి : శనిః

శ్లో॥ నక్వా పివృష్టి ర్ధరణీశ్వరాణా కోశ్యోల్బక: శీతభయంక్వచిచ్చ ।
అభూరిదాన్యంప్రచురామయశ్చమేఘాధి పోయత్రరవేస్సుతస్సాత్॥

వర్ష ప్రతిబంధకము, రాజులకు ధనాభావము, చలిబాధలు, ప్రజలకు చలి జ్వరములు, ఆహార ధాన్యముల కొరత, వ్యాధులు ప్రబలుటయు కలుగును.

8. రసాధిపతి : శుక్రఃశ్లో॥ సుగంధవస్తూని సితేరసేశో నిర్గంధవస్తూని రసాదికాని॥
క్షారాణి సర్వాణిచకందమూల ఫలాని పుష్పాష్టతీ, బహుని చస్యుఃశ॥

కుంకుమ పువ్వు, కర్పూరం, అగరు వస్తువులు, చందనము, అత్తరు, సెంటు, పన్నీరు, చందనము మొదలగు సుగంధ ద్రవ్యములు పాదరసము వంటి నిర్గంధ వస్తువులు, క్షారము, ఉప్పు, రసాయన పదార్థములు, పసుపు, బంగాళా దుంపలు, కందమూలాదులు, పండ్లు, పుష్పములు, ఎక్కువగా లభించను. అనగా వీటి ధరలు తగ్గియుండును. ఉత్పత్తి పెరుగును.

9. నీరసాధిపతి : బుధఃశ్లో॥ చిత్రవస్త్రాది కంచైవ శంఖ చందన పూర్వకం
అర్ఘవృద్ధి: ప్రజాయేత నీరసేశో బుధోయది॥

చిత్ర వస్త్రములు, అద్దకం, గుడ్డలు, శంఖములు, చందనము, సుగంధ ద్రవ్యములు, ధరలు కొంత తగ్గి నిలబడి ఉండును.

* * * *

శ్రీ వికారినామ సంవత్సర - (2019-2020)
గ్రహ సంచారములు

రవి సంచారము - 2019

2019	ఏప్రిల్	14	మేషం	సా. 4-17
	మే	15	వృషభం	ప. 2-26
	జూన్	15	మిథునం	రా.12-33
	జూలై	17	కర్కాటకం	సా. 4-11
	ఆగష్టు	17	సింహం	తె. 3-32
	సెప్టెంబరు	17	కన్య	తె. 3-55
	అక్టోబరు	18	తుల	ప. 2-20
	నవంబరు	17	వృశ్చికం	ప.11-50
	డిసెంబర్	16	ధనుస్సు	రా.11-47
2020	జనవరి	15	మకరం	ఉ. 7-37
	ఫిబ్రవరి	13	కుంభం	సా. 6-27
	మార్చి	14	మీనం	ప. 2-01

కుజ సంచారము-2019

2019	మే	7	మిథునం	ఉ. 6-53
	జూన్	22	కర్కాటకం	రా.11-23
	ఆగష్టు	8	సింహం	తె. 4-47
	సెప్టెంబరు	25	కన్య	ఉ. 6-33
	నవంబరు	10	తుల	ప. 2-23
	డిసెంబర్	25	వృశ్చికం	రా. 9-28
2020	ఫిబ్రవరి	7	ధనుస్సు	తె. 3-52
	మార్చి	22	మకరం	ప. 2-20

గురు సంచారము

సంవత్సరాది నుండి ఏప్రిల్ 22 వరకు ధనూరాశిలో, తదుపరి నవంబరు 4వరకు వృశ్చికరాశిలో తదుపరి నవంబరు 5 నుండి సంవత్సరాంతము ధనూరాశిలో సంచారము.

శని సంచారము

సంవత్సరమంతా ధనుస్సులోనే ఏప్రిల్ 30 ధనుస్సు (పూర్వాషాఢ 2) లో శని వక్రారంభమై సెప్టెంబరు 18 ధనుస్సు (పూ.షా 2) లో శని వక్రత్యాగమగును, 24-1-2020 నుండి శని మకరరాశిలో ప్రవేశించి సంచరించును

రాహు కేతు సంచారము

సంవత్సరమంతా రాహువు మిథునరాశి యందును, కేతువు ధనూరాశి యందును సంచరించును.

బుధ సంచారము- 2019

2019	ఏప్రిల్	10	మీనం	తె.5-30
	మే	3	మేషం	సా.4-59
	మే	18	వృషభం	రా.11-34
	జూన్	1	మిథునం	రా.12-19
	జూన్	20	కర్కాటకం	రా.2-30
	జూలై	7	కర్కాటకం (పుష్యమి3)లో బుధ వక్రారంభం	తె.4-45
	ఆగష్టు	1	మిథునం (పున.3)లో బుధ వక్రత్యాగం	ఉ.9-28
	ఆగష్టు	26	సింహం	ప.2-06
	సెప్టెంబరు	10	కన్య	తె.4-59
	సెప్టెంబరు	29	తుల	ప.12-57
	అక్టోబరు	23	వృశ్చికం	రా.11-23
	అక్టోబరు	31	వృశ్చికం (అనూరాధ 1) బుధ వక్రారంభం:	రా.9-11
	నవంబరు	20	తుల (స్వాతి 4) బుధ వక్రత్యాగము	రా.12-41
	డిసెంబర్	5	వృశ్చికం	ఉ.10-32
		25	ధనుస్సు	ప. 3-45
2020	జనవరి	13	మకరం	ఉ.11-34
	జనవరి	30	కుంభం	రా. 2-54
	ఫిబ్రవరి	17	కుంభం (శతభిషం 4) బుధ వక్రారంభం	తె. 6-23
	మార్చి	10	కుంభం (ధనిష్ట 4) బుధ వక్రత్యాగము	ఉ.9-17

శుక్ర సంచారము

2019	ఏప్రిల్	15	మీనం	రా.1-04
	మే	10	మేషం	రా.7-06
	జూన్	4	వృషభం	ఉ.11-20
	జూన్	28	మిథునం	రా. 1-33
	జూలై	23	కర్కాటకం	ప.12-49
	ఆగష్టు	16	సింహం	రా.8-39
	సెప్టెంబర్	9	కన్య	రా. 1-41
	అక్టోబర్	3	తుల	తె. 5-14
	అక్టోబర్	28	వృశ్చికం	ఉ. 8-32
	నవంబరు	21	ధనుస్సు	ప.12-23
	డిశెంబరు	15	మకరం	సా. 5-59
2020	జనవరి	8	కుంభం	తె. 4-23
	ఫిబ్రవరి	2	మీనం	రా. 2-18

గ్రహచారములు పాద ప్రవేశాదిగా దినచర్యయందు గమనించగలరు

మేష సంక్రమణ ఫలము

స్వస్తిశ్రీ చాంద్రమాన శ్రీ వికారినామ సంవత్సర చైత్ర శుద్ధ దశమీ ఆదివారం ది.14-4-2019 సాయంకాలము గం॥4-17 ని॥లకు రవి మేషరాశి ప్రవేశం తిథి - శుద్ధ దశమీ ధాన్యవృద్ధి, వారం - ఆదివారం దుర్భిక్షం, నక్షత్రం - ఆశ్లేష సస్యవృద్ధి, లగ్నం - సింహం, వృష్టి వినాశనం, యోగం - శూలం వర్షనాశనం, కరణం - తైతుల నిత్య శుభం, కాలం - సాయంకాలం, తృణ సస్యనాశనం, పక్షం- శుక్ల పక్షం దుర్భిక్షం - క్షామం.

రవి ఆర్ద్రా ప్రవేశ ఫలములు : శ్రీ వికారినామ సంవత్సర జ్యేష్ఠ బహుళ పంచమీ తత్కాల షష్ఠి శనివారం ది.22-06-2019 రాత్రి గం॥1-14 ని॥లకు రవి ఆర్ద్రా నక్షత్ర ప్రవేశము.

తిథి - షష్ఠి ధాన్యసమృద్ధి, వారం - శనివారం ప్రజలు మందబుద్ధులై చరింతురు. నక్షత్రం - శతభిషం, అతివృష్టి, లగ్నం - మీనం అతివృష్టి, యోగం, ప్రీతి - సుభిక్షం. కరణం - గరజి, దుర్భిక్షం. కాలం - రాత్రి దుఃఖం, పక్షం - బహుళం సుభిక్షం క్షేమం ఆరోగ్యం.

మకర సంక్రాంతి పురుష లక్షణము

స్వస్తిశ్రీ చాంద్రమాన శ్రీ వికారినామ సంవత్సర పుష్య బహుళ పంచమీ బుధవారం ది.15-1-2020 ఉదయం గం॥7-37 ని॥లకు రవి మకరరాశి యందు ప్రవేశము. పక్షం - బహుళ, సుభిక్షం, క్షేమం, ఆరోగ్యం, తిథి - పంచమీ, సుఖప్రదము, వారం - బుధవారం సుఖము, నక్షత్రం - పూర్వఫల్గుని, గొప్ప వర్షం, యోగం - శోభన, సువృష్టి, కరణం - తైతుల, శుభప్రదం, లగ్నం - మకరం రాజులకు యుద్ధం, ప్రజా పశు నాశనం, కాలం - ఉదయం రాజులకు హాని, ముహూర్తం - ఉదయాది 2వ ముహూర్తం శుభం.



సంక్రమణమైన తదుపరి 40 ఘ. అనగా గం॥16-00 పుణ్యకాలము. ఈ మకర సంక్రమణ పుణ్యకాలంలో పితృదేవతలను సంతృప్తి పరచుటకు పిండ ప్రదానములు చేయుట, తర్పణ దానములు చేయుటవలన వంశాభివృద్ధి, గోత్రాభివృద్ధి యగును.

అస్య పురుషస్య ఫలం మందాకినీ నామం - రాజులకు కీడును కలుగచేయును. కుంకుమోదక స్నానం - ఆరోగ్యం - సస్య వృద్ధి, చణకాక్షతదారణ - శనగల పంట నశించను. చిత్ర వస్త్రధారణ - శుభం, గోరోచన చందన లేపనం - శుభం, మల్లి పుష్పధారణచే - శుభం, వజ్రాభరణ ధారణం - వృష్టి నాశనం, ఇనుప పాత్రలో భోజనం - శుభప్రదం, అపూప భక్షణ - స్పోటక భయం, నేరేడు పండు భుజించును. చోరులకు నాశనం, దండ (కర్ర) శస్త్రధారణ - యుద్ధప్రదం, నీలచత్రధారణ - రోగభయం, గాడిద వాహనం -అధిక రోగ భయం, వైరాగ్య ముఖం - అశుభం, (అవస్థ) సుప్తుడగుటచే పరుండి యుండటచే ధాన్యారిష్టం, క్రీడావస్తువు కేతు వస్తువు కేతు ధ్వజం - రాజులకు నాశనం, పశ్చిమదిగ్యానం పశ్చిమ దేశములయందు క్షామం.

ఫలశ్రుతి

సంక్రాంతి పురుషోత్పత్తికాలే దానం స్వశక్తితః ఫలం కాంస్యాది దానాని దీయంతే దోషనాశనమ్ ॥
ఫలానిమూలాన్యజినం సువర్ణం గ్రామంశుకాద్యంస తిలేక్షు గావః ధాన్యం ఖరాం శోర్మకర ప్రవేశ యాతాని దానాని విశేషితాని ॥
తేజసే రూప సామర్థ్యః సార్వ భౌమః ప్రజాయతే యశ్శృణోతి మధు శుక్ల పక్షకే వర్షనాథ సచివాధికం ఫలం
ప్రాప్నుయాద్ధరితముక్త విగ్రహశ్చాయురర్థ మతులం యశస్సుఖమ్॥

కందాయ ఫలములు

అశ్విని	భరణి	కృత్తిక	రోహిణి	మృగశిర	ఆర్ద్ర	పున	పుష్య	ఆశ్రేష	మఖ	పుబ్బ	ఉత్తర	హస్త	చిత్త
6	2	5	1	4	0	3	3	2	5	1	4	0	3
0	1	2	0	1	2	0	2	2	0	1	2	0	1
1	4	2	0	3	1	4	3	0	3	1	4	2	0
స్వాతి	విశాఖ	అనూ	జ్యేష్ఠ	మూల	పూషా	ఉషా	శ్రవణం	ధనిష్ఠ	శత	పూభా	ఉభా	రేవతి	*
6	2	5	1	4	0	3	6	2	5	1	4	0	*
2	0	1	2	0	1	2	0	1	2	0	1	2	*
3	1	4	2	0	3	1	4	2	0	3	1	4	*

ఇందలి బేసి సంఖ్యలు ధనలాభమును, సమసంఖ్యలు సమఫలమును, శూన్యసంఖ్యలు శూన్య ఫలితములను ఇచ్చును. మొదటి సున్న రోగభయము, మధ్యసున్న మనోభీతిని, చివరిసున్న హానిని తెలుపును. ఒక్కొక్క సంఖ్య 4 మాసములుండును.

ఆదాయ వ్యయములు			రాజపూజ్యావమానములు		
రాశి	ఆదాయం	వ్యయం	రాశి	రాజపూజ్యం	అవమానం
మేషం	14	14	మేషం	3	7
వృషభం	8	8	వృషభం	6	6
మిథునం	11	5	మిథునం	2	2
కర్కాటకం	5	5	కర్కాటకం	5	2
సింహం	8	14	సింహం	1	5
కన్య	11	5	కన్య	4	5
తుల	8	8	తుల	7	5
వృశ్చికం	14	14	వృశ్చికం	3	1
ధనుస్సు	2	8	ధనుస్సు	6	1
మకరం	5	2	మకరం	2	4
కుంభం	5	2	కుంభం	5	4
మీనం	2	8	మీనం	1	7

సర్వాదాయం 93 - సర్వవ్యయం 93 = ఫలితం = 0

సంవత్సర ఫలితము				
అశ్విని	పుష్యమి	స్వాతి	అభిజిత్	మనస్తాపము
భరణి	ఆశ్రేష	విశాఖ	శ్రవణం	రాజపూజ్యత
కృత్తిక	మఘ	అనూరాధ	ధనిష్ఠ	యుద్ధభయం
రోహిణి	పుబ్బ	జ్యేష్ఠ	శతభిషం	అలంకారప్రాప్తి
మృగశిర	ఉత్తర	మూల	పూర్వాభాద్ర	రోగభయం
ఆర్ద్ర	హస్త	పూర్వాషాఢ	ఉత్తరాభాద్ర	ఆయుర్‌వృద్ధి
పునర్వసు	చిత్ర	ఉత్తరాషాఢ	రేవతి	అర్ధలాభము

2019 - 2020 శ్రీ వికారినామ సంవత్సర కార్తెలు - వృష్టి నిర్ణయములు

సం.	కార్తెలు	తేదీలు	వారం	ప్రవేశసమయం	నక్షత్రం	రాశి	లగ్నం	ఫలితములు
1.	భరణి	28-04-2019	ఆది	ఉ. 8-23	ధనిష్ఠ	మకర	వృషభ	(స్త్రీ x స్త్రీ) వ్యసనం, ఆకాశం మేఘావృతమై ఉండును.
2.	కృత్తిక	11-05-2019	శని	తె. 3-26	ఆశ్లేష	కర్కాటక	మీనం	(స్త్రీ x స్త్రీ) వ్యసనం, ఆకాశం మేఘావృతమై ఉండును.
3.	రోహిణి	25-05-2019	శని	రా. 12-46	ధనిష్ఠ	కుంభ	కుంభ	(పు x స్త్రీ) వృష్టి
4.	మృగ	08-06-2019	శని	రా. 12-16	మఘ	సింహ	కుంభ	(స్త్రీ x నపు) మందోష్ణము, మేఘాడంభరత, వాయు ఉద్ధృతం
5.	ఆర్ద్ర	22-06-2019	శని	రా. 1-14	శతభిషం	కుంభ	మీన	(స్త్రీ x నపు) మందోష్ణము, మేఘాడంభరత, వాయు ఉద్ధృతం
6.	పున	06-07-2019	శని	రా. 2-58	పుబ్బ	సింహం	వృషభ	(స్త్రీ x స్త్రీ) వ్యసనం, మేఘాడంబరం, ఆకాశం మేఘాచ్ఛాదితం
7.	పుష్య	20-07-2019	శని	తె. 4-29	శతభిషం	కుంభ	మిథున	(స్త్రీ x నపు) మందోష్ణము, మేఘాడంభరత,
8.	ఆశ్లే	03-08-2019	శని	తె. 4-56	పుబ్బ	సింహ	కర్కాటక	(స్త్రీ x స్త్రీ) వ్యసనం, మేఘాడంబరం, ఆకాశం మేఘాచ్ఛాదితం
9.	మఘ	17-08-2019	శని	తె. 3-32	పూ.భా.	కుంభ	మిథునం	(స్త్రీ x పు) నువృష్టి,
10.	పుబ్బ	31-08-2019	శని	రా. 12-00	ఉత్తర	కన్య	వృషభం	(స్త్రీ x పు) నువృష్టి
11.	ఉత్తర	14-09-2019	శని	సా. 5-52	పూ.భా.	మీన	కుంభం	(పు x పు) మహోతాపము, దాహకం
12.	హస్త	28-09-2019	శని	ఉ. 8-57	హస్త	కన్య	తుల	(పు x పు) మహోతాపము, దాహకం
13.	చిత్ర	11-10-2019	శుక్ర	రా. 8-57	పూ.భా.	కుంభ	వృషభ	(స్త్రీ x పు) నువృష్టి
14.	స్వాతి	25-10-2019	శుక్ర	ఉ. 6-57	పుబ్బ	సింహ	తుల	(స్త్రీ x స్త్రీ) వ్యసనం, మేఘాడంబరం, ఆకాశం మేఘాచ్ఛాదితం
15.	విశాఖ	07-11-2019	గురు	ప. 1-56	శతభిషం	కుంభ	కుంభ	(స్త్రీ x నపు) మందోష్ణము, మేఘాడంబరం
16.	అనూ	20-11-2019	బుధ	సా. 6-53	పుబ్బ	సింహ	వృషభం	(పు x స్త్రీ) వృష్టి
17.	జ్యేష్ఠ	03-12-2019	మంగళ	రా. 9-56	శతభిషం	కుంభ	కర్కాటకం	(స్త్రీ x నపు) మందోష్ణము, మేఘాడంబరం, శీతలవాయు ప్రాబల్యము
18.	మూల	16-12-2019	సోమ	రా. 11-47	ఆశ్లేష	కర్కాటక	సింహం	(నపు x స్త్రీ) మందోష్ణము, శీతలగాలులు

శ్రీ వికారినామ సంవత్సర ప్రతిదిన పట్టిక

2019-2020	శుక్ల పక్షము				కృష్ణ పక్షము				నక్షత్రములు				
మాసములు	ప్రతిపత్	షష్ఠి	ఏకాదశి	పూర్ణిమ ○	ప్రతిపత్	ఏకాదశి	మాస-శివ రాత్రి	అమావాస్య ●	కృత్తిక	రోహిణి	ఆర్ద్ర	పునర్వసు	శ్రవణం
1	2	3	4	5	6	7	8	9	10	11	12	13	14
ఏప్రిల్ 2019	6	11	15	19	20	30	3	5	9	10	12	13	27
మే	5	10	15	18	19	*30	3	4	6	7	9	10	25
జూన్	4	8	13	17	18	28	1	3	2,30	3	5	6	21
జూలై	3	8	12	16	17	28	1,30	2	27	1,28	3,30	4,31	18
ఆగష్టు	2,31	6	11	15	16	26	29	1,30	23	24	26	27	14
సెప్టెంబరు	29	4	9	14	15	25	27	28	20	21	23	24	11
అక్టోబరు	29	4	9	13	14	24	26	28	17	18	20	21	8
నవంబరు	27	2	8	12	13	*23	25	26	13	14	16	17	4
డిశంబరు	27	2	*8	12	13	22	24	26	10	11	14	15	2
జనవరి 2020	25	1,31	6	10	11	*21	23	24	7	8	10	11	25
ఫిబ్రవరి	24	-	5	9	10	19	21	23	3	4	6	7	22
మార్చి	25	1	6	9	10	20	22	24	1	2	5	5	20

గమనిక: *ఏకాదశిముందు దినము స్మార్త ఏకాదశిగా గ్రహించవలయును

శ్రీ వికారినామ సంవత్సర
వర్ష యోగములు

చైత్రం: (ఏప్రిల్ 6 – మే 4 వరకు) ఏప్రిల్ 6 నుండి మాసాంతము వరకు రవికి పురతః కుజుడు అనావృష్టి. ఏప్రిల్ 6 నుండి ఏప్రిల్ 14ల మధ్య బుధ శుక్రులు పూ.భా. నక్షత్రంలో బుధ శుక్రయోగం, వానలేమి, ఏప్రిల్ 23 నుండి మే 4ల మధ్య కుజ గురుల సమసప్తక సంబంధం అనావృష్టి యోగం. ఏప్రిల్ 18 నుండి ఏప్రిల్ 23ల మధ్య ఉ.భా. నక్షత్రం సౌమ్యనాడి యందు అక్కడక్కడా వర్ష సూచనలు. సువృష్టి మరియు ఏప్రిల్ 29 నుండి మే 2ల మధ్య దహననాడిలో బుధ శుక్రుల యోగం స్వల్పవృష్టి.

వైశాఖం: (మే 5 నుండి జూన్ 3 వరకు) మే 5, 6 తేదీలలో కుజ, గురుల సమసప్తక సంబంధం అనావృష్టి యోగం. తదుపరి మే 16లోగా మృగశిర నక్షత్రంలో దహన నాడిలో కుజ సంచారం వాయు ప్రాబల్యం గాలి దుమారములు. వర్ష సూచన, జూన్ 2, 3 తేదీలలో సూర్యునికి పురత: బుధుడు వాయు ప్రాబల్యం. మే 17 నుండి మాసమంతా రవికి ముందు కుజుడు మరియు రవి, గురుల సమసప్తక సంబంధం అనావృష్టి.

జ్యేష్ఠము : (జూన్ 4 నుండి జూన్ 2 వరకు) ఈ మాసంలో జూలై 22 వరకు బుధ శుక్రుల మధ్య రవి: అనావృష్టి. ఈ నెలలో మొదటి రెండు వారములు సూర్యునికి ముందు బుధుడు వాయు ప్రాబల్యం జూన్ 4 నుండి జూన్ 15ల మధ్య రవి, గురుల సమసప్తక సంబంధం అనావృష్టి యోగం. జూన్ 20,23,28,29,30 తేదీలలో వర్ష సూచనలు.

ఆషాఢము : (జూలై 3 నుండి ఆగష్టు 1 వరకు) జూలై 23 నుండి జూలై 25 తేదీల మధ్య పునర్వసులో బుధ శుక్రుల యోగం అనావృష్టి అయిననూ బుధ, శుక్రులకు జల, సౌమ్య నాడులలో సంచారంచే అక్కడక్కడ వర్షయోగం. మాసం ఆఖరివారంలో విశేష వర్షములు కురియును.

శ్రావణం: (ఆగష్టు 2 నుండి ఆగష్టు 30ల మధ్య) ఒకే నక్షత్రంలో సూర్యునకు పురతః శుక్రసంచారం వలన వర్షాధిక్యం, ఆగష్టు 9వ తేదీ నుండి మాసమంతా సింహరాశియందు సింహాంగారకత్వం, అనావృష్టి అయిననూ సింహ గురునికి శుభసంబంధం వలన ఆగష్టు 18 నుండి ఆగష్టు 30వ తేదీలలో వర్షయోగం, ఆగష్టు 27ల నుండి మాసాంతం వరకు ఉండి రవి శుక్రుల మధ్య సింహాంగారకత్వం ఖచ్చితంగా వర్షయోగం.

భాద్రపదం : సెప్టెంబరు 2 – 6 తేదీల మధ్య సెప్టెంబర్ 9–15 తేదీల మధ్య సెప్టెంబర్ 17–23ల తేదీల మధ్య వరుసగా పుబ్బ, ఉత్తర, హస్త నక్షత్రాలలో బుధ శుక్రయోగం వలన సువృష్టి కలుగును. మాసారంభం నుండి సెప్టెంబర్ 6 వరకు సింహరాశిలో కుజుడు ఉండి రవి శుక్రుల మధ్య ఉండుటచే ఖచ్చితంగా అధిక వర్షయోగం కలుగును.

ఆశ్వయుజం : (సెప్టెంబరు 29 – అక్టోబరు 28 తేదీల మధ్య వరుసగా పుబ్బ, ఉత్తర, హస్త నక్షత్రాలలో బుధ శుక్ర యోగం వలన సువృష్టి కలుగును. మాసారంభం నుండి సెప్టెంబరు 6 వరకు సింహరాశిలో కుజుడు ఉండి రవి శుక్రుల మధ్య ఉండుటచే ఖచ్చితంగా అధిక వర్షయోగం కలుగును.

కార్తికం : (అక్టోబరు 29 నుండి నవంబరు 26 ల మధ్య) అక్టోబరు 30, నవంబర్ 1 తేదీలలో వర్షలేమి అక్టోబరు 29 నుండి నవంబరు 4ల మధ్య నవంబరు 22 నుండి నవంబరు 26ల మధ్య గురు, శుక్రుల ఏకరాశి సంచారం వలన అనావృష్టి.

మార్గశిరం : (నవంబరు 27 – డిశెంబరు 26ల మధ్య) నవంబరు 27 నుండి డిసెంబరు 15ల మధ్య అనావృష్టి. డిసెంబరు 10వ తేదీ నుండి డిసెంబరు 27ల మధ్య విశాఖ నక్షత్రంలో కుజుడు సంచారం వలన అక్కడక్కడా వర్షయోగం.

పుష్యం : డిసెంబరు 28, 29వ తేదీలలో వర్షయోగం, అధిక వాయు ప్రాబల్యం, తదువరి శీతల వాయు ప్రాబల్యం అధికమగును. జనవరి మొదటి వారములలో పొగమంచు మార్గావరోధములు కలుగును.

మాఘం : (జనవరి 25 – ఫిబ్రవరి 23) బుధ మరియు గురు శుక్ర శనులు వరుసగా అమృత మరియు రసనాడులలో సంచారం. రవి జలనాడి సంచారం వలన వాతావరణం విభిన్నముగా ఉండును. పగటి యందు అధిక ఉష్ణోగ్రతలు, రాత్రి యందు శీతల వాయు ప్రాబల్యం, పొగమంచు అధికంగా ఉండును.

ఫాల్గుణం : (ఫిబ్రవరి 24 – మార్చి 24) మాసారంభంలో కుజ శుక్రులు దహనాడులలోనూ రవి, బుధ, గురు శనులు జల రస నాడులలో సంచారం మిశ్రమ వాతావరణమును తలపించును. వాయు ప్రాబల్యముతో కూడిన చిరుజల్లులు కురియును.

* * * *

సరకుల ధరలు

చైత్రం: (ఏప్రిల్ 6 – మే 4ల మధ్య) సంవత్సరాది నుండి ఏప్రిల్ 21వ తేదీల మధ్య నూనెలు, కల్లు, సారాయి, గోధుమలు ధాన్యముల ధర హెచ్చును. ధనురాశి యందు గురుడు వక్రగతి పొందుట వలన సర్వధాన్యములు శీఘ్రముగా మందమగును. గోధుమలు, శనగలు, దాన్యము అమ్మివేయుట మంచిది, నిల్వదారులకు సంవత్సరాంతములో మాత్రము అధిక ధరలు పలుకును. నువ్వులు నూనె, బెల్లము, వక్క, తెల్లని వస్త్రములు, ధరలు తగ్గి సమముగా యుండును. ఏప్రిల్ 6 – మే6ల మధ్య అన్ని రకముల సుగంధములు, కుంకుమ, ప్రత్తి, వస్త్రములు మొదలగు ధరలు హెచ్చును. ప్రత్తి పంటలు నాశనమగును. అన్ని రకముల రస వస్తువులు, ధాతువులకు, జీలకర్రకు, కంబళ్ళకు అధిక ధర పలుకును. ఏప్రిల్ 6 ఏప్రిల్ 25ల మధ్య కుజుడు రోహిణి నక్షత్ర సంచార కాలమందు వృక్షములకు పశువులకు పీడలు రోగములు కలుగును. ప్రత్తికి ధర పెరుగును. వస్త్రములు, నూలు వస్త్రముల అధిక వినిమయముచే అధిక ధరలు కల్గి యుండును.

వైశాఖం: (మే 5 – జూన్ 3ల మధ్య) ప్రత్తి పంటలు నాశనమగును. ఏప్రిల్ 26ల నుండి మే 15ల మధ్య స్ఫటికపు రాళ్ళు, లక్క, కొర్రలు, నీరు, భోజన పదార్థముల ధరలు హెచ్చును. మే 17 జూన్ 6ల మధ్య కస్తూరి, సుగంధ ద్రవ్యములు, రసాదులకు ధరలు హెచ్చును. ఈ మాసంలో తిలలు అన్ని రకములు ధాన్యముల, పొట్టు ధాన్యములు, వేరుశెనగ ధరలు పెరుగును.

జ్యేష్ఠము: (జూన్ 4 నుండి జూలై 2ల మధ్య) బంగారము నూలు ప్రత్తికి, నువ్వులకు, సుగంధిపాలకు పచ్చపట్టు, పీతాంబరమునకు, ఉత్పత్తి గిరాకి పెరుగును. జూన్ 22 నుండి పగడము, బెల్లము, గృహములకు, గృహ ఋణములు, విషమును విరుచు ఔషధములు, ఎర్రటి ధాన్యములు, చంద్ర, పనసపండ్లు, ఎర్రటి వస్త్రములు, మానిస పదార్థములు ధరలు తగ్గి నిలబాటుగా ఉండును. జూన్ 27 నుండి నెయ్యి, ఎనుములు, గుర్రములు, ఆవులు, ధరలు పెరుగును. జూన్ 22 నుండి ధాన్యములు, మహిషములు, ఇక్షు ఖండములు, ధర హెచ్చును. పశువులు, ప్రత్తి, రస వస్తువులు సంగ్రహించిన 7 మాసములకు గిరాకీ కల్గి అధిక ధరలు పలికి లాభములు కలుగును.

ఆషాఢం: (జూలై 3 నుండి ఆగష్టు1 వరకు) ఈ నెలలో దాన్యములు, మహిషములు, ఇక్షు ఖండములు ధర కొద్దిగా పెరుగును. ఉత్తరాషాఢ నక్షత్రమునకు గ్రహణ వేధచే శ్రీఫలములు అధిక ధర కల్గియుండి. 5 మాసములు తదుపరి లాభించును. ఎర్రని వస్త్రములు, పగడము, బెల్లము, కల్లు, ఎర్రటి ధాన్యముల ధరలు నిలబాటుగా ఉండును. మిర్చి, పసుపు సమ ధరలు కల్గియుండును.

శ్రావణం: (ఆగష్టు 2 – ఆగష్టు 30ల మధ్య) ఆగష్టు 8 నుండి సువర్ణ, రజిత తామ్ర, రక్తవర్ణ ద్రవ్యములు, ధరలు హెచ్చును. వస్త్రములు, ఆహార పదార్థముల ధరలు రస ద్రవ్యములు, మిర్చి మసాలా సరకుల ధరలు తగ్గి నిలబాటుగా ఉండును. ఉలవలు, చోళ్ళు, రాగుల ధరలు కొద్దిగా హెచ్చును. రసాయనిక పదార్థముల ధరలు పెరుగును. మిర్చి, పసుపు సమ ధరలు కల్గియుండును.

భాద్రపదం: (ఆగష్టు 31 నుండి సెప్టెంబరు 28 వరకు) నెయ్యి, నూనెలు, నూనె గింజలు రసాయనిక వస్తువులు, గరుడ పచ్చలు, కంచు, నీరుల్లి, వెల్లుల్లి సర్వౌషధములు, అరటి, చందనము, పెసలు, ధరలు హెచ్చును. అన్ని రకముల నూనెలకు అధిక ధరలు కల్గును. సెప్టెంబరు 24వ తేదీ వరకు సువర్ణ, రజిత, తామ్ర, రక్తవర్ణ ద్రవ్యములు ధరలు హెచ్చును. బంగారము, రజితము, కంచు తామ్రము, తిలలు, నెయ్యి, శ్రీ ఫలాదులు, ప్రత్తి ధర హెచ్చును. సెప్టెంబరు 25 లగాయితు సిల్కు వస్త్రములు, పట్టు, సుంగధ ద్రవ్యములు ధర హెచ్చును.

ఆశ్వయుజం: (సెప్టెంబరు 29 నుండి అక్టోబరు 28 వరకు) బంగారము, రజితము, కంచు, తామ్రము, తిలలు, నెయ్యి, శ్రీఫలాదులు, ప్రత్తి ధర హెచ్చును. ఈ నెలలో అక్టోబరు 9వ తేదీ వరకు సిల్క్ వస్త్రములు, పట్టు, సుగంధ ద్రవ్యములు ధర హెచ్చును. పుష్ప ఫలజాతుల మొక్కల ధరలు హెచ్చును.

కార్తీకం: (అక్టోబర్ 29 నుండి నవంబరు 25 వరకు) బంగారము, రజితము, కంచు తామ్రము, తిలలు, నెయ్యి, శ్రీఫలాదులు, ప్రత్తి ధర హెచ్చును. ధాన్యము, గోధుమ, వడ్లు, చక్కర ప్రత్తి ప్రవాళము, కంచు, లోహము, నెయ్యి, సత్తు, బంగారము, రజితము ధరలు హెచ్చును. నవంబరు 10 నుండి సర్వ ధాన్యములు మినుములు, పెసలు, ప్రత్తి దారము, ధర హెచ్చును. మిర్చి పసుపు సమధరలు కలిగి యుండును.

మార్గశిరం: (నవంబర్ 27 నుండి డిసెంబరు 26 వరకు) నెయ్యి, ఎనుములు, గుర్రములు, ఆవులు, ధరలు పెరుగును. డిసెంబర్ 24 వరకు సర్వ ధాన్యములు మినుములు, పెసలు, ప్రత్తి దారము, ధర హెచ్చును.

పుష్యం: (డిసెంబర్ 27 నుండి జనవరి 24 వరకు) ధాన్యముల ఉత్పత్తి తగ్గుట, మూల నక్షత్రమునకు గ్రహణ వేద వలన బియ్యము అధిక ధరలు పలుకును. సమస్త ధాన్యముల ధరలు పెరుగును. అపర ధాన్యముల అధిక వినిమయముచే ధరలు పెరుగను.

మాఘం: (జనవరి 25 నుండి ఫిబ్రవరి 23 వరకు) ఈ మాసము మధ్య నుండి మూల ధాతువులకు, ప్రత్తి, నెయ్యి ధర హెచ్చును. రసాయనిక పదార్థములు, శ్రీగంధము, రజితము, కుసుములు, కాస్మోటిక్స్, వజ్రములు, మణులు, ముత్యములు, కస్తూరి, అగరు, చందనాది సుగంధ ద్రవ్యములు, రాజస ద్రవ్యములు, పట్టు, పట్టు వస్త్రములు, జొన్నలు, సజ్జలు, క్రయవిక్రయములు పెరిగి ధరలు పెరుగును.

ఫాల్గుణం: (ఫిబ్రవరి 24 నుండి మార్చి 24 వరకు) ఫిబ్రవరి 7 నుండి సంవత్సరాంతము వరకు మూల ధాతువులకు, ప్రత్తి నెయ్యి ధర హెచ్చును. అలంకరణ వస్తువులు, గృహోపయోగ పాత్రలు, ఔషధములు సమధరలు కల్గి యుండును. ఎలక్ట్రానిక్ వస్తువుల ధరలు. సాంకేతిక పనిముట్లు, గణన యంత్రముల ధరలు సమముగా ఉండును.

* * * *

2019 - 2020 శ్రీ వికారినామ సంవత్సర మాసాధిపతులు

క్రమ సంఖ్య	ఇంగ్లీషు తేదీలు	మాసములు	అశ్విని మఖ మూల	భరణి పుబ్బ పూ.షా	కృత్తిక ఉత్తర ఉ.షా	రోహిణి హస్త శ్రవణం	మృగశిర చిత్ర ధనిష్ఠ	ఆర్ద్ర స్వాతి శతభిషం	పునర్వసు విశాఖ పూ.భా	పుష్యమి అనూరాధ ఉ.భా	ఆశ్రేష జ్యేష్ఠ రేవతి
1.	6-04-2019	చైత్రం	కుజుడు	బుధుడు	గురుడు	చంద్రుడు	శుక్రుడు	రవి	రాహువు	కేతువు	శని
2.	5-05-2019	వైశాఖం	కేతువు	శని	కుజుడు	బుధుడు	గురుడు	చంద్రుడు	శుక్రుడు	రవి	రాహువు
3.	4-06-2019	జ్యేష్ఠం	రవి	రాహువు	కేతువు	శని	కుజుడు	బుధుడు	గురుడు	చంద్రుడు	శుక్రుడు
4.	3-07-2019	ఆషాఢం	చంద్రుడు	శుక్రుడు	రవి	రాహువు	కేతువు	శని	కుజుడు	బుధుడు	గురుడు
5.	2-08-2019	శ్రావణం	బుధుడు	గురుడు	చంద్రుడు	శుక్రుడు	రవి	రాహువు	కేతువు	శని	కుజుడు
6.	31-08-2019	భాద్రపదం	శని	కుజుడు	బుధుడు	గురుడు	చంద్రుడు	శుక్రుడు	రవి	రాహువు	కేతువు
7.	29-09-2019	ఆశ్వయుజం	రవి	రాహువు	కేతువు	శని	కుజుడు	బుధుడు	గురుడు	చంద్రుడు	శుక్రుడు
8.	29-10-2019	కార్తికం	చంద్రుడు	శుక్రుడు	రవి	రాహువు	కేతువు	శని	కుజుడు	బుధుడు	గురుడు
9.	27-11-2019	మార్గశిరం	బుధుడు	గురుడు	చంద్రుడు	శుక్రుడు	రవి	రాహువు	కేతువు	శని	కుజుడు
10.	27-12-2019	పుష్యం	చంద్రుడు	శుక్రుడు	రవి	రాహువు	కేతువు	శని	కుజుడు	బుధుడు	గురుడు
11.	25-01-2020	మాఘం	రాహువు	కేతువు	శని	కుజుడు	బుధుడు	గురుడు	చంద్రుడు	శుక్రుడు	రవి
12.	24-02-2020	ఫాల్గుణం	చంద్రుడు	శుక్రుడు	రవి	రాహువు	కేతువు	శని	కుజుడు	బుధుడు	గురుడు

ఫలితములు జన్మ లేక నామ నక్షత్రగడికి క్రింది వరుసలోని మాసాధిపతికి గల ఫలితములను చూడవలయును.

మాసాధిపతుల ఫలితములు

1. **రవి :** పనుల తొందర, ఒత్తిడి, ఆలస్యం, తూర్పు ప్రయాణం, దుఃఖం, శిరోవేదన, భయం, రాజభీతి, నిరుత్సాహం, ఆశాభంగం, శ్రమ, కోపం.
(శాంతి :- రుద్రాభిషేకం, సూర్యస్తుతి)

2. **చంద్రుడు :** మాతృసౌఖ్యం, దధ్యన్నసౌఖ్యం, స్త్రీ సంభోగసుఖం, మనో నైర్మల్యం, ఆనందం, గౌరవం, కృషి వ్యాపారాదులు, పెద్దల దర్శనం, సర్వ కళాత్మభావం, లలిత కళల పట్ల కౌశల్యం, సప్త సంతాన పోషణం.

3. **గురు :** ధనలాభం, గురు ఆదరణం, జ్ఞానం, సుఖం, భార్యకు ఆభరణములు, సంతాన సౌఖ్యం, పడమరకు ప్రయాణం. మంచి వస్త్రధారణం. స్థిర వృద్ధి, శాస్త్ర విజ్ఞానం, ధైర్యం, సర్వశుభం, శివదర్శనం.

4. **రాహు:** ఆర్తుత, స్మశాన దర్శనం, దైన్యం, వ్యసనం, కడుపునందు, బొడ్డునందు వ్యాధి, కోపం, ధననష్టం, ప్రయాణంలో దొంగలభయం, గుండెజబ్బు, క్షయ, ఉబ్బసమువంటి దీర్ఘరోగ బాధ.
(శాంతి :- దుర్గాపూజ, రాహుస్తుతి.)

5. **బుధ :** బంధుగోష్ఠి, విద్వజ్జన సంగమం, వర్తకజన స్నేహం, వ్యాపారవృద్ధి, భవిష్యత్ ఆలోచనలు, హాస్య సంభాషణ, ధనలాభం, ప్రయత్నసిద్ధి.
(శాంతి :- విష్ణుభక్తి, విష్ణు స్తోత్రములు, పూజలు)


6. **శుక్రుడు :** తెల్లనిబట్టలు ధరించుట, పరిమళ ద్రవ్యోపయోగము, స్త్రీ సంభోగ సౌఖ్యం, నూతన పరిచయములు, స్థిరలాభం, మధుర పదార్థలాభం, ధనలాభం, స్త్రీ లాభం, గోలాభం, సర్వసుఖం, లక్ష్మీ స్తోత్రం.

7. **కేతువు :** బంధువైరం, దుష్టస్త్రీ పీడ, మనశ్చాంచల్యం, దైవభక్తి, అతి కోపం, దీర్ఘతర్కం, పుణ్యకర్మలు, స్వల్పాధికారం కలుగుతుంది. పాముపల్ల ప్రమాదం. తరచు నష్ట ద్రవ్యలాభం. ప్రాయశ్చిత్తాదిప్రత కర్మాచరణం, క్రతుదీక్షా తత్పరత. (శాంతి:- మహారుద్రాభిషేకం, కేతుస్తుతి.)

8. **శని :** ఏనుగులవలన జంతువులవలన భయం, నల్లని వస్త్ర లాభం, కోపం, పరపీడ, నీచభయం, దుర్వార్తా శ్రవణం, నీచకార్యాచరణము బుద్ధి మాంద్యం, అనవసర ప్రసంగం, విరక్తి, గర్భశూల, గుండెపోటు. (శాంతి :- రుద్రాభిషేకం, తైలాభిషేకం, శనిస్తుతి)

9. **కుజుడు :** అధికారుల బెడద, ఆయుధముల వలన భయం, కార్యనాశనం, మనస్తాపం, మనఃకాఠిన్యం, దక్షిణ నైఋతి దిశాప్రయాణం, ఔషధసేవ, ధనమునకు ఇబ్బంది, ఆకారణ విరోధం, రక్తదర్శనం, ఒత్తిడులు, పనులలో ఆటంకం (శాంతి :- శివునకు అభిషేకం, కుజస్తుతి, దుర్గా స్తోత్రం)

శ్రీ వికారినామ సంవత్సర రాశి ఫలితములు



మేషరాశి ఫలితములు

(అశ్విని: 1,2,3,4 పాదములు భరణి: 1,2,3,4 పాదములు కృత్తిక: 1వ పాదము)

ఆదాయం	- 14	వ్యయం	- 14
రాజపూజ్యం	- 3	అవమానం	- 7

ఈ రాశివారికి గురుడు సంవత్సరాది నుండి ఏప్రిల్ 22 వరకూ 9ట ధనూరాశియందు రజితమూర్తి (సౌభాగ్యకరముగా) గనూ, ఏప్రిల్ 22 న 8ట వృశ్చికంలో ప్రవేశించి నవంబర్ 4 వరకు లోహమూర్తి (ధనవ్యయము) గాయుండి, నవంబర్ 5వ నుండి సంవత్సరాంతం వరకు 9ట ధనూరాశిలో తామ్రమూర్తి (సామాన్య ఫలితములు)గనూ సంచరించును. శని సంవత్సరాది నుండి జనవరి 24 వరకు ధనూరాశిలోను తదుపరి సంవత్సరాంతము వరకు మకరరాశిలో తామ్రమూర్తిగను సంచరించును. రాహువు సంవత్సరాది నుండి సంవత్సరాంతము వరకు తృతీయరాశి మిథునములో సంచరించును కేతువు సంవత్సరాది నుండి సంవత్సరాంతము వరకు ధనూరాశి (భాగ్యస్థానం)లో సంచరించును. గురుని భాగ్యరాశి సంచారం ధన లాభమును గౌరవమును అష్టమ రాశి సంచారం ధన నష్టము, స్థాన చలనము, అనారోగ్యమును కలుగుజేయును. శని ధనూరాశి (భాగ్య) సంచారము అసౌఖ్యమును, మకరరాశి (రాజ్య) సంచారము కార్యహాని, అగౌరవమును, ధనలాభమును కలుగజేయును. రాహువు (తృతీయ) మిథునరాశి సంచారము, సౌఖ్యమును, కేతువు ధనూరాశి సంచారం (భాగ్య,స్థాన) శుభములను, ధనలాభమును కలుగజేయును.

సంవత్సర ప్రారంభమునను, సంవత్సరాంతములోను గురుడు కళ్యాణాది శుభములను కలుగజేయును. వృశ్చికరాశి (అష్టమ)లో సంచారం అనేక కష్టములను కలుగజేయును. శని సంవత్సరాది నుండి ది.23-1-2020 వరకు అసౌఖ్యమును తదుపరి ది.24-1-2020 నుండి సంవత్సరాంతము వరకు ధన లాభము, కార్యహానిని కలుగజేయును. రాహు కేతువులు శుభములను కలుగజేయుదురు. ఈ రాశి వారు అష్టమ గురుని దోష నివారణకు గురువారం శివాభిషేకం చేయించి, 1¼ kg శెనగలను దానమివ్వవలయును. శివ, దత్తాత్రేయ, సాయిబాబా స్తోత్ర పఠనము కావించవలయును. శివ దర్శనము చేయవలయును. ఈ రాశివారికి అదృష్టసంఖ్య - 9-1-2-3-6 తేదీలు ఆది, బుధ, గురువారములు కలిసిన మంచి జరుగును. ఈ రాశివారు ఏ రంగములోని వారైనను తగు జాగరూకతతో మెలగ వలయును. గురు, శని దోష నివారణకు శివదర్శనము నిత్యము చేయవలయును.

నెలవారీ ఫలితములు

ఏప్రిల్ : ముఖ్యమైన పనుల కోసం స్వస్థానమును వీడి ప్రయాణములు చేయవలసి వచ్చుట, కార్యజయం. ఏప్రిల్ 15 నుండి దేహ పీడ, హృదయమున సంకటము, వేళాతిక్రమణ భోజనము, బంధు వర్గములు, స్నేహితులతో మాట పట్టింపులు కలుగును. అశ్విని నక్షత్రము వారికి ఈ మాసమంతా శుభయోగములు, తలచిన తలంపుగా కార్యజయమున్నూ, భరణి వారికి, కృత్తిక వారికి సామాన్య ఫలములు గోచరించును.

మే : మాసం ప్రథమార్ధంలో దుష్ట జనావాసము, పరస్త్రీల వలన నిందలు, వివాదములు, భయాందోళనలు, స్థానభ్రష్టం, చోరాగ్ని బాధలు, దేహహాని, సౌఖ్యము చెడుట, కాలాతిక్రమణ భోజనము, కృషి అంతంత మాత్రముగా ఉండుట, శరీరము సొంపు తగ్గుట, ద్వితీయార్ధమున ఇష్టప్రాప్తి, ధన లాభము, ఎల్లప్పుడూ ఆరోగ్యము, రత్న సంగ్రహణ వలన లాభములు, నూతన వస్తు వస్త్రలాభములు ధైర్యము, కార్యజయము, లక్ష్యసాధన కలుగును.

జూన్ : మాసము మొదటలో సంపద, మానహాని, హృదయమునందు సంకటము, శిరోవ్యథ, దుర్మార్గులతో సహవాసము, కృషి వాణిజ్యములు నిష్ఫలమగుట, వర్తక వ్యాపారములు కలసి రాకపోవుట. మతిమరపు సంభవించును. అప్పుడప్పుడు శరీర ఆరోగ్యము క్షీణించుట జరుగును. ద్వితీయార్ధమున బంధుమిత్ర సమాగమము, ఆనందము, కుమారులవలన సౌఖ్యము, కుటుంబములోని వారు ఉత్తీర్ణులై వృద్ధిలోనికి వచ్చుట, ఇష్టకార్యసిద్ధి కలుగును. సమయానికి తగినట్టు వ్యవహరించి నాయకత్వ లక్షణములు ప్రదర్శించుట జరుగును.

జూలై : మనోధైర్యముతో వ్యవహరించుట, సమస్యలకు పరిష్కారములు కనుగొనుట, వైద్య సంబంధ చదువులలో ప్రవేశములు, చదువులో ముందంజ, నిత్య సంతోషము, ఆరోగ్యము, విద్యాగోష్టియు, బంధువుల వలన బహుమానములు, కుటుంబ సౌఖ్యము కలుగును. అయితే ద్వితీయార్థములో సామాన్య ఫలితములుండును. ప్రయాణములలో ఆటంకములు, మార్గావరోధములు, ఉద్యోగులకు పై అధికారుల పెత్తనము, స్థానచలనములు, వ్యాధుల వలన తాపము, భయమున్నూ కలుగును. ధనధాన్య వృద్ధి, ఇంటియందు పనిచేసి పెట్టేవారు లభించుట, తృప్తిగా భుజించుట మొదలగునవి సంభవించును.

ఆగష్టు : విద్యా వ్యాసాంగములలో ముందంజ, అధికార యోగ్యతా, సిద్ధి, వాక్చాతుర్యముచే ఇతరులను జయించుట, తలచినవన్నీ తన ఇష్ట ప్రకారము జరుగుట, గృహమున ఆనందము, వస్తు భూషణాదులు, గృహాలంకరణ వస్తువులకు అధికముగా ధనవ్యయము చేయవలసి వచ్చుట, చేయు వృత్తిలో అధికముగా ఆదాయము వచ్చుట, మాతృసుఖము. స్వబుద్ధిచే మొదలుపెట్టిన కార్యములు ఫలవంతమగుట, లేఖకులకు, న్యాయవాదులకు తగినంత ఆదాయం కలసివచ్చుట జరుగును.

సెప్టెంబరు : మృష్టాన్న భోజనము తృప్తిగా భుజించుట, ఇంటి దగ్గర పనులను చక్కబెట్టే సేవకులు లభించుట, నూతన వస్తు వస్త్రములు కొనుగోలు చేయుట, ధన ధాన్య లాభములు కలుగును. న్యాయ సంబంధమగు కోర్టు విషయములు ఒక కొలిక్కివచ్చుట, వ్యవహారజయము కలుగుట. యత్నకార్యసిద్ధి, స్నేహితుల వలన ఇబ్బందులు, శరీరమున సోమరితనము పెరిగి చైతన్యము తగ్గుట, శత్రుపీడా, జ్ఞాతులతో విరోధము.

అక్టోబరు : నెలారంభములో వ్యథ, దుఃఖము, బంధువులు వలన ఇబ్బందులు, గృహ వాతావరణము ప్రశాంతత లేకుండుట, పనుల ఒత్తిడి, స్వల్ప అనారోగ్యము తదుపరి ద్వితీయార్థములో శత్రుక్షయం, సుఖజీవనము, రాజదర్శనము సమాజములో గౌరవము ధనలాభము, హుషారుగా ఉండుట, షష్ఠరాశియందు రవి సంచార కాలములో యత్నకార్యసిద్ధి కలుగును. తలచిన తడవుగా కార్యసిద్ధి, ఉద్యోగులకు రాయితీలు లభించును. వృత్తి వ్యాపారము వారికి అధిక ధన లాభములు కల్గును. రైతులకు అధిక దిగుబడుల వలన లాభములు. ఆశించిన పనులు పూర్తగును. వైద్య వృత్తిలోని వారికి అధిక ఆదాయము కల్గును.


నవంబరు : నెలారంభములో ఉత్సాహమును భంగము చేయు కార్యములు చేయుట ఇంటా బయటా సరైన వాతావరణము లేకుండుట, చోరుల వలన, అగ్ని వలన భయము, స్వల్పముగా భుజించుట, కుజుడు షష్ఠ స్థానమున ఉండుటచే ధనలాభములు, వస్త్రలాభము, మనోల్లాసము కల్గుట, పుణ్య సంప్రాప్తికై తీర్థయాత్రలు చేయుట, కీర్తి ప్రతిష్టలకై ప్రాకులాడుట, తన కులాచారమును పాటించుట, నీతి నియమములను పాటించుట, గృహలాభము కలుగును.

డిశెంబరు : ఊపిరితిత్తులు, శ్వాసకోశ సంబంధ వ్యాధులచే వైద్యులను సంప్రదించవలసి వచ్చుట, తరచూ ప్రయాణములు చేయవలసి వచ్చుట, దుఃఖకరమగు మాటలు వినవలసి వచ్చుట, మనోవిచారము, అధిక ధనవ్యయము, శారీరక సౌఖ్యము తగ్గుట, తన అపరాధము లేకున్ననూ కలహము సంభవించుటకు అవకాశము ఉండుట, దేశాంతరవాసము, అప్పులవలన ఇబ్బందులు, నిషిద్ధ పదార్థములు సేవించుట వలన వాత పిత్తాది సంబంధ అనారోగ్యములు కలుగుట. సుబ్రహ్మణ్య ఆరాధన చేయుటచే ఉపశమనము.

జనవరి : అప్పుల బాధలు, దుఃఖము, అపవాదము, ఇతరులచే అవమానమునకు గురి అగుట, దోషము తొలగుటకు సుబ్రహ్మణ్య అభిషేకము చేయుట మంచిది, కార్యసిద్ధి, అష్టమస్థాన స్థిత కుజదోషమున్ననూ శుభ గురు వీక్షణముచే క్రమేపి ఇబ్బందులు తొలగును. బంధువులతో మైత్రి భావము ఏర్పడుట, వస్తుభూషణాదులు లభ్యమగుట గౌరవము పెరుగును. రాజగౌరవము, మరియు రాజ సంభాషణము, మంచి సౌఖ్యము కల్గును.

ఫిబ్రవరి : కార్యసిద్ధి, ధనలాభము ఉద్యోగులకు ప్రమోషన్లు, ఆనందభరితంగా సుఖజీవనము గృహమున శుభకార్యములు కలసివచ్చును. విద్యార్థులు ఉన్నతమైన ఆలోచనలతో నూతన ఆవిష్కరణలు చేయట ద్వారా విద్యావృద్ధి, యశోవృద్ధి, ఉన్నతి కలుగును. వ్యవసాయదారులు అధిక పెట్టుబడులు పెట్టవలసి వచ్చుట ద్వారా ఫలితములు ఆశించుట, అన్ని వర్గముల వారికి జయకరమగు సమయము.

మార్చి : ప్రథమార్ధంలో ధనలాభము, ఉత్తరార్ధంలో ధనవ్యయం, ఆరోగ్యము, అర్ధలాభము, క్షీరాన్నభోజనము, శరీరము కాంతివంతమగుట, తేజస్సు, కీర్తి, విద్య సకలకార్యములు అనుకూలమగుట, గృహమందు సంతోష సౌఖ్యములు, తలచిన కార్యములు నెరవేరి, ధనలాభము కల్గుట, వృత్తి ఉద్యోగాలలో ఉన్నతి కలుగుట, అధికార వృద్ధి కల్గును. ఇతరులపై ఆధిపత్యము సలుపుట, పరస్త్రీ సంబంధ విషయములలో ఆసక్తి పెరుగును.



వృషభ రాశి ఫలితములు

(కృత్తిక : 2,3,4 పాదములు రోహిణి : 1,2,3,4 పాదములు మృగశిర : 1,2 పాదములు)

ఆదాయం	-	8	వ్యయం	-	8
రాజపూజ్యం	-	6	అవమానం	-	6

ఈ రాశివారికి గురుడు సంవత్సరాది నుండి ఏప్రిల్ 22 వరకు ధనూరాశియందు లోహమూర్తి(ధనవ్యయము) గనూ, ఏప్రిల్ 22 లో వృశ్చికంలో ప్రవేశించి నవంబర్ 4 వరకు తామ్రమూర్తి(సామాన్యఫలితములు) గాయుండి, నవంబర్ 5వ నుండి సంవత్సరాంతం వరకు ధనూరాశిలో రజితమూర్తి (సౌభాగ్యకరముగా)గనూ సంచరించును.

శని సంవత్సరాది నుండి జనవరి 24 వరకు ధనూరాశిలోను (అష్టమ) తదుపరి సంవత్సరాంతము వరకు మకరరాశి (భాగ్యస్థాన)లో రజితమూర్తిగనూ సంచరించును.

రాహువు సంవత్సరాది నుండి సంవత్సరాంత్యము వరకు వృషభరాశిలోను, కేతువు సంవత్సరాది నుండి సంవత్సరాంత్యము వరకు ధనూరాశి (అష్టమ) లోను సంచరించును. గురుని అష్టమరాశి సంచారం సంవత్సర ప్రారంభంలోను, సంవత్సరాంత్యములోను దోషము. స్థాన చలనము, అనారోగ్యము, వృధా ప్రయాణములు, ధన నష్టం. సంవత్సరం మధ్యలో సప్తమ రాశి సంచారం శుభములను కలుగజేయును. శని అష్టమ రాశి సంచారం అనారోగ్యం, స్థాన చలనం, ధన నష్టములను కలుగజేయును. రాహువు కుటుంబ స్థాన సంచారము వలన కలహములను కలుగ జేయును. కేతువు అష్టమ రాశి సంచారం అనారోగ్యం, స్థాన చలనం ధన నష్టములను కలుగజేయును. రాహువు కుటుంబ స్థాన సంచారము వలన కలహములను కలుగజేయును. కేతువు అష్టమ రాశి సంచారం అనారోగ్యం, స్థాన చలనం ధన నష్టములను కలుగజేయును. గురుని అష్టమ స్థాన సంచార దోష నివారణకు గురువారం శివునకు అభిషేకం చేయించి 1 ¼ kg శనగలను దానమివ్వ వలయును. ఈశ్వర, దత్తాత్రేయ, సాయిబాబా స్తోత్రములను పాటించవలయును. అష్టమ స్థాన శని సంచార దోష నివారణకు మందపల్లిలో శివాభిషేకం చేయించి తిల దాన మివ్వవలయును. రాహువు కుటుంబ స్థాన సంచార దోష నివారణకు శుక్రవారం సుబ్రహ్మణ్య స్వామికి అభిషేకం, పార్వతి దేవికి కుంకుమపూజ జరిపించి 1 ¼ kg మినుములను దానమివ్వ వలయును. కేతువు అష్టమ స్థాన సంచార దోష నివారణకు సుబ్రహ్మణ్య స్వామికి అభిషేకం, పార్వతి దేవికి కుంకుమపూజ జరిపించి మంగళవారం 1 ¼ kg ఉలవలు దానమివ్వవలయును. పార్వతీ స్తోత్రములను, పఠింపవలయును.

ఏ రంగములోని వారికైనను ఈ సంవత్సరము ఈ రాశి వారు తగిన విధముగా జాగ్రత్తగా చరించ వలయును. శుభ ఫలితములు ఆశించినంతగా లేవు. ఈ రాశివారికి అదృష్టసంఖ్య 6,3,4,5,8 తేదీలు సంఖ్యలు బుధ, శుక్ర, శని వారములు కలసిన యోగ ప్రదములు.

నెలవారీ ఫలితములు

ఏప్రిల్ : ఈ మాసములో కృషీవలులకు ఆశించిన ఆదాయము వచ్చును. అన్ని వర్గముల వారికి ఆదాయమునకు లోటుండదు. రియల్ ఎస్టేటు వ్యాపారులకు కలసివచ్చు సమయము, జ్వరము, కత్తులచే శరీరము గాయపడుట, చర్మ సంబంధ అనారోగ్యము, అంటువ్యాధులకు గురి అగుట, శరీరమున గాయములు, మచ్చలు ఏర్పడుట, ఏప్రిల్ 12వ తేదీ నుండి ఆరోగ్యము బంధు మిత్రులతో సుఖ సంతోషముగా ఉండుట, అధిక ధనాదాయము, మనస్సున సంతోషము, యశోవృద్ధి, సమాజములో గౌరము ఉన్నత స్థానములు పొందెదరు.

మే : ఈ మాస ప్రారంభములో ధన సంపాదన, భాగ్యవృద్ధి తదుపరి వేళను అతిక్రమించి భుజించుట, అసౌఖ్యము, విపత్తులు సంభవించుట, స్థానచలనము, ద్రవ్యము ఖర్చగుట, దుర్జన సావాసము, సజ్జనులను వీడుట, ఇతరులచే తిట్లు, 10వ తేదీ నుండి స్త్రీ సంగమము, యత్నకార్య సిద్ధి, వస్త్ర వస్తు భూషణాదుల లభ్యత, భార్యా సుతులతో సంతోషముగా ఉండుట, మంగళప్రదము ఐశ్వర్యప్రదము, చాతుర్యము, వాగ్ధాటి ప్రదర్శించి ఇతరులపై ఆధిపత్యము సాధించుట జరుగును. ధార్మిక విషయములకై ధనము వ్యయము చేయుట ఉదారత ప్రదర్శించుట.

జూన్ : శిరోభారము, తల, మెడ నరముల సంబంధ స్వల్ప అనారోగ్యము, నెల ప్రారంభములో అనారోగ్యము, స్వల్ప ఆదాయము, ఇతరుల వ్యవహారములలో తలదూర్చి భంగపడుట, వాక్కును అదుపులో ఉంచుకొనలేకపోవుట జరుగును. 15వ తేదీ నుండి ఇష్టప్రాప్తి, సజ్జనగోష్ఠి, తదుపరి 22వ తేదీ నుండి అధిక ధనలాభములు, స్త్రీలతో సంభాషణము, శరీర సౌఖ్యము, కీర్తి కల్గును. కోర్టు వ్యవహారములు నిలిచియుండుట, వ్యవహార ప్రతిబంధకములు మాత్రము కొనసాగును. అపరిచిత వ్యక్తులతో అధిక ప్రసంగముల వలన ఇబ్బందులు కల్గును.

జూలై : కృషి వాణిజ్యం అంతంత మాత్రంగా ఉంటాయి. 17వ తేదీ నుండి మెరుగు అవుతాయి. మాతృ సౌఖ్యము, స్వబుద్ధిచే ఉపక్రమించబడిన కార్యములందు జయము, ఆరోగ్యము సౌఖ్యము, శరీరపోషణ, అలంకరణ వస్తువుల యందు ఇష్టత, ప్రభుత్వ ప్రశంసలు, ఉద్యోగములో వృద్ధి, జీతము పెరుగుట, ధనవస్త్ర లాభములు, దారాపుత్రుల వలన సౌఖ్యము, విద్యా విషయంలో ముందంజ, గణితము, ఎకౌంట్స్‌లో ప్రతిభ చూపుట, స్త్రీ సంభాషణము సంభవించును.

ఆగష్టు : నెల మొదటి వారములో సౌఖ్యము, ఆరోగ్యము, తల్లికి సుఖము, చదువులో ముందంజ, తగిన చొరవచూపి ఇతరులను రక్షించుట, పై అధికారుల మన్ననలు, ధైర్యము, చొరవతో కార్యభారమును మోసి తన సంస్థలను ముందుకు నడిపించుట, ఇష్ట కార్యసిద్ధి అనగా ప్రమోషన్, ఆశించిన ప్రయోజనము నెరవేరుట, మాసాంతంలో బుద్ధిమాన్యము వలన తగిన ఆర్థిక ప్రయోజనము పొందలేకపోవుట, పిల్లల విషయమై ఉన్నత సాంకేతిక చదువులకై ఆరాటపడుట.

సెప్టెంబరు: మార్గావరోధములు, అలసట, వాహనములు, గృహమున వస్తు సామగ్రి మరమ్మత్తులు వలన అధిక ధనవ్యయములు, స్నేహితులతో వృధాగా సమయము గడపుట, వృత్తివ్యాపారములలో ఆశించిన ఫలితములు లేకపోయిననూ ఒక మోస్తరు లాభములు వచ్చును. విద్యార్థులు ఉన్నత విద్యలలో రాణించి శాస్త్ర సాంకేతిక సముపార్జన చేయుట, వ్యవసాయదారులకు పైరు పంటలు కలసి వచ్చును. పెట్టుబడి దారులకు ఆశించిన ఫలితములుండవు. ఆర్థిక లావాదేవీలు కోర్టు వ్యవహారములు నిలచి ఉండును.

అక్టోబరు : పుణ్యక్షేత్రములు నందర్శించుట, వ్రతములకు పుణ్యకార్యములకు దానధర్మములు చేయుట ద్వారా ధనవ్యయము సమయానుకూలముగా వర్తించి విపత్తుల నుండి బయటపడుట, ఇతరులను ప్రోత్సహించి వారికి తగిన సాయము చేయుట, విద్యావినోద సౌఖ్యంచ రిపు స్థాన గతే బుధేఃవిద్యార్థులు క్రమశిక్షణతో విద్యా వినోదముల యందు పాల్గొని శ్రమించి ఉన్నతి పొందుదురు. ఆహార వ్యవహారములలో నియమ పూర్వకముగా ఉండుట జరుగును. పరిశుభ్రమగు వస్త్రములు ధరించి నూతనోత్సాహముతో నుండగలరు.

నవంబరు : ప్రయత్నించిన కార్యములు నెరవేరును. కార్యజయము కల్గును. కొత్తగా భూమి కొనుగోలు చేస్తారు. ధర్మసిద్ధి, నిరంతరమూ కృషిచేసి మంచి ఫలితములు సాధించెదరు. వ్యవసాయ దారులకు పెట్టుబడుల తాకిడీ ఎక్కువైననూ ఆశాజనకముగా వాతావరణముండును. విద్యార్థులు శ్రద్ధ వహించి పరీక్షలలో నెగ్గుకు రాగలరు. పూర్వపు మిత్రులతో సంభాషణము ద్వారా సంబంధ బాంధవ్యములు పెంచుకుంటారు.

డిశెంబరు : ఈ మాసములో శుక్రుడు జన్మరాశికి 8,9 స్థాన సంచారము వలన గొప్ప సౌఖ్యము, బంధు మిత్ర సమాగమము, ఉన్నత అధికారులను కలియుట, మీ కృషిని వారు ప్రశంసించి బహుమానములు పొందుట. ధనలాభము, ధనము నిల్వ చేయుట, గురువులయందు భక్తిభావముతో యుండుట, వారి ఆశీస్సులు లభించుట, సకలకార్య సిద్ధి, సమస్త సన్మంగళములు కలుగుట సంగీత వాద్య కళాకారులు, గాయకులు, సన్మానములు పొందెదరు. దూర ప్రయాణములు చేయవలసి వచ్చుట జరుగును. సంతానముపై శ్రద్ధ వహించుట మంచిది. సిద్ధ మంగళ స్తోత్ర పారాయణ ఉపయుక్తముగా యుండును.

జనవరి : తన స్వగ్రామమును వీడి దూరప్రాంత ప్రయాణములు చేయవలసివచ్చుట చేత అలసట, మానసిక స్థిరత్వము తగ్గుట, ఆస్మా, శ్వాసకోస సంబంధ వ్యాధులకు గురి అయ్యే ప్రమాదముంది. దూరపు ప్రయాణములు, వినోదములు సాధ్యమైనంత తగ్గించుకొనుట మంచిది. భార్యాసంతతి ఆరోగ్యము పైకూడా శ్రద్ధ వహించుట ముఖ్యము. భోజన సౌఖ్యము తగ్గుట, ఇతరులచే అపవాదములు కల్గుట ఇవి సంభవించును. సుబ్రహ్మణ్య ఆరాధనచే ఉపశమనము కల్గును.

ఫిబ్రవరి : గృహ, వాహనముల నిమిత్తము ఋణములు చేసినవారు మొదటివారంలో ధన విషయమై ఇబ్బందిపడే అవకాశం ఉంది. ప్రథమార్ధంలో కన్నా ద్వితీయార్ధం అనుకూలం. సప్తమ, అష్టమ స్థాన స్థిత కుజుని దోషముచే విపత్తులను ఎదుర్కొన వలసి వచ్చును. రహదారి ప్రయాణములలో జాగ్రత్త వహించుట మంచిది. వేగము కన్నా ప్రాణము మిన్న అన్న విషయం గుర్తుంచుకోండి. విద్యార్థులు వక్తృత్వపు పోటీలలో వాగ్ధాటి ప్రదర్శించి అందరి మన్ననలు పొంది బహుమతులు గెలుచుకుంటారు. క్రీడాకారులు నైపుణ్యం పెంచుకుంటారు.

మార్చి : ఆయుధముచే కొట్టబడుట, గాయపడుట అవకాశం ఉన్ననూ ప్రమాదం నుంచి బయట పడతారు. అయిననూ జాగ్రత్త వహించుట ముఖ్యము. గృహమున శుభకార్య శోభ ఆవరించి ఉంటుంది. ధనలాభము కల్గుతుంది. సమస్త దోషములు తొలగి సకలైశ్వర్యములు పొందెదరు. ఈ మాసం రెండవ భాగంలో హుషారుగా ఉంటారు. ఇతర దేశం వీసా మొదలగు విషయములలో జయించుకొస్తారు. పుత్రపౌత్ర ప్రవర్ధనం ధనధాన్య వివర్ధనం కల్గుతుంది. మోసగాళ్ళు మీ దగ్గర జేరే అవకాశం ఉంది. సుబ్రహ్మణ్య ఆరాధన సదా సర్వదా శ్రేయస్కరం.



మిథున రాశి ఫలితములు

(మృగశిర : 3,4 పాదములు ఆరుద్ర: 1,2,3,4 పాదములు పునర్వసు : 1,2,3 పాదములు)

ఆదాయం	- 11	వ్యయం	- 5
రాజపూజ్యం	- 2	అవమానం	- 2

ఈ రాశివారికి గురుడు సంవత్సరాది నుండి ఏప్రిల్ 22 వరకూ ధనూరాశియందు తామ్రమూర్తి (సామాన్యఫలితములు) గనూ, ఏప్రిల్ 22లో వృశ్చికంలో ప్రవేశించి నవంబర్ 4 వరకు సువర్ణమూర్తి (సర్వ సౌఖ్యములు)గాయుండి, నవంబర్ 5వ తేదీ నుండి సంవత్సరాంతం వరకు ధనూరాశిలో లోహమూర్తి (ధనవ్యయము)గనూ సంచరించును. శని సంవత్సరాది నుండి జనవరి 24 వరకు ధనూరాశిలోను తదుపరి సంవత్సరాంతము వరకు మకరరాశిలో లోహమూర్తిగనూ సంచరించును. రాహువు సంవత్సరాది నుండి సంవత్సరాంత్యము వరకు మిథునరాశిలో సంచరించును. కేతువు సంవత్సరాది నుండి సంవత్సారాంత్యము వరకు ధనూరాశిలో సంచరించును. గత సంవత్సరము నుండి వైవాహిక విషయములలో ఇబ్బందిపడినవారికి ఏప్రిల్ నుండి దోషములు తొలగి క్రమేపి మెరుగవును. గురుని షష్ఠ రాశిసంచారం వలన దుఃఖములను, కలుగజేయును. సప్తమరాశి సంచారం ఆరోగ్యం, ధన లాభములను కలుగజేయును. శని అష్టమ రాశి సంచారం స్థాన చలనములను, ధన నష్టములను, అపమృత్యుభయమును కలిగించును. రాహువు మిథునరాశి సంచారం వలన భయాందోళనలను, స్థానచలనం, అనారోగ్యమును, ధన నష్టమును కలుగజేయును. కేతువు ధనూరాశి సంచారం మానసిక భయాందోళనలను, కళత్ర మూలక నష్టములను కలుగజేయును. ఈ రాశి వారికి సంవత్సరము ఉత్తరార్ధములో గురు బలము మాత్రము కలదు. శని, రాహు, కేతువుల బలములు లేవు. ఈ సమయమున శని బలము లేకపోవుటచే ఈ రాశివారికి శుభాశుభ మిశ్రమ ఫలములు. విద్యార్థులు కేవలము ఉత్తీర్ణులగుదురు. ఉపాధ్యాయులకు సంవత్సర ఉత్తరార్ధములో స్థానచలన సూచనలు, అధికారులచే నిందలు పడవలసివచ్చును. రాహు కేతువుల బలములు లేకపోవుటచే సంవత్సర ప్రారంభము నుండి అంత్యము వరకు స్థానచలన, అనారోగ్య సూచనలు, ధన నష్టము, నరముల బలహీనత కలుగును. వ్యవసాయదారులకు రెండవ పంట మాత్రము కలసివచ్చును. వ్యాపారస్తులు ధన నష్టమును పొందుదురు. న్యాయవాదులు, వైద్యులు, సినీయంత్ర పరిశ్రమలు, గాయకులు, నాటక వృత్తి పనివారలకు శుభాశుభ మిశ్రమ ఫలితములు. రాజకీయ నాయకులకు సంవత్సర ఉత్తరార్ధములో గౌరవములు కలుగును. ఈ రాశి స్త్రీ పురుషులకు వివాహం కానివారికి వివాహము జరుగును. ఈ రాశివారు గురుని షష్ఠరాశి సంచార దోష నివారణకు గురువారము రోజున ఈశ్వరాభిషేకము చేయించి 1¼ kg. శనగలు తగిన దక్షిణతో దానమివ్వ వలయును. శివ, దత్తాత్రేయ, సాయిబాబా స్తోత్రములను పఠింపవలయును. శని అష్టమ రాశి సంచార దోషమునకు మందపల్లిలో అభిషేకము శనివారము రోజున చేయించి, తిలలు దానమివ్వవలయును. రాహువు మిథునరాశి సంచార (జన్మ) దోష నివారణకు శుక్రవారము రోజున పార్వతిదేవికి కుంకుమపూజ, సుబ్రహ్మణ్యస్వామికి అభిషేకము జరిపించి 1¼ kg. మినుములు తగిన దక్షిణతో దానమివ్వవలయును. కేతు దోష నివారణకు మంగళవారము రోజున సుబ్రహ్మణ్యస్వామికి అభిషేకము జరిపించి 1¼ kg. ఉలవలు తగిన దక్షిణతో దానమివ్వవలయును. సుబ్రమణ్య, పార్వతి చండీస్తోత్రములను పఠించ వలయును.

ఈ రాశి వారికి అదృష్ట సంఖ్య 5,1,3,6,8 సంఖ్యలు ఆది, గురు, శుక్ర వారములు కలసిన యోగ ప్రదములు.

నెలవారీ ఫలితములు

ఏప్రిల్ : ఉన్నత విద్యలలో రాణించుట, పెద్దల మన్ననలు పొందుట, బంధు మిత్ర సమాగమము, ఆరోగ్యము, అధికారవృద్ధి, దుస్వప్న దోషపరిహారమునకు నువ్వుల దీపం వెలిగించుట మంచిది. మాసాంతములో పెద్దల అండ, ధనలాభము సంతోషము, కీర్తిలాభము కల్గును.

మే : ధన ధాన్య వివర్ధనము, పుత్రపౌత్ర ప్రవర్ధనము, ఇంటియందు నిత్యోత్సవము, కులాచారము పాటించుట, ఇతరులపై ఆధారపడక స్వప్రజ్ఞతో ధన లాభములు పొందుట, పోటీ పరీక్షలలో రాణిస్తారు. ఇష్టకార్యములు సిద్ధించుట, క్షీరాన్న భోజనము, శరీర కాంతి, మాసాంతములో ఇతరులపై అనుమానము, సామాన్య ఫలములు.

జూన్ : స్థానచలనము వలన భయాందోళనలు, ధనవ్యయము, క్రోధము, తన క్రిందివారిని అనుమానించుట, తగిన కార్యములలో తలదూర్పుట, ఇతరులపై నిందలు, చెడుసావాసములు, నీచత్వమునకు దిగుట, ఇతరులతో వాగ్వివాదములు, కుటుంబ విషయాలు మాత్రము ప్రోత్సాహకరముగా ఉండును.

జులై : ధనవ్యయము, క్రోధము, శిరోవేదన, వర్తక వ్యాపారములలో మోస్తరు లాభములు, కుటుంబ ఖర్చులు పెరుగుట, పంటలకు ధనవ్యయములు, నేత్రములకు శస్త్రచికిత్సలు వైద్యులను సంప్రదించవలసి వచ్చుట, పరస్త్రీలతో సంభాషణము, ప్రయత్నించిన కార్యములు సఫలమగుట.

ఆగష్టు : శరీరమున రోగములు తొలగి సుఖముగా ఉండుట, ఆరోగ్యము, మనస్సున ఆనందము, నూతన వస్తు వస్త్రములకు ధనవ్యయము, మణుల మూలకముగా ధన ప్రాప్తి, సద్దోష్టి, దారాపుత్రులవలన సౌఖ్యము, వారి ఉన్నతికి ఆనందించుట, ధైర్యముగా కార్య నిర్వహణ చేసి అందరీ మన్ననలు పొందెదరు.

సెప్టెంబర్ : పుణ్యకార్యములలో పాల్గొనుట, తమవంతు విరాళములు ఇచ్చుట, ఇతరులకు మార్గదర్శకము చేయుట, సభలలో వాగ్ధాటి ప్రదర్శించి అందరి అభినందనలు చూరగొనుట, ధైర్య సాహసములు ప్రదర్శించుట, రాజకీయముగా లబ్ధి పొందుట, ప్రయాణములు వాయిదా వేయుట మంచిది.

అక్టోబర్ : దైవిక కార్యక్రమములలో పాల్గొనుట, విందు వినోదములు, పాత బాకీలు వసూలు అగుట, విద్యా వినోద సౌఖ్యములు, సంతానము వృద్ధిలోనికి వచ్చుట, విద్యార్థులు శ్రమించి విద్యా ఉన్నతి, ఇంటిని బాగుచేయించుటకు ప్రయత్నములు చేయుట, దుర్గా పూజచే ఆత్మ సంతుష్టి.


నవంబర్: భార్యా సంతతికి మేలు కల్గుట. ధన సంప్రాప్తము, వ్యవహార ప్రతిబంధకములు తొలగును. వ్యవసాయ దారులకు అధిక దిగుబడులు వచ్చి ధనధాన్యలాభములు కల్గును. తీర్థ యాత్రలు పుణ్యక్షేత్ర సందర్శనము సంప్రాప్తమగును. అగ్ని ప్రమాదముల నుండి జాగ్రత్త వహించుట ముఖ్యము. రుద్రాభిషేకములు చేయుటచే వృద్ధినొందెదరు.

డిసెంబర్: వ్యవసాయదారులకు పైరుపంటలు కలసివచ్చును. అధిక దిగుబడులచే ధన ధాన్య లాభములు, వృత్తివ్యాపారములు కలసివచ్చుట, బంధువుల నుండి శుభవార్త శ్రవణము, కళ్యాణాది శుభకార్యాలలో పాల్గొనుట, మాసాంతములో శారీరక శ్రమ, వత్తిడి శ్రీ వేంకటేశ్వరుని దర్శనముచే చిక్కుల నుండి ఊరట కల్గుతుంది.

జనవరి : కొత్త సంవత్సరములో శుభారంభము చేస్తారు. రాజ దర్శనముపై అధికారుల అండ మీకుంటుంది. అన్నివైపుల నుండి విజయం మిమ్ములను వరిస్తుంది. భూగృహ స్థిరాస్తులు వృద్ధి చేస్తారు. వస్తు వస్త్రలాభములు కలుగుతాయి. గురుభక్తి, స్వధర్మాచరించుట వలన చిత్తశుద్ధి, సౌఖ్యము కలుగుతాయి.

ఫిబ్రవరి : సూర్య నమస్కారములు చేయుట, శరీరము కాంతివంతమగుట, దేహారోగ్యము, శరీర పుష్టి, ధర్మసిద్ధి, కార్యసాధకులగుదురు. భార్యకు అనారోగ్యము, వైద్యులను సంప్రదించవలసి వచ్చుట, ఔషధ సేవనము చెడుపనుల వలన తోడబుట్టిన వారిచే మాటలు పడవలసి వచ్చును.

మార్చి : మాసారంభములో శ్వాసకోశ సంబంధ ఇబ్బంది యున్ననూ అధిగమించి ఆరోగ్యము సక్రమమగును. ఇతరుల విషయములలో జోక్యము, నాయకుల మధ్య పోటీ విషయములలో ఆచీతూచి వ్యవహరించుట మంచిది. అధికార యోగం కలుగుతుంది. వృత్తి ఉద్యోగాలలో రాణిస్తారు. పిల్లల పట్ల శ్రద్ధ కనబరుస్తారు.



కర్కాటక రాశి ఫలితములు

(పునర్వసు : 4వ పాదము పుష్యమి : 1,2,3,4 పాదములు ఆశ్లేష: 1,2,3,4 పాదములు)

ఆదాయం	-	5	వ్యయం	-	5
రాజపూజ్యం	-	5	అవమానం	-	2

ఈ రాశివారికి గురుడు సంవత్సరాది నుండి ఏప్రిల్ 22 వరకూ ధనూరాశియందు సువర్ణమూర్తి (సర్వ సౌఖ్యములు)గనూ, ఏప్రిల్ 22లో వృశ్చికంలో ప్రవేశించి నవంబర్ 4 వరకు రజితమూర్తి (సౌభాగ్యకరముగా)గాయుండి, నవంబర్ 5వ నుండి సంవత్సరాంతం వరకు ధనూరాశిలో తామ్రమూర్తి(సామాన్యఫలితములు)గనూ సంచరించును. శని సంవత్సరాది నుండి జనవరి 24 వరకు షష్ఠరాశి ధనుస్సులోను తదుపరి సంవత్సరాంత్యము వరకు మకరరాశి (సప్తమం)లో తామ్రమూర్తిగనూ సంచరించును.

రాహువు సంవత్సరాది నుండి సంవత్సరాంత్యము వరకు మిథున (వ్యయ) రాశిలో సంచరించును. కేతువు సంవత్సరాది నుండి సంవత్సారాంత్యము వరకు ధనూరాశి (షష్ఠ) రాశిలో సంచరించును. గురుని షష్ఠ రాశి సంచారం అనారోగ్యం, స్థాన చలనం, ధన నష్టం, శత్రు ఋణబాధలను కలిగించును. గురుని పంచమ రాశి సంచారం సంపదలను, పుత్ర మూలక సుఖములను కలిగించును. శని షష్ఠరాశి సంచారం ధనమును, ధైర్యమును కలిగించును. సప్తమరాశి సంచారం ధైర్యమును కలిగించును. "షష్ఠరాశి గతౌ శనీ ధనదాన్యాభి వృద్ధింప బంధు సంతోషవర్ధనం" అనుటచే ధనధాన్య లాభములు ఇంట బంధువుల సందడి, వారి ప్రశంసలు ఆనందము కల్గును. రాహువు వ్యయరాశి సంచారం ఋణ, రోగ, పీడలను, స్థాన చలన ధన నష్టములను కలిగించును. కేతువు షష్ఠ రాశి సంచారం సంతోషమును, సుఖమును కలుగజేయును. ఈ రాశి వరకు సంవత్సర పూర్వార్ధములో గురు బలము కలదు. శనిబలము పూర్తిగా కలదు. కేతు బలము కలదు. కావున వ్యవసాయదారులకు మొదటి పంట అనుకూలించును. రెండవ పంట సామాన్యం. వ్యాపారస్తులకు సంవత్సర పూర్వార్ధములో

బాగుండును. ఉత్తరార్ధము సామాన్యం, గాయకులు, నటకులు, వైద్యులు పౌల్ట్రీస్, మత్స్య పరిశ్రమ, వృత్తి పనివారలకు, న్యాయవాదులకు, రాజకీయ నాయకులకు, పాడి పరిశ్రమ, మొదలగు అన్ని రంగముల వారికి సంవత్సరము పూర్వార్ధములో నవంబరు నెలాఖరు వరకు బాగుండును. ఉత్తరార్ధములో అన్ని రంగముల వారు జాగరూకతతో వ్యవహరించవలయును, ఐశ్వర్యం, అధికారం, పలుకుబడి మొదలగు అన్ని విషయములలో పురోగమనము ఉన్ననూ, కుటుంబపరంగా కొంతమేర నిరాశ, కొంతకాలం వ్యథ అనుభవించవలసి ఉండును. గురుని షష్ఠరాశి సంచార దోషమునకు గురువారము రోజున శివాభిషేకము చేయించి 1 ¼ kg శనగలు తగిన దక్షిణతో దానమివ్వ వలయును. రాహువు వ్యయరాశి సంచార దోష నివారణకు ఒక శుక్రవారము సుబ్రహ్మణ్యస్వామికి అభిషేకము, పార్వతిదేవికి కుంకుమపూజ జరిపించి 1¼ kg మినుములు తగిన దక్షిణతో దానమివ్వవలయును. శివస్తోత్రములు, పార్వతి స్తోత్రములు, సుబ్రహ్మణ్య స్తోత్రములు పఠింప వలయును.

ఈ రాశి వారికి అదృష్ట సంఖ్య 2,4,6,8,9 తేదీలు సంఖ్యలు ఆది,సోమ,శుక్ర, శనివారములు కలసిన మరింత యోగాదాయకము.

నెలవారీ ఫలితములు

ఏప్రిల్ : కొత్త సంవత్సరములో సమయస్ఫూర్తితో వ్యవహరించి శుభారంభము చేస్తారు. అధికార హోదా పెరుగుట, రాజ దర్శనము ప్రభుత్వ సన్మానములు, ధనలాభములు మిమ్ములను వరిస్తాయి. మీ ప్రత్యేకమగు స్థానం మీరు నిలబెట్టుకుంటారు. సమస్త ఐశ్వర్యములు కల్గును.

మే : ప్రభుత్వ విషయములకై నిరంతర ప్రయాణములచే శారీరక శ్రమ వత్తిడి కల్గుతుంది. ధనలాభము వస్తుంది. ఒక ప్రణాళిక ప్రకారము పనిచేసి కార్యభారము మోసి విజయం సాధించుట, విదేశీ, దూరపు చుట్టములు మీ సహాయార్థం వచ్చి మిమ్ములను కలిసి లబ్ధి పొందుతారు. సంతానం గురించి శుభవిషయములు వింటారు.

జూన్ : ఈ నెలారంభం శుభకార్య వేడుకలతో మొదలవుతుంది. భూమి కొనుగోలు చేసే అవకాశం లేకపోలేదు. నెల ద్వితీయార్ధములో దూరప్రాంత పర్యటనలు, ధనము ఖర్చు, తీర్థయాత్రాఫలము దానధర్మములు, తన వలన బంధు మిత్రులకు సుఖం, గౌరవం కలుగుతాయి. స్త్రీల వలన సౌఖ్యము చెడుట. పోటీ పరీక్షలలో విద్యార్థులు విజయం సాధించడం.

జులై : స్థానచలనము, బంధువులకు అనారోగ్యము, విపత్తులు సంభవించుట, సౌఖ్యము లేకుండుట, క్రిందివారిపై ద్వేషము, క్రోధము, అకాలభోజనములు, దేహమున కురుపులు, గాయబడుట, కుటుంబ అవసరములకు విపరీత ఖర్చులు, అస్తిమితము, ఇతరులచే పీడింపబడుట సేద్యము తరుగుట మొదలగునవి సంభవించును. శ్రీ వేంకటేశ్వర, సుబ్రహ్మణ్య ఆరాధనచే ఉత్తమ ఫలితాలు కల్గును.

ఆగష్టు : వృధా ప్రయాసలతో కాలము వెల్లబుచ్చుట, స్నేహితుల వలన ఇబ్బందులు, ధనవ్యయము, అస్థిమితము, చేసిన బాకీలు తీరకుండుట, ధనము వృధాయగుట, కృషి వాణిజ్యములు పౌల్ట్రీ వ్యాపారములు అంతంత మాత్రముగా ఉండుట, విద్యా విషయాలలో సంతానమునకు కలసి వచ్చుట, వ్యవహారవజయం.

సెప్టెంబర్ : హుందాగా దర్జాగా వ్యవహరించడం, ఇతరుల అవసరాలకు బాసటగా నిలబడడం, బంధు మిత్రులకు ఖర్చులు చేయడం, అనవసరపు డాంభికం ప్రదర్శించి చేతి చమురు వదుల్చుకోవడం కూడా లేకపోలేదు. భూమి కొనుగోలు చేయడం, సంతానం యొక్క ఉద్యోగ ప్రయత్నములు సఫలీకృతం అవడం. మీరు సమయం వృథా చేయకుండా మాసాంతం వరకు అనుకున్న ముఖ్య కార్యము సాధించగలరు.

అక్టోబర్ : ధార్మిక కార్యక్రమాల్లో ఆనందంగా పాలుపంచుకోవడం, ఆదాయమార్గములు మెరుగుపడటం, సత్యవాక్కులు, వాక్సుద్ధి పెంపొందుట, యజ్ఞయాగాది క్రతువులు నిర్వహించడం, సమాజం ఉన్నతికి ప్రయత్నించడం, నాయకత్వ లక్షణాలు ప్రదర్శించి ఇతరులకు ఆదర్శంగా ఉండడం, కుటుంబానికి ప్రణాళికను రూపొందించుకొని ముందుకు సాగగలరు.


నవంబర్ : మిత్రుల సుఖ సంతోషాల్లో పాలుపంచుకోవడం, వారి ఆర్థిక నిర్వహణకు ఆసరాగా తోడ్పడం, ఎదురెళ్ళి ఉపకారం చేయడం, ధనధాన్య లాభము, భూ గృహ లాభములు కలుగుతాయి. ఇంటా బయటా మంచి వాతావరణం తలచిన పనులు నెరవేరుతాయి. తల్లికి సుఖ సంతోషములకు కారకులౌతారు. సోదర సోదరీ వర్గం అండ మీకు ఎల్లప్పుడూ ఉంటుంది.

డిసెంబర్ : పంటలు కలసివచ్చుట, కృషి వాణిజ్యములలో అత్యున్నత ఫలితాలు సాధించుట, ఇతరులకు సమయానికి ఆసరాగా నిలచుట, ఎంతటి కార్యమునైననూ అవలీలగా సాధించగలరు. ధనధాన్య లాభములు కల్గుతాయి. జల సంబంధ వృత్తులవారికి అధికాదాయం కల్గుతుంది.

జనవరి : ఇరువర్గాల మధ్య మధ్యవర్తిత్వము నెరపి సయోధ్యను సుగమము చేస్తారు. దూరప్రయాణాలు చేస్తారు. విందు వినోదాలలో పాల్గొంటారు తద్వారా ధనవ్యయం, విద్యార్థులు శ్రమించి పరీక్షలలో ఉత్తీర్ణులౌతారు. కృషి, వాణిజ్యం అనుకూలం, చేపల చెరువులవారికి, రియల్ ఎస్టేటు వ్యాపారులకు ధనలాభం కలుగుతుంది.

ఫిబ్రవరి : విధి నిర్వహణను బాధ్యతగా స్వీకరించి ముందుకు సాగిపోతారు. క్రమశిక్షణ పాటించి అందరికీ ఆదర్శప్రాయులౌతారు. అమ్మవారు, పొంగు చూపడం లాంటి అంటువ్యాధులు సోకే అవకాశం ఉన్నది. అంటూ వ్యాధుల బారిన పడకుండా ఆరోగ్యాన్ని పరిరక్షించుకోవడం అవసరం. సుబ్రహ్మణ్య ఆరాధన ఉపయుక్తంగా ఉంటుంది.

మార్చి : సమాజంలో పెద్దల ఆధరాభిమానాలు మీమీద పెరుగుతాయి. మీమీద వత్తిడి కూడా పెరుగుతుంది. అయినా లెక్కచేయక ముందుకు సాగగలరు. కుటుంబపరంగా ముందంజ వేస్తారు. చర్మసంబంధ వ్యాధుల బారినపడే అవకాశం ఉంది. రాహుగ్రహ ఆరాధన మేలు చేస్తుంది. దూరప్రాంతాల నుండి వ్యక్తులు మీ దగ్గరకు వస్తారు. మీరు దూర ప్రయాణాలు చేసే అవకాశం లేకపోలేదు.



సింహ రాశి ఫలితములు

(ముఖ : 1,2,3,4 పాదములు పుబ్బ : 1,2,3,4 పాదములు ఉత్తర : 1 వ పాదము)

ఆదాయం	**-**	**8**	**వ్యయం**	**-**	**14**
రాజపూజ్యం	**-**	**1**	**అవమానం**	**-**	**5**

ఈ రాశివారికి గురుడు సంవత్సరాది నుండి ఏప్రిల్ 22 వరకూ ధనూరాశియందు రజితమూర్తి (సౌభాగ్యకరముగా) గనూ, ఏప్రిల్ 22లో వృశ్చికంలో ప్రవేశించి నవంబర్ 4 వరకు లోహమూర్తి (ధనవ్యయము) గాయుండి, నవంబర్ 5వ నుండి సంవత్సరాంతం వరకు ధనూరాశిలో సువర్ణమూర్తి (సర్వ సౌఖ్యములు)గనూ సంచరించును.

శని సంవత్సరాది నుండి జనవరి 24 వరకు ధనూరాశిలో (ఐదింట) సంచరించును తదుపరి సంవత్సరాంత్యము వరకు మకరరాశిలో (షష్ఠస్థానములో) సువర్ణమూర్తిగానూ సంచరించును.

రాహువు సంవత్సరాది నుండి సంవత్సరాంత్యము వరకు మిథునరాశిలో(లాభరాశిలో) సంచరించును. కేతువు సంవత్సరాదినుండి సంవత్సరాంత్యము వరకు ధనూరాశిలో(పంచమ) సంచరించును. వీరికి సంవత్సరాది నుండి 22-4-2019 వరకు గురుని పంచమ సంచారం. శుభములను కలిగించును. ది. 22-4-2019 నుండి 5-11-2019 వరకు వృశ్చికరాశి (అర్ధాష్టమ) సంచారం సుఖలోపమును, ధననష్టమును కలిగించును. సంవత్సరాది నుండి ద. 23-1-2020 వరకు శని (పంచమ) రాశి ధనూరాశి సంచారం పుత్ర మూలక క్లేశములను, తదుపరి సంవత్సరాంత్యము వరకు మకరరాశి (షష్ఠ స్థాన) సంచారం ధన లాభం కలిగించును. రాహువు లాభరాశి సంచారం (మిథున) పూర్వ ధనలాభమును కలిగించును. కేతువు ధనూరాశి (పంచమ స్థాన) సంచారం పుత్రమూలక క్లేశములను ధననష్టమును కలిగించును. వీరికి గురుబలము అర్ధమాత్రము. శని బలము సంవత్సరాంత్యమున నామమాత్రము, రాహు బలము సంవత్సరాంత్యము పూర్తిగా కలదు. కేతుబలము లేదు కావున వ్యవసాయదారులకు రెండు పంటలు కలసివచ్చును. విద్యార్థులు అత్యుత్తమ ఫలితములను సాధింతురు. సంవత్సర ప్రారంభంలో ఉపాధ్యాయులు ఒడిదుడుకులను ఎదుర్కొనవలసి వచ్చును. న్యాయవాదులు, వైద్యులు, నాటకులు, గాయకులు, మత్స్య పరిశ్రమ, పౌల్ట్రీలు, పాడి పరిశ్రమ వ్యాపారస్తులకు, వృత్తి పనివారలకు, రాజకీయ నాయకులకు రాహుబలముచే పేరు ప్రఖ్యాతులను అర్జించి ధన లాభమును పొందుదురు. క్రీడాకారులు మంచి ప్రోత్సాహమును, లాభమును పొందుదురు. ఈ రాశివారు సంవత్సరము ప్రారంభములో ది.22-4-2019 నుండి 4-11-2019 వరకు అర్ధాష్టమ గురుని దోష నివారణకు ఒక గురువారం శివాభిషేకం చేయించి 1¼ kg శనగలు తగిన దక్షిణతో దానమివ్వవలయును. శివస్తోత్రములను, సాయిబాబా, దత్తాత్రేయ స్తోత్రములను పఠించవలయును. కేతు దోష నివారణకు ఒక మంగళవారము రోజున శ్రీసుబ్రహ్మణ్యస్వామికి అభిషేకం, శ్రీ పార్వతిదేవికి కుంకుమపూజ జరిపించి 1¼ kg ఉలవలను తగిన దక్షిణతో దానమివ్వవలయును. శ్రీసుబ్రహ్మణ్యస్వామి, శ్రీపార్వతి దేవి స్తోత్రములను పఠించవలయును.

ఈ రాశి వారికి అదృష్టసంఖ్య 1,3,4,5,9 సంఖ్యలు తేదీలు - ఆది, మంగళ,బుధవారములు కలసిన మంచిది.

నెలవారీ ఫలితములు

ఏప్రిల్ : మాసారంభంలో రాజకీయంగా పలుకుబడి సంపాదించి శుభారంభం చేస్తారు. అన్నింటా విజయం మీదే. ఈ మాసంలో కుజ గురు గ్రహాలూ అనుకూలం మీ సంతానం మీకు ప్రయోజనకారిగా ఉంటారు. మీ వ్యూహం మీకు విజయాన్ని తెచ్చిపెడుతుంది. ఉన్నతమైన అధికారం మీ స్వంతం అవుతుంది. ఆస్తమా, ఛాతీసంబంధ రుగ్మతలకు అవకాశం ఉంది.

మే : గురుబలం మీకుంది. రాజ్యలాభ స్థానాలలో రవి మీకు అధికార ప్రాప్తిని ధనధాన్య వస్త్రలాభములను కార్యసిద్ధిని సమస్త ఐశ్వర్యాలను కలుగచేస్తాడు. మీ సంతానం దినదిన ప్రవర్ధమానం చెందుతారు. పూర్వీకుల వైభవాన్ని నిలుపుతారు. మీరు ప్రయత్నించిన కార్యాలు సఫలీకృతం అవుతాయి.

జూన్ : ఉద్యోగస్తులకు స్థానచలనంతో కూడిన ప్రమోషన్లు సంప్రాప్తిస్తాయి. రాజకీయ నాయకులకు అందలం పడతారు. నెలంతా గ్రహస్థితి అనుకూలం, ఆకస్మిక ధనలాభం, తోటి మిత్రుల అభినందనలు హుషారు, పాత బాకీలు వసూలు అవుతాయి. మీరు గతంలో షేర్లుకి పెట్టిన పెట్టుబడి లాభాలను తెచ్చిపెడుతుంది.

జులై : విద్యార్థులు విద్యా విషయంలో ముందంజ వేస్తారు. గృహ నిర్మాణానికి మార్గం సుగమమవుతుంది. భోగ భాగ్యాలు అనుభవిస్తారు. సంతానం విషయంలో జాగ్రత్త వహించుట మంచిది. వారి నడవడికను గమనిస్తూ ఉండడం మంచిది. సంతానం గురించిన ఆందోళన ఉంటుంది.

ఆగష్టు : మాసారంభంలో ఆరోగ్యము ద్రవ్యలాభము, హృదయము నందు సంతోషము, బంధువులకు కష్టనష్టములు విపత్తులు సంభవించుట, వాటిల్లినప్పుడు వారికి బాసటగా నిలచుట, కాలాతిక్రమణ భోజనము, కొత్త వ్యక్తులతో పరిచయములు, మైత్రి, కీర్తి వర్ధిల్లుట, మాసాంతంలో ధన వ్యయము, సాధుజనములతో క్రోధము వలన వివాదములు కల్గే అవకాశములు నివారించుటకు ప్రయత్నం చేయండి.

సెప్టెంబర్ : ప్రయాణములో మార్గావరోధములు, రోడ్డు ప్రమాదములు, కల్గే అవకాశములున్నవి. జన్మరాశిలో పాప గ్రహ సంచార అపమృత్యు దోష నివారణకు రుద్రాభిషేకములు చేయుట మంచిది. మనోవైకల్యము, బంధువులతో విరోధము, వేళతప్పి భోజనము, ఆర్థిక నిర్వహణ సంతృప్తిగా యుండును.

అక్టోబర్ : కృషి వాణిజ్యములు అంతంత మాత్రముగా యుండును. దూరప్రయాణములు చేసిన అలసట. రెండవవారం ప్రారంభంలో స్వస్థానప్రాప్తి. సింహరాశివారికి ఈ మాసమంతయూ మిశ్రమ ఫలితములుండును. కుటుంబ సౌఖ్యము, సంయమనము పాటించి ఇతరులతో వాదములు నివారించుట, పెద్దలతో గౌరవముగా యుండుట జరుగును.

నవంబర్ : కుమారుల వలన సౌఖ్యము, శరీరము వ్యాధులు తొలగి సుఖమయ జీవనము నెరపుట, వస్తు వస్త్ర లాభములు, స్నేహితులతో కలియుట, గృహమున కళ్యాణాది శుభయోగములు, ధనప్రాప్తి, పైరు పంటలు కలసి వచ్చుటచే అధిక ఆదాయములు, సుఖము కలుగుట, అందమైన అలంకరింపబడిన ఇళ్లలో నివాసము.

డిసెంబర్ : వృత్తి వ్యాపారములలో ఆదాయమార్గములు పెరుగుట, ధనము నిల్వ జేయుట, విహారయాత్రలు విందు వినోదములలో పాల్గొనుట. సంతానము ఉత్తీర్ణతను ఆనందించుట, వారి విజయములు ఆనందాన్నిస్తాయి. ఇష్టకార్యసిద్ధి, గృహమున సేవకులు గల్గియుందురు.

జనవరి : పిత్త, వాతాది అనారోగ్యములు, శరీరమున సర్వాంగముల యందును ఉష్ణ సంబంధ ప్రణములు, సౌఖ్యము తగ్గుట, వ్యాధుల వలన తాపము, నీచ కార్యములకు పాల్పడుట, వంచనకు గురై పశ్చాత్తాపము చెందుట పూర్వపు స్నేహితులను కలసి వారి సహాయము అర్థించి వ్యవహార జయము పొందగలరు.

ఫిబ్రవరి : భూగృహ లాభములు పొందుతారు. దూర ప్రాంతములలో భూమి కొనుగోలు చేస్తారు. ఇళ్ళు నిర్మించి అధిక ధరలకు విక్రయించడం వలన లాభములు. రియల్ ఎస్టేటు వ్యాపారులకు ఇది మంచి సమయం. తగాదాలను పరిష్కరించి దాని నుంచి లాభపడతారు. చాకచక్యంగా వ్యవహరించి జయం సాధిస్తారు.

మార్చి : పాపకార్యాచరణకు పాల్పడుట, తగిన పరిహారము చెల్లించుట, పశ్చాతాపము చెందుట, విద్యార్థులు విద్యా వ్యాసాంగములలో రాణించుట, ఇతరుల సలహాలు పాటించి వ్యవహారజయములు పొందుట, నెల మధ్యలో పుణ్య క్షేత్ర సందర్శనము, ధర్మ సిద్ధి నెలాఖరులో ఆకస్మిక ధనలాభములు.



కన్యా రాశి ఫలితములు

(ఉత్తర : 2,3,4వ పాదములు హస్త : 1,2,3,4 పాదములు చిత్త : 1, 2 పాదములు)

ఆదాయం	- 11	వ్యయం	- 5
రాజపూజ్యం	- 4	అవమానం	- 5

ఈ రాశివారికి గురుడు సంవత్సరాది నుండి ఏప్రిల్ 22 వరకూ ధనూరాశియందు లోహమూర్తి (ధనవ్యయము) గనూ, ఏప్రిల్ 22 లో వృశ్చికంలో ప్రవేశించి నవంబర్ 4 వరకు తామ్రమూర్తి (ధనవ్యయము) గాయుండి, నవంబర్ 5వ నుండి సంవత్సరాంతం వరకు ధనూరాశిలో రజితమూర్తి (సౌభాగ్యకరముగా) గనూ సంచరించును. శని సంవత్సరాది నుండి జనవరి 24 ధనూరాశిలో (అర్ధాష్టమం)లోను తదుపరి సంవత్సరాంత్యము వరకు మకరరాశి (పంచమం) లో రజితమూర్తిగను సంచరించును.

రాహువు సంవత్సరాది నుండి సంవత్సరాంత్యము వరకు మిథునమున (రాజ్య స్థానమున) సంచరించును. కేతువు సంవత్సరాది నుండి సంవత్సరాంత్యము వరకు ధనూరాశి (అర్ధాష్టమం) లో సంచరించును. ఈ రాశి వారికి గురుబలము, శనిబలము, రాహుబలము, కేతుబలము

లేవు. కావున వీరు ఈ సంవత్సరము మిక్కిలి జాగురూకతతో వ్యవహరించవలయును. గురుని తృతీయ స్థాన సంచారం ఆపదలను, సోదరమూలక క్లేశములను కలిగించును. అర్ధాష్టమ స్థాన సంచారం ధన వ్యయమును, మాతృవర్గ మూలక క్లేశములను కలిగించును. శని అర్ధాష్టమ సంచారం సుఖలోపం, దుఃఖములు, రాహువు రాజ్యస్థాన సంచారం వాదములను, కార్య నాశనమును, అగౌరమును కలుగజేయును. కేతువు అర్ధాష్టమ సంచారం సుఖ లోపమును, ఆపదలను కలుగజేయును. వ్యవసాయదారులు ఎంత శ్రమించినను శ్రమ మిగులును ఫలితముండదు. విద్యార్థులు నామమాత్ర ఫలితములను పొందుదురు. వ్యాపారస్తులు లాభములను పొందలేరు. గాయకులు, నటకులు, వైద్యులు, న్యాయవాదులు, పాడి పరిశ్రమ, మత్స్యపరిశ్రమ, పౌల్ట్రీలు, వృత్తి పనివారులు, వ్యవసాయము, క్రీడాకారులు ఏ రంగములో వ్యవహరించు వారైనను శ్రమను మాత్రమే పొందుదురు. ఆయా రంగములలో చాలా కష్టములు, నష్టములు చవి చూడవలసి వచ్చును. గురుని దోష స్థాన సంచార నివారణకు గురువారం శివాభిషేకం చేయించి 1¼ kg. శనగలు తగిన దక్షిణతో దానమివ్వవలయును. శని అర్ధాష్టమ, పంచమ స్థాన సంచార దోష నివారణకు మందపల్లిలో శివాభిషేకం చేయించి తిలదాన మివ్వవలయును. రాహువు రాజ్యస్థాన సంచార దోష నివారణకు శుక్రవారం రోజున సుబ్రహ్మణ్యస్వామికి అభిషేకము, పార్వతిదేవికి కుంకుమపూజ జరిపించి 1¼ kg. మినుములు తగిన దక్షిణతో దానమివ్వవలయును. కేతువు అర్ధాష్టమ స్థాన సంచార దోష నివారణకు ఒక మంగళవారము సుబ్రహ్మణ్యస్వామికి అభిషేకం, పార్వతి దేవికి కుంకుమపూజ జరిపించి 1¼ kg. ఉలవలు తగిన దక్షిణతో దానమివ్వవలయును. శివ, పార్వతి, సుబ్రహ్మణ్యస్వామి స్తోత్రములను, సాయిబాబా, దత్తాత్రేయ స్తోత్రములను పఠించవలయును.

ఈ రాశి వారికి అదృష్ట సంఖ్య 5,1,3,6,8 తేదీలు – ఆది, బుధ, గురు, శనివారములు కలసిన యోగించును.

నెలవారీ ఫలితములు

ఏప్రిల్ : స్థాన చలనము, దూరప్రయాణములచే అలసి శరీరమున రుగ్మత, విద్యలచే వినోదపడుట, సభా గౌరవము వాక్చాతుర్యముచే అందరినీ ఒప్పించుట, వర్తక వాణిజ్యములు కలసి వచ్చుట, దస్తావేజులు వ్రాతపనివారికి స్వర్ణకారులకు గిరాకీగా యుండి, ఆర్థిక వికాసము గల్గును.

మే : మాసారంభంలో చెడువార్తలు వినవలసివచ్చుట, దూర ప్రయాణములు చేయుట వలన అలసట, శత్రువృద్ధి, అధికారులకు క్రింది స్థాయి ఉద్యోగస్తుల వలన చిక్కులు, న్యాయస్థానముల వారిచే అక్షింతలు, వ్యవహార ప్రతిబంధకాలు, మనో విచారము. ఉద్యోగ సుఖము లేకుండుట, స్వతంత్ర వృత్తుల వారికీ నష్టములు లేక, స్వల్ప ఆదాయములు కలుగును.

జూన్ : బ్యాంకింగ్ రంగ సంస్థలలో అపవాదమునకు గురి అగుట, ఉద్యోగస్తులు క్రిందివారిపై ద్వేషబుద్ధిని వీడుట మంచిది. కార్యనిర్వహణను బాధ్యతగా తీసుకొనుట చతురత అలవరుచుకొనుట, బంధువులతో మైత్రి చేయుట, కార్యసిద్ధి కల్గుట, కీర్తి, ధన లాభములు మాసాంతములో కల్గును.

జూలై : క్రమశిక్షణతో వ్యవహరించి కార్యోన్ముఖులు కాగలరు. విద్యా వ్యాసంగములలో రాణిస్తారు. మాసం మధ్య నుండి రవి, బుధుల బలము వలన తలచిన కార్యములు వెంటనే నెరవేరును. అధిక ఆదాయములు కలసివచ్చును. ధన నిల్వ సుఖ సౌఖ్యములు కల్గును. జీతము పెరుగుట ఉద్యోగస్తులకు ఇన్సెంటివ్స్, ప్రమోషన్లు వస్తాయి.

ఆగష్టు : వర్తక వాణిజ్యములందు ధనార్జనకు అవకాశంఉంది. అన్ని వర్గముల వారికి ఈ నెల అనుకూలమైన సమయం. దేశాంతరవాసము చేయవలసి వస్తుంది. చేతి వృత్తులవారికి ప్రోత్సాహకరమగు సమయము. శరీర ఆరోగ్యము బాగుంటుంది. ధైర్యముతో వ్యవహరించి సంస్థలను సమర్ధవంతంగా పురోగమనములో ఉంచగల్గుతారు.

సెప్టెంబర్: చేయు సంస్థలలో వాతావరణం అనుకూలం గాదు. రవి, కుజుల ప్రభావం వలన వ్యవహార ప్రతిబంధకాలు కల్గుతాయి. ఇతరులకు అప్పు ఇచ్చి ఇబ్బందులలో పడే అవకాశముంది, కోర్టుల చుట్టూ తిరగవలసి వస్తుంది. కోపం, అక్రోశములు పెరుగుతాయి. రక్తపోటు పెరుగుట, శరీర ఆరోగ్యమును క్రమబద్ధీకరించుట ముఖ్యము. సుబ్రహ్మణ్య ఆరాధన చేయుట ఉత్తమము.

అక్టోబర్ : నీరు నిప్పు వలన ప్రమాదములు, శరీరమున ఉష్ణ సంబంధ అనారోగ్యము, వేళాతిక్రమణ భోజనము, తరచూ సోమరితనము, బుద్ధి మందగించుట, ఆకలి మందగించుట, బంధువులకు విచారము, స్మశాన దర్శనము, మెడికల్ హోల్‌సేల్, రిటైల్ వ్యాపారులకు అధిక ధనలాభములు, చేతి వృత్తివారలకు పనుల గిరాకీ తగిన ఆదాయముండును.

నవంబర్: నూతన నిర్మాణములు కలసివస్తాయి. విద్యార్థులు శ్రమించి పోటీ పరీక్షలలో రాణిస్తారు. ఈ నెల ప్రారంభము నుంచి అర్ధాష్టము గురుని ప్రభావంచే నరముల సంబంధ అనారోగ్యము, ఉదరమున రుగ్మతలు దోష నివారణార్థం గురువార నియమములు చేయుట, శివాలయంలో గురువారం ప్రదక్షిణలు, శనగలు దానము చేయుట రుద్రాభిషేకం మంచిది. విద్యార్థులు ఉన్నత చదువులకై చేయు ప్రయత్నములు అనుకూలిస్తాయి.

డిసెంబర్ : వ్యవసాయ దారులకు పంటలనుకూలించును. నూతన గృహము కొనుగోలు చేయుట, లేక నిర్మాణము చేయుటకు ధనమును అధికముగా ఖర్చు చేస్తారు. ధైర్యముతో కార్యభారము మోసి విజయం సాధిస్తారు. మాతృ సౌఖ్యము వస్తువాహన ప్రాప్తి కలుగుతాయి. రాహుకేతువులకు దోష నివారణార్థం పూజ, శాంతులు చేయుట మంచిది. మాసాంతములో మిత్రసమాగమము హుషారు.

జనవరి : నూతనోత్సాహం ఆవరిస్తుంది. సంతానము విద్యా విషయాలకై అధిక ధనము ఖర్చు చేస్తారు. వారు వృద్ధిలోనికి వస్తారు. ఇతర దేశములలో పనిచేయువారికి కొన్ని వీసా సంబంధ ఇబ్బందులు తప్పవు. గృహమందు దొంగల వలన భయము, వస్తువులు కోల్పోవుట, హృదయమున సంకటము సుబ్రహ్మణ్య ఆరాధన మంచిది.

ఫిబ్రవరి : మనస్సున ఆనందం, విద్యా వినోద సౌఖ్యము, వక్తృత్వపు పోటీలలో బహుమతులు గెల్చుకొనుట, సభాగౌరవము, గృహ సౌఖ్యము, ప్రయత్నించిన కార్యములు సత్వరముగా పూర్తగుట, పైరుపంటలు వర్తక వాణిజ్యములు, వృత్తి ఉద్యోగములు కలసి వచ్చును. అన్ని వర్గముల వారికి సౌఖ్యము నెరవేరును.

మార్చి : పెట్టుబడులు అనుకూలించి, అధిక ఆదాయమును చేకూర్చును. ద్వితీయార్ధమున ఉత్సాహమును భంగపరచు కార్యములు వలన నిరాశ, నిస్పృహలు కల్గును. విపత్తులను ఎదుర్కోవలసిన సమయం. మృత్యుంజయ పారాయణ, రుద్రాభిషేకము చేయుట మంచిది. నూతన వస్తు సామాగ్రిని కొనుగోలు చేయుట సంభవించును.



తులారాశి ఫలితములు

(చిత్త : 3,4 పాదములు స్వాతి : 1,2,3,4 పాదములు విశాఖ : 1,2,3 పాదములు)

ఆదాయం	-	8	వ్యయం	-	8
రాజపూజ్యం	-	7	అవమానం	-	5

ఈ రాశివారికి గురుడు సంవత్సరాది నుండి ఏప్రిల్ 22 వరకూ ధనూరాశి యందు తామ్రమూర్తి (సామాన్యఫలితములు) గనూ, ఏప్రిల్ 22లో వృశ్చికంలో ప్రవేశించి నవంబర్ 4 వరకు రజితమూర్తి (సౌభాగ్యకరము)గా యుండి, నవంబర్ 5 నుండి సంవత్సరాంతం వరకు ధనూరాశిలో లోహమూర్తి (ధనవ్యయము) గనూ సంచరించును. శని సంవత్సరాది నుండి జనవరి 24 వరకు ధనూరాశి (తృతీయము) నందును తదుపరి సంవత్సరాంతము వరకు మకరరాశి (అర్ధాష్టమం)లో లోహమూర్తిగనూ సంచరించును.

రాహువు సంవత్సరాది నుండి సంవత్సరాంత్యము వరకు మిథునరాశిలో (భాగ్యము) సంచరించును. కేతువు సంవత్సరాది నుండి సంవత్సరాంత్యము వరకు ధనూరాశి (తృతీయము)లో సంచరించును. గురుని తృతీయరాశి సంచారము వలన ఆపదలను, సోదర మూలక చిక్కులను కలుగజేయును. శని తృతీయ స్థాన సంచారం ధైర్యమును, సంపదలను కలిగించును. అర్ధాష్టమ రాశి సంచారం సౌఖ్యలోపమును, మాతృవర్గ మూలక క్లేశములను, దుఃఖములను, భూవివాదములను కలిగించును. రాహువు భాగ్యరాశి సంచారం వలన సంతాన మూలక సుఖములను, సంపదను కలిగించును. కేతువు తృతీయరాశి సంచారం వలన దుఃఖములను కలిగించును. ఈ రాశివారికి 22-4-2019 నుండి 4-11-2019 వరకు గురుబలము సగము మాత్రము కలదు. శని బలము సంవత్సరాది నుండి 23-1-2020 వరకు కలదు. రాహుబలము సంవత్సరమంతయు కలదు. కేతుబలము లేదు. ఈ రాశివారికి ఈ సంవత్సరము శుభాశుభ ఫలములు మిశ్రముగా నుండును. వ్యవసాయదారులకు సార్వా పంట అనుకూలించును. విద్యార్థులకు సామాన్యఫలము. సంవత్సర పూర్వార్ధములో వ్యాపారులకు లాభదాయకము. వైద్యులు, న్యాయవాదులు, సినీపరిశ్రమ, నటకులు, గాయకులు, పౌల్ట్రీ పరిశ్రమ, మత్స్య పరిశ్రమ, పాడిపరిశ్రమ, స్వతంత్ర వృత్తులవారికి, క్రీడాకారులకు నవంబర్ 2019 వరకు మంచి ప్రోత్సాహముగా నుండును. రాహుబలముచే ధనలాభమునుండును. ఈ రాశి స్త్రీ పురుషులలో వివాహం కావలసిన వారికి నవంబరు నెలాఖరుకు వివాహములు జరుగును. ఉపాధ్యాయులకు సంవత్సరాంతమున అధికారుల నుండి ఒత్తిడి ఎదురగును. అన్ని రంగముల వారికి జనవరి (2020) నెలాఖరు నుండి నిరుత్సాహము ఎదురగును. జనవరి నెలాఖరు నుండి శని అర్ధాష్టమ సంచార దోష నివారణకు మందపల్లిలో ఈశ్వరునకు అభిషేకము చేయించి, తిల దానము ఇవ్వవలయును. శనివార నియమములను అనుసరించవలయును. శ్రీ వేంకటేశ్వరుని ఆరాధించవలయును. కేతువు తృతీయ స్థాన సంచార దోష నివారణకు సంవత్సర ప్రారంభమునుండి ఒక మంగళవారము సుబ్రహ్మణ్యస్వామికి అభిషేకమును, పార్వతిదేవికి కుంకుమపూజను జరిపించి 1¼ kg ఉలవలు తగిన దక్షిణతో దానమివ్వవలయును, పార్వతి, దుర్గ, చండీస్తోత్రములను, సుబ్రహ్మణ్యస్వామి స్తోత్రములను పఠింప వలయును.

ఈ రాశివారికి అదృష్ట సంఖ్య 6,5,7,9 తేదీలు-బుధ, శుక్ర, శనివారములు కలసిన యోగించును.

నెలవారీ ఫలితములు

ఏప్రిల్ : సంవత్సర ప్రారంభంలో యత్నకార్యసిద్ధి, కోర్టు వ్యవహారములలో పురోగతి, క్రిందివారిని చులకనగా చూచుట, వారితో ద్వేషము, ద్వితీయార్ధమున కుటుంబ సభ్యులకు అనారోగ్య విషయమై వైద్యులను సంప్రదించుట, కొద్దిపాటి ఋణములు చేయవలసి వచ్చుట, అప్పులచేత అవమానము పొందవలసి వచ్చుట మొదలగునవి సంభవించును.

మే : ఈ మాసము కుజుని దుస్థానస్థితి వలన గోచారము అనుకూలము కాదు. సుబ్రహ్మణ్య ఆరాధనలు చేయుట వలన ఉపశమనము కల్గును. ఆవుపాలతో అభిషేకము చేయుట మంచిది. దూర ప్రయాణములు వేసవి తాపము అలసటచే ఆరోగ్యము క్షీణించును. ఆరోగ్య విషయమై జాగ్రత్త వహించుట మంచిది.

జూన్ : దుర్వార్త శ్రవణము రాకపోకలచే శరీరము నందు రక్తపోటు, సుఖము లేకుండుట, ఈ మాసము కూడా శరీర ఆరోగ్య విషయమై శ్రద్ధ వహించుట మంచిది. ఉద్యోగము నందు శ్రమ వృత్తివ్యాపారములు అంతంత మాత్రముగా యుండుట స్థానచలన సూచనలున్నవి. మాసాంతములో ధనాదాయము కల్గును.

జులై : ఇతరుల విషయములో జోక్యము కూడదు. తన అపరాధము లేకుండా ఇతరుల వలన నిందలు పడవలసివచ్చును. జులై 17 తదుపరి బంధుమిత్రులతో కలసియుండుట, సమాజములో పెద్దల వలన ఆదాయము. ధనలాభములు పదిమందిలో గుర్తింపు. ధనం నిల్వచేయుట గల్గును.

ఆగష్టు : మీ సలహాలు, సహాయ సహకారముల కొరకు ఇతరులు మిమ్ములను ఆశ్రయిస్తారు. రాజదర్శనం కల్గుతుంది. వృత్తివ్యాపారాలు చాలా అనుకూలము. గృహములో నిత్యోత్సవం, శుభపరంపరలు కలసివస్తాయి. న్యాయస్థానాలలో వ్యవహార ప్రతిబంధకములు తొలగుతాయి.

సెప్టెంబర్: అనూహ్యమైన శుభపరిణామాలు, ధన ధాన్య వివర్ధనము, పుత్రపౌత్ర ప్రవర్ధనము కల్గుతుంది. గృహమున సౌఖ్యము ఆనందము, మధుర పదార్థ భక్షణ, ఆరోగ్యము, ఆనందము, విద్యార్థులు విద్యా వినోదములు కల్గి, ఉద్యోగ విషయములలో విజయం సాధిస్తారు. అనుకున్న దానికన్నా ఎక్కువ మంచి కల్గుతుంది.

అక్టోబర్ : కలప కొరకు వృక్షములు విక్రయించడం ద్వారా ఆదాయము. భూములకు గిరాకీ పెరగడం వలన ధన లాభములు భూక్రయ, విక్రయములలో మధ్యవర్తిత్వం నెరపడం వలన ఆకస్మిక ధనలాభము, ధైర్యం, ముందుకు దూసుకొని పోయెదరు. ఇంటి వాతావరణం అనుకూలము. సంతాన ఉన్నతిని చూసి గర్వపడతారు.


నవంబర్ : భూములను కొనుగోలుచేసి, కృషిలో ముందంజ వేస్తారు. షేర్లపై పెట్టిన పెట్టుబడులు కలసి వస్తాయి. దూరపు బంధువుల నుండి శుభవార్తా శ్రవణం కలుగుతుంది. అనవసరపు ఆవేశం వలన జగడము, స్థిమితము లేకపోవుట, నెలాఖరులో సంభవించును. తీర్థయాత్రలు పుణ్యశ్రవణ కీర్తనము చేస్తారు.

డిసెంబర్: వృత్తి ఉద్యోగాలలో శ్రమించి అందరి మన్ననలను అందుకుంటారు. అధిక దిగుబడుల ద్వారా పంటల వలన అధిక లాభములను పొందుతారు. విందు వినోదములకు అధిక ధన వ్యయము చేస్తారు. ఆదాయానికి మించిన ఖర్చైతే కాదు. ధార్మిక సంస్థలకు ధనము విరాళాలు ప్రకటిస్తారు.

జనవరి : వృద్ధాప్య వసతి గృహములకు చేయూత నిస్తారు. సాంకేతిక రంగ నిపుణులకు ఆదాయ మార్గాలు పెరుగుతాయి. వస్త్ర వ్యాపారులకు, స్పోర్ట్సు కంపెనీలకు, ఎలక్ట్రానిక్ వస్తువుల విక్రయం వలన లాభాలు వస్తాయి. చేతి వృత్తులవారికి ఆదాయం మెండుగా ఉంటుంది. గృహోపకరణ వస్తువులకు ధనం ఖర్చు చేస్తారు.

ఫిబ్రవరి : ప్రయాణములో విఘ్నములు, ఇంటిలో చోరీ జరుగుట, ధనము వస్తువులు పోవుట, సర్వ కార్యములు చెడిపోవుట, అర్ధాష్టమ శని ప్రభావము తొలగుటకు రుద్రాభిషేకములు చేయుట, మాసాంతములో పోయిన వస్తువులు దొరుకుట, చొరవ, ధైర్యము చేతనూ కార్యసాధనము చేయుట, గృహమున మంగళాచరణములు, శరీర ఆరోగ్యము సిద్ధించుట. క్రొత్త మిత్రులతో పరిచయము వలన లాభము, ఆనందము కల్గును.

మార్చి : నూతన వ్యక్తులతో పరిచయముల వలన లాభములు, తలచిన కార్యములు నెరవేరుట, ధనధాన్య లాభములు, శత్రుజయము, విద్యార్థులకు గురుబలము తక్కువగుటచే శ్రమించిన గాని ఉత్తీర్ణులగుట కష్టము. మోకాళ్ళు, పిక్కలు ఎముకల సంబంధ అనారోగ్యము, వైద్య సహాయము పొందుట జరుగును. ప్రాణాపాయము లేదు.



వృశ్చికరాశి ఫలితములు

(విశాఖ : 4వ పాదము, అనూరాధ : 1,2,3,4 పాదములు జ్యేష్ఠ : 1,2,3,4 పాదములు)

ఆదాయం	- 14	వ్యయం	- 14
రాజపూజ్యం	- 3	అవమానం	- 1

ఈ రాశివారికి గురుడు సంవత్సరాది నుండి ఏప్రిల్ 22 వరకూ ధనూరాశియందు రజితమూర్తి(సౌభాగ్యకరముగా) గనూ, ఏప్రిల్ 22లో వృశ్చికంలో ప్రవేశించి నవంబర్ 4 వరకు సువర్ణమూర్తి (సర్వ సౌఖ్యములు) గాయుండి, నవంబర్ 5 వ నుండి సంవత్సరాంతం వరకు ధనూరాశిలో తామ్రమూర్తి (సామాన్యఫలితములు) గనూ సంచరించును. ఈ రాశివారికి గురుబలము కలదు.

జనవరి 24 నుండి, శని కుటుంబ స్థానమును వీడి తృతీయరాశియందు ప్రవేశించి తామ్రమూర్తిగను సంచరించును. ఏలినాటి శని తొలగుటచే అప్పటి నుండి సుఖమయ జీవనము కలుగును. ఇబ్బందులు క్రమ క్రమేపి తొలగును. ఇతరులవలన అప్పుల బాధలు తీరును. వత్తిడి తగ్గి శారీరక ఆరోగ్యము మెరుగుపడును.

రాహువు సంవత్సరాది నుండి సంవత్సారాంత్యము వరకు మిథునరాశిలో(అష్టమం) సంచరించును. కేతువు సంవత్సరాది నుండి సంవత్సరాంత్యము వరకు ధనూరాశి (కుటుంబస్థానం)లో సంచరించును. రాహుబలము పూర్తిగా లేదు. కేతుబలము లేదు. రాహు కేతువులు సంవత్సరమంతయు దోషులు. శని ది.23-1-2020 వరకు దోషి కావున, ఈ రాశివారు గురు బలముచే కార్యములను సాధింతురు. ఈ రాశి స్త్రీ, పురుషాదులకు వివాహం జరగవలసిన వారికి శుభకార్యములు సిద్ధించును. గురుని జన్మరాశి సంచార కాలంలో తీర్థయాత్రలు చేయుట, స్థానచలనం, ఆరోగ్యభంగం కలుగును. కుటుంబ రాశి సంచారకాలంలో ధనలాభం, కుటుంబ సౌఖ్యం కలుగును. ఏలినాటి శని కుటుంబ స్థాన సంచార కాలంలో స్థాన చలనం, అనారోగ్య సూచనలు, ధన నష్టం, కుటుంబ సౌఖ్యం లోపించుట, తరువాత ధనలాభం కలుగును. రాహువు అష్టమస్థాన సంచార కాలంలో అనారోగ్యం, ధన నష్టం, స్థాన చలనం, మనోవ్యాకులం కలుగును. కేతువు, కుటుంబ స్థాన సంచారం వలన కలహములు, కుటుంబ వివాదములు, ధన నష్టం కలుగును. విద్యార్థులు శుభఫలితములు పొందెదరు. వ్యాపారులకు లాభము, వ్యవసాయ దారులకు రెండు పంటలు సామాన్య ఫలితములు, న్యాయవాదులకు, వైద్యులకు ధనలాభం, పౌల్ట్రీ, మత్స్య, పాడిపరిశ్రమవారికి, గాయకులు, నటకులు, సినీ పరిశ్రమ, క్రీడాకారులకు ధన లాభం కలుగును. కాలము ప్రోత్సాహకరముగా నుండును. చేతివృత్తుల వారికి లాభము కలుగును. అన్ని రంగముల వారికి మధ్య మధ్య ఏలినాటి శని ప్రభావముచేతను, అష్టమ రాహువు, కుటుంబ కేతువులచే ధన నష్టములు, దుస్సంఘటనలు ఎదుర్కొనవలసి వచ్చును. గురుని జన్మరాశి సంచార దోష నివారణకు గురువారము ఈశ్వరాభిషేకము చేయించి 1¼ kg శనగలను తగిన దక్షిణతో దానమివ్వవలయును. శని దోష నివారణకు మందపల్లిలో శివాభిషేకము చేయించి తిలదానమివ్వవలయును. రాహుదోష నివారణకు ఒక శుక్రవారము సుబ్రహ్మణ్యస్వామికి అభిషేకము చేయించి, పార్వతీదేవికి కుంకుమపూజ చేయించి 1¼ kg మినుములు తగిన దక్షిణతో దానమివ్వవలయును. కేతుదోష నివారణకు ఒక మంగళవారము సుబ్రహ్మణ్యస్వామికి అభిషేకము చేయించి, పార్వతిదేవికి కుంకుమపూజ చేయించి 1¼ kg ఉలవలు తగిన దక్షిణతో దాన మివ్వవలయును. శివ, పార్వతి, సుబ్రహ్మణ్యస్వామి స్తోత్రములను పఠించవలయును.

ఈ రాశి వారికి అదృష్ట సంఖ్య 9,1,2,3,4 తేదీలు - ఆది, సోమ, మంగళ, గురువారములు కలసిన మంచిది.

నెలవారీ ఫలితములు

ఏప్రిల్ : లాభ నష్టాలను బేరీజు వేసుకుని క్రమశిక్షణతో మీ సంస్థలను ప్రగతిపథంలో నడుపుతారు. విదేశీయానం అవకాశం కలుగుతుంది. దూర ప్రాంతాలను సందర్శిస్తారు. శుభకార్య నిర్వహణలు చేస్తారు. నిల్వ చేసిన ధనం కొంత ఖర్చవుతుంది. సనాతన భావాలకు విలువ నిస్తారు. ధార్మిక మైన పనులు చేసి అందరి మన్ననలు పొందుతారు.

మే : బుద్ధి స్థిరత్వము, మంచి ఆలోచనలు, భవిష్యత్ పై ఊహాగానాలు, శ్రమించి పోటీ పరీక్షలలో విజయం సాధించుటకు సన్నద్ధమగుట, కష్టతరమైన పనిని వ్యూహంతో సులభతరంగా సాధిస్తారు. ఆరోగ్యవిషయాలకై శ్రద్ధ వహించుట క్రొత్త వ్యక్తులతో పరిచయాలు వలన లాభపడతారు.

జూన్ : చేతి వృత్తుల వారికి అధిక ఆదాయం కలసి వస్తుంది. పరీక్షలలో ఉత్తీర్ణత, అందరి ప్రశంసలు మిమ్ములను వరిస్తాయి. పై చదువులకు చిత్తశుద్ధితో శ్రమించి, ఫలితం సాధిస్తారు. మీ ప్రయత్నం నెరవేరుతుంది. పై చదువులకై పోటీ పరీక్షలలో విజయం సాధిస్తారు. ప్రజ్ఞాబహుమానాలు వస్తాయి. న్యాయపరమగు అంశాలకు సంబంధించి నిపుణులతో చర్చిస్తారు.

జులై : దూరప్రయాణాలు కలసి వస్తాయి. ఉద్యోగస్తులకు ఆకస్మిక స్థాన చలనములు ఇష్ట కార్య సిద్ధి, నూతన వ్యక్తుల పరిచయం వలన కలసి వస్తుంది. జ్ఞాన సముపార్జన చేసి గుర్తింపు తెచ్చుకుంటారు. ధన వ్యయం అధికమవుతుంది. ఆచార వ్యవహారాలను పాటించుటకు ఎక్కువ ప్రాముఖ్యతను ఇస్తారు. క్రమశిక్షణతో మంచి పేరు తెచ్చుకుంటారు.

ఆగష్టు : కుటుంబంలో వ్యక్తులకు అనారోగ్యం వచ్చే అవకాశం ఉంది. శాస్త్ర సాంకేతిక రంగాలలో నూతన ఆవిష్కరణలు సాధించి అంతర్జాతీయంగా గుర్తింపు తెచ్చుకుంటారు. ఉద్యోగస్తులకు ప్రమోషన్లు వస్తాయి. అధికార హోదా పెరుగుతుంది. అన్ని రంగాల వారికి ధన లాభములు కల్గుతాయి.

సెప్టెంబర్ : ధార్మిక కార్యక్రమములలో పాల్గొని, జ్ఞానవృద్ధి సాధిస్తారు. సభలు సమావేశములలో పాల్గొని నిరంతర కృషితో వృత్తి నైపుణ్యాన్ని పెంపొందించుకుంటారు. ఆకస్మిక ధనలాభములు మిమ్ములను వరిస్తాయి. ఆరోగ్యం విషయంలో వైద్యులను సంప్రదించవలసి వస్తుంది.

అక్టోబర్ : స్థిరాస్తులు క్రయ విక్రయముల వలన అధిక ధనలాభములు కల్గుతాయి. ఉదర సంబంధ అనారోగ్యములకు వైద్య పరీక్షలు, సంప్రదింపులు, ఔషధ సేవనం చేయవలసి ఉండును. ఆరోగ్యం కుదుట పడుతుంది. కమీషన్‌దారు వ్యాపారములకు అన్ని రంగములవారికి అధిక ఆదాయం కలుగుతుంది.

నవంబర్ : గృహమున శుభకార్య నిర్వహణ చేస్తారు. దైవ బ్రాహ్మణ భక్తి, ఉపాసన బలం కల్గి హోమక్రతువాది విషయముల పట్ల ఆసక్తితో తగినంత ధనం వెచ్చిస్తారు. పుణ్యక్షేత్రాలను సందర్శిస్తారు. వైద్యులకు అధిక లాభము, రియల్ ఎస్టేటు వ్యాపారులకు తగినంత ప్రోత్సాహకరంగా ఉంటుంది.


డిసెంబర్ : సమయానుకూలంగా వ్యవహరించి విపత్తులను అరికట్టగల్గుతారు. ఇతరులతో వాక్ సంయమనము పాటించుట వలన అనర్ధములు తొలగుతాయి. వ్యక్తిగతంగా మీమీద అభాండములు తొలుగుతాయి. వ్యవసాయదారులకు పైరు పంటలు కలసివస్తాయి. ధనలాభము వరిస్తుంది. మాసాంతంలో దుబారా ఖర్చులు తగ్గించడం మంచిది.

జనవరి : అన్ని రంగాల వారికి అదృష్టం కలసి వస్తుంది. దూరపు ప్రాంతంలో ఉన్న సంతతి నుండి శుభవార్తలొస్తాయి. మీ పిల్లలు అందమైన అలంకరింపబడియుండు నూతన గృహము ను కొనుగోలు చేయు అవకాశం వస్తుంది. విద్యా వ్యాసంగ విషయాలలో ఆసక్తిచూపుతారు. శ్రద్ధ వహించి పరిశోధనలు చేయగల్గుతారు.

ఫిబ్రవరి : ధైర్య సాహసాలు ప్రదర్శించి కార్యోన్ముఖులు అవుతారు. వ్యవహారజయం సిద్ధిస్తుంది. పాత బాకీలు వసూలు అవుతాయి. మాతృవర్గ అనారోగ్యం మిమ్ములను బాధిస్తుంది. అంటువ్యాధులకు గురి అయ్యే అవకాశం ఉంది. ఇతరుల వ్యవహారాలలో అనవసరపు జోక్యం మానుట మంచిది. సూర్య నమస్కారములు, యోగాభ్యాసం చేయుట వలన ఆరోగ్యం సంప్రాప్తమవుతుంది.

మార్చి : భోగభాగ్యాలు అనుభవిస్తారు. ఇంటా బయటా ఆనందం వెల్లి విరుస్తుంది. మీ సంతానం విజయాలు మీకు ఆనందాన్నిస్తాయి. విద్యా ఉద్యోగ విషయాల్లో వారు పురోగమిస్తారు. అనవసర ప్రసంగములు చేయుట తగ్గించుట మంచిది. నూతన వస్తు వస్త్ర భూషణాదులు కొనుగోలు చేస్తారు. న్యాయవాదులకు వృత్తినైపుణ్యం మంచి అవకాశములు కలుగుతాయి.

* * * *



ధనూరాశి ఫలితములు

(మూల : 1,2,3,4 పాదములు పూర్వాషాఢ : 1,2,3,4 పాదములు ఉత్తరాషాఢ : 1 వ పాదము)

ఆదాయం	-	2	వ్యయం	-	8
రాజపూజ్యం	-	6	అవమానం	-	1

ఈ రాశివారికి గురుడు సంవత్సరాది నుండి ఏప్రిల్ 22 వరకూ ధనూరాశియందు సువర్ణమూర్తి(సర్వ సౌఖ్యములు) గనూ, ఏప్రిల్ 22లో వృశ్చికంలో ప్రవేశించి నవంబర్ 4 వరకు లోహమూర్తి (ధనవ్యయము) గాయుండి, నవంబర్ 5వ నుండి సంవత్సరాంతం వరకు ధనూరాశిలో రజితమూర్తి (సౌభాగ్యకరముగా)గనూ సంచరించును.

శని సంవత్సరాది నుండి జనవరి 24 వరకు ధనస్సులో (జన్మ) సంచరించును. తదుపరి ది. 24-1-2020 మకరం(కుటుంబస్థానం)లో ప్రవేశించి సంవత్సరాంత్యము వరకు సంచరించును మిథునములో (సప్తమము) సంచరించును. కేతువు సంవత్సరాది నుండి సంవత్సారాంత్యము వరకు (జన్మ) ధనూరాశిలో సంచరించును. ఈ రాశి వారికి గురుని వ్యయ, జన్మరాశి సంచారము వలన శుభ మూలక ధన వ్యయం, అనారోగ్యం, స్థాన చలనం, ధన నష్టములను కలిగించును. శని జన్మరాశి సంచారం వలన స్థాన చలనం, ధన నష్టం, అనారోగ్యములను కలిగించును. ది. 24-1-2020 నుండి కుటుంబ స్థాన సంచారం వలన ధన నష్టం, స్థాన చనలం, ఆపదలను కలిగించును. రాహువు సప్తమ రాశి సంచారం. కళత్ర మూలక క్లేశములు, మానసికాందోళనలను కలిగించును. కేతువు జన్మరాశి సంచారం మానసికాందోళనలను, అనారోగ్యములను కలిగించును. ఈ రాశి వారికి గురుబలము చాలా స్వల్పము, శనిబలము, రాహుబలము, కేతుబలము లేవు. ఏలినాటి శని జన్మ, కుటుంబ స్థాన సంచార దోషం. కావున గురుని వ్యయరాశి సంచారం తీర్థయాత్రలు, దైవదర్శనము, వివాహము కావలసిన స్త్రీ పురుషులకు మిక్కిలి శ్రమచే వివాహం జరుగును. ఈ రాశివారికి ఈ సంవత్సరమంతయు పరీక్ష కాలముగానుండును. వ్యవసాయదారులకు

రెండు పంటలు సామాన్య ఫలము. విద్యార్థులు ఎంత శ్రమించినను మంచి ఫలితములు సాధించలేరు. వ్యాపారస్తులు నష్టములను చవిచూడవలసి వచ్చును. వైద్యులకు, న్యాయవాదులకు, వృత్తిపనివారికి, పాడిపరిశ్రమ, మత్స్య పరిశ్రమ, పౌల్ట్రీలు, మొదలగు పరిశ్రమలవారికి ఈ సంవత్సర కాలము చాలా శ్రమగాను నష్టములతో నుండును. కళాకారులకు, సినీ పరిశ్రమవారికి, క్రీడాకారులకు ప్రోత్సాహము లభించును. రాజకీయనాయకులకు పరీక్షాకాలము. కావున గురుని వ్యయ, జన్మరాశి సంచార దోష నివారణకు ఒక గురువారము శివాభిషేకము చేయించి 1¼ kg శనగలు తగిన దక్షిణతో దానమివ్వవలయును. ఏలినాటి శని దోషనివారణకు మందపల్లిలో శివాభిషేకము చేయించి తిల దానమివ్వవలయును. రాహువు సప్తమ స్థాన సంచార దోష నివారణకు శుక్రవారము మినుములు, కేతువు జన్మరాశి సంచార దోష నివారణకు ఉలవలు సుబ్రహ్మణ్యస్వామికి అభిషేకము. పార్వతిదేవికి కుంకుమ పూజ జరిపించి మినుములు. ఉలవలు 1¼ kg వంతున తగిన దక్షిణతో దానమివ్వవలయును. శివపార్వతి, చండీ, దుర్గ, సుబ్రహ్మణ్యస్వామీ స్తోత్రములను పఠింప వలయును.

ఈ రాశివారికి అదృష్టసంఖ్య 3,1,2,5,9 తేదీలు– ఆది, బుధ, గురువారములు కలసిన మంచిది.

నెలవారీ ఫలితములు

ఏప్రిల్ : రాజకీయపరమగు వ్యూహములు, సమీకరణములలో కాలము గడుపుతారు. అద్భుతమైన మానసిక శక్తిని గల్గి వ్యవహరిస్తారు. రాజకీయ పరంగా పట్టు మీకు వస్తుంది. జన్మనక్షత్రం జన్మరాశిలో శనైశ్చరుని సంచారము కొంత ఇబ్బంది కల్గించినను అన్నింటా మీదే విజయం. మీరు నమ్ముకున్న సత్యానికి కట్టుబడి యుంటారు. పనుల తొందర మానసిక వత్తిడి శరీర, ఆరోగ్య విషయాలపై శ్రద్ధ అవసరం.

మే : వృత్తి వ్యాపారాల్లో జయం కలుగుతుంది. పన్ను వసూలు అనూహ్య పరిణామాలకు ఆశ్చర్యం చెందుతారు. సంతానం వృద్ధిలోనికి వస్తారు. శనిగ్రహ సంబంధ అభిషేకములు, గురువార నియమములు చేయుట మంచిది. వత్తిడి ని అధిగమించుటకు, క్రమము తప్పకుండా యోగాభ్యాసము చేయుట వలన ప్రయోజనం కలుగుతుంది.

జూన్ : గృహమున మంగళ తోరణాలు, శుభకార్య శోభ, నూతనోత్సాహం వెల్లివిరుస్తుంది. మధుర పదార్థముల భక్షణ, మృష్టాన్న భోజనం, ఆత్మీయులతో ఆనందంగా ఉండడం. వృత్తి వ్యాపారములు కలిసి వచ్చి అధిక లాభములు పొందుట, ఉద్యోగస్తులకు ఉన్నతి కల్గును.

జులై : గతములో నిలచియున్న గృహ నిర్మాణములు తగినంత లాభాన్నిస్తాయి. గత పెట్టుబడులు కలసివస్తాయి. షేర్లపై అధికలాభములు వస్తాయి. భార్యా సంతతికి అనారోగ్యం, వైద్య సహాయం లభించుట, రక్తపోటు, శ్వాసకోశ సంబంధ అనారోగ్యానికి ఉపశమనము, అధిక ధన వ్యయం.

ఆగష్టు : స్థిరాస్తులకు సంబంధించిన క్రయ విక్రయాల వలన లాభపడతారు. నూతనంగా పరిశ్రమల స్థాపనకు తగిన సమయం కాదు. ఆదాయపు పన్నువారు విజృంభించే అవకాశముంది. ధనము, ఆరోగ్యము, కుటుంబ విషయాలు అన్నింటిలోనూ జాగ్రత్త పడవలసిన సమయము. సుబ్రహ్మణ్య ఆరాధన చేయుట ఉత్తమము.

సెప్టెంబర్: ఫైనాన్సు వ్యాపారులకు పెట్టుబడులు కలసి వస్తాయి. ఆర్థికంగా ఈ నెలలో పరిపుష్టి సాధిస్తారు. ఇతరుల అభిప్రాయములను మన్నించుట, గురుభక్తి, మంత్రం సిద్ధి, ఎల్లచోట్ల జయము, యశస్సు కలుగును. తన కులాచారమును గౌరవించుట, శత్రుజయము, తలచిన కోరికలు నెరవేరుట.

అక్టోబర్ : అధికారులను కలవడం వలన మీకు ఆశించిన ప్రయోజనం నెరవేరుతుంది. బంధుమిత్రులను కలవడం ఆరోగ్యం, ద్రవ్యము లభ్యమవ్వడం, సౌఖ్యము, గృహమున కళ్యాణాది శుభకార్యములను చేయడం, ధన సౌఖ్యము, తమ ఇంటి పెద్దలను గౌరవించడం కులాచారమును పాటించుట జరుగును.


నవంబర్: గృహమున కళ్యాణాది శుభపరంపరలు, నూతన వ్యక్తులతో పరిచయం. మాసాంతములో ఇతరుల పనులకోసం త్రిప్పట, అలసట, శుభకార్యాచరణచే ధన వ్యయము జరుగును. పాడి పశువులను అమ్ముటచే గృహమున విభేదములు మనస్తాపములు సంప్రాప్తించుట.

డిసెంబర్: విహార యాత్రాదుల వలన మనస్సౌఖ్యము, ప్రయత్నించిన పనులు సత్వరమే పూర్తియగుట వలన ధన లాభము, అన్ని రంగముల వారికి ధన ధాన్యాదుల సమృద్ధి, విదేశీ ప్రయాణములు కలసి వచ్చుట, ఉన్నత విజ్ఞాన సముపార్జన, ధైర్య సాహసములకు సంబంధించిన బహుమతులు గెలుచుట జరుగును.

జనవరి : దుష్ట సమూహములతో చేరిక వలన, ఆర్థిక కార్యకలాపములు అపరిచిత వ్యక్తులతో నెరపుటచే ఇబ్బందులు. దేశాంతర వాసము, శరీరమున అలసట, వేళదాటి భుజించుట, రుచించకపోవుట, బంధన, అపమృత్యు దోషములను నివారించుటకు శివ, విష్ణు ఆరాధనలు చేయుట ఉత్తమము.

ఫిబ్రవరి : ఈ మాసమందు మిశ్రమ ఫలములు కలుగును. పనుల వత్తిడి, ప్రయాణములలో ఇక్కట్లు, మార్గావరోధములు ఎముకలు విరుగుట సంప్రాప్తించును. శనైశ్చరునికి తైలాభిషేకములు చేయుటచే ఉపశమనము. మాసాంతములో నిలదొక్కుకొని ఇబ్బందుల నుంచి బయట పడగలరు. ఆర్థికంగా ముందంజ వేస్తారు.

మార్చి : ధైర్యముతో వ్యవహరించిన కార్యజయము. అపరిష్కృత సమస్యలకు పరిష్కారము లభించును. ఆయురారోగ్య వృద్ధి. కళత్ర పుత్రమిత్రాదులతో ఆనందమయ జీవనము. శరీరము కాంతివంతముగా యుండుట. విద్యార్థులకు కలసి వచ్చుకాలము. శ్రమించి ఉత్తీర్ణులగుదురు. చర్చాగోష్ఠిలలో పాల్గొనే అవకాశములు గలవు.



మకరరాశి ఫలితములు

(ఉత్తరాషాఢ : 2,3,4 పాదములు శ్రవణం : 1,2,3,4 పాదములు ధనిష్ఠ : 1,2 పాదములు)

ఆదాయం	-	5	వ్యయం	-	2
రాజపూజ్యం	-	2	అవమానం	-	4

ఈ రాశివారికి గురుడు సంవత్సరాది నుండి ఏప్రిల్ 22 వరకూ ధనూరాశియందు లోహమూర్తి(ధనవ్యయము)గనూ, ఏప్రిల్ 22 లో వృశ్చికంలో ప్రవేశించి నవంబర్ 4 వరకు సువర్ణమూర్తి (సర్వ సౌఖ్యములు) గాయుండి, నవంబర్ 5వ నుండి సంవత్సరాంతం వరకు ధనూరాశిలో సువర్ణమూర్తి (సర్వ సౌఖ్యములు)గనూ సంచరించును.

శని సంవత్సరాది నుండి ది. 23-1-2020 వరకు ధనూరాశిలో (వ్యయమందు) సంచరించును. తదుపరి ది. 24-1-2020 నుండి సంవత్సరాంత్యము వరకు మకరరాశిలో (జన్మరాశి) సంచరించును. రాహువు సంవత్సరాది నుండి సంవత్సారాంత్యము వరకు మిథునరాశిలో (షష్ఠరాశిలో) సంచరించును. కేతువు సంవత్సరాది నుండి సంవత్సారాంత్యము వరకు ధనూరాశిలో (వ్యయమందు) సంచరించును. గురుని వ్యయరాశి సంచారం శుభమూలక ధనవ్యయం, లాభరాశి సంచారంలో లాభములను కలిగించును. ఏలినాటి శని సంవత్సరాది ప్రారంభం నుండి ది. 23-1-2020 వరకు వ్యయముండును. 24-1-2020 నుండి జన్మరాశి సంచారం. అందువలన వ్యయరాశి సంచారం స్థాన చలనం, ఆరోగ్య భంగం, ధన నష్టం, ఆపదలు కలుగుతాయి. జన్మరాశి సంచారం వలన స్థాన చలనం, ధన నష్టం, ఆపదలుసంభావించును. రాహువు షష్ఠ రాశి సంచారం వలన సుఖం, శత్రునాశనం కలుగును. కేతువు వ్యయరాశి సంచారం వలన క్లేశములను, ఆపదలను, ధన నష్టమును కలిగించును. వీరికి గురుబలము సగము మాత్రమే కలదు. శని బలము లేదు. సంవత్సరమంతయు రాహు బలము కలదు. కేతు బలము లేదు. కావున ఈ రాశి వారికి సంవత్సర పూర్వార్థములో ది. 23-4-2019 నుండి ది. 4-11-2019 వరకు గురుబలముచే ఏ రంగములో వ్యవహరించువారికైనను లాభం లబించును. విద్యార్థులు గురు, రాహు బలములచే మంచి ఫలితములను సాధించెదరు. ఉపాధ్యాయులకు సంవత్సర ప్రారంభంలో ప్రోత్సాహకరముగా నుండును. తరువాత ఒడిదుడుకులు, స్థాన చలనము, ధన నష్టము ఉండును. వ్యాపారస్తులకు సంవత్సర ప్రారంభం నుండి నవంబరు వరకు లాభాకరము. తరువాత నష్టములు కలుగును. వ్యవసాయదారులకు సారవ పంట అనుకూలము. వైద్యులకు, న్యాయవాదులకు, నాటకులకు, గాయకులకు, సినీ పరిశ్రమ, మత్స్య పరిశ్రమ, పౌల్ట్రీలు, క్రీడాకారులకు ప్రోత్సాహం కలుగును. తరువాత నిరుత్సాహము కలుగును. స్వతంత్ర వృత్తులవారికి సంవత్సర ప్రారంభములో ఆదరణ, తరువాత ఉత్తరార్ధములో నిరాదరణ. రాజకీయనాయకులకు సంవత్సర పూర్వార్థములో విజయవంతముగా నుండును. ఉత్తరార్ధములో ఒడి దుడుకులను ఎదుర్కొన వలసి వచ్చును. కావున ఈ రాశివారు గురుని వ్యయరాశి సంచార దోష నివారణకు ఒక గురువారం శివాభిషేకం చేయించి 1¼ kg. శనగలను తగిన దక్షిణతో దానమివ్వవలయును.శివ, సాయి, దత్తాత్రేయ స్తోత్రములను పఠించ వలయును. శని వ్యయ, జన్మరాశులకు సంచార దోషములకు ఒక శనివారం మందపల్లిలో శివాభిషేకం చేయించి నువ్వులు దాన మివ్వవలయును. కేతు దోష నివారణకు ఒక మంగళవారం సుబ్రహ్మణ్య స్వామీ అభిషేకం, పార్వతి దేవికి కుంకుమ పూజ జరిపించి 1¼ kg. ఉలవలు తగిన దక్షిణతో దానమివ్వవలయును. పార్వతి, దుర్గ, సుబ్రహ్మణ్యస్వామి స్తోత్రములను పఠించ వలయును.

ఈ రాశివారికి అదృష్టసంఖ్య 8,3,5,6,7 తేదీలు - సోమ, మంగళ, శుక్రవారములు కలిసిన యోగించును.

నెలవారీ ఫలితములు

ఏప్రిల్ : శరీరమున రోగములు తొలగి సుఖము మనోల్లాసము, బంధు మిత్రులతో కలసి యుండుట సుఖ జీవనము, పుత్ర సౌఖ్యము, సద్గోష్ఠి, మణుల మూలముగా ధనప్రాప్తి, గో భూ లాభప్రాప్తి కల్గును. భూగృహ స్థిరాస్తుల క్రయ విక్రయముల వలన లాభపడుట, పశుసంపద వృద్ధి పొందుట జరుగును.

మే : మాసారంభములో మిశ్రమ ఫలితములు, అలసట, శరీరము శుష్కించుట ద్వితీయార్ధమున పాడిపంటలు, పైరుల వలన అధిక లాభములు, వృత్తి వ్యాపారములు సామాన్యము. ధర్మానువర్తనముగా సంపాదన, ఇతరులచే కీర్తింపబడుట, సంగీతాది కళలయందు నేర్పరితనము పెంపొందుట. గృహమున శాంతి సౌభాగ్యములు వెల్లివిరియుట యుండును.

జూన్ : దూర ప్రాంతములు ప్రయాణించవలసి వచ్చుట. విద్యార్థులకు ఆశించిన ఫలితములు, మంత్రసిద్ధి, ఉన్నత విద్యా సంస్థలలో ప్రవేశములు దొరకుట. ఎల్లచోట్ల జయము, శత్రువర్గనాశనము, ఆత్మీయులతో సంభాషణ, తలచిన కార్యములు నెరవేరుట. ఉన్నతి సాధించుట జరుగును. మిత్రవర్గములతో కలసియుండుట.

జులై : మాసారంభంలో కార్యములు కలసి వచ్చుట. ధన, సంతతి వృద్ధి, మొదటి వారములో జ్ఞాతి విరోధము, శరీర సౌఖ్యము లేక త్రిప్పట కల్గుట. భార్యా సంతతి కి అనారోగ్యములు, దేశాంతర వాసము, గృహ సౌఖ్యము తగ్గుట, అకాల భోజనములు, రక్తపోటు అధికమగుట, అస్తిమితము కల్గును.

ఆగష్టు : అస్తిమితమగు సమయము, హృదయమున సంకటము, భార్యా సంతతి ఆరోగ్యముల విషయములో శ్రద్ధ వహించుట మంచిది. ఆదాయమునకు లోటు లేకున్ననూ ఆరోగ్య విషయములో ఆందోళనలు, తరచూ రక్త పరీక్షలు చేయించుకొనవలసి వచ్చుట. సుఖము తగ్గుట. వ్యవహార ప్రతిబంధకములు కార్యహాని జరుగును. సుబ్రహ్మణ్య ఆరాధన, ఋణవిమోచక అంగారక స్తోత్రము పాటించుట యుక్తము.

సెప్టెంబర్ : ధన వ్యయము, వ్యవసాయ పెట్టుబడులకు ఋణములు చేయవలసి వచ్చుట. ఈ మాసము అన్ని విధములుగా జాగ్రత్త పడవలసిన సమయము. ప్రయాణములు తగ్గించుట మంచిది, వాహన ప్రమాదములు, రవాణా మార్గావరోధములు దూర ప్రయాణములు వాయిదా వేయుట మంచిది.

అక్టోబర్ : ఈ మాసారంభం నుంచి పరిస్థితులు అనుకూలిస్తాయి. ఇంటా బయట పరిస్థితులు చక్కబడతాయి. అన్ని రంగాల వారికి నైపుణ్యము పెరుగుతుంది. భార్యా సంతతికి ఆరోగ్యము అనుకూల మవుతుంది. శుభకార్యాలు కలసి వస్తాయి. ఉద్యోగస్తులకు ఇన్సెంటివ్స్ వస్తాయి. ఋణములు తొలగి ఆర్థికంగా బలపడే సమయం.

నవంబర్: మనస్సున సంతోషము, కళ్యాణాది శుభయోగములు కలసి వస్తాయి. గృహమున ఆనంద శోభ, మధురాన్నమును భుజించుట. వృత్తివ్యాపారములలో వ్యక్తిగతముగా లాభపడుట, అధిక ఆదాయము, యత్నకార్యసిద్ధి కలుగును. విదేశీయానం కలసివస్తుంది.

డిసెంబర్: లాభస్థానగతుడగు రవి సమస్త దోషములను పోగొట్టి సకలైశ్వర్యములు కలుగునట్టు చేయును. ధన ధాన్యములు వృద్ధి మంచి సంతోషము. కీర్తి కలుగును. బంధు మిత్రులతో సంయమనము పాటించి అన్ని విషయములలోనూ పురోగతి చెందుతారు. విదేశీ ప్రయాణములు కలసి వస్తాయి.

జనవరి : దూరప్రాంతములనుండి బంధు జనం రాకపోకలు నిత్యోత్సాహము, కీర్తి వర్ధిల్లుతాయి. అయాచితముగా కోరికలు నెరవేరుట, ఉద్యోగస్తులు అధికారిక పనులపై ఇతర ప్రాంతములు సందర్శించుట. అధికార వృద్ధి, జయము గల్గును. విద్యార్థులు చదువులోనూ, క్రీడలలో రాణిస్తారు. మాసాంతములో జన్మరాశిలోనికి శని సంచారదోషమునకు రుద్రాభిషేకము చేయుట మంచిది.

ఫిబ్రవరి : చెడు పనులు చేయుట, దుర్జన సావాసముల వలన ఫలితములనుభవించవలసి వస్తుంది. ఆర్థిక లావాదేవీలు సక్రమముగా నిర్వర్తించెదరు. దుర్వార్తా శ్రవణము చేయవలసి వస్తుంది. పంట పైరులు లాభిస్తాయి. అధిక దిగుబడుల వలన లాభము కల్గుతుంది. నోటి దురుసుతనము వలన ఇబ్బందులు కలిగే ప్రమాదముంది.

మార్చి : విద్యా వినోదములు పండిత గోష్ఠి కల్గును. సంతతికి ఉన్నతి స్థితి కల్గును. విద్యార్థులు శ్రమించి ప్రగతి పథములోనికి వస్తారు. వస్తుభూషణాదులు విశేష వస్తు వస్త్రముల సముపార్జన చేస్తారు. వాగ్ధాటి ప్రదర్శించి ఇతరులను మెప్పిస్తారు. సభలలో గెలుచుకొస్తారు. గృహనిర్మాణము ప్రారంభించుట, లేక గృహము కొనుగోలు చేయుట గాని జరుగును. నూతన గృహయోగము కల్గును.

* * * *



కుంభరాశి ఫలితములు

(ధనిష్ఠ : 3, 4 పాదము శతభిషం : 1,2,3,4 పాదములు పూర్వాభాద్ర : 1,2,3 పాదములు)

ఆదాయం	-	5	వ్యయం	-	2
రాజపూజ్యం	-	5	అవమానం	-	4

ఈ రాశివారికి గురుడు సంవత్సరాది నుండి ఏప్రిల్ 22 వరకూ ధనూరాశియందు సువర్ణమూర్తి (సర్వసౌఖ్యములు)గనూ, ఏప్రిల్ 22లో వృశ్చికంలో ప్రవేశించి నవంబర్ 4 వరకు తామ్రమూర్తి(సామాన్య ఫలితములు) గాయుండి, నవంబర్ 5వ నుండి సంవత్సరాంతం వరకు ధనూరాశిలో లోహమూర్తి(ధనవ్యయము)గనూ సంచరించును.

శని సంవత్సరాది నుండి ది. 23-1-2020 వరకూ ధనూరాశి లాభంలో సంచరించును. ది. 24-1-2020 నుండి సంవత్సరాంత్యము వరకు (వ్యయం) మకరరాశిలో సంచరించును. రాహువు సంవత్సరాది నుండి సంవత్సరాంత్యము వరకు మిథునరాశిలో (పంచమం)లో

సంచరించును. కేతువు సంవత్సరాది నుండి సంవత్సరాంత్యము వరకు ధనూరాశిలో (లాభమందు) సంచరించును. ఈ రాశి వారికి గురుని రాజ్య, లాభరాశి సంచారములు అఖండ విజయములను, ధన లాభములను కలిగించును. శని సంవత్సరాది నుండి ది. 23-1-2020 ధనూరాశి (లాభరాశి)లో సంచారం వలన అఖండ ధన లాభం, అభివృద్ధిని కలిగించును. తదుపరి మకరరాశిలో (వ్యయ) సంచారం వలన స్థాన చలనం, ధన నష్టం, ఆరోగ్యభంగం కలుగును. రాహువు మిథునరాశి సంచారం (పంచమం) పుత్రమూలక క్లేశములు. ధన వ్యయం కలుగును. కేతువు లాభరాశి సంచారం సుఖమును, ధన లాభమును కలిగించును. ఈ రాశి వారాలకు స్త్రీ పురుషులు గౌరవమును పొందుదురు. విద్యార్థులు అద్భుతమైన ప్రతిభమ చూపి మంచి ఉత్తీర్ణతా ఫలితములను సాధించెదరు. ఉపాధ్యాయులు, ఉద్యోగులు అఖండ గౌరవమును పొందుదురు. వర్తకులు మంచి లాభాలను అర్జింతురు. వ్యవసాయదారులకు రెండు పంటలు లాభించును. వైద్యులు శ్రమకు తగ్గ ఫలితములను సాధింతురు. న్యాయవాదురాలు న్యాయస్థానములో విజయమును సాధింతురు. సినీ పరిశ్రమ, మత్స్య పరిశ్రమ, యంత్రపరిశ్రమ, చేతి వృత్తులవారు అన్నిరంగముల వారికి ఈ సంవత్సరము శుభఫలితములు, అఖండ విజయం, ధనలాభం కలుగును. రాజకీయ నాయకులకు అఖండ గౌరవ సన్మానములను పొందుదురు. ఏలినాటి శని సంవత్సరాంత్యములో జనవరి 24 నుండి 2020 ప్రారంభము కావున సంవత్సరాంత్యములో జాగరూకతతో వ్యవహరించ వలయును. ఈ రాశి వారు సంవత్సరాంత్యములో 2020 జనవరి 24 నుండి ఏలినాటి శని (వ్యయ) దోష నివారణకు మందపల్లిలో శివాభిషేకము చేయించి తిల దానమివ్వవలయును. శివ, హనుమత్, వేంకటేశ్వర స్తోత్రములను పఠించ వలయును.

ఈ రాశి వారికి అదృష్ట సంఖ్య 8,2,3,6,9 తేదీలు సంఖ్యలు, మంగళ, శుక్ర, సోమ, వారములు కలసిన మరింత యోగించును.

నెలవారీ ఫలితములు

ఏప్రిల్ : నీచత్వమునకు దిగజారుట, ప్రతీ విషయమును భూత అద్దములో చూచి పేచీలకు దిగుట, బంధుపర్గముల వారితో ద్వేషము, దుష్టవర్గములతో కూటములు కట్టుట, వ్యాధుల వలన తాపము, మాసాంతములో కలసి వచ్చుట, తన తప్పు తెలుసుకొనుట, పశ్చాత్తాపం చెంది సక్రమ మార్గమున వర్తించుట.

మే : శరీర ఆరోగ్యము కుదుట పడుట, సంతోషము గృహమున ఆనందము, బంధు మిత్ర సమాగమును మనస్సున ఉల్లాసము అనుకున్న విధముగా కార్యసాధన ఎడతెగని ఆరోగ్యము, సంపద అందరినీ ఆకట్టుకునే ప్రయత్నం చేయుట, శీతల క్షేత్రములలో నివాసముండుట.

జూన్ : న్యాయవాద సంబంధ ఉన్నత విద్యా సంస్థలలో ప్రవేశం వచ్చుట, తత్సంబంధ వృత్తుల వారికి ఫైనాన్సు అధిక ఆదాయం, విద్యార్థులు పోటీ పరీక్షలలో బాగుగా రాణించుట, సమయమునకు ధనము చేతికి అందుట, పాత బాకీలు వసూలు అగుట, మిత్రులకు వినోదములు చేయుట.

జులై : గృహమున మంగళకరమగు వాతావరణము అన్ని రంగముల వారికి కలసి వచ్చే సమయము. ధనము కోసం ఇతరులపై ఆధారపడక స్వయం సముపార్జన చేయుట, దూర ప్రయాణములు కలసి వస్తాయి. సేల్స్‌ట్యాక్స్ ఆదాయపు పన్ను ఆడిటర్లకు ఆదాయపు మార్గాలు పెరుగుతాయి.

ఆగష్టు : శత్రువర్గ నాశనము, తన బలం పెంచుకోవడం, ధనము నిల్వచేయడం, అనుకున్న కోరికలు సిద్ధించడం, ఆశించిన రాజకీయ ప్రయోజనం నెరవేరుతుంది. విదేశీ ప్రయాణాలు కలసి వస్తాయి. దూరపు బంధువులను కలుస్తారు. పండ్లు కూరగాయలు వర్తకులకు లాభాలు.

సెప్టెంబర్ : దారాసుతులకు ఇబ్బందులు, వారి ఆరోగ్యము విషయంలో దిగులు, గృహ వాతావరణము అంతంత మాత్రముగా యుండుట. వైద్యపరీక్షలు వైద్య సలహాలు శ్వాసకోశములు, ఛాతీ సంబంధ అనారోగ్యము, వృత్తివ్యాపారములు కలసి వచ్చుట, సూర్య, సుబ్రహ్మణ్య ఆరాధనలచే ఉపశమనం.

అక్టోబర్ : ప్రభుత్వ పరమగు సంక్షేమకార్యముల వలన లాభపడుట, గృహ వ్యయము తగ్గించుకుని వ్యవసాయ సంబంధ ఋణములు తీర్చుటకు పెద్ద పీటవేయుట, పైరు పంటలు కలసివచ్చుట, అందరితో సత్సంబంధములు నెరపుట జరుగును. ఉద్యోగులకు ఉన్నతి కల్గును.


నవంబర్ : స్వతంత్ర చేతి వృత్తుల వారికి ధనలాభము ప్రోత్సాహకరమగు వాతావణము, ప్రభుత్వ సంక్షేమ పథకముల వలన ప్రయోజనం పొందుట, దైవ కార్యములలో పాల్గొని ధార్మికముగా నుండుట, అన్నదానము మొదలగునవి చేయుట, నియమ పూర్వక జీవనమునకు గుర్తింపు.

డిసెంబర్ : పుణ్యక్షేత్రములసందర్శనం, సద్గోష్టి, ప్రవచనములలో పాల్గొనుట,పేదలకు అన్న వస్త్ర దానాదులు చేయుట, ఆనందకరమగు జీవనము, సహపంక్తి భోజనములు, విందు వినోదములకు ధనము వెచ్చించుట, దూర ప్రాంతములలో ఉన్న సంతానము రాక పోకలు జరుగును.

జనవరి : వర్తక వ్యాపారములు వ్యవసాయములు ఫలవంతమగుట, అధిక దిగుబడులచేత లాభములు సంతృప్తి కరమగు జీవనము, సాగులో నూతన పోకడలు సాంకేతిక పరిజ్ఞానము వినియోగించుట, నూతన నిర్మాణములు కలసి వస్తాయి. న్యాయ పోరాట సంబంధ విషయములు అనుకూలమవుతాయి.

ఫిబ్రవరి : క్రీడలలో గుర్తింపు పొంది పతకములు సాధిస్తారు. గణితము, చిత్రలేఖనము ఎకౌంటు రంగములలో ప్రతిభ కనబరుస్తారు. వాగ్ధాటి ప్రదర్శించి సభలలో పదిమందిని మెప్పిస్తారు. వాలంటరీ సంస్థలకు మీ వంతు సహకారం అందిస్తారు. తార్కికంగా ఆలోచించి చిక్కుముడులు విప్పుతారు.

మార్చి : పూర్వీకులు నుంచి సంక్రమించిన ఆస్తులకు మార్పుచేర్పులు చేస్తారు. భూగృహ స్థిరాస్తుల కొనుగోలు విషయంలో సరైన నిర్ణయం తీసుకుంటారు. అధికంగా ధనవ్యయం చేయవలసి వస్తుంది. మీరు తీసుకున్న నిర్ణయానికి కుటుంబ సభ్యుల సహకారం ఉంటుంది. మీ ఆత్మస్థైర్యం పెరుగుతుంది.



మీనరాశి ఫలితములు

(పూర్వాభాద్ర : 4వ పాదము ఉత్తరాభాద్ర : 1,2,3,4 పాదములు రేవతి : 1,2,3,4 పాదములు)

ఆదాయం	**-**	**2**	**వ్యయం**	**-**	**8**
రాజపూజ్యం	**-**	**1**	**అవమానం**	**-**	**7**

ఈ రాశివారికి గురుడు సంవత్సరాది నుండి ఏప్రిల్ 22 వరకూ ధనూరాశియందు తామ్రమూర్తి (సామాన్యఫలితములు)గనూ, ఏప్రిల్ 22లో వృశ్చికంలో ప్రవేశించి నవంబర్ 4 వరకు రజితమూర్తి(సౌభాగ్యకరముగా) గాయుండి, నవంబర్ 5వ నుండి సంవత్సరాంతం వరకు ధనూరాశిలో సువర్ణమూర్తి(సర్వ సౌఖ్యములు)గనూ సంచరించును.

శని సంవత్సరాది నుండి ది. 23-1-2020 వరకు ధనురాశి(రాజ్యస్థానం)లో సంచరించును. ది. 24-1-2020 నుండి సంవత్సరాంత్యము వరకు మకరరాశి (లాభ)లో సంచరించును. రాహువు సంవత్సరాది నుండి సంవత్సరాంత్యము వరకు మిధునరాశిలో సంచరించును. కేతువు సంవత్సరాది నుండి సంవత్సరాంత్యము వరకు ధనూరాశిలో (రాజ్యం) సంచరించును. ఈ రాశి వారికి సంవత్సరమంతయు గురుబలం కలదు. శని బలం సంవత్సరాంత్యములో కలదు రాహుకేతువుల బలములు లేవు. గురు బలముచే ధనలాభము కార్యవిజయము అఖండ గౌరవ సన్మానములు లభించును. శనిలాభ రాశిసంచారము వలన అభివృద్ధిని ధనలాభమును కలిగించును. ఈ రాశి స్త్రీ పురుషులకు వివాహము జరుగవలసిన వారికి శుభయోగములు కలుగును. విద్యార్థులు తమ నైపుణ్యమును ప్రదర్శించి అసాధారణ ఉత్తీర్ణత, ఫలితములను సాధింతురు. ఉపాధ్యాయులు, ఉద్యోగులు, పై అధికారుల మన్ననలను సన్మానములను పొందెదరు. వ్యవసాయదారులకు రెండు పంటలు లాభించును. వ్యాపారస్తులు ధనలాభమును పొందుదురు. న్యాయవాదులు తమ వృత్తి యందు ధన లాభముతో బాటు గౌరవ సన్మానములను ఆర్జించెదరు. వైద్యులు ధన లాభమును, గౌరవమును పొందుదురు. నటకులు, గాయకులు, సినీ మత్స్య పాడి పరిశ్రమ, యంత్ర పరిశ్రమల వారు వృత్తి పనివారు స్వతంత్ర వృత్తుల వారు, క్రీడాకారులు ధనలాభముతో బాటు అఖండ గౌరవమును పొందుదురు. ఏ రంగములో వ్యవహరించు వారి కైననూ ఈ రాశివారలకు ఈ సంవత్సరము మిక్కిలి ధన లాభము, గౌరవము పొందెదరు. రాజకీయ నాయకులు కూడా అఖండ సన్మానములను పొందెదరు. అర్ధాష్టమ రాహు సంచార దోష నివారణకు ఒక శుక్రవారం సుబ్రహ్మణ్యస్వామికి అభిషేకం గౌరీదేవికి కుంకుమపూజ జరిపించి ఒకటింపావు కేజీ మినుములు తగిన దక్షిణతో దానము ఇవ్వవలెను. శివపార్వతీ సుబ్రహ్మణ్య స్తోత్రములను పఠించవలెను. ఈ రాశివారికి అదృష్టసంఖ్య 3,1,2,5,9 తేదీల సంఖ్యలు ఆది, సోమ, గురువారములతో కలసిన మరింత మేలును పొందెదరు.

నెలవారీ ఫలితములు

ఏప్రిల్ : ఇతరులను సమర్ధవంతంగా ముందుకి నడిపించి పదిమంది నమ్మకాన్ని వమ్ము చేయకుండా వ్యవహరిస్తారు. కుటుంబ వృద్ధి, ఆయురారోగ్య భోగ భాగ్యాలను అనుభవిస్తారు. నూతన వ్యాపారాలకు పెట్టుబడులు పెడతారు, దీర్ఘకాలిక ప్రయోజనములు దృష్టిలో పెట్టుకుని వ్యవహరిస్తారు.

మే : ధైర్యముగా వ్యవహరించి పురోగమిస్తారు. అన్నింటా జయం మిమ్ములను వరిస్తుంది. దూరపు ప్రాంతాలలో ఎర్రటిభూములను క్రయం చేస్తారు. రాజకీయ పలుకుబడి వ్యూహం ఉపయోగించి ప్రభుత్వ భూములను లీజు తీసుకుంటారు. రాజకీయంగా ఆశించిన ప్రయోజనం నెరవేరుతుంది.

జూన్ : సంతానం విషయంలో పురోగతిని చూస్తారు. వారికి విదేశీ ఉద్యోగాలకు లేక విద్యలకై అవకాశం వస్తుంది. వీసాలకు అనుమతులు లభిస్తాయి. గురుబలం ఉంది. అన్ని పనులు వాటంతటవే చక్కబడతాయి. సాంకేతిక విద్యలలో రాణిస్తారు. నూతన వాహనం కొనుగోలు చేస్తారు.

జులై : నూతన గృహయోగం, తలచిన పనులు సత్వరమే నెరవేరతాయి. ఆర్థిక నిర్వహణ బాగుంటుంది. విష్ణు సంబంధ ఆరాధనలతో సంతృప్తి చెందుతారు. మానసిక ఉల్లాసం కల్గుతుంది. ప్రభుత్వానికి చెల్లించవలసిన బకాయిలు చెల్లించడంలో పనులవత్తిడికి గురయి ఆలస్యం చేస్తారు.

ఆగష్టు : శుభగురుని దృష్టి వలన దైవ సందర్శన, గురువులతో పెద్దవారితో సంభాషణము, కార్యసిద్ధి ఉద్యోగస్తులకు ఉన్నతి, అధికార యోగము, స్థాన చలనము, ఆదాయము పెరుగుట, తలచిన కార్యములు నెరవేరుట, విద్యార్థులు చదువులలో పట్టుదలతో రాణించుట.

సెప్టెంబర్ : ధనధాన్య లాభములు, ఇష్ట కార్యసిద్ధి, సదా ఆరోగ్యము మంచి పనులు చేయుట వలన మనసంతృప్తి, బంధుజన వర్గముతో ఆనందముగా కాలక్షేపం చేయుట, మధురమగు పదార్థములను తినుట, మృష్టాన్న భోజనము, భార్యా సంతతికి సుఖము ఇవి జరుగును.

అక్టోబర్ : దూర ప్రయాణములు వాయిదా వేయుట మేలు, మార్గమధ్య అవరోధములు, భార్యా సంతతికి స్వల్ప అనారోగ్యము, ఔషధ సేవనము, ఇతరుల వ్యవహారముల యందు తలదూర్చకుండుట మేలు ఆంజనేయ సుబ్రహ్మణ్య ఆరాధన చేయుటచే మేలు జరుగును.

నవంబర్ : నిద్రలేమి వలన అనారోగ్యము అలసట, శరీరము కృశించుట, వేళతప్పి భుజించవలసి వచ్చుట, న్యాయపరమగు అంశములను కోర్టుల ముందు సరిగా వివరించక బోవుట వలన కార్యహాని, ధన నష్టము, క్రింది వారిని ద్వేషించుట, అధికారులచే తిట్లు తినవలసి వచ్చుట.

డిసెంబర్: మిత్ర వర్గములతో విందు వినోదములు కళాపోషణ, జూదము మొదలగు వ్యసనముల వలన ఋణములు చేయుట, గోచార రీత్యా అష్టమ కుజ దోష నివారణకు సుబ్రహ్మణ్య ఆరాధన, అభిషేకములు, ఋణవిమోచక అంగారక స్తోత్రములు పటించుట మేలు.

జనవరి : ఈ మాసం ప్రథమార్ధంలోనూ జూదము వలన వృత్తి పరమగు చిక్కులు ఎదురగును, మాసాంతంలో వృత్తి నిర్వహణ బాగుంటుంది.ఆదాయం మెరుగవుతుంది. ధన సమృద్ధి కలుగుతుంది. సమస్త దోషములు తొలగిన సకలైశ్వర్యములు కలుగుతాయి.

ఫిబ్రవరి : అన్ని రంగముల వారికి వృత్తుల విషయంలో అధిక ఆదాయం కలుగుతుంది. భోగభాగ్యాలు అనుభవిస్తారు. దూరపు చుట్టములనుండి శుభవార్తలొస్తాయి. కళ్యాణాది శుభకార్యక్రమములలో విరివిగా పాల్గొంటారు. భూముల క్రయ విక్రయ మధ్యవర్తులు లాభపడతారు.

మార్చి : నూతన వ్యక్తులతో పరిచయం పిడికెడు బలాన్నిస్తుంది. భార్యా సంతానం ఆరోగ్యం బాగుంటుంది. గృహమునకు నూతన వస్తువులతో అలంకరణ శోభ కల్గుతుంది. ఉద్యోగులపై అధికారుల అండదండలు కలుగుతాయి. ఉన్నత అధికారం సిద్ధిస్తుంది. భూగృహ లాభాలు కలుగుతాయి. వాక్చాతుర్యంతో కార్యజయం పొందుతారు.

* * * *

వివాహాది శుభముహూర్తములు

శ్లో॥ మీనచైత్రోధనుః పుష్యో మిథునాషాఢకోపిచ,
కన్యాభాద్రపదో మాసాః శూన్యమాసాః ప్రకీర్తితః

ఈ సంవత్సరము పరిశీలనకు యోగ్యమగు శుభ ముహూర్తములు యథావిధిగా వ్రాయడమైనది. జూలై 8 ఆషాఢ శుద్ధ సప్తమీ సోమవారం నుండి సెప్టెంబర్ 20 భాద్రపద బహుళ షష్ఠీ శుక్రవారం వరకు శుక్రమౌఢ్యమీ, డిసెంబర్ 13 మార్గశిర శుక్ల విదియా శుక్రవారం నుండి 2020 జనవరి 10 పుష్య పూర్ణిమ గురువారం వరకు గురుమౌఢ్యమి కావున కళ్యాణాది శుభముహూర్తములకు తావులేదు. లఘుమంగళములకు ఆక్షేపణ లేదు. పీఠికలో చూపబడిన గ్రహణముల విషయములు, గ్రహ చక్రములలో చూపబడిన గ్రహముల రాశి మార్పులను గ్రహ ప్రవేశ సమయములతో సరిచూసుకుని క్షీర నీర న్యాయముగా పరిశీలించుకుని విజ్ఞులు ముహూర్తములను ఉపయోగించుకొనగలరని మనవి. – **ఆస్థాన సిద్ధాంతి**

చైత్రమాసము (06-4-2019 నుండి 04-5-2019 వరకు)

ఏప్రిల్

6. శని శు.పాడ్యమి అశ్విని క్రయవిక్రయ, నూతన దస్త్ర, నూతన వస్త్ర ధారణ, రాజదర్శనాదీనాం కర్కాటక రాజ ప.గం.1-08

12. శుక్ర అష్టమి పునర్వసు గృహారంభ కుంభం మతాం ర. తె.గం.4-13

14-4-2019 - అశ్విని 1 రవిః సా.4-17
15-4-2019 - పూ.భా.4 శుక్రః రా.1-04
22-4-2019 - జ్యేష్ఠ 4 వక్రీ గురుః రా.12-57
03-5-2019 - అశ్విని 1 బుధ: సా.4-59

ర చం		కు	రా
తు బు	06-04-2019 శనివారం		
గు కే శ			

17. బుధ త్రయోదశి ఉత్తర కర్ణవేధ, క్రయవిక్రయ, డోలారోహణ, నూతన దస్త్ర వ్యాపారాదులు, యాత్రాదులు, సింహ ర. ప.గం.3-32

18. గురు చతుర్దశి హస్త అన్నప్రాశన, క్రయవిక్రయ, డోలారోహణ, నూతనదస్త్ర వ్యాపారాదులు, యాత్రాదులు కర్కాటక ర. ప.గం.12-20, చతుర్దశి హస్త క్రయవిక్రయ, డోలారోహణ, నూతనదస్త్ర వ్యాపారాదులు, కన్యా సా.గం.5-03

19. శుక్ర పూర్ణిమ చిత్ర డోలారోహణ, క్రయవిక్రయ, నూతనదస్త్ర వ్యాపారాదులు, కన్యా ర. సా.గం.4-53, బ. పాడ్యమి స్వాతి వివాహ, గృహారంభ మీనం మతాం ర. తె.గం.4-29 (8 చంద్రః)

20. శని బ.పాడ్యమి స్వాతి అన్నప్రాశన, డోలారోహణ, క్రయవిక్రయ, నూతన దస్త్ర వ్యాపారాదులు కర్కాటక ర. ప.గం.12-12, విదియ స్వాతి డోలారోహణ, క్రయవిక్రయ, నూతన దస్త్ర వ్యాపారాదులు కన్యా ర. సా.గం.4-55

23. మంగళ పంచమి మూల వివాహకుంభం ర. తె.గం.3-30

25. గురు సప్తమి ఉ.షా. వివాహ, గృహారంభ, గృహప్రవేశ కుంభం ర. తె.గం.3-22, సప్తమి, ఉ.షా. వివాహ, గృహారంభ, గృహప్రవేశ మీనం మతాం ర. తె.గం.4-06

26. శుక్ర సప్తమి ఉ.షా. డోలారోహణ, క్రయవిక్రయ, నూతన దస్త్ర వ్యాపారాదులు, యాత్రాదులు సింహ ర. ప.గం.2-57, అష్టమి శ్రవణం వివాహ, గృహారంభ, గృహప్రవేశ కుంభం ర. తె.గం.3-18 (12 చంద్రః)

27. శని అష్టమి శ్రవణం డోలారోహణ, అన్నప్రాశన, క్రయవిక్రయ కర్కాటక ర. ప.గం.11-45 (7 చంద్రః), డోలారోహణ, క్రయవిక్రయ కన్యా ర. సా.గం.4-27, నవమి ధనిష్ఠ వివాహ, గృహారంభ, గృహప్రవేశ మీనం తె.గం.3-58

వైశాఖమాసము 5-5-2019 నుండి 3-6-2019 వరకు

మే

7. మంగ చవితి మృగశిర వివాహ, గృహారంభ, గృహప్రవేశ కుంభం మతాం ర. తె.గం.2-35, చవితి మృగశిర వివాహ గృహారంభ, గృహప్రవేశ మీనం ర. తె.గం.3-19
8. బుధ చవితి మృగశిర వివాహ, గృహారంభ, గృహప్రవేశ, దేవతాప్రతిష్ఠ వృషభ మతాం. ర. ఉ.గం.7-16, డోలారోహణ, క్రయవిక్రయ, నూతన దస్త్ర వ్యాపారాదులు కన్యా మతాం. ర. సా.గం.3-44

07-5-2019 - మృగశిర 3 కుజ: ఉ.6-53
10-5-2019 - అశ్విని 1, శుక్ర: రా.7-06
15-5-2019 - కృత్తిక 2 రవి: ప.2-26
18-5-2019 - కృత్తిక 2 బుధ: రా.11-34
01-6-2019 - మృగశిర 3 బుధ: రా.12-19

శు	ర చం బు	కు	రా
	05-05-2019 ఆదివారం		
కే శ	గు		

15. బుధ ఏకాదశి హస్త ఉపనయన, దేవతా ప్రతిష్ఠ వృషభ ర. ఉ.గం.6-48 (8 శని:), ద్వాదశి హస్త డోలారోహణ, క్రయవిక్రయ, నూతన దస్త్ర వ్యాపారాదులు తుల ర. సా.గం.6-04, ద్వాదశి చిత్ర వివాహ మేషం ర. తె.గం.5-19
16. గురు త్రయోదశి చిత్ర క్రయవిక్రయ, డోలారోహణ, నూతన దస్త్ర వ్యాపారాదులు తుల ర. సా.గం.6-00
17. శుక్ర చతుర్దశి స్వాతి వివాహ, గర్భాదాన మకరం ర. రాగం.11-34
19. ఆది పాడ్యమి అనూరాధ అన్నప్రాశన వివాహ, క్రయవిక్రయ, నూతన దస్త్ర వ్యాపారాదులు, దేవతాప్రతిష్ఠ కర్మాటక ర. ఉ.గం.10-18, విద్యారంభ, డోలారోహణ, క్రయవిక్రయ, నూతన దస్త్ర వ్యాపారాదులు, యాత్రాదులు కన్యా ర. సాగం.3-01, అనూరాధ వివాహ, గర్భాదాన మకరం మతాం ర. రా.గం.11-26
23. గురు పంచమి ఉ.షా. విద్యారంభ, డోలారోహణ, క్రయవిక్రయ, నూతన దస్త్ర వ్యాపారాదులు, యాత్రాదులు సింహ ర. ప.గం.1-11, వివాహ, గృహప్రవేశ కుంభం ర. రా.గం.1-32, షష్ఠి ఉ.షా. వివాహ మేషం ర. తె.గం.4-47
24. శుక్ర షష్ఠి శ్రవణం అన్నప్రాశన ఉపనయన, అక్షర స్వీకార, యాత్రాదులు క్రయవిక్రయ నూతన దస్త్ర వ్యాపారాదులు, దేవతా ప్రతిష్ఠ కర్మాటక మతాం. ర. ఉ.గం.9-59 (7 చంద్ర:), శ్రవణం వివాహ, గృహారంభ మేషం ర. తె.గం.4-43
25. శని సప్తమి ధనిష్ఠ వివాహ, గృహప్రవేశ మీనం ర. రా.గం.2-08, వివాహ, గృహారంభ మేషం ర. తె.గం.4-39
26. ఆది అష్టమి ధనిష్ఠ అన్నప్రాశన, డోలారోహణ, క్రయవిక్రయ, వివాహ కర్మాటక ర. ఉ.గం.9-51 (8 చంద్ర:)
29. బుధ ఏకాదశి ఉ.భా. డోలారోహణ, క్రయవిక్రయ, నూతన దస్త్ర వ్యాపారాదులు కన్యా మతాం ర. ప.గం.2-04, బుధ ఏకాదశి ఉ.భా. డోలారోహణ క్రయవిక్రయ నూతన దస్త్ర వ్యాపారాదులు తుల ర. సా.4-54, ఏకాదశి రేవతి వివాహం మకర ర. రా.గం.10-36, రేవతి వివాహ, గృహప్రవేశ కుంభం ర. రా.గం.12-54,

జ్యేష్ఠ మాసము 4-6-2019 నుండి 2-7-2019 వరకు

జూన్

5. బుధ తదియ ఆర్ద్ర క్రయవిక్రయ కన్యా మతాం ర. ప.గం.1-37, పునర్వసు గృహారంభ మీనం ర. రా.గం.1-25, మేషం ర. తె.గం.3-56
6. గురు చవితి పునర్వసు కర్ణవేధ తుల ర. సా.గం.4-25
7. శుక్ర పంచమి పుష్యమి డోలారోహణ, క్రయవిక్రయ నూతన దస్త్ర వ్యాపారాదులు యాత్రాదులు, విద్యారంభ కన్యా ర. ప.గం.1-29
8. శని షష్ఠి మఘ వివాహ మేషం ర. తె.గం.3-45
9. ఆది సప్తమి పుబ్బ గర్భాదాన మకరం ర. రా.గం.9-53
12. బుధ ఏకాదశి చిత్ర డోలారోహణ, క్రయవిక్రయ, నూతన దస్త్ర వ్యాపారాదులు విద్యారంభ తుల మతాం. ర. సా.గం.4-02, ఏకాదశి చిత్ర గృహప్రవేశ కుంభం ర. రా.గం.12-00, గృహారంభ మేషం రాజ తె.గం.3-29
13. గురు ద్వాదశి స్వాతి వివాహ, గర్భాదాన మకరం మతాం ర. రా.గం.9-37, వివాహ, గర్భాదాన కుంభం ర. రా.గం.11-56, వివాహం మీనం ర. రా.గం.12-54 (8 చంద్ర:), వివాహం మేషం ర. తె.గం.3-25 (7 చంద్ర:)

04-06-2019-కృత్తిక 2 శుక్ర: ఉ.11-20
15-06-2019-మృగశిర 3 రవి: రా.12-33
20-06-2019-పునర్వసు 4 బుధ: రా.2-30
22-06-2019-పునర్వసు 4 కుజ: రా.11-23
28-06-2019-మృగశిర 3 శుక్ర: రా.1-33

		ర శు చం	కు బు రా
	04-06-2019 మంగళవారం		
కే శ	గు		

16. ఆది చతుర్దశి అనూరాధ అన్నప్రాశన క్రయవిక్రయ వివాహ గృహప్రవేశ దేవతా ప్రతిష్ఠ కర్కాటక ర. ఉ.గం.8-13

19. బుధ తదియ ఉ.షా. వివాహ, గర్భాదాన, గృహప్రవేశ కుంభం ర. రా.గం.11-36, వివాహ గృహప్రవేశ మీనం ర. రా.గం.12-30 (నిశీధః), వివాహ మేషం ర. రా.గం.3-01, వివాహ, గృహప్రవేశ వృషభ రాజ తె.గం.4-31

20. గురు చవితి శ్రవణం వివాహ, గర్భాదాన, గృహప్రవేశ కుంభం మతాం ర. రా.గం.11-33

21. శుక్ర పంచమి ధనిష్ఠ వివాహ, గృహారంభ మేషం ర. రా.గం.2-54

22. శని షష్ఠి శతభిషం వివాహ, గర్భాదాన, గృహప్రవేశ కుంభం ర. రా.గం.11-25, శతభిషం వివాహ గృహప్రవేశ మీనం ర. రా.గం.12-19 (నిశీధః), వివాహ మేషం ర. రా.గం.2-50

23. ఆది షష్ఠి శతభిషం అన్నప్రాశన ఉపనయన, వివాహ, దేవతా ప్రతిష్ఠ సింహ ర. ఉ.గం.10-55 (7 చంద్రః)

26. బుధ నవమి రేవతి వివాహ గర్భాధాన గృహప్రవేశ మీనం ర. రా.గం.12-03 (1 చంద్రః), దశమీ రేవతి వివాహ మేషం ర. రా.గం.2-34

27. గురు దశమి అశ్విని వివాహ, గర్భాదాన కుంభం ర. రా.గం.11-05

ఆషాఢ మాసము 3-7-2019 నుండి 1-8-2019 వరకు

జూలై

4. గురు విదియ పుష్యమి అన్నప్రాశన, విద్యారంభ, క్రయవిక్రయ, నూతన వ్యాపారాదులు కన్య మతాం ర. ఉ.గం.11-47

5. శుక్ర శు.తదియ ఆశ్లేష విద్యారంభ తుల ర. ప.గం.2-35

17-07-2019-కర్కాటకే రవి: సా.4-11
23-07-2019-కర్కాటకే వ బుధ: ఉ.6-30
23-07-2019-కర్కాటకే శుక్ర: ప.12-49
30-07-2019-మిథునే వ. బుధ: ప.1-22

			రశు రాచ
	03-07-2019 బుధవారం		కుబు
తే శ	గు		

8. **శుక్రమౌఢ్యారంభము రా.గం.2-39**

10. బుధ నవమి చిత్త క్రయవిక్రయ, నూతన వ్యాపారాదులు సింహ ర. ఉ.గం.9-48, చిత్త క్రయవిక్రయ, నూతన వ్యాపారాదులు కన్య మతాం ర. ప.గం.11-23 (1 చంద్రః), చిత్త క్రయవిక్రయ, నూతన వ్యాపారాదులు తుల ర. ప.గం.2-15 (12 చంద్రః)

11. గురు దశమి స్వాతి అన్నప్రాశన, క్రయవిక్రయ, నూతన వ్యాపారాదులు కన్య ర. ప.గం.11-21

16. మంగళ **పాక్షిక చంద్రగ్రహణము**

19. శుక్ర తదియ ధనిష్ఠ అన్నప్రాశన తుల ర. ప.గం.1-39

24. బుధ సప్తమి రేవతి అన్నప్రాశన, క్రయవిక్రయ, నూతన వ్యాపారాదులు కన్య మతాం ర. ప.గం.10-27

శ్రావణ మాసము 2-8-2019 నుండి 30-8-2019 వరకు

ఆగష్టు

5. సోమ పంచమి హస్త అన్నప్రాశన, విద్యారంభ, క్రయవిక్రయ, నూతన వ్యాపారాదులు సింహం ర. ఉ.గం.8-05, క్రయవిక్రయ, నూతన వ్యాపారాదులు కన్య మతాం. ర. ఉ.గం.9-40 (1 చంద్ర:)

9. శుక్ర నవమి అనూరాధ విద్యారంభ, క్రయవిక్రయ, నూతన వ్యాపారాదులు కన్యా మతాం ర. ఉ.గం.9-25, శుక్ర నవమి అనూరాధ విద్యారంభ, క్రయవిక్రయ, నూతన వ్యాపారాదులు తులా ర. ప.గం.12-17

02-08-2019 - కర్కాటకే బుధ: తె.5-54
08-08-2019 - సింహే కుజ: తె.4-47
16-08-2019 - సింహే శుక్ర: రా.8-39
17-08-2019 - సింహే రవి: తె.3-32
26-08-2019 - సింహే బుధ: ప.2-06

			బు రా
	02-08-2019 శుక్రవారం		ర చ కు శు
తే శ	గు		

24. శని నవమి రోహిణి క్రయవిక్రయ, నూతన వ్యాపారాదులు కన్య ర. ఉ.గం.8-26

25. ఆది దశమి మృగశిర అన్నప్రాశన, క్రయవిక్రయ, నూతన వ్యాపారాదులు కన్య రాజ ఉ.గం.8-22

భాద్రపద మాసము 31-8-2019 నుండి 28-9-2019 వరకు

				రా
	31-8-2019 శనివారం			
				రచకు బుశు
కేశ	గు			

09-09-2019 - కన్యాయాం శుక్ర: రా.1-41
10-09-2019 - కన్యాయాం బుధ: తె.4-59
17-09-2019 - కన్యాయాం రవి: తె.3-55
25-09-2019 - కన్యాయాం కుజ: ఉ.6-33

సెప్టెంబర్ 1. ఆది విదియ ఉత్తర అన్నప్రాశన, క్రయ విక్రయ, నూతన వ్యాపారాదులు తుల రాజ ఉ.గం.10-47, ఆది తదియ ఉత్తర అన్నప్రాశన వృశ్చికం చోర ప.గం.11-44

9. సోమ ఏకాదశి పూ.షా. క్రయవిక్రయ, నూతన వ్యాపారాదులు కన్య ర. ఉ.గం.7-24

11. బుధ త్రయోదశి శ్రవణం అన్నప్రాశన, క్రయవిక్రయ, నూతన వ్యాపారాదులు కన్య ర. ఉ.గం.7-16

12. గురు చతుర్దశి ధనిష్ఠ అన్నప్రాశన వృశ్చిక ర. ప.గం.11-01

13. శుక్ర పూర్ణిమ శతభిషం క్రయవిక్రయ, నూతన వ్యాపారాదులు తుల ర. ఉ.గం.10-00

20. **శుక్రమౌఢ్య త్యాగము ఉ.గం.6-06**

ఆశ్వయుజ మాసము 29-9-2019 నుండి 28-10-2019 వరకు

				రా
	29-9-2019 ఆదివారం			
కేశ	గు			రచకు బుశు

29-09-2019 తులాయాం బుధ: ప.12-57
03-10-2019 తులాయాం శుక్ర: తె.5-14
18-10-2019 తులాయాం రవి: ప.2-20
23-10-2019 వృశ్చికే బుధ: రా.11-23
28-10-2019 వృశ్చికే శుక్ర: ఉ.8-32

సెప్టెంబర్30. సోమ విదియ చిత్త అన్నప్రాశన, వైశ్యోపనయ, విద్యారంభ, గృహప్రవేశ, క్రయవిక్రయ, నూతన వ్యాపారాదులు వృశ్చికం మతాం. ర. ఉ.గం.9-58 (12 చంద్రః)

అక్టోబర్ 2. బుధ పంచమి అనూరాధ వివాహ కర్కాటక రాజ రా.గం.1-06 (సగ్రహ చంద్రః) వివాహ గృహప్రవేశ సింహం ర. తె.గం.4-18 (సగ్రహ చంద్రః)

3. గురు పంచమి అనూరాధ అన్నప్రాశన, వైశ్యోపనయన, విద్యారంభ, వివాహ, గృహారంభ తుల ర. ఉ.గం.8-41

6. ఆది నవమి ఉ.షా. గర్భాదాన మేషం ర. రా.గం.7-57

7. సోమ నవమి ఉ.షా. వైశ్యోపనయ, గృహారంభ, గృహప్రవేశ వృశ్చికం మతాం ర. ఉ.గం.9-30

8. మంగళ విజయదశమి శ్రవణం విజయ ముహూర్త కాల: ప.గం.2-00 ల 2-47

9. బుధ ఏకాదశి ధనిష్ఠ క్రయవిక్రయ నూతన వ్యాపారాదులు మకరం ర. ప.గం.1-57 (1 చంద్ర:), ద్వాదశి ధనిష్ఠ గర్భాదాన మేషం మతాం ర. రా.గం.7-41, ద్వాదశి ధనిష్ఠ గృహప్రవేశ వృషభం ర. రా.గం.9-10

10. గురు ద్వాదశి శతభిషం గర్భాధాన మేషం మతాం ర. రా.గం.7-37

11. శుక్ర త్రయోదశి పూ.భా. గర్భాదాన మేషం ర. రా.గం.7-33

14. సోమ పాడ్యమి అశ్విని గర్భాదాన మేషం ర. రా.గం.7-21

20. ఆది సప్తమి ఆర్ద్ర విద్యారంభ వృశ్చికం రాజ ఉ.గం.8-39

కార్తిక మాసము 29-10-2019 నుండి 26-11-2019 వరకు

అక్టోబర్ 31 గురు చవితి మూల వివాహ సింహం ర. రా.గం.2-38 (సగ్రహ చంద్రః)

నవంబర్ 1. శని షష్ఠి పూ.షా. గర్భాదాన కర్కాటకం ర. రా.గం.11-26

3. ఆది సప్తమి ఉ.షా. గర్భాదాన, గృహప్రవేశ వృషభం రాజ రా.గం.7-32, గర్భాదాన కర్కాటకం ర. రా.గం.11-18 (7 చంద్రః)

4. సోమ అష్టమి శ్రవణం గర్భాదాన వృషభం ర. రా.గం.7-46, గర్భాదాన కర్కాటకం ర. రా.గం.11-14

6. బుధ దశమి శతభిషం గర్భాదాన, గృహప్రవేశ వృషభం రాజ రా.గం.7-20, గృహప్రవేశ సింహం ర. రా.గం.2-15
9. శని త్రయోదశి రేవతి గృహప్రవేశ వృషభం మతాం ర. సా.గం.7-08, వివాహ గర్భాదాన కర్కాటకం చోర రా.గం.10-45

04-11-2019 ధనుషీ గురు: తె.5-18
07-11-2019 తులాయాం వక్రీ బుధ: ప.3-33
10-11-2019 తులాయాం కుజ: ప.2-23
17-11-2019 వృశ్చిక రవి: ప.11-50
21-11-2019 ధనుషీ శుక్ర: ప.12-33

			రా
	29-10-2019 మంగళవారం		
కేశ	బు గు శు	ర చం కు	

10. ఆది త్రయోదశి రేవతి అన్నప్రాశన, వైశ్యోపనయ, గర్భాదాన, గృహారంభ, గృహప్రవేశ వృశ్చికం రాజ ఉ.గం.7-17, అన్నప్రాశన, క్రయవిక్రయ, నూతన వ్యాపారాదులు మకరం చోర ప.గం.11-59
11. సోమ చతుర్దశి అశ్విని అన్నప్రాశన, గృహారంభ, క్రయవిక్రయ, నూతన వ్యాపారాదులు వృశ్చికం ర. ఉ.గం.7-13 (6 చంద్రః)
13. బుధ విదియ రోహిణి వివాహ గృహప్రవేశ సింహం ర. రా.గం.1-47
14. గురు విదియ రోహిణి అన్నప్రాశన, వైశ్యోపనయ, గర్భాదాన, క్రయవిక్రయ, నూతన వ్యాపారాదులు మకరం ర. ప.గం.11-47, తదియ రోహిణి వివాహ, గర్భాదాన కర్కాటకం ర. రా.గం.10-39
15. శుక్ర తదియ మృగశిర గృహప్రవేశ వృషభం ర. రా.గం.6-44
16. శని పంచమి ఆర్ద్ర గర్భాదాన కర్కాటకం రాజ రా.గం.10-27
21. గురు దశమి ఉత్తర వివాహ, గర్భాదాన కర్కాటకం రాజ రా.గం.9-57, వివాహ గృహప్రవేశ కన్య ర.రా.గం.2-45 (1 చంద్రః)

మార్గశిర మాసము 27-11-2019 నుండి 26-12-2019 వరకు

నవంబర్ 28. గురు తదియ మూల వివాహ కన్య ర. రా.గం.2-09
29. శక్ర తదియ పూ.షా. విద్యారంభ, క్రయవిక్రయ, నూతన వ్యాపారాదులు మకరం ర. ఉ.గం.10-37
30. శని పంచమి ఉ.షా. వివాహ కన్య చోర రా.గం.2-01

05-12-2019 వృశ్చికే బుధ: ఉ.10.32
16-12-2019 ధనుషీ రవి: రా.11.47
25-12-2019 ధనుషీ బుధ: ప.3.45
25-12-2019 వృశ్చికే కుజ: రా.9.28
15-12-2019 మకరే శుక్ర: సా.5.59

			రా
	27-11-2019 బుధవారం		
గు శు శ	ర చం	కు బు	

డిశెంబర్ 1. ఆది షష్ఠి శ్రవణం గర్భాదాన కర్కాటకం మతాం ర. రా.గం.9-27
4. బుధ అష్టమి పూ.భా.గర్భాదాన కర్కాటకం ర. రా.గం.9-15
6. శుక్ర దశమి ఉ.భా. అన్నప్రాశన, వివాహ గృహారంభ, క్రయవిక్రయ, నూతన వ్యాపారాదులు మకరం ర. ఉ.గం.10-09
8. ఆది ద్వాదశి అశ్విని వివాహ గృహారంభ, క్రయవిక్రయ, నూతన వ్యాపారాదులు మకరం మతాం ర. ఉ.గం.10-01, గర్భాదాన కర్కాటకం ర. రా.గం.9-00
9. సోమ త్రయోదశి భరణి క్రయవిక్రయ, నూతన వ్యాపారాదులు మకరం ర. ఉ.గం.9-57
11. బుధ చతుర్దశి రోహిణి అన్నప్రాశన, గృహారంభ, క్రయవిక్రయ, నూతన వ్యాపారాదులు మకరంర.ఉ.గం.9-49, పూర్ణిమ రోహిణి గృహప్రవేశ కన్య ర. రా.గం.1-18
12. గురు పాడ్యమి మృగశిర గర్భాదాన, గృహప్రవేశ సింహం ర. రా.గం.11-39, గృహప్రవేశం కన్య ర. రా.గం.1-14
13. శుక్ర **గురుమౌఢ్యారంభము రా.గం.1-12**
26. గురు **పాక్షిక సూర్య గ్రహణము**

పుష్యమాసము 27-12-2019 నుండి 24-1-2020 వరకు

			రా
	27-12-2019 శుక్రవారం		
శు			
రచబు గుకేశ	కు		

08-01-2020 కుంభే శుక్ర: తె.4-23
13-01-2020 మకరే బుధ: ఉ.11-34
15-01-2020 మకరే రవి: ఉ.7-37
24-01-2020 మకరే శని: ఉ.9-56

డిసెంబర్ 29. ఆది తదియ శ్రవణం అన్నప్రాశన, క్రయవిక్రయ, నూతన వ్యాపారాదులు మకరం ర. ఉ.గం.8-38

జనవరి 2020

2. గురు సప్తమి ఉ.భా. అన్నప్రాశన మకరం ర. ఉ.గం.8-22

5. ఆది దశమి అశ్విని అన్నప్రాశన కుంభం ర. ఉ.గం.10-29, భరణి క్రయవిక్రయ, నూతన వ్యాపారాదులు మీనం ర. ఉ.గం.11-22

8. బుధ త్రయోదశి రోహిణి అన్నప్రాశన కుంభం ర. ఉ.గం.10-17

9. గురు చతుర్దశి మృగశిర అన్నప్రాశన మకర ర. ఉ.గం.7-54, అన్నప్రాశన మీనం ర. ఉ.గం.11-07

10. శుక్ర **గురుమౌఢ్య త్యాగము రా.గం.10-25**

12. ఆది విదియ పుష్యమి అన్నప్రాశన కుంభం మతాం ర. ఉ.గం.10-01 (6 చంద్రుఁ), అన్నప్రాశన మీనం ర. ఉ.గం.10-43

మాఘ మాసము 25-1-2020 నుండి 23-2-2020 వరకు

			రా
శు	25-1-2020 శనివారం		
రచం బుశ			
గుకే	కు		

30-01-2020 కుంభే బుధ: రా.2-54
02-02-2020 మీనే శుక్ర: రా.2-18
07-02-2020 ధనుషీ కుజ: తె.3-52
13-02-2020 కుంభే రవి: సా.6-27

జనవరి 27 సోమ తదియ శతభిషం అన్నప్రాశన దేవతాప్రతిష్ఠ కుంభం రాజ ఉ.గం.9-02, అన్నప్రాశన, ఉపనయన, దేవతాప్రతిష్ఠ క్రయవిక్రయ, నూతన వ్యాపారాదులు మీనం ర. ఉ.గం.9-56

ఫిబ్రవరి 6. గురు త్రయోదశి ఆర్ద్ర గర్భాదాన కన్య ర. రా.గం.9-32

8. శని చతుర్దశి పుష్యమి అన్నప్రాశన, గృహారంభ మీనం ర. ఉ.గం.9-07, అన్నప్రాశన మేషం ర. ఉ.గం.11-39

12. బుధ చవితి హస్త వివాహ, గర్భాదాన కన్య ర. రా.గం.9-08 (1 చంద్రుఁ)

13. గురు పంచమి హస్త అన్నప్రాశన, విద్యారంభ, కుంభం ఉ.గం.7-54 (8 చంద్రుఁ), అన్నప్రాశన, అక్షరస్వీకార, విద్యారంభ, దేవతాప్రతిష్ఠ, క్రయవిక్రయ, నూతన వ్యాపారాదులు మీనం మతాం ర. ఉ.గం.8-47 (7 చంద్రుఁ 10 కుజుఁ), పంచమి చిత్ర గర్భాదాన, గృహప్రవేశ సింహం మతాం ర. రా.గం.7-29, గర్భాదాన, గృహప్రవేశ కన్య ర. రా.గం.9-04 (1 చంద్రుఁ)

14. శుక్ర షష్ఠి స్వాతి గర్భాదాన తుల ర. రా.గం.11-59

16. ఆది నవమి అనూరాధ గర్భాదాన, గృహప్రవేశ కన్య మతాం ర. రా.గం.9-04, గర్భాదాన తుల ర. రా.గం.11-52, గృహప్రవేశ వృశ్చికం ర. రా.గం.12-48 (1 చంద్రుఁ)

ఫాల్గుణ మాసము 24-2-2020 నుండి 24-3-2020 వరకు

ఫిబ్రవరి 26. బుధ తదియ ఉ.భా. అన్నప్రాశన, ఉపనయన, దేవతాప్రతిష్ఠ, క్రయవిక్రయ, నూతన వ్యాపారాదులు మేషం ర. ఉ.గం.10-27 (12 చంద్రుఁ), తదియ రేవతి గర్భాదాన, గృహప్రవేశ కన్య రాజ రా.గం.8-25 (ఋక్ష సంధిఁ)

27. గురు చవితి రేవతి వివాహ, గృహప్రవేశ మీనం ర. ఉ.గం.7-52 (1 చంద్రుఁ), గర్భాదాన, గృహప్రవేశ కన్య మతాం ర. రా.గం.8-21

28. శుక్ర పంచమి అశ్విని అన్నప్రాశన, అక్షరస్వీకార విద్యారంభ, వివాహ, గృహారంభ, దేవతాప్రతిష్ఠ, క్రయవిక్రయ నూతన వాణిజ్యాదాలు, మీనం మతాం ర. ఉ.7-48 అన్నప్రాశన, అక్షర, విద్యా, దేవతాప్రతిష్ఠ మేషం మతాం ర. ఉ.10-19 (10 శనిఁ)

మార్చి

4. బుధ దశమి ఆర్ద్ర విద్యారంభ మేషం ర. ఉ.గం.9-59
5. గురు ఏకాదశి పునర్వసు అక్షరస్వీకార, విద్యారంభ మేషం చోర ఉ.గం.9-55
6. శుక్ర ద్వాదశి పుష్యమి గర్భాదాన కన్య ర. రా.గం.7-50, గర్భాదాన, తుల చోర రా.గం.10-37
8. ఆది చతుర్దశి మఖ వివాహ మేషం మతాం ర. ఉ.గం.9-44, వివాహ, కన్య రాజ రా.గం.7-42 (12 చంద్రుఁ)
11. బుధ విదియ హస్త వివాహ, గర్భాదాన కన్య ర రా.గం.7-30 (1 చంద్రుఁ), తదియ హస్త గర్భాదాన తుల ర. రా.గం.10-17
12. గురు తదియ చిత్ర అన్నప్రాశన అక్షరస్వీకార విద్యారంభ, దేవతాప్రతిష్ఠ, నూతన దస్త్ర క్రయవిక్రయ వ్యాపారాదులు మేషం ర. ఉ.గం.9-25 (6 చంద్రుఁ, 10 శనిఁ), చవితి చిత్ర వివాహ, గర్భాదాన, గృహప్రవేశ కన్య మతాం రా.గం.7-26, చవితి స్వాతి గర్భాదాన తుల రాజ రా.గం.10-13
13. శుక్ర పంచమి స్వాతి వివాహ, గర్భాదాన కన్య ర రా.గం.7-22
15. ఆది షష్ఠి అనూరాధ వివాహ మేషం ర. ఉ.గం.9-16 (8 చంద్రుఁ)
18. బుధ దశమి ఉ.షా. గర్భాదాన తుల చోర రా.గం.9-50
19. గురు ఏకాదశి శ్రవణం గృహారంభ కుంభం ర. తె.గం.5-46

శు			రా
ర బు చం	24-2-2020 సోమవారం		
శ			
కు గు			

28-02-2020 మేషే శుక్రః రా.1-33
14-03-2020 మీనే రవిః ప.2-01
22-03-2020 మకరే ఉ. కుజః ప.2-20
10-03-2020 బుధ వక్ర త్యాగ:

శ్రీరామచంద్రార్పణమస్తు సమస్త సన్మంగళాని భవంతు
శ్రీ శ్రీ శ్రీ శ్రీ శ్రీ



6-3-2020 - శుక్రవారం
"గోవింద ద్వాదశి" నిర్ణయం

ఈ సంవత్సరము **6-3-2020** ఫాల్గుణ శుద్ధ ద్వాదశి శుక్రవారం (మాసం ఫాల్గుణం, పక్షం శుక్లపక్షం, తిథి ద్వాదశి, వారం శుక్రవారం, యోగం శోభన యోగం, కరణం బవ, ధనూరాశిలో బృహస్పతి, మకరరాశిలో శనైశ్చరుడు మరియు కుంభరాశిలో రవి) గోవింద ద్వాదశి రూపంలో అలభ్యయోగం వచ్చినది. ఈ రోజు సంకల్పక పూర్వకముగా సముద్రస్నానం, పవిత్ర నదీస్నానం, స్వామి పుష్కరిణీ స్నానం లాంటివి ఏదైనా చేసి, శ్రీ మహావిష్ణువును దర్శిస్తే శత సంవత్సరములు గంగాస్నానం చేసిన ఫలితం వస్తుందని నిర్ణయసింధు, వ్రతచంద్రిక, కాలచంద్రిక, బ్రహ్మపురాణము మొదలగు ధర్మశాస్త్రముల ద్వారా తెలియుచున్నది. ఇది ఈ మధ్యకాలంలోనే అరుదైన అలభ్య యోగం.

తిరుపతి నుండి దేశాంతర కాలము

(ఈ క్రింది నగరములకు ఆయా నిమిషములను తిరుపతి నుండి సంస్కరించుకొనవలెను)

నగరము పేరు	సంస్కారం నిమిషములలో	నగరము పేరు	సంస్కారం నిమిషములలో	నగరము పేరు	సంస్కారం నిమిషములలో	నగరము పేరు	సంస్కారం నిమిషములలో
ఏలూరు	+ 7	బాపట్ల	+ 5	పొదిలి	+ 1	ఖమ్మం	+ 4
విజయవాడ	+ 5	జగ్గయ్యపేట	+ 9	ఒంగోలు	+ 3	చిత్తూరు	0
రాజమండ్రి	+ 10	నాగార్జునసాగర్	+ 9	నల్గొండ	+ 1	చెన్నై	+ 4
కాకినాడ	+ 12	శ్రీహరికోట	+ 4	ప్రొద్దుటూరు	- 3	ముంబాయి	- 23
గుడివాడ	+ 7	ఉయ్యూరు	+ 6	చీరాల	+ 5	భువనేశ్వర్	+ 26
మచిలీపట్నం	+ 8	కావలి	+ 3	కందుకూరు	+ 3	బరహంపూర్	+ 26
గుంటూరు	+ 5	కొత్తగూడెం	+ 5	వెంకటగిరి	+ 2	హౌరా	+ 36
మంగళగిరి	+ 6	గూడూరు	+ 3	సూర్యాపేట	+ 2	పూరి	+ 26
తెనాలి	+ 5	గుంతకల్లు	- 8	గంగావతి	-10	వారణాసి	+ 14
విశాఖపట్నం	+ 16	శ్రీకాళహస్తి	+ 1	నెల్లూరు	+ 2	న్యూఢిల్లీ	- 9
విజయనగరం	+ 16	కదిరి	- 5	బళ్ళారి	-19	బెంగళూరు	- 3
పార్వతీపురం	+ 16	రేపల్లె	+ 6	ఆదోని	- 8	నాగపూర్	- 2
శ్రీకాకుళం	+ 17	సత్తెనపల్లి	+ 3	అనంతపురం	- 6	ఆగ్రా	- 4
బొబ్బిలి	+ 16	సింగరేణి	+ 4	కడప	- 2	లక్నో	- 3
భద్రాచలం	+ 7	సిర్పూరు	+ 2	హిందూపురం	- 7	రామేశ్వరం	- 2
అనకాపల్లి	+ 15	శ్రీశైలం	- 2	శృంగేరి	- 17	హైదరాబాద్	- 3
ఇచ్ఛాపురం	+ 21	కర్నూలు	- 5	ఆదిలాబాద్	- 3	సికింద్రాబాద్	- 3
సాలూరు	+ 15	మాచెర్ల	+ 5	కరీంనగర్	- 1	మైసూరు	- 12
టెక్కలి	+ 20	నందిగామ	+ 4	మెదక్	- 4	పూణే	- 21
శృంగవరపుకోట	+ 16	నంద్యాల	- 4	మెహబూబ్‌నగర్	- 6		

వివాహాది శుభ ముహూర్తములకు ఆయా పట్టణములకు గల దేశాంతర నిమిషములను సంస్కరించుకొనవలెను. ఉదాహరణకు తిరుపతికి మార్చి 29 బుధవారము వృషభ లగ్న పుష్కరాంశములో ముహూర్తము ఉ.9-49 నిమిషములకు, ఈ ముహూర్తమున ఎ విశాఖపట్టణమునకు చూపబడిన (+16) అనగా ఉ.9-33 నిమిషములకు శుభముహూర్త కాలము. హైదరాబాద్‌నకు (- 3) అనగా ఉ.9-52 నిమిషములకు శుభముహూర్త కాలము అగును. (గుర్తులు + అనగా ముందు, - అనగా ఆలస్యముగా గ్రహించదగును)

శుభముహూర్తములకు యోగ్యమగు తిథి వార నక్షత్ర లగ్నములను తెలుపు చక్రము

(ఈ ముహూర్తములకు ఏకవింశతి మహాదోషములు లేక వుండవలెను - పాపగ్రహాక్రాస్త, వేధ, రాహిత్యము గూడా యుండవలెను)

ముహూర్తములు	తిథులు	వారములు	నక్షత్రములు	లగ్నములు	విశేషములు
నిషేకము	2-3-5-7-10	సో-బు-గు-శు	అ-రో-ఉ.ఫ.-హస్త-స్వా-అనూ-ఉ.షా.-శ్ర-శత-ఉ.భా.	వృ-మి-కట-కన్య-తు-ధ-మీ	లగ్నశుద్ధి మాఘాది పంచకము శుభము
గర్భాదానము	2-3-5-7-10-13	సో-బు-గు-శు	రో-మృ-పున-పుష్య-ఉ.ఫ.-హ-చి-స్వా-అనూ-ఉ.షా.-శ్ర-ధ-శ-ఉ.భా	వృష-కట-కన్య-తు-ధ-మీ	1-8 శుద్ధి పంచపర్వములు కూడవు.
పుంసవనము సీమంతము	2-3-5-7 7-13 శు	సో-బు-గు-శు	అశ్వి-రో-మృ-పున-పుష్య-ఉ.ఫ.-హ-చి-స్వా-అనూ-మూ-ఉ.భా. శ్ర-ధ-శత-ఉ.భా.-రే	మే-వృశ్చి-సిం. లగ్నములు కాక ఇతర లగ్నములు శుభం	4-8 మాసములు
జాతకర్మనామకరణం	2-3-5-7 10-13 శు	సో-బు-గు-శు	అశ్వి-రో-మృ-పున-పు-ఉ.ఫ.-హ-స్వా-అనూ-ఉ.షా.-శ్ర-ధ-శత-ఉ.భా.	వృ-మి-కటక-కన్య-తుల-ధ-మీ	అష్టమశుద్ధి పక్షచ్ఛిద్రములు కూడదు
డోలారోహణం	2-3-5-7-10-13	సో-బు-గు-శు	అశ్వి-రో-మృ-పున-పుష్య-ఉ.ఫ.-హ-చి-అనూ-ఉ.షా.-ఉ.భా.-రే	వృ-మి-కట-కన్య-తు-ధ-మీ	1-3-5 మాసములు అష్టమశుద్ధి
అన్నప్రాశనం	2-3-5-7-10-13	సో-బు-గు-శు	అశ్వి-రో-మృ-పున-పు-ఉ.ఫ.-హ-చి-స్వా-అనూ-ఉ.షా. శ్రవ-ధ-శత-ఉ.భా.-రేవతి	వృ-మిథు-కన్య-కట-ధను-మీనం	10 శుద్ధి పురుషులకు సరిమాసం. స్త్రీలకు బేసిమాసం.
కర్ణవేధ	2-3-5-7-10-13	సో-బు-గు-శు	అశ్వి-మృ-పున-పుష్య-ఉ.ఫ.-హస్త-చి-అనూ-ఉ.షా.-శ్ర-ధ-ఉ.భా.రే	వృ-మి-కట-కన్య-ధ-మీనం	అష్టమ శుద్ధి 6-7-8 మాసములు
కేశఖండనము	2-3-5-7-10-13	సో-బు-గు-శు	అశ్వి-మృ-పున-పుష్య-హ-చి-స్వా-శ్ర-ధ-శత-రే	వృ-మి-క-కన్య-తు-ధ-మీనం	ఉత్తరాయణం పూర్వయామం
అక్షరాభ్యాసము	2-3-5-7-10	సో-బు-గు-శు	అశ్వి-పున-పుష్య-హ-చి-స్వా-అనూ-శ్ర-రే	మే-వృ-కట-తు-మకర	4,8 శుద్ధి ఉత్తరాయణం 5వ సం॥
విద్యాభ్యాసము	2-3-5-7-10	ఆ-సో-బు-గు-శ	అశ్వి-మృ-పున-పుష్య-ఆర్ద్ర-ఆశ్రే-హ-చి-స్వా-అనూ-మూ-శ్ర	కట-తుల-మక-మీన-మేషం	అష్టమ శుద్ధి అనధ్యాయరహితం
ఉపనయనము	2-3-5-7-10 2-3-5	బు-గు-శు	అశ్వి-రో-మృ-పున-పుష్య-ఉ.ఫ.-హ-చి-స్వా-అనూ ఉ.షా.-శ్ర-ధ-శ-ఉ.భా.-రే	వృష-మిథు-కటక-కన్య-ధను-మీనం	అష్టమ శుద్ధి అనధ్యయన కూడదు కేంద్రమున పాపులుండ కూడదు
వివాహం	2-3-5-7-10-13	బు-గు-శు	రో-మృ-మఘ-ఉ.ఫ.-హ-స్వా-అనూ-మూ-ఉ.షా.-ఉ.భా.రే	వృ-మి-కట-తు-కన్య-ధ-మీ	సప్తమ శుద్ధి
సూతనవస్త్రధారణం	2-3-5-7-10-13	బు-గు-శు	అశ్వి-రో-మృ-పున-పుష్య-ఉ.ఫ.-హ-చి-స్వా-అనూ-మూ ఉ.షా.-శ్ర-ధ-శత-ఉ.భా.-రే	వృష-మిథు-కట-కన్య తుల-ధను-మీనం	తృతీయ శుద్ధి
శంకుస్థాపనం	2-3-5-7-10-13	బు-గు-శు	అశ్వి-రో-మృ-పు-పుష్య-ఉ.ఫ.-హ-చిత్ర-స్వా-అనూ-ఉ.షా.-శ్ర-ధ-శ-ఉ.భా-రేవ	వృష-మిథు-కన్య-ధ-మీనం	చతుర్థ శుద్ధి, అష్టమ శుద్ధి
గృహప్రవేశం	2-3-5-7-10-13	బు-గు-శు	రో-మృ-ఉ.ఫ.-చి-అనూ-ఉ.షా.-ధ-శత-ఉ.భా.-రే	వృష-మిథు-కన్య-ధ-మీనం	వ్యయ, అష్టమశుద్ధి, వృషభకలశ చక్రశుద్ధి, స్థిరలగ్నము.
కూపారంభం	2-3-5-7-10-13	సో-గు-శు	రో-పుష్య-మృ-ఉ.ఫ.-హ-అనూ-ఉ.షా.-శ్ర-ఉ.భా.	కట-మక-మీనం	లగ్నమున చంద్రశుక్రులు ఉత్తరం తూర్పు ఈశాన్యం శుభం
ప్రయాణం	2-3-5-7-10-13	సో-బు-గు-శు	అశ్వి-మృ-పున-పుష్య-హ-అనూ-శ్ర-ధ-రే-మూల	మే-వృ-కట-కన్య-తు-ధ-మీ	వారశూలలు కూడదు. పంచమ శుద్ధి
బీజావాపనం	2-3-5-7-10-13	సో-బు-గు-శు	అశ్వి-రో-మృ-పుష్య-ఉ.ఫ.-హ-స్వా-అనూ-ఉ.షా.-శ్ర-ధ-ఉ.భా.-రేవతి	వృష-మిథు-కట-కన్య-ధను-మీనం	విత్తనముల రంగు ననుసరించిన వారములు మంచివి.
క్షౌరం	2-3-5-7-10	సో-గు-శు	అశ్వి-మృ-పున-పు-హ-చి-స్వా-శ్ర-ధ-శత	వృష-మిథు-కట-తు-ధను-మీనం	భోజనానన్తరం కూడదు. భార్య 5 మాసముల గర్భవతిగా ఉండకూడదు
వాణిజ్యం	2-3-5-7-10-13	సో-బు-గు-శు	అశ్వి-రో-మృ-పుష్య-హ-చి-అనూ-రేవ-ఉ.ఫ.-ఉ.షా.-ఉ.భా.	వృ-మిథు-కట-కన్య-తు-ధ-మీనం	లాభ స్థానమున శుభగ్రహము గాని, దృష్టిగాని శుభము.

అష్టసిద్ధాంతసార శుక్ర ఘడియలు - వాటి ఫలములు

ప్రతి దినము సూర్యోదయము నుండి 24 నిమిషములు చొప్పున ఫలితమును చూసుకొనవలెను. దీనికి తిథి నక్షత్రములతో పనిలేదు. దీని ననుసరించుట శ్రేయోదాయకమే. ఇచ్చట సూర్యోదయం 6 గంటలకు చూపడమైనది. అవే ఫలితములు తిరిగి సాయంత్రం నుండి మరునాడు ఉదయం వరకు కొనసాగును.

గం॥ని॥	గం॥ని॥	ఆదివారము	సోమవారము	మంగళవారము	బుధవారము	గురువారము	శుక్రవారము	శనివారము
6.00	6.24	ప్రయాణకార్యసిద్ధి	కార్యహాని	ధనలాభం	దుర్వార్తలు	ధనలాభం	కార్యసిద్ధి	కార్యహాని
6.24	6.48	విద్యాజయం	రాజపూజ్యత	ప్రయాణజయం	మనఃక్షోభం	మనోభీష్టసిద్ధి	కార్యనాశనము	సౌఖ్యము
6.48	7.12	ఉద్యోగకష్టం	వాహన ప్రాప్తి	దుఃఖము	ధనలాభం	అనారోగ్యం	ధనలాభము	వివాహసిద్ధి
7.12	7.36	శత్రువృద్ధి	స్త్రీ సౌఖ్యము	భూతభయము	యత్నకార్యసిద్ధి	వాహనప్రాప్తి	రాజానుగ్రహం	మిత్రత్వం
7.36	8.00	చోరభయం	భూలాభము	వాహనప్రాప్తి	కార్యభంగము	వివాహశుభం	అపజయం	ప్రయాణజయం
8.00	8.24	దుఃఖము	స్థానభ్రంశము	పరోపకారము	మహాభయము	సుఖనాశనం	కార్యజయం	వాహనలాభం
8.24	8.48	అభీష్టసిద్ధి	గుప్తధనలాభము	వస్త్ర ప్రాప్తి	మనశ్చాంచల్యం	ఉద్యోగజయం	దుఃఖం-భయం	కార్యజయం
8.48	9.12	సౌఖ్యం-లాభం	వ్యయహారజయం	ప్రయాణనష్టం	ఉపద్రవములు	స్వామిదర్శనం	ధైర్యం	రాజసన్మానం
9.12	9.36	వివాహాది శుభాని	ఉద్యోగము	వివాదహాని	జయప్రదము	ప్రయాణభంగం	కష్ట-నష్టములు	కార్యనష్టం
9.36	10.00	మిత్రవృద్ధి	ప్రియభోజనం	శత్రుబాధ	ప్రయాణభయము	కార్యసిద్ధి	సౌఖ్యము	ప్రయాణహాని
10.00	10.24	మృత్యుభయం	స్త్రీ లాభము	స్త్రీ లాభము	రాజసన్మానము	వ్యాపారజయం	అనుకూలము	వస్త్ర-స్త్రీలాభాలు
10.24	10.48	ఆరోగ్యం	రాజదర్శనం	కార్యనాశనము	ధనధాన్యవృద్ధి	శత్రునాశం	వస్తువాహనప్రాప్తి	మనశ్చాంచల్యం
10.48	11.12	శుభకార్యజయం	కార్యభంగం	కష్టము	ఉద్యోగజయం	వివాహజయం	క్షేమం - లాభం	మిత్రనష్టం
11.12	11.36	ప్రయత్నఫలం	రోగపీడ	జంతుభయం	లాభము	రోగనాశం	కార్యవిజయం	మిత్రప్రాప్తి
11.36	12.00	విషభయం	కార్యసిద్ధి	అగ్నిబాధ	ప్రయత్నజయం	కలహప్రదం	శస్త్రభయం	స్త్రీ లాభం
12.00	12.24	ఉద్యోగం	శత్రునాశము	రోగపీడ	వస్త్రలాభం	ఉద్యోగ నష్టం	శత్రునాశనం	ధనలాభము
12.24	12.48	జ్వరప్రాప్తి	గో లాభము	పుత్రలాభము	సంతోషం	కోపతీవ్రత	అతిభయము	ప్రయాణజయం
12.48	1.12	రాజసన్మానం	కార్యజయము	కార్యజయము	క్షేమం	కార్యజయం	విద్యాసిద్ధి	ప్రయాణ నష్టం
1.12	1.36	ప్రయాణలాభము	ఆరోగ్యము	చిక్కులు	స్వల్పలాభం	స్థాననాశం	రోగబాధలు	క్షేమం
1.36	2.00	వివాదము	మిత్రత్వము	రాజసన్మానము	కలహము	చోరభయం	దుఃఖము	వాహనయోగం
2.00	2.24	మిత్రత్వము	సౌఖ్యము	ఒమ్ము అగుట	ఇష్టసిద్ధి	వివాహకలహం	వాహనప్రాప్తి	జ్ఞానవృద్ధి
2.24	2.48	జ్వరభయము	కార్యభంగము	కార్యనష్టము	పుత్రలాభము	వివాదజయం	స్త్రీ లాభము	వినోదము
2.48	3.12	ధనలాభము	వివాహజయం	అపజయం	ఉద్యోగజయం	యాత్రాశుభం	స్ఫోటకపీడ	కలహము
3.12	3.36	బంధనం	కార్యప్రాప్తి	శత్రుజయం	ప్రయాణజయం	ధైర్యహాని	విషజంతుభయం	ఉద్యోగనష్టం
3.36	4.00	స్థానభ్రంశము	ధనలాభము	ఉద్యోగహాని	వ్యవహారజయం	కార్యభంగం	ప్రయాణకష్టం	ప్రయత్నజయం
4.00	4.24	విద్యాభంగము	విద్యాలాభము	జయప్రదము	వివాహశుభం	ప్రయాణక్షేమం	శత్రుభయం	మనస్తాపం
4.24	4.48	స్త్రీ భోగం	స్థిరకార్యనాశము	కార్యసిద్ధి	కార్యజయం	వివాహశుభం	కార్యనష్టం	శత్రునాశం
4.48	5.12	ప్రయాణ జయం	ఉద్యోగజయం	కార్యలాభం	మనఃక్లేశము	కలహప్రదం	ప్రయాణసౌఖ్యం	విరోధనాశనం
5.12	5.36	ప్రయాణ నాశము	యాత్రాప్రాప్తి	సుఖసౌఖ్యం	బంధుసమాగము	జ్వరశస్త్రబాధ	దుఃఖము	ప్రయాణలాభం
5.36	6.00	భూలాభము	రాజభయం	మిత్రత్వము	వాహనప్రమాదం	విద్యాభివృద్ధి	రాజసన్మానం	ప్రియవార్తలు

శ్రీయై నమః

శ్రీ వేంకటేశాయ నమః

పంచాఙ్గ విషయ విజ్ఞానమార్గము

భారతదేశమున వేదాంగమగు జ్యోతిశ్శాస్త్రము ప్రతి మానవునకు అవసరమగు సాహాయ్యమును చేయుచున్నది. ఆ జ్యోతిశ్శాస్త్రము జాతకభాగము, ముహూర్తభాగము, సిద్ధాన్తభాగము అని మూడు విధములుగా ప్రచారములో నున్నది. ప్రతి మానవునకు 1. జాతకభాగము – భూత భవిష్యద్వర్తమాన రూపమగు త్రికాల విషయములను చెప్పుచు జీవయాత్రకు తోడ్పడుచున్నది. 2. ముహూర్తభాగము – కార్యసిద్ధిని శుభఫలములను సమకూర్చుచు సాహాయ్య మాచరించుచున్నది. 3. సిద్ధాంతభాగము–పంచాంగ రూపముగా నేర్పడి, దైనందినయాత్రలో సర్వవిధముల సాహాయ్య మాచరించుచున్నది.

ఈ భాగములన్నియు కాలమునకు సంబంధించి యున్నవిగా తెలియదగియున్నవి. సమయవేత్తలు, ఆ కాలమును వత్సరము, అయనము, ఋతువు, మాసము, పక్షము, దినము అని ఆరు విధములుగా విభజించి ధర్మాచరణమునకు శ్రేయఃప్రాప్తికి మార్గమును చూపియున్నారు.

1. వత్సరము – అయిదు విధములు

చాంద్రవత్సరము – సౌరవత్సరము – సావనవత్సరము – నాక్షత్రవత్సరము – బార్హస్పత్యవత్సరము

1. చాంద్రవత్సరము : అనగా శుక్లప్రతిపత్ మొదలు దర్శాన్తములగు చైత్రాదిమాసములు 12 కలదై 354 దినములు కలిగియుండును. ఈ చాంద్రవత్సరము ప్రభవాది అరువది నామములు కలదైయున్నది.

2. సౌరవత్సరము : అనగా మేషాది ద్వాదశరాశులయందు రవి సంక్రమణముచే ఏర్పడి 365 దినములు కలిగియుండును.

3. సావనవత్సరము : అనగా మాసమునకు ముప్పది దినముల చొప్పున 360 దినములు కలదైయుండును. ఇది యుగమన్వంతరాది విభాగక్రమమును తెలియజేయును.

4. నాక్షత్రవత్సరము : అనగా అశ్విని మొదలు 27 నక్షత్రముల యందు చంద్రసంచారముచేత యేర్పడిన 12 మాసములు కలదై 324 దినములు కలిగి యుండును.

5. బార్హస్పత్యవత్సరము : అనగా మేషాది రాశులయందు బృహస్పతి సంచారముచేత యేర్పడి 361 దినములు కలిగి యుండును.

2. అయనము – రెండు విధములు : ఉత్తరాయణము – దక్షిణాయనము

1. ఉత్తరాయణము : అనగా సూర్యుని యొక్క మకర సంక్రమణము మొదలు ఆరు రాశులయందు సంచారముచేత యేర్పడునది. అప్పుడు భూమధ్యరేఖకు ఉత్తరముగా సంచరించును. (మాఘమాసము మొదలు ఆషాఢమాసము వరకు).

2. దక్షిణాయనము : అనగా సూర్యుని యొక్క కటక సంక్రమణము మొదలు ఆరు రాశులయందు సంచారముచేత యేర్పడునది. అప్పుడు భూమధ్యరేఖకు దక్షిణముగా సంచరించును. (శ్రావణమాసము మొదలు పుష్యమాసము వరకు).

3. ఋతువు – రెండు విధములు : సౌరము – చాంద్రము

1. సౌరము : అనగా సూర్యుని యొక్క రాశిద్వయ సంచారముచే యేర్పడి వసంతాది ఆరు నామములు కలిగియున్నది.

2. చాంద్రము : అనగా చైత్రాదిమాస ద్వయ రూపమై వసంతాది ఆరు నామములు కలిగియున్నది.

1. వసంతర్తువు 2. గ్రీష్మర్తువు 3. వర్షర్తువు 4. శరదృతువు 5. హేమంతర్తువు 6. శిశిరర్తువు

4. మాసము – నాలుగు విధములు : చాంద్రము–సౌరము–సావనము–నాక్షత్రము

1. చాంద్రమాసము : అనగా శుక్ల ప్రతిపత్ మొదలు దర్శాన్తముగాని కృష్ణప్రతిపత్ మొదలు పూర్ణిమాన్తముగాని చాంద్రమాసము అని రెండు విధములుగా నున్నవి. అది చైత్రాదినామములు కలిగియున్నది.

దర్శాన్తమాసము : ముఖ్య పక్షము : పూర్ణిమాన్తమాసము – వింధ్యకు ఉత్తరదేశము నందు గ్రహింపదగి యున్నది.

2. సౌరమాసము : అనగా కొందరు సూర్యుని మీనరాశి సంక్రమణము ప్రారంభించియు, కొందరు మేషరాశి సంక్రమణము ప్రారంభించియు, చైత్రాదిమాసములని చెప్పుచున్నారు.

3. సావనమాసము : అనగా ముప్పది దినములు గలదై యుండును.

4. నాక్షత్రమాసము : అనగా చంద్రుడు అశ్విని మొదలు 27 నక్షత్రములయందు సంచరించుకాలము.

5. పక్షము - రెండు విధములు : శుక్లపక్షము - కృష్ణపక్షము

1. శుక్లపక్షము : అనగా శుక్లప్రతిపత్ మొదలు పూర్ణిమాన్త పక్షము (చంద్రునకు కళలు వృద్ధియగు దినములు).

2. కృష్ణపక్షము : అనగా బహుళ ప్రతిపత్ మొదలు దర్శాన్తపక్షము (చంద్రునకు కళలు తగ్గిపోవు దినములు).

6. దినము : అనగా అరువది ఘడియల కాలము. అది సూర్యోదయము మొదలు తిరిగి సూర్యోదయము వరకు గల కాలము. ఇటుల ఆరు విధములగు కాలమును తెలియజేయుటకు ప్రవర్తించునది పంచాంగము. ఇది మానవులకు కల్పవృక్షము వంటిది. అట్టి పంచాంగమును వివరణములతోను, విశేషములతోను తెలియుటకు మార్గమును చూడుము.

1. పంచాఙ్గము : అనగా అయిదు అంగములు కలది. 1. తిథి, 2. వారము, 3. నక్షత్రము, 4. యోగము, 5. కరణము.

తిథులు 15 : 1. పాడ్యమి 2. విదియ 3. తదియ 4. చవితి 5. పంచమి 6. షష్ఠి 7. సప్తమి 8. అష్టమి 9. నవమి 10.దశమి 11.ఏకాదశి 12.ద్వాదశి 13.త్రయోదశి 14.చతుర్ధశి, 15.○ పూర్ణిమ ● అమావాస్య.

వారములు 7 : 1. ఆదివారము 2. సోమవారము 3. మంగళవారము 4. బుధవారము 5. గురువారము 6. శుక్రవారము 7. శనివారము.

నక్షత్రములు 27 : 1.అశ్విని 2.భరణి 3.కృత్తిక 4.రోహిణి 5.మృగశిర 6.ఆర్ద్ర 7.పునర్వసు 8.పుష్యమి 9.ఆశ్లేష (ఆశ్రేష) 10.మఖ (మఘ) 11.పుబ్బ (పూర్వఫల్గుని) 12.ఉత్తర (ఉత్తరఫల్గుని) 13.హస్త 14.చిత్త (చిత్ర) 15.స్వాతి 16.విశాఖా 17.అనూరాధా 18.జ్యేష్ఠ 19.మూల 20.పూర్వాషాఢ 21.ఉత్తరాషాఢ (అభిజిత్) 22.శ్రవణం 23.ధనిష్ఠ 24.శతభిషం 25.పూర్వాభాద్రా 26.ఉత్తరాభాద్రా 27.రేవతి.

యోగములు 27 : 1.విష్కుంభం 2.ప్రీతి 3.ఆయుష్మాన్ 4.సౌభాగ్యం 5.శోభనం 6.అతిగండం 7.సుకర్మ 8.ధృతి 9.శూలం 10.గండం 11.వృద్ధి 12.ధ్రువము 13.వ్యాఘాతము 14.హర్షణము 15.వజ్రము 16.సిద్ధి 17.వ్యతీపాత్ 18.వరియాన్ 19.పరిఘా 20.శివం 21.సిద్ధం 22.సాధ్యం 23.శుభం 24.శుక్లం 25.బ్రాహ్మం 26.ఐంద్రం 27.వైధృతి.

కరణములు 11 : 1.బవ 2.బాలువ 3.కౌలువ 4.తైతుల 5.గరజి 6.వణజి 7.భద్ర 8.శకుని 9.చతుష్పాత్ 10.నాగవం 11.కింస్తుఘ్నం.

సూచన : పైన పేర్కొన్న తిథి, వార, నక్షత్ర, యోగ, కరణముల యొక్క ప్రథమాక్షరములను చూచి తిథి, వార నక్షత్ర, యోగ, కరణములుగా చదువుకొనవలయును

2. ప్రతి సంవత్సరములందు ఆయా మాసముల వివరణము :

చాంద్ర	సౌర	ద్రావిడ	శాలి		ఇంగ్లీషు	
చైత్రము	మేషం	చిత్రి	చైత్ర	30	జనవరి	31
వైశాఖము	వృషభం	వైయ్యాశి	వైశాఖ	31	ఫిబ్రవరి	28
జ్యేష్ఠము	మిథునం	ఆని	జ్యేష్ఠ	31	మార్చి	31
ఆషాఢము	కర్కాటకం	ఆడి	ఆషాఢ	31	ఏప్రియల్	30
శ్రావణము	సింహం	ఆవణి	శ్రావణ	31	మే	31
భాద్రపదము	కన్య	పెరటాశి	భాద్రపద	31	జూన్	30
ఆశ్వయుజము	తుల	అల్పిశి	అశ్వన	30	జూలై	31
కార్తికము	వృశ్చికం	కార్తికి	కార్తికి	30	ఆగష్టు	31
మార్గశిరము	ధనుస్సు	మార్గళి	మార్గశీర్ష	30	సెప్టెంబరు	30
పుష్యము	మకరం	తై	పౌష	30	అక్టోబరు	31
మాఘము	కుంభం	మాసి	మాఖ	30	నవంబరు	30
ఫాల్గుణము	మీనం	పంగుని	ఫాల్గుణ	30	డిశంబరు	31

సూచన : శాలి, ఇంగ్లీషు నెలలలో ప్రక్కన గల సంఖ్యలు ఆ నెలలకు గల రోజులుగా తెలియవలెను.

3. చాంద్రమాసమున మాసనామ నిర్ణయము ఇట్లు యేర్పడెను

పూర్ణిమయందు	చిత్రా	నక్షత్రముకల మాసము	:	చైత్రమాసము
,,	విశాఖా	నక్షత్రముకల మాసము	:	వైశాఖమాసము
,,	జ్యేష్ఠ	నక్షత్రముకల మాసము	:	జ్యేష్ఠమాసము
,,	పూర్వాషాఢ,	ఉత్తరాషాఢ నక్షత్రముకల మాసము	:	అషాఢమాసము
,,	శ్రవణ	నక్షత్రముకల మాసము	:	శ్రావణమాసము
,,	పూర్వాభాద్ర,	ఉత్తరాభాద్ర నక్షత్రముకల మాసము	:	భాద్రపదమాసము
,,	అశ్విని	నక్షత్రముకల మాసము	:	ఆశ్వయుజమాసము
,,	కృత్తిక	నక్షత్రముకల మాసము	:	కార్తీకమాసము
,,	మృగశిర	నక్షత్రముకల మాసము	:	మార్గశిరమాసము
,,	పుష్యమి	నక్షత్రముకల మాసము	:	పుష్యమాసము
,,	మఖ	నక్షత్రముకల మాసము	:	మాఘమాసము
,,	పూర్వఫల్గుని,	ఉత్తరఫల్గుని నక్షత్రముకల మాసము	:	ఫాల్గుణమాసము

4. సౌరమాసమున మాసనామనిర్ణయము ఇట్లు యేర్పడెను

సూర్యుడు	మేష	లగ్నమున	ప్రవేశించింది మొదలు	:	**మేష**	**మాసము**
,,	వృషభ	లగ్నమున	,,	:	**వృషభ**	**మాసము**
,,	మిథున	లగ్నమున	,,	:	**మిథున**	**మాసము**
,,	కర్కాటక	లగ్నమున	,,	:	**కర్కాటక**	**మాసము**
,,	సింహ	లగ్నమున	,,	:	**సింహ**	**మాసము**
,,	కన్యా	లగ్నమున	,,	:	**కన్యా**	**మాసము**
,,	తులా	లగ్నమున	,,	:	**తులా**	**మాసము**
,,	వృశ్చిక	లగ్నమున	,,	:	**వృశ్చిక**	**మాసము**
,,	ధనుర్	లగ్నమున	,,	:	**ధనుర్**	**మాసము**
,,	మకర	లగ్నమున	,,	:	**మకర**	**మాసము**
,,	కుంభ	లగ్నమున	,,	:	**కుంభ**	**మాసము**
,,	మీన	లగ్నమున	,,	:	**మీన**	**మాసము**

5. ద్రావిడమాసములు, సౌరమాసముననుసరించి సూర్యుడు మేషము, వృషభము మొదలగు లగ్నములయందు ప్రవేశించిన దినములయందే చిత్రి, వైయ్యాశి, మొదలగు మాసములు ప్రారంభమగుచున్నవి. చాంద్రమాసచ్ఛాయ ననుసరించి సామాన్యముగా ఆ మాసముల నామములు యేర్పడుచున్నవిగా భావించవలెను.

6. శాలిశకమాసములు, సౌరమానము ననుసరించి సూర్యుని యొక్క మేషసంక్రమణమునకు ముందుగా మేషాయనము ప్రారంభమగు చున్నది. ఆ మేషాయన ప్రారంభదినమే శాలిశక చైత్రమాస ప్రారంభదినము, ఇటులనే సూర్యుని యొక్క వృషభాది సంక్రమణమునకు ముందుగా వృషభాద్యయనములు ప్రారంభమగుచున్నవి. ఆ వృషభాద్యయన ప్రారంభదినములే శాలిశక వైశాఖాదిమాస ప్రారంభదినములగుచున్నవి. ఇటుల శాలిశక మాసములు సౌరమానము ననుసరించి ప్రారంభమగుట, చాంద్రమానము ననుసరించి చైత్ర వైశాఖాది నామములు యేర్పడుట అని తెలియదగియున్నది. ముఖ్యాంశ మేమన సూర్యుని యొక్క మేషాదిలగ్న సంక్రమణముల ననుసరించి ద్రావిడమాసములు చిత్రి, వైయ్యాశి అను మొదలగు మాసనామములు ప్రారంభమగుచున్నవి. సూర్యుని యొక్క మేషాద్యయనముల ననుసరించి శాలిశక మాసములు చైత్ర, వైశాఖ మొదలగు మాసములు ప్రారంభమగుచున్నవిగా తెలియదగియున్నది. రెంటికీ మాసముల నామములు చాంద్రమానచ్ఛాయలోనే యేర్పడుచున్నవి గాని వేరుగాదు అని తెలియదగియున్నది.

7. 1. చైత్రశుద్ధ పాడ్యమి చాంద్రమాస సంవత్సర ప్రారంభమగును. 2. మేషమాసము 1వ తేది సూర్యుని మేషసంక్రమణ ప్రారంభమే సౌరమాన సంవత్సర ప్రారంభమగును. 3.చిత్రి నెల 1వ తేది ద్రావిడ సంవత్సర ప్రారంభమగును. 4. సూర్యుని మేషాయన ప్రారంభమే చైత్ర 1వ తేది శాలివాహనశక వత్సరారంభమగును. 5. జనవరి 1వ తేది హూణశకవత్సర ప్రారంభమగును. ఇటులనే భారతదేశమున పలువిధములగు సంవత్సరములు, తత్ప్రారంభములున్నూ కలిగియున్నవి.

8. **విశేషములు:** హూణ శక సంవత్సరములను నాలుగుచే భాగించిన శేషము సున్న వచ్చిన యెడల ఆ సంవత్సరమునకు లీప్ సంవత్సరమని పేరు. అట్లు లీప్ సంవత్సరములో ఫిబ్రవరి నెలకు 29 దినములు వచ్చును. శాలివాహనశక వత్సరములను నాలుగుచే భాగించిన శేషము రెండు వచ్చిన లీప్ సంవత్సరమనబడును. అట్లు లీప్ సంవత్సరములో చైత్ర 31 రోజులు - మామూలు సంవత్సరములో ఆచైత్ర 30 రోజులుకలదై యుండును. వైశాఖ, జ్యేష్ఠ, ఆషాఢ, శ్రావణ, భాద్రపద - ఈ ఐదు నెలలలో ఎల్లప్పుడు ప్రతినెలకు 31 రోజులు ఉండును. మిగతా అశ్వన, కార్తీక, మార్గశీర, పౌష, మాఖ, ఫాల్గుణ - ఈ ఆరు నెలలలో ఎల్లప్పుడు ప్రతినెలకు 30 రోజులుండును.

9. **సంవత్సరములు 60:**

1.	ప్రభవ	16.	చిత్రభాను	31.	హేమలంబి	46.	పరీధావి
2.	విభవ	17.	సుభాను	32.	విళంబి	47.	ప్రమాదీ
3.	శుక్ల	18.	తారణ	**33.**	**వికారి**	48.	ఆనంద
4.	ప్రమోద	19.	పార్థివ	34.	శార్వరి	49.	రాక్షస
5.	ప్రజాపతి	20.	వ్యయ	35.	ప్లవ	50.	నల
6.	ఆంగీరస	21.	సర్వజిత్	36.	శుభకృత్	51.	పింగళ
7.	శ్రీముఖ	22.	సర్వధారి	37.	శోభకృత్	52.	కాళయుక్త
8.	భావ	23.	విరోధి	38.	క్రోధి	53.	సిద్ధార్థి
9.	యువ	24.	వికృతి	39.	విశ్వావసు	54.	రౌద్రి
10.	ధాత	25.	ఖర	40.	పరాభవ	55.	దుర్మతి
11.	ఈశ్వర	26.	నందన	41.	ప్లవంగ	56.	దుందుభి
12.	బహుధాన్య	27.	విజయ	42.	కీలక	57.	రుధిరోద్గారి
13.	ప్రమాథి	28.	జయ	43.	సౌమ్య	58.	రక్తాక్షి
14.	విక్రమ	29.	మన్మధ	44.	సాధారణ	59.	క్రోధన
15.	వృష	30.	దుర్ముఖి	45.	విరోధకృత్	60.	క్షయ

ఇవి పురాణప్రసిద్ధములగు సంవత్సరములుగా తెలియవలయును. ఇంగ్లీషు సంవత్సరములలో మార్చి, ఏప్రియల్ నెలలలో ఈ సంవత్సరములు ప్రారంభమగును. ఇంగ్లీషు సంవత్సరములలో మార్చి 22 తేది శాలివాహనశక వత్సరము ప్రారంభమగును.

10. **నవగ్రహములు 9:** 1. సూర్యుడు 2. చంద్రుడు 3. కుజుడు 4. బుధుడు 5. గురువు 6. శుక్రుడు 7. శని 8. రాహువు 9. కేతువు.

11. **ద్వాదశరాశులు 12:** 1. మేషము, 2. వృషభము, 3. మిథునము, 4. కర్కాటకము, 5. సింహము, 6. కన్య, 7. తుల, 8. వృశ్చికము, 9. ధనుస్సు, 10. మకరము, 11. కుంభము, 12. మీనము. ఈ రాశులను లగ్నములు అనియు, హోరలనియు వ్యవహరించు చున్నారు. ఈ ద్వాదశ రాశులలో 1,4,7,10 చరరాశులు, 2,5,8,11 స్థిరరాశులు, 3,6,9,12 ద్విస్వభావ రాశులుగా తెలియవలెను.

ఈ ద్వాదశరాశులకధిపతులు:

1. మేషమునకు	8. వృశ్చికమునకు	=	**కుజుడు**	5. సింహమునకు		=	**సూర్యుడు**				
2. వృషభమునకు	7. తులకు	=	**శుక్రుడు**	9. ధనుస్సుకు	12. మీనమునకు	=	**గురువు**				
3. మిథునమునకు	6. కన్యకు	=	**బుధుడు**	10. మకరమునకు	11. కుంభమునకు	=	**శని**				
4. కర్కాటకమునకు		=	**చంద్రుడు**								

12. ఈ రాశులు నక్షత్రముల వలన యేర్పడుచున్నవి. ఎట్లు అనగా ఒక్కొక్క నక్షత్రమునకు నాలుగు పాదములు. అందుచే 27 X 4 = 108 పాదములు. ఈ పండెండ్రు రాశులకు 108 పాదములు చేర్చవలెను. 12 X 9 = 108 పాదములు గాన ఒక్కొక్క రాశికి 9 పాదములు చేరుచున్నవి. అనగా వివరణ మిట్లు:

1.	అశ్విని	4	భరణి	4	కృత్తిక	1	=	9 పాదములు	**మేషము**
2.	కృత్తిక	3	రోహిణి	4	మృగశిర	2	=	9 పాదములు	**వృషభము**
3.	మృగశిర	2	ఆర్ద్ర	4	పునర్వసు	3	=	9 పాదములు	**మిథునము**
4.	పునర్వసు	1	పుష్యమి	4	ఆశ్లేష	4	=	9 పాదములు	**కర్కాటకము**
5.	మఖ	4	పుబ్బ	4	ఉత్తర	1	=	9 పాదములు	**సింహము**
6.	ఉత్తర	3	హస్త	4	చిత్ర	2	=	9 పాదములు	**కన్య**
7.	చిత్ర	2	స్వాతి	4	విశాఖ	3	=	9 పాదములు	**తుల**
8.	విశాఖ	1	అనూరాధ	4	జ్యేష్ఠ	4	=	9 పాదములు	**వృశ్చికము**
9.	మూల	4	పూర్వాషాఢ	4	ఉత్తరాషాఢ	1	=	9 పాదములు	**ధనుస్సు**
10.	ఉత్తరాషాఢ	3	శ్రవణం	4	ధనిష్ఠ	2	=	9 పాదములు	**మకరం**
11.	ధనిష్ఠ	2	శతభిషం	4	పూర్వాభాద్ర	3	=	9 పాదములు	**కుంభము**
12.	పూర్వాభాద్ర	1	ఉత్తరాభాద్ర	4	రేవతి	4	=	9 పాదములు	**మీనము**

13. ఈ నక్షత్రముల వలన ఏర్పడు మహాదశలు వివరము :

కృత్తిక	ఉత్తర	ఉత్తరాషాఢ	= ఈ 3 నక్షత్రములకు	**రవిమహాదశ**	**6**	సంవత్సరముల కాలము
రోహిణ	హస్త	శ్రవణము	= ఈ 3 నక్షత్రములకు	**చంద్రమహాదశ**	**10**	సంవత్సరముల కాలము
మృగశిర	చిత్ర	ధనిష్ఠ	= ఈ 3 నక్షత్రములకు	**కుజమహాదశ**	**7**	సంవత్సరముల కాలము
ఆర్ద్ర	స్వాతి	శతభిషం	= ఈ 3 నక్షత్రములకు	**రాహుమహాదశ**	**18**	సంవత్సరముల కాలము
పునర్వసు	విశాఖ	పూర్వాభాద్ర	= ఈ 3 నక్షత్రములకు	**గురుమహాదశ**	**16**	సంవత్సరముల కాలము
పుష్యమి	అనూరాధ	ఉత్తరాభాద్ర	= ఈ 3 నక్షత్రములకు	**శనిమహాదశ**	**19**	సంవత్సరముల కాలము
ఆశ్లేష	జ్యేష్ఠ	రేవతి	= ఈ 3 నక్షత్రములకు	**బుధమహాదశ**	**17**	సంవత్సరముల కాలము
మఖ	మూల	అశ్విని	= ఈ 3 నక్షత్రములకు	**కేతుమహాదశ**	**7**	సంవత్సరముల కాలము
పుబ్బ	పూర్వాషాఢ	భరణి	= ఈ 3 నక్షత్రములకు	**శుక్రమహాదశ**	**20**	సంవత్సరముల కాలము

మహాదశలు మొత్తము 120 సంవత్సరములుగా తెలియవలసి యున్నది. ఈపై తెలిపిన నక్షత్రములలో జాతకుడు ఏ నక్షత్రములో జన్మించెనో ఆ నక్షత్రము జన్మనక్షత్రము, ఆ నక్షత్రమునకు చెప్పిన దశ జననకాల మహాదశగా తెలియవలయును.

14. భగణము : ద్వాదశరాశ్యాత్మక కాలచక్రము. ఇది రాశి, భాగ, లిప్త, విలిప్త రూపములుగా గుణింపబడుచున్నది. అందు 60 విలిప్తలు 1 లిప్త, 60 లిప్తలు 1 భాగ, 30 భాగలు 1 రాశి, 12 రాశులు 1 భగణము. ఈ భగణము సప్తవింశతి నక్షత్రాత్మకమును అగుచున్నది చూడుము. భగణము = 12 రాశులు మరియు 27 నక్షత్రములు. నక్షత్రమునకు 4 పాదములు చొప్పున 108 పాదములు కలది అగుచున్నది.

దివా హోరాచక్రము

(ప్రతిహోరయు సూర్యోదయము మొదలు ఒక్కొక్క గంటకాలము చొప్పున తిరిగి సూర్యోదయము వరకు జరుగుచుండును.)

వారం	6 మొ7వ	7-8	8-9	9-10	10-11	11-12	12-1	1-2	2-3	3-4	4-5	5-6
ఆది	సూర్య	శుక్ర	బుధ	చంద్ర	శని	గురు	కుజ	సూర్య	శుక్ర	బుధ	చంద్ర	శని
సోమ	చంద్ర	శని	గురు	కుజ	సూర్య	శుక్ర	బుధ	చంద్ర	శని	గురు	కుజ	సూర్య
మంగళ	కుజ	సూర్య	శుక్ర	బుధ	చంద్ర	శని	గురు	కుజ	సూర్య	శుక్ర	బుధ	చంద్ర
బుధ	బుధ	చంద్ర	శని	గురు	కుజ	సూర్య	శుక్ర	బుధ	చంద్ర	శని	గురు	కుజ
గురు	గురు	కుజ	సూర్య	శుక్ర	బుధ	చంద్ర	శని	గురు	కుజ	సూర్య	శుక్ర	బుధ
శుక్ర	శుక్ర	బుధ	చంద్ర	శని	గురు	కుజ	సూర్య	శుక్ర	బుధ	చంద్ర	శని	గురు
శని	శని	గురు	కుజ	సూర్య	శుక్ర	బుధ	చంద్ర	శని	గురు	కుజ	సూర్య	శుక్ర
రాత్రి హోరాచక్రము												
ఆది	గురు	కుజ	సూర్య	శుక్ర	బుధ	చంద్ర	శని	గురు	కుజ	సూర్య	శుక్ర	బుధ
సోమ	శుక్ర	బుధ	చంద్ర	శని	గురు	కుజ	సూర్య	శుక్ర	బుధ	చంద్ర	శని	గురు
మంగళ	శని	గురు	కుజ	సూర్య	శుక్ర	బుధ	చంద్ర	శని	గురు	కుజ	సూర్య	శుక్ర
బుధ	సూర్య	శుక్ర	బుధ	చంద్ర	శని	గురు	కుజ	సూర్య	శుక్ర	బుధ	చంద్ర	శని
గురు	చంద్ర	శని	గురు	కుజ	సూర్య	శుక్ర	బుధ	చంద్ర	శని	గురు	కుజ	సూర్య
శుక్ర	కుజ	సూర్య	శుక్ర	బుధ	చంద్ర	శని	గురు	కుజ	సూర్య	శుక్ర	బుధ	చంద్ర
శని	బుధ	చంద్ర	శని	గురు	కుజ	సూర్య	శుక్ర	బుధ	చంద్ర	శని	గురు	కుజ

చంద్ర, గురు, శుక్రహోరలు శుభఫలమును, బుధ, కుజహోరలు మధ్యమఫలమును, సూర్య, శనిహోరలు అధమ ఫలమును ఇచ్చును.
చంద్ర, గురు, శుక్ర హోరలయందు రాహుకాలముగా నుండినను కార్యానుకూలముగా నుండును.
క్షీణ చంద్రుడు, పాపసహిత బుధుడు వీరుపాపులు అని తెలియవలసి యున్నది.

ఇటులనే తిథి, నక్షత్ర, యోగ, కరణములు కూడా సూర్య చంద్ర గమన, స్థితి, వైషమ్యముల చేతను, చంద్రస్థితి, గమనాదులచేతను, సూర్యచంద్రగతి స్థిత్యాదులచేతను, సూర్యచంద్రుల స్ఫుటరీతిచేతను యేర్పడుచున్నవి. ఇటుల పంచాంగము యేర్పడి యున్నది.

విశేషము : సూర్యుడు ద్వాదశరాశ్యాత్మక భచక్రమును పూర్ణముగా చుట్టివచ్చుటచేత 360 దినములు, 12 మాసములు గల ఒక సంవత్సరము యేర్పడుచున్నది. ఇట్టి సంవత్సరములు 4,32,000 సంవత్సరముల పరిమితి గల కాలము కలియుగము, 8,64,000 సంవత్సరముల పరిమితి గల కాలము ద్వాపరయుగము, 12,96,000 సంవత్సరముల పరిమితి కాలము త్రేతాయుగము, 17,28,000 సంవత్సరముల పరిమితి కాలము కృతయుగము, ఈ నాలుగు యుగముల పరిమాణకాలము మొత్తము 43,20,000 సంవత్సరములు. ఇట్టి పరిమాణము గల కాలమును మహాయుగము అని చెప్పుచున్నారు.

ఇట్టి మహాయుగములు 71 అయిన కాలమును ఒక మనువు పరిపాలించుచున్నాడు. దానిని మన్వన్తరము అనుచున్నారు. ఇట్టివి 14 మన్వంతరముల కాలము సృష్టికర్తయగు బ్రహ్మదేవునకు ఒక పగలు అగుచున్నది. ఇటుల బ్రహ్మ యొక్క పగటి కాలము వెయ్యి మహాయుగములు (అనగా 432,00,00,000 సంవత్సరములు). ఇది ఉదయకల్పము అనియు ఇంత పరిమాణము గల రాత్రి కాలమును క్షయకల్పమనియు వ్యవహరించుచున్నారు.

1. ఉదయకల్పము అనగా ప్రపంచ రచనాకాలము (పగటి కాలము) 2. క్షయకల్పము అనగా బ్రహ్మ నిద్రించుకాలము (రాత్రికాలము). ఈ రెండు కల్పముల యొక్క పరిమితి కాలము 864,00,00,000 సంవత్సరములు. ఇట్లు ఉదయ క్షయకల్పములు రెండును సృష్టికర్తయగు బ్రహ్మకు అహోరాత్రమగుచ్నుది. అనగా బ్రహ్మకు ఒకదినము. ఇట్టి 360 దినములు బ్రహ్మకు ఒక సంవత్సరమగుచున్నది.

ఇట్టి సంవత్సరములు నూరు (శత సంవత్సరములు) బ్రహ్మకు ఆయుర్భాగ్యము కలిగి యున్నది. అనాదియగు కాలమునందు ఒక సంకేతము ననుసరించి ఈ చతుర్ముఖ బ్రహ్మను 7వ బ్రహ్మగా చెప్పుచున్నారు. శ్రీ భారతమున శాన్తిపర్వమున వేదవ్యాసులవారు వివరించినట్లు అఖిల హేయప్రత్యనీక కల్యాణ గుణాకరుండును, అఖిలవేదవేదాన్త వేద్యుండును, అఖిల చరాచర సృష్టిస్థితి లయకర్తయునగు శ్రీమన్నారాయణుని సంకల్పము వలన 1. మానవ జన్మ 2. చాక్షుష జన్మ 3. వాచిక జన్మ 4. శ్రావణ జన్మ 5. నాసిక జన్మ 6. అండజన్మ గల ఆరుగురు సృష్టికర్తలు బ్రహ్మలు అనాదికాలంలో ఒక సంకేతకాలం నుంచి ఇప్పటికి గతించినారు.

ఇప్పుడు సప్తమ జన్మయగు (పద్మభూ:) నాభికమలమున జన్మించిన చతుర్ముఖుడు సృష్టి కర్తృత్వమును స్వీకరించియున్నాడు. ఈ బ్రహ్మకు ఆయుర్భాగ్యమగు నూరు సంవత్సరములలో యేబది సంవత్సరములు గడచినవి. (దీనిని పూర్వపరార్ధము అనుచున్నారు). ఇప్పుడు ద్వితీయ పరార్ధము ప్రారంభమైనది. అనగా 51వ సంవత్సరము ప్రారంభమైనది. ఆ ప్రథమ సంవత్సరములో ప్రథమమాసము, ప్రథమపక్షము, ప్రథమ దినము జరుగుచున్నది. ఆ ప్రథమదినములో పగటికాలములో (ద్వితీయయామమున తృతీయ ముహూర్తము నందు) 13 ఘడియల 42 విఘడియల కాలము గతించినది.

ఈ సమయములోపల 1.స్వాయంభువ 2.స్వారోచిష 3.ఉత్తమ 4.తామస 5.రైవత 6.చాక్షుష అను నామధేయములు గల 6 గురు మనువులు ఒక్కొక్కరు 71 మహాయుగముల కాలమును పరిపాలించి గతించినారు. ఇప్పుడు 7వ మనువు అగు వైవస్వత మనువు పరిపాలించుచున్నాడు. ఈ వైవస్వతమనువుకు ఆయుర్భాగ్యముగా నేర్పడియున్న 71 మహాయుగముల కాలములో 28వ మహాయుగములో కలియుగము నడచుచున్నది. 4,32,000 సంవత్సరముల పరిమాణముగల ఆ కలియుగములో వర్తమానమున ఈ సంవత్సరము ప్రారంభమగుచున్నది– అని కాలవిజ్ఞాన సంపన్నులగు మహాశయులు శాస్త్రైకదృక్కులై తెలుసుకొని యున్నారు. ప్రాచీనులగు మన పూర్వులు అంతర్ముఖులై నియమ నిష్ఠాగరిష్ఠులై పరమేశ్వరోపాసన మొనరించి సర్వజ్ఞులగుటయే గాక వారి విజ్ఞానమును శాస్త్రములయందు నిక్షేపించి అర్వాచీనులగు మన పూర్వుల ద్వారా మనకందజేయుటచే నీ విజ్ఞానమును బడయగలుగుచున్నామని మనము సంతోసించవలసి యున్నది.

అధికమాసాది విజ్ఞానము

చాంద్రమాసము నందు యే మాసములు సూర్యుని సంక్రమణము లేక యున్నవో అనగా సౌరమాసము ప్రారంభము కానేరదో, మాసము యొక్క శుక్లపాడ్యమి మొదలు అమావాస్య వరకు సూర్యుడున్న రాశికి చలనములేదో ఆ మాసము అధికమాసముగా తెలియనగును.

చాంద్రమాసము నందు యే మాసమునందు సూర్యుడు రెండురాశుల యందు ప్రవేశించునో, అనగా రెండు సంక్రమణములుండునో ఆ మాసము క్షయ మాసముగా తెలియదగినది. దానిని రెండు మాసములుగా వ్యవహరించుచున్నారు.

సంక్రాన్తి శూన్యమగు మాసము అధికమాసము. సంక్రాన్తి ద్వయముతో కూడిన మాసము క్షయమాసము.

అధికమాసము: పూర్వ అధికమాసము మొదలు ముప్పది మాసములకు పైన 8వ మాసముగాని, 9వ మాసముగాని రాగలదు.

క్షయమాసము: 141 సంవత్సరములకుగాని 19 సంవత్సరములకు గాని రాగలదు. అధికమాసమువలె స్వల్పకాలమున రానేరదు. మరియు నా క్షయమాసము కార్తీకమాసముగాని, మార్గశిర మాసముగాని, పుష్యమాసముగాని కాగలదు. ఇతర మాసములు క్షయమాసములు కానేరవు.

యే సంవత్సరము నందు క్షయమాసము వచ్చుచున్నదో, ఆ క్షయమాసమునకు పూర్వము నందు ఒక అధికమాసమున్నూ పరమునందు ఒక అధికమాసమున్నూ తప్పక రాగలవు అని తెలియవలెను.

సంక్రమణ పుణ్యకాల విజ్ఞానము

1. మేషరాశి యందు సూర్యుడు ప్రవేశించిన సంక్రమణమునకు విషువమని పేరు. ఈ సంక్రమణమునకు పూర్వము 10 ఘడియలకాలము, పరమునందు 10 ఘడియల కాలము, విషువ పుణ్యకాలము. ఆ పుణ్యకాలమునందు స్నానదానములు చేయుట పుణ్యముగా భావించవలెను.

2.	వృషభమునందు	సంక్రమణమునకు	విష్ణుపదమని పేరు	:	పూర్వము నందు 16 ఘడియలు పుణ్యకాలము
3.	మిథునమందు	సంక్రమణమునకు	షడశీతియని పేరు	:	పరము 16 ఘడియలు
4.	కటకమునందు	సంక్రమణమునకు	అయనమని పేరు	:	పూర్వము 30 ఘడియలు
5.	సింహమునందు	సంక్రమణమునకు	విష్ణుపదమని పేరు	:	పూర్వము 16 ఘడియలు
6.	కన్యయందు	సంక్రమణమునకు	షడశీతి యని పేరు	:	పరము 16 ఘడియలు
7.	తులయందు	సంక్రమణమునకు	విషువమని పేరు	:	పూర్వము 15 ఘడియలు, పరము 15 ఘడియలు
8.	వృశ్చికమునందు	సంక్రమణమునకు	విష్ణుపదమని పేరు	:	పూర్వము 16 ఘడియలు
9.	ధనుస్సుయందు	సంక్రమణమునకు	షడశీతి యని పేరు	:	పరము 16 ఘడియలు
10.	మకరమునందు	సంక్రమణమునకు	అయనమని పేరు	:	పరము 40 ఘడియలు
11.	కుంభమునందు	సంక్రమణమునకు	విష్ణుపదమని పేరు	:	పూర్వము 16 ఘడియలు
12.	మీనమునందు	సంక్రమణమునకు	షడశీతి యని పేరు	:	పరము 16 ఘడియలు

ఈ విష్ణుపద, షడశీతి, విషువ, అయన అను నామములుగల సూర్యసంక్రమణ పుణ్యకాలములలో ఉత్తరోత్తరము పుణ్యమధికముగా తెలియవలెను.

కృష్యారంభమునకు యుక్తకాలము

శ్లో। మైత్రార్కత్రయరోహిణీ వసుమఘా దస్రోత్తరాంత్యాసురే ష్వాద్యార్కజ్ఞకవేర్దినేషు శుభదోమధ్యస్తు చాంద్రేదినే ।
త్వక్త్వారిక్తదినాని దగ్ధదివసాన్దర్శావమావైధృతి వ్యాఘాతవ్యతిపాతవిష్టిదివసాన్ శేషాః కృషౌ శోభనాః ॥ - *(జ్యోతిషఫలాభిధర్మిని)*

తా॥ అనూరాధ, హస్త, చిత్ర, స్వాతి, రోహిణి, ధనిష్ఠ, మఖ, అశ్విని, ఉత్తరఫల్గుని, ఉత్తరాషాఢ, ఉత్తరాభాద్ర, రేవతి, మూల - ఈ నక్షత్రములును, భాను, భౌమ, బుధ, శుక్రవారములును, భూమి దున్నుట కారంభించుటచేత శుభము గలుగుననియును, సోమవారము మధ్యమమనియును, రిక్తతిథులును, దగ్ధతిథులును, పాడ్యమియును, అమావాస్యయును, అవమయును, వైధృతి, వ్యాఘాత, వ్యతీపాతయోగములును విష్టిని (భద్రవాకరణమును) అనువానిని విడిచిపెట్టి, మిగిలిన దినములయందు కృషిని చేయుటకు మూతనముగా బ్రవేశించుటచేత శుభములు గలుగును.

ఏరువాకకు యుక్తకాలము

శ్లో। శూర్పారేందుమఘాదితీ విధిహయశ్రీశత్రయత్ర్యుత్తరక్రవ్యాదాంత్యసమీరమిత్రగురుషు క్ష్మాజార్యతీక్ష్ణ త్విషామ్ ।
వారే స్యాద్ధలకర్మ గోంత్యయుగకన్యాచాపకీటే శుభం తౌలీనక్రఘూటాజకర్కిహరిషు ప్రాణఘ్ననస్యక్షయౌ ॥
చోరత్రాపపశుఘ్ను దాహభుజగత్రాసా భవేయుః క్రమాత్ ॥

తా॥ విశాఖ, హస్త, మృగశిర, మఖ, పునర్వసు, రోహిణి, అశ్విని, శ్రవణం, ధనిష్ఠ, శతభిషం, ఉత్తర, ఉత్తరాషాడ, ఉత్తరాభాద్ర, మూల, రేవతి, స్వాతి, అనూరాధ, పుష్యమి - ఈ 18 నక్షత్రములయందును, కుజ, గురు, భానువారముల యందును, వృషభము, మీనము, మిథునము, కన్య, ధనుస్సు, వృశ్చికము ఈ లగ్నముల యందును కృషి కర్మ నారంభించుటచేత నానా విధములయిన శుభఫలములు గలుగును. తులాలగ్నము నందు కృషి కర్మ నారంభించిన ప్రాణహాని గలుగును. మకరమునందారంభించిన సస్యనాశనమును, కుంభమునందారంభించిన చోరభయమును, మేషము నందారంభించిన పశుహానియు, కర్కాటకము నందారంభించిన దహనమును, సింహమందారంభించిన యెడల సర్పముల వలన మనుష్యులకు భయమును గలుగునని తాత్పర్యము.

చెఱకు, అరటి, మామిడి చెట్లు వేయుటకు యుక్తకాలము

శ్లో। రేవత్యుత్తర రోహిణీ గురుకరాదిత్యేషు నక్తంచ రే వాయౌ వారుణ వాజినోశ్చ శశిజేంద్వార్యేషు వారేషు చేత్ ।
వృక్షస్థాపన బీజవాపనహల ప్రారంభకార్యే శుభం కన్యాకర్కియుగోక్షిమీనమకరే సంపూర్ణ ధాత్రీఫలమ్ ॥

తా॥ రేవతి, ఉత్తర, రోహిణి, పుష్యమి, హస్త, పునర్వసు, మూల, స్వాతి, శతభిషం, అశ్విని - ఈ పది నక్షత్రములును, గురు, బుధ, సోమవారములును, కన్యా, కర్కట, మిథున, వృషభ, మీన, మకర రాశులును అన్ని విత్తనములు నాటుటకు, కృషికర్మ నారంభించుటకు, విత్తనములు చల్లుటకు ప్రశస్తము లయినవి. పై చెప్పబడిన కార్యములను ముహూర్తములు చూచి ప్రారంభించిన సంపూర్ణముగా సకల సస్యములు ఫలించును.

ఉల్లితోట వేయుటకు యుక్తకాలము

శ్లో। రేవత్యశ్వినిమైత్రవాయువరుణాదిత్యేంద్రవిష్ణ్విజ్యమూ లార్కార్యేందుషు భానుసోమగురువారే ష్వేవ వృద్ధిప్రదమ్ ।
పూర్ణాయాం మృగమీనకర్కటధనుః కుంభేషు చార్యోదయే స్థాప్యం గృంజనముక్తమాహురితి వాసిష్ఠాత్రిగార్గ్యాదయః ॥

తా॥ రేవతి, అశ్విని, అనూరాధ, స్వాతి, శతభిషం, పునర్వసు, పుష్యమి, ఉత్తర, హస్త, జ్యేష్ఠ, శ్రవణము, మూల, మృగశీర్ష - ఈ పదమూడు నక్షత్రములును ఆది, గురు, సోమవారములును, పంచమీ, దశమి, పూర్ణిమా తిథులున్నూ మకర, మీన, వృశ్చిక, ధనుః కుంభములు - ఈ లగ్నములును ఉల్లి విత్తనములు పాతి పెట్టుటకు మేలని వశిష్ఠాది మహాములులు చెప్పిరని తాత్పర్యము.

శెనగవిత్తనము మొదలగునవి చల్లుటకును, విత్తనములు కట్టకట్టుటకును యుక్తకాలము

శ్లో। మూలాత్ర్యుత్తర వైష్ణవేంద్వదితివస్వంత్యాజ మైత్రానిలే ష్వేవం కర్కిధనుర్వృట స్థిరగృహేష్వాహుశ్చ వారే శుభే ।
బీజవాపనమన్వహం చణక గోధూమాఢకానాం శుభం మూలాత్ర్యుత్తర మైత్ర శూర్పమఘ విష్ణ్వంత్యేజ్యభే బంధనమ్ ॥

తా॥ మూల, ఉత్తర, ఉత్తరాషాఢ, ఉత్తరాభాద్ర, శ్రవణము, మృగశిర, పునర్వసు, ధనిష్ఠ, రేవతి, రోహిణి, అనూరాధ, స్వాతి – ఈ 12 నక్షత్రములయందును, **కటకము, ధనుస్సు, తుల, వృషభము, సింహము, వృశ్చికము, కుంభము** ఈ లగ్నములయందును, **బుధ, గురు, శుక్రవారముల** యందును **శెనగ, గోధుమ, కందులు,** ఈ విత్తనములు చేలయందు చల్లుటచేత అధికముగా ఫలించునని యెరుంగవలయును. మరియు **మూల, ఉత్తర, ఉత్తరాషాఢ, ఉత్తరాభాద్ర, అనూరాధ, విశాఖ, మఖ, శ్రవణము, రేవతి, పుష్యమీ** – ఈ పది నక్షత్రములయందు నానాజాతి విత్తనములను మూటలు కట్టిపెట్టుటచే నానా విధములగు శుభములు గలుగునని తాత్పర్యము.

మౌఢ్యమందు జేయతగని కార్యములు

గురు, శుక్రులలో నెవరయినను అస్తంగతుఁడగుచుండగా బావి, కొలను, చెరువు త్రవ్వుట, యాగము గమనము, క్షురకర్మ, దేవతా ప్రతిష్ఠ, వివాహోపనయనములు, విద్యారంభము, నూతన గృహారంభము, కర్ణవేధ, మహాదానములు, వనములు స్థాపించుట, పుణ్యతీర్థములు సేవించుట, నూతన మంత్రానుష్ఠానము చేయుట, పట్టాభిషేకములు మొదలయిన సమస్త శుభకర్మములు చేయుట వర్జింపవలయును. వివాహాది శుభకార్యములు క్షయమాసాధిక మాసములయందు కూడా చేయగూడదు.

మౌఢ్యమందు జేయతగిన కార్యములు

అశ్లేషా, జ్యేష్ఠా, మూలాది గండనక్షత్రముల శాంతులకును, రోగసంబంధమైన జపహోమాది శాంతులకును, గ్రహశాంతికిని, అభిషేకము, సమస్తవ్రతములు, ఉత్పాతదోషములు మొదలగువాని శాంతులకును మాస ప్రయుక్తములగు పుంసవనాది కార్యములకును గురు శుక్రమౌఢ్యములు దోషములు కానేరవు.

వాస్తు కర్తరీ విజ్ఞానము

సూర్యుడు భరణీ నక్షత్రము యొక్క మూడు, నాలుగు పాదములయందు సంచరించుచుండగాను, **కృత్తికా** నక్షత్రము 1,2,3,4 పాదములయందు సంచరించుచుండగాను, **రోహిణీ** నక్షత్రము యొక్క మొదటి పాదమునందు సంచరించుచుండగాను, ఆ కాలము కర్తరీ యను పేరుతో వ్యవహరింపబడుచున్నది.

కర్తరియందు జేయతగని కార్యములు

కర్తరియందు చెట్లు నఱకుట, నారతీయుట, కృష్యారంభము చేయుట, విత్తనములు వేయుట, భూమిని త్రవ్వుట, క్రొత్త గ్రామమును కట్టుట, గృహమును కట్టుట, క్షౌరము చేసికొనుట, తోటలు వేయుట, చెరువులు, బావులు త్రవ్వుట క్రొత్తబండి నెక్కుట ఇట్టి కార్యములు చేయఁగూడదు.

కర్తరియందు జేయతగిన కార్యములు

శ్లో ॥ మౌంజీబంధే వివాహే చ ప్రవేశే యజ్ఞకర్మణి ।
భరణీ కృత్తికా చైవ న దోషో మంటపాదిషు ॥

తా॥ కర్తరియందు ఉపనయనము, వివాహము, గృహప్రవేశము, యజ్ఞము, మంటపాదులు గట్టుట ఇట్టి కార్యములు చేయవచ్చును అని కొందరి అభిప్రాయము.

ఆయా మాసములయందు శుభకార్యములకు వర్జించదగు తేదీలు

చిత్రి ౬-౧౫, వైయ్యాశి ౭-౧౬-౧౭, ఆని ౧-౬, ఆడి ౨-౧౦-౨౦, ఆవణి ౨-౯-౨౯, పెరటాశి ౧౬-౨౯, అల్పిశి ౬-౨౦, కార్తికి ౧-౧౦-౧౭, మార్గళి ౬-౯-౧౧, తై ౧-౨-౩-౧౧-౧౭, మాసి ౧౫-౧౬-౧౭, పంగుని ౬-౧౫-౧౭. ఈ తేదులలో పగలు శుభకార్యములు వర్జింపతగినవి. ఇది ద్రావిడాచారము.

జన్మనక్షత్రమందు చేయతగిన కార్యములు

నిషేకము, యాగము, చౌలము, అన్నప్రాశనము, వ్యవసాయము, ఉపనయనము, పట్టాభిషేకము, భూసంపాదనము, అక్షరాభ్యాసము – ఇట్టి కార్యములు చేయవచ్చును.

జన్మనక్షత్రమందు చేయతగని కార్యములు

పుంసవనము, యుద్ధము, సీమంతము, గర్భాధానము, శ్రాద్ధము, క్షౌరము, ఔషధసేవ, ప్రయాణము, వివాహము ఇవి చేయగూడదు. మఱియును స్త్రీలకు వివాహ విషయమందు జన్మనక్షత్రము శ్రేష్ఠమని గ్రంథాంతరమందు జెప్పియుండుట వలన ఈ వివాహ నిషేధము పురుషుని విషయమని తెలియదగినది.

లగ్నముల యందు వదల తగిన కాలము

మేష, వృషభ, ధనుఃకన్యాలగ్నముల ఆదియందు భుజంగమను పేరుతోను, మీన, మకర, కర్కట, వృశ్చికముల కడపట రాహువను పేరుతోను, మిథున, కుంభ, తులా, సింహముల మధ్య భాగమందు గృధ్రమను పేరుతోను లగ్నత్యాజ్యము కలదు. కనుక త్యాజ్యకాలము అరఘడియ దానిని విడువవలయును. మరియు కాలవిధానమందు.

శ్లో॥ లగ్నస్యాదౌ విషం త్యక్త్వా పశ్చాత్కర్మాణి కారయేత్।
తల్లగ్నం వర్జయేద్ధీమాన్ లగ్నస్యాన్తే విషం యది॥

లగ్నమునకు ఆదియందు విషఘడియలు వచ్చినచో ఆ ఘడియలను మాత్రము త్రోసి శుభకర్మలు చేయవచ్చును. కడపట విషఘడియలు తగిలిన లగ్నమునే విడువవలయును.

నక్షత్ర లక్షణములు

అధోముఖ నక్షత్రములు : భరణి, కృత్తిక, మఘ, విశాఖ, పూర్వాత్రయము. ఆశ్లేష, మూల, వాపీ కూపతటాకాదులకు శుభము.

తిర్యముఖ నక్షత్రములు : అశ్విని, పునర్వసు, హస్త, చిత్ర, స్వాతి, అనూరాధ, జ్యేష్ఠ, రేవతులు – స్తంభ ప్రతిష్ఠాదులకు శుభము.

ఊర్ధ్వముఖ నక్షత్రములు : రోహిణి, మృగశిర, ఆర్ద్ర, పుష్యమి, ఉత్తరాత్రయం, శ్రవణం, ధనిష్ఠ, శతతారలు వృక్ష లతా స్థాపనాదులకు శుభము.

వార, తిథి, నక్షత్ర శూలలు	
తూర్పునకు	**మంగళవారం శుభము.** శని, సోమవారములు పనికిరావు. 23 ఘడియలపై శూల దోషము లేదు. 1,9 తిథులు, జ్యేష్ఠ, ధనిష్ఠ నక్షత్రములు, తులా, కుంభ లగ్నములు కూడవు.
పడమర	**బుధ, గురువారములు శుభము.** ఆదిత్య, శుక్రవారములు దోషములు. ఈ శూలదోషము 22 ఘడియల తరువాత లేదు. 6,14 తిథులు, పుష్య, రోహిణీ నక్షత్రములు, ధనుస్సు, సింహము లగ్నములు కూడవు.
ఉత్తరము	**ఆది, శుక్రవారములు శుభము.** మంగళ, బుధవారములు దోషము. ఈ దోషము 25 ఘడియలు తరువాత లేదు. 2,10 తిథులు, హస్త, పుబ్బ నక్షత్రములు, వృషభ, కన్యా లగ్నములు కూడవు.
దక్షిణము	**శని, సోమవారములు శుభము.** గురువారము దోషము. ఈ శూల దోషము 22 ఘడియలు తరువాత లేదు. 5,13 తిథులు, శ్రవణం, అశ్వినీ నక్షత్రములు పనికిరావు, మీన, వృశ్చిక లగ్నములు కూడవు.

వధూవర గుణమేళన చక్రము - (వరనక్షత్రము)

వధూ నక్షత్రం	అశ్వి	భ	కృ 1	కృ 3	రో	మృ 2	మృ 2	ఆర్ద్ర	పున 3	పున 1	పుష్య	ఆశ్లే	మ	పు	ఉ.ఫ. 1	ఉ.ఫ. 3	హ	చి 2	చి 2	స్వా	వి 3	వి 1	అనూ	జ్యే	మూల	పూ	ఉషా. 1	ఉ.షా. 3	శ్ర	ధ 2	ధ 2	శ	పూ.భా 3	పూ.భా. 1	ఉ.భా.	రే
అశ్విని	28	33	28	18	21	22	26	17	18	22	31	27	21	26	17	11	9	13	22	26	22	19	26	15	13	27	24	26	24	21	21	15	16	14	24	26
భరణి	34	28	29	19	22	15	18	26	26	30	23	24	21	19	28	21	19	6	14	29	22	19	17	19	20	20	27	28	26	10	10	20	24	22	16	28
కృత్తిక 1	27	27	28	17	9	15	19	20	21	25	26	23	17	21	22	15	15	18	27	15	19	16	20	26	24	19	14	15	10	25	25	27	19	17	19	11
కృత్తిక 3	18	18	19	28	19	25	16	17	18	22	23	20	19	23	24	21	21	23	22	10	14	21	25	31	20	13	9	14	10	23	29	31	23	20	22	14
రోహిణి	23	23	10	19	28	36	27	23	23	27	26	13	12	26	28	25	26	20	19	15	9	16	30	24	14	20	11	17	18	20	26	24	30	27	26	19
మృగశిర 2	22	13	15	27	34	28	20	25	23	26	19	22	21	17	25	23	27	13	10	25	17	23	22	25	15	11	18	21	24	13	19	27	29	26	17	27
మృగశిర 2	27	18	21	18	25	20	28	33	31	19	10	15	24	20	28	30	34	21	14	27	19	14	11	13	23	18	24	20	25	12	13	21	23	27	17	27
ఆర్ద్ర	19	27	21	18	24	26	34	28	25	13	20	13	23	29	22	24	24	27	20	27	20	13	17	4	16	27	27	22	22	17	18	11	13	19	27	27
పునర్వసు 3	19	26	22	19	23	24	32	24	28	16	23	16	22	27	21	23	24	25	18	27	21	13	20	5	13	26	27	27	23	17	18	11	17	19	27	28
పునర్వసు 1	21	28	23	20	24	25	19	10	14	28	35	28	15	20	14	18	18	20	20	27	20	19	26	10	8	20	21	28	27	21	12	7	11	17	25	25
పుష్యమి	30	21	26	23	24	17	10	18	21	35	28	30	18	14	23	26	27	12	11	26	21	20	19	22	17	11	22	26	25	13	4	14	18	24	18	27
ఆశ్లేష	25	23	22	19	12	21	13	12	15	28	28	28	15	15	17	20	20	26	25	11	16	15	20	26	22	16	8	12	13	27	18	18	12	18	20	12
మఖ	21	21	17	18	11	19	22	22	21	16	18	16	28	30	26	16	16	22	25	11	17	24	26	34	24	21	11	5	4	18	24	25	18	17	18	12
పుబ్బ	27	19	21	22	25	17	20	28	27	22	16	16	30	28	34	24	22	8	11	25	19	26	24	24	19	19	27	21	18	4	11	19	24	23	16	24
ఉ.ఫల్గుని 1	18	27	22	23	27	25	28	21	21	16	25	18	26	34	28	18	16	14	17	26	17	24	32	19	10	27	28	22	20	11	18	12	16	15	26	24
ఉ.ఫల్గుని 3	13	21	16	21	25	23	30	23	23	19	28	21	17	25	19	28	25	24	16	25	16	18	27	13	15	28	29	26	25	16	16	10	14	18	29	27
హస్త	11	20	16	21	26	26	33	23	23	19	28	21	17	22	17	26	28	27	19	26	17	19	26	12	14	26	27	23	24	19	19	7	14	19	27	27
చిత్త 2	13	6	19	25	20	12	19	26	24	20	12	26	23	9	15	24	27	28	20	19	26	28	11	25	28	13	21	17	19	18	18	24	18	22	11	21
చిత్త 2	22	15	28	23	20	12	13	20	18	20	12	26	25	10	17	17	20	21	28	27	34	24	7	21	28	13	21	25	27	26	20	26	20	15	4	13
స్వాతి	27	29	17	12	16	27	27	26	26	28	28	15	13	25	25	25	27	21	28	28	20	10	23	18	23	26	18	22	23	27	21	20	25	19	20	13
విశాఖ 3	22	22	20	15	10	8	19	21	21	22	21	19	17	19	18	17	18	27	34	18	28	18	17	21	28	21	13	17	17	32	26	26	22	16	13	5
విశాఖ 1	16	16	14	19	14	22	13	14	14	19	18	15	21	23	21	18	19	28	23	8	17	28	27	31	23	17	9	12	12	27	27	26	22	21	18	9
అనూరాధ	24	14	19	24	27	20	11	16	21	26	18	21	24	20	29	26	27	12	7	22	17	28	28	31	16	14	22	25	26	12	12	22	24	24	18	27
జ్యేష్ఠ	12	18	24	29	22	22	13	3	6	10	20	26	31	23	16	13	12	25	20	17	20	31	30	28	15	17	17	20	20	25	25	18	11	9	21	21
మూల	12	20	24	19	13	14	21	15	12	8	17	24	25	19	9	13	13	27	27	21	27	24	26	16	28	27	25	15	15	21	25	21	11	17	25	27
పూ.షా.	27	20	19	13	20	12	18	26	26	23	13	17	21	19	27	27	26	11	11	26	19	18	18	19	27	28	34	24	23	8	15	22	29	32	23	32
ఉ.షా. 1	25	27	14	8	11	18	24	26	26	23	24	9	11	27	28	28	27	20	20	19	12	11	25	19	25	34	28	18	15	15	22	22	28	31	32	23
ఉ.షా. 3	28	29	16	14	17	22	20	22	22	27	28	13	6	22	23	26	25	17	24	23	16	14	28	22	16	25	19	28	25	25	17	17	23	30	32	23
శ్రవణం	27	26	13	10	17	26	23	21	23	28	26	15	17	18	20	23	25	18	25	23	16	14	28	23	17	25	15	24	28	30	20	18	23	32	31	24
ధనిష్ఠ 2	20	10	26	23	20	12	8	17	17	22	13	28	18	5	12	16	18	16	24	26	30	28	14	28	21	9	16	25	21	28	18	23	21	26	15	22
ధనిష్ఠ 2	20	11	26	30	27	19	10	19	19	14	5	20	25	11	19	17	21	18	19	22	25	28	12	26	29	16	13	18	21	20	28	33	28	18	7	14
శతభిషం	15	21	28	32	25	25	18	10	10	7	15	20	26	20	13	11	8	26	26	19	26	26	21	19	22	23	23	18	18	25	33	28	19	9	17	16
పూ.భా. 3	18	25	20	24	31	31	24	17	17	13	20	14	19	25	17	15	17	18	19	28	21	21	27	12	15	30	29	24	25	20	27	19	28	18	23	20
పూ.భా. 1	14	21	16	19	26	26	25	18	18	18	25	18	16	22	14	16	18	19	12	20	14	21	27	11	15	31	30	28	30	25	17	7	16	28	33	30
ఉ.భా.	24	15	18	21	25	17	16	25	27	26	19	20	17	15	25	27	26	9	3	19	12	19	20	22	24	22	31	29	29	14	6	16	21	33	28	34
రేవతి	25	24	11	14	17	26	25	24	25	24	27	13	12	22	22	24	26	20	13	11	5	12	27	22	27	30	21	19	22	22	14	16	18	29	33	28

బ్రాహ్మణులకు గ్రహమైత్రియును, క్షత్రియులకు గణకూటమును, వైశ్యులకు రాశికూటము లేక స్త్రీ దీర్ఘ కూటము, శూద్రులకు యోనిపొంతనము
శుభముగా నుండి 18 గుణములపైన వచ్చినచో వివాహమునకు అధిక శుభం. ఏకగణం శుభం. దేవ మనుష్యగణములు మధ్యమం
- దేవ రాక్షస గణములు వైరం - రాక్షస మనుష్యగణములు మరణము "మనుష్య రాక్షసయోః వివాహః నకార్యః".

వధూవరుల పొంతనములు

నామాద్యక్షరములు				నక్షత్రము	పాదము	రాశులు	రాశ్యాధిపతులు	౧ గణము	౨ జంతువులు	౩ నాడి	౪ రజ్జు
చూ	చే	చో	ల	అశ్విని	4	మేషం	కుజ	దేవ	గుఱ్ఱం	ఆది	పాద
లీ	లూ	లే	లో	భరణి	4	మేషం	కుజ	మను	ఏనుగు	మధ్య	కటి
ఆ	ఈ	ఊ	ఏ	కృత్తిక	1-3	మే-వృష	కు-శు	రాక్షస	మేక	అంత్య	ఉదర
ఓ	వా	వీ	వూ	రోహిణి	4	వృషభం	శుక్ర	మను	పాము	అంత్య	కంఠ
వే	వో	కా	కి	మృగశిర	2-2	వృష-మిథు	శు-బు	దేవ	పాము	మధ్య	శిరస్సు
కూ	ఖ	ఙ	ఛ	ఆర్ద్ర	4	మిథునం	బుధ	మను	కుక్క	ఆది	కంఠ
కే	కో	హా	హీ	పునర్వసు	3-1	మిథు-కట	బు-చం	దేవ	పిల్లి	ఆది	ఉదర
హూ	హే	హో	డా	పుష్యమి	4	కటకం	చంద్ర	దేవ	మేక	మధ్య	కటి
డి	డూ	డే	డో	ఆశ్లేష	4	కటకం	చంద్ర	రాక్షస	పిల్లి	అంత్య	పాద
మా	మీ	మూ	మే	మఖ	4	సింహం	రవి	రాక్షస	ఎలుక	అంత్య	పాద
మో	టా	టీ	టూ	పుబ్బ	4	సింహం	రవి	మను	ఎలుక	మధ్య	కటి
టే	టో	పా	పీ	ఉత్తర	1-3	సింహం-కన్య	రవి-బు	మను	గోవు	ఆది	ఉదర
పూ	ష	ణ	ఢ	హస్త	4	కన్య	బుధ	దేవ	ఎనుము	ఆది	కంఠ
పే	పో	రా	రీ	చిత్ర	2-2	కన్య-తుల	బు-శు	రాక్షస	పులి	మధ్య	శిరస్సు
రూ	రే	రో	త	స్వాతి	4	తుల	శుక్ర	దేవ	దున్న	అంత్య	కంఠ
తి	తూ	తే	తో	విశాఖ	3-1	తుల-వృశ్చి	శు-కు	రాక్షస	పులి	అంత్య	ఉదర
నా	నీ	నూ	నే	అనూరాధ	4	వృశ్చికం	కుజ	దేవ	జింక	మధ్య	కటి
నో	యా	యీ	యూ	జ్యేష్ఠ	4	వృశ్చికం	కుజ	రాక్షస	జింక	ఆది	పాద
యే	యో	బా	బీ	మూల	4	ధనుస్సు	గురు	రాక్షస	కుక్క	ఆది	పాద
బూ	ధా	భా	ఢా	పూ.షా.	4	ధనుస్సు	గురు	మను	కోతి	మధ్య	కటి
బే	బో	జా	జీ	ఉ.షా.	1-3	ధను-మక	గు-శని	మను	ముంగిస	అంత్య	ఉదర
జూ	జే	జో	ఖా	అభిజిత్		మకరం	శని	0	ముంగిస	0	0
ఖీ	ఖూ	ఖే	ఖో	శ్రవణం	4	మకరం	శని	దేవ	కోతి	అంత్య	కంఠ
గా	గీ	గూ	గే	ధనిష్ఠ	2-2	మక-కుంభ	శని-శని	రాక్షస	సింహం	మధ్య	శిరస్సు
గో	సా	సీ	సూ	శతభిషం	4	కుంభం	శని	రాక్షస	గుఱ్ఱం	ఆది	కంఠ
సే	సో	దా	దీ	పూ.భా.	3-1	కుంభ-మీన	శ-గురు	మను	సింహం	ఆది	ఉదర
దు	శం	ఝా	ధా	ఉ.భా.	4	మీనం	గురు	మను	గోవు	మధ్య	కటి
దే	దో	చా	చీ	రేవతి	4	మీనం	గురు	దేవ	ఏనుగు	అంత్య	పాద

కృష్ణ - మృగ 3, హృష్ణ-స్వాతి ౧, శ్రీధరః-చిత్త ౪, క్షేత్రపాల-హస్త ౨, జ్ఞాన-ఆర్ద్రా 3, భీమ-మూల 3, భైరవ-పూ.షా. 3, బ్రహ్మ-చిత్ర 3-౪, ద్రోణ-స్వాతి ౧, ప్రభాకర-చిత్ర 3-౪, ప్రహ్లాద-చిత్ర 3-౪, ప్రాణ-ఉత్తర 3, ద్రౌపది-స్వాతి 3 - ఇవి నామ నక్షత్రములు

ఈ వధూవరుల పొంతనములు జన్మనక్షత్రముల ననుసరించి చూచుట యుక్తముగా భావించవలెను. జన్మ నక్షత్రములు లభించనప్పుడు నామ నక్షత్రములను ఉపయోగించవచ్చును. 30 సంవత్సరములకు పైన నామనక్షత్రములు ఫలదాయకములు అని శాస్త్రములు పక్షాంతరముగ చెప్పుచున్నవి. గాన వధూవరులను గూర్చి జన్మనక్షత్రములే పూర్తిఫలము లిచ్చును. నామనక్షత్రములైనను మానవుల అదృష్టానుసారముగా నామములేర్పడి నందువలన నక్షత్రము లేర్పడుచున్నవిగాని, వేరుకాదు అని విచారించి పెద్దలు ఆ నామనక్షత్రములకు ఉపయోగమును చెప్పిరి.



వివాహ ప్రకరణము

వివాహానంతరము చేయతగని కార్యములు

శ్లో॥ కర్ణవేధన మౌంజ్యాది తీర్థయాత్రాది వేశ్మని । వ్రతోద్యాపనకర్మాణి నిందితాని మహర్షిభిః ॥

కుటుంబమునందొకరికి వివాహము జరిగిన ఆరు మాసములలోగా చెవులు కుట్టుట, ఉపనయనము, తీర్థయాత్ర, వ్రతములు, ఉద్యాపనము మొదలైన కార్యములు పనికిరావు.

వివాహ చక్రము - ఫలములు

ఈశాన్యం సకల సంపదలు	తూర్పు శుభము	ఆగ్నేయం వంశహాని
ఉత్తరం ధనము ధాన్యము	మధ్య దంపతులకు మరణం	దక్షిణం వైధవ్యం
వాయవ్యం స్త్రీ వ్యభిచారిణి	పశ్చిమం ఋణం, వ్యాధి	నైఋతి కులవృద్ధి

రేఖాస్తూర్ధ్వముఖాశ్చతస్ర ఉదితా, స్తద్వచ్చతిర్యఙ్ముఖాః
చక్రం స్యాన్నవకోష్ఠకం పరిణయేసూర్యాద్విధోర్భాంతకమ్ ॥

మధ్యేప్రాగనలాది దిక్షువిలి ఖేత్రీణి క్రమాత్రీణి వై
తస్మధ్య స్థితికోష్ఠగ త్రయగతం హంత్యాశు తౌదంపతీ ॥

ప్రాగాద్యష్ట సుతత్రమాదతి శుభం తద్వంశ హానింతతో
వైధవ్యంకులవర్ధనం బహురుణవ్యాధి స్త్రియం జారిణీమ్ ॥

ధాన్యార్థేఖిల సంపదశ్చ కురుతేవైవాహికం చాంద్రభం
దైవం చక్రకదంబ మద్రిపతినా శ్రీనందినే భాషితమ్ ॥

తా॥ నిడువుగా నాలుగు రేఖలును, అడ్డముగా నాలుగు రేఖలును లిఖింపగా తొమ్మిది గడులుగల వివాహ చక్రమేర్పడును. ఆ చక్రమునందు సూర్యుడున్న నక్షత్రము మొదలుకొని, మధ్యం, ప్రాక్, ఆగ్నేయాది క్రమముగా గడికి మూడు నక్షత్రముల చొప్పున 9 గడులకు (9X3=27) నక్షత్రములు లిఖించవలయును. అప్పుడు చంద్రుడున్న నక్షత్రము అనగా వివాహ ముహూర్త కాలికి చంద్ర నక్షత్రము, యే దిక్కున గడిలో నున్నదో తెలుసుకొనవలయును. ఆ దిక్కున ఏ ఫలము ఈ ఫల చక్రమున చూపబడినదో చూడుము. అది శుభఫలమేని, ఆ నక్షత్రమున వివాహము శుభప్రదము. ఈ చక్రమును, ఫలములను శివుడు నందికేశ్వరునకు చెప్పినాడు అని కాళిదాసు చెప్పుచున్నాడు.

ఏకనాడీ దోషములేని నక్షత్రములు

శ్లో ॥ అహిర్బుధ్న్య ద్వయేవై ప్రాజాపత్యత్రయే తథా ।
కృత్తి పుష్య విశాఖాసు నాడీదోషాన విద్యతే ॥

ఉత్తరాభాద్ర, రేవతి, రోహిణీ, మృగశిర, ఆర్ద్ర, శ్రవణ, పుష్యమి, విశాఖా – ఈ నక్షత్రముల కేకనాడీ దోషములేదు. స్త్రీ పురుషులు కేకనాడీ కూడదు. రాక్షస వధువునకును, మానుష వరునకు వివాహము చేయవచ్చునను ప్రమాణములు.

శ్లో॥ యదిరక్షోగణో కన్యావరశ్చేన్నృగణోభవేత్, తదోద్వాహో గుణాధిక్యే కార్యస్త్యావశ్యకేసతి।
ద్విద్వాదశేవా నవపంచమేవా షష్ఠాష్ఠక రాక్షసకన్యకాయాం,
ఏకాధిపత్యే వ్యుభయెస్సుహృత్యే పాణిగ్రహో మంగళమాతనోతి॥

వధూవరులకొకే నక్షత్రమైననూ వివాహము చేయదగిన నక్షత్రములు

రోహిణీ, ఆర్ద్ర, మఘ, విశాఖ, పుష్య, శ్రవణం, రేవతి, ఉత్తరాభాద్ర – ఈ నక్షత్రములు వధూవరులకొకే నక్షత్రమైననూ వివాహము చేయవచ్చును.

అశ్వినీ, భరణి, ఆశ్లేష, పుబ్బ, స్వాతి, అనూరాధ, శతభిషం, మూల – ఇవి మధ్యమములు, మిగిలిన నక్షత్రములొక్కటి యైనచో జాయాపతికి నాశనము కలుగును.

వింశతి (కూట) వర్గములు

దైవజ్ఞులు వివాహప్రకరణమున వధూవరుల పొంతనములను గూర్చి కొందరు వింశతి వర్గములనియు, కొందరు ద్వాదశ వర్గములనియు, కొందరు దశవర్గములనియు, కొందరు అష్టవర్గములనియు, కొందరు షడ్వర్గములు ప్రధానమనియు, కొందరు చతుర్వర్గములు ప్రధానమనియు చెప్పుచున్నారు.

శాస్త్రముల అభిప్రాయము ననుసరించి ఇరువది వర్గములు ఈ క్రింద వివరించబడుచున్నవి. చూడుడు.

వింశతివర్గ నామములు			
1. గ్రహమైత్రవర్గము	6. రాశివర్గము	11. దినవర్గము	16. యోగినీవర్గము
2. గణవర్గము	7. మహేంద్రవర్గము	12. జాతివర్గము	17. లింగవర్గము
3. స్త్రీ దీర్ఘ వర్గము	8. గణితగతాయుష్యవర్గము	13. వేదావర్గము	18. భూతవర్గము
4. యోనివర్గము	9. ఆయవర్గము	14. పక్షివర్గము	19. చంద్రయోగవర్గము
5. నాడీవర్గము	10. వశ్యవర్గము	15. రజ్జువర్గము	20. గోత్రవర్గము

1. గ్రహమైత్రవర్గః వివరణము

గ్రహములు	రవికి	చంద్రునకు	కుజునకు	బుధునకు	గురునకు	శుక్రునకు	శనికి
మిత్రులు	చం-కు-గు	ర-బు	ర-చం-గు	ర-శు	ర-చం-కు	బు-శ	బు-శు
సములు	బు	కు-గు-శు-శ	శు-శ	కు-గు-శ	శ	కు-గు	గు
శత్రువులు	శు-శ	లేరు	బు	చం	బు-శు	ర-చం	ర-చం-కు

ఈ చక్రము నైసర్గికమగు (స్వభావసిద్ధమగు) శత్రుత్వమును, మిత్రత్వమును, సమత్వమును తెలియ చేయుచున్నది.

విశేషములు

రాశిచక్రమునందు గ్రహమునకు 2-3-4-10-11-12 స్థానములయందుగల గ్రహములు తాత్కాలిక మిత్రులగుచున్నారు.

1-5-6-7-8-9 స్థానములయందు గల గ్రహములు తాత్కాలిక శత్రువులగుచున్నారు.

నైసర్గిక మిత్రులు తాత్కాలిక మిత్రులయిన, అధి మిత్రులగుచున్నారు.

నైసర్గిక శత్రువులు తాత్కాలిక శత్రువులైన అధి శత్రువులగుచున్నారు.

నైసర్గిక మిత్రులు తాత్కాలిక శత్రువులైనను, నైసర్గిక శత్రువులు తాత్కాలిక మిత్రులైనను సములు అగుచున్నారు.

నైసర్గిక సములు తాత్కాలిక శత్రువులైన, శత్రువులుగానే అగుచున్నారు.

తాత్కాలిక మిత్రులైన మిత్రులుగానే అగుచున్నారు అని తెలియదగియున్నది.

వధూవరులయొక్క జన్మరాశ్యాధిపతులు మిత్రులైనను, ఏకరాశ్యాధిపత్యము కలిగియున్నను శుభప్రదము, శత్రువులైన వధూవరులు పరస్పరము కలహము కలవారగుదురు.

2. గణవర్గః॥ పునర్వసు, పుష్యమి, స్వాతి, హస్త, శ్రవణం, రేవతి, అనూరాధ, మృగశిర, అశ్విని
ఈ తొమ్మిది నక్షత్రములు దేవగణ నక్షత్రములు.

రోహిణి, పుబ్బ, పూర్వాషాఢ, పూర్వాభాద్ర, భరణి, ఆర్ద్ర, ఉత్తర, ఉత్తరాషాఢ, ఉత్తరాభాద్ర
ఈ తొమ్మిది నక్షత్రములు మనుష్యగణ నక్షత్రములు.

కృత్తిక, ఆశ్లేష, మఖ, చిత్ర, విశాఖ, జ్యేష్ఠ, మూల, ధనిష్ఠ, శతభిషం
ఈ తొమ్మిది నక్షత్రములు రాక్షసగణ నక్షత్రములు.

వధూవరుల నక్షత్రములు ఏకగణమైన ఉత్తమం, దేవ, మనుష్యగణములలో చేరిన మధ్యమం,
దేవ, రాక్షసగణములో చేరిన అశుభం, మనుష్య, రాక్షస గణములలో చేరిన మరణం అని తెలియదగినది.

3. స్త్రీ దీర్ఘవర్గః॥ వధూ నక్షత్రమారభ్య వరభంచోర్ధ్వ సంస్థితమ్ । వరభం శుభదం ప్రోక్తమితిదైవవిదాంవరైః ॥

ఫలం తా॥ వధూ నక్షత్రము మొదలు వరనక్షత్రము వరకు లెక్కింపగా ప్రథమ నవకములో చేరియున్న అశుభం, సదాకలహప్రదము అనియు, రెండవనవకములో చేరియున్న మధ్యమఫలము అనియు, మూడవ నవకములో చేరియున్న శుభదాయకము, సుఖదాయకము అనియు దైవజ్ఞులలో కొందరు చెప్పుచున్నారు. మరికొందరు అట్లు లెక్కించుటలో వరనక్షత్రము వధూనక్షత్రము నుంచి 13 నక్షత్రములకు పైసయున్న అత్యంత శుభదాయకమని చెప్పుచున్నారు. మరికొందరు వర నక్షత్రము వధూనక్షత్రమునకు పై సంఖ్యలో నున్న శుభకరమేననియు చెప్పుచున్నారు.

4. యోనివర్గః॥ అశ్విని-శతభిషం: గుఱ్ఱములు, భరణి-రేవతి: యేనుగులు, కృత్తిక-పుష్యమి: మేకలు, రోహిణి-మృగశిర: సర్పములు, ఆర్ద్ర-మూల: కుక్కలు, పున-ఆశ్లేష: పిల్లులు, మఖ-పుబ్బ: ఎలుకలు, హస్త-స్వాతి: ఎనుములు, చిత్త-విశాఖ: పులులు, అనూ.-జ్యేష్ఠ: జింకలు, ఉ.ఫ.-ఉ.భా.: ఆవులు, అభి-ఉ.షా.: ముంగిసలు, పూ.భా.-ధని: సింహములు, పూ.షా.-శ్రవకోతులు. ఈ నక్షత్రముల జంటలలో మొదటి నక్షత్రము పురుష నక్షత్రము గాను రెండవ నక్షత్రము స్త్రీ నక్షత్రముగాను తెలియదగియున్నది.

ఫలం తా॥ స్త్రీ పురుషులు ఏక యోనివర్గములో చేరియున్న సంపద కలుగును. వేరు వేరు యోనివర్గములలో నున్న మధ్యమఫలము. శత్రుత్వముగల యోనివర్గములలో చేరిన అశుభప్రదము మరియు స్త్రీ తారలకు స్త్రీ తారల తోటి సంబంధము కలుగకూడదు. అట్లు జరిగెనేని మధ్యమ ఫలము, పురుషతారలకు పురుషతారలతోటి సంబంధము కలిగిన దాంపత్యము, సర్వకాల సర్వావస్థలయందును కలహములు కలదై అశుభమును పొందుచున్నది.

నైసర్గిక విరోధములు కల జంటలు వివరము

1. గో-వ్యాఘ్రములు 2. గజ-సింహములు 3. అశ్వ-మహిషములు 4. శునక-హరిణములు
5. నకుల-సర్పములు 6. వానర-మేషములు 7. మార్జాల-మూషకములు.

ఇటుల యే నక్షత్రములకు పరస్పర విరోధము స్వతస్సిద్ధమో అట్టి విరుద్ధ నక్షత్రముల సంబంధము కలిగిన వధూవరులు సదా వైరములు కలవారై యుందురు అని తెలియదగియున్నది.

5. నాడీవర్గః॥ (18) చతుష్పాన్నక్షత్రములు - ఈ నక్షత్రముల యందు బుట్టిన స్త్రీకి అశ్విన్యాదిగ మూడు వ్రేళ్ళయందును, (6) త్రిపాన్నక్షత్రములు - ఈ నక్షత్రముల యందు బుట్టిన స్త్రీకి కృత్తిక మొదలుగా నాలుగు వ్రేళ్ళయందును, (3) ద్విపాన్నక్షత్రములు - ఈ నక్షత్రముల యందు బుట్టిన స్త్రీకి మృగశిర మొదలుగా అయిదు వ్రేళ్ళయందును లెక్కించగా కన్యాజన్మ నక్షత్రము వరుని జన్మనక్షత్రమున్న వ్రేలియందు కాక మరియొక వ్రేలియందున్న శుభకరమున్నూ సౌభాగ్య ప్రదాయకమున్నూ అగుచున్నది అని తెలియవలెను.

6. రాశివర్గః॥
ఫలం॥

స్త్రీరాశికి	-	పురుష రాశి	12 అయిన	దీర్ఘాయుష్యం
పురుషరాకి	-	స్త్రీ రాశి	2 అయిన	
వ్యుత్క్రమముగా				
స్త్రీరాశికి	-	పురుష రాశి	2 అయిన	మృత్యువు
పురుషరాశికి	-	స్త్రీరాశి	12 అయిన	

ఇటులనే పై భాగములను తెలియదగి యున్నది.

అనగా స్త్రీ రాశికి పురుషరాశి 12-11-10-9-8 అయిన క్రమముగా దీర్ఘాయుష్యం, సౌఖ్యం ధనసమృద్ధి, శుభము, పుత్రసంపదలు గలుగును. శుభకరములు, అని తెలియవలయును.

స్త్రీ రాశికి పురుషరాశి 2-3-4-5-6 అయిన క్రమముగా మరణము, దుఃఖము, దారిద్ర్యము, అశుభము, పుత్రనాశనము కలుగును గాన అశుభకరమని తెలియదగియున్నది.

స్త్రీ రాశి పురుషరాశి ఒక్కటియైనను సమసప్తక రాశులైనను అత్యుత్తమము. అనగా పుత్రలాభము, అన్యోన్యానురాగము, మాంగల్యము, సర్వసంపదలు లభించును. శుభదాయకము అని తెలియదగియున్నది.

7. మహేంద్రవర్గఃఫలం: వధూ నక్షత్రం మొదలు వరనక్షత్రం వరకు గణనముచేయగా 4-7-10-13-16-19-22-25 ఈ యెనిమిది వర్గములు మహేంద్రవర్గములు. ఈ సంఖ్యలు వచ్చేనేని దంపతులకు సుపుత్ర ప్రదములు. ఇతర వర్గములు (అనగా 1-2-3-5-6-8-9-11-12-14-15-17-18-20-21-23-24-26-27) ఈ సంఖ్యలు వచ్చేనేని దంపతులకు కలహ ప్రదములు అని తెలియవలెను.

8. గణితాంగతయుష్య వర్గఃll వధూవరుల జన్మనక్షత్రములలో వధూనక్షత్రము మొదలు వరనక్షత్రము వరకు (అభిజిత్తుతో లెక్కించవలెను) లెక్కించి ఆ సంఖ్యను 7చే గుణించి 28చే భాగించగా మిగిలిన శేషము వధూశేషము. తిరిగి ఇటులనే వరనక్షత్రము మొదలు వధూనక్షత్రము వరకు (అభిజిత్తుతో లెక్కించవలెను) లెక్కించి ఆ సంఖ్యను 7చే పెంచి 28చే భాగించగా మిగిలిన శేషము వరశేషము.

ఫలంll ఈ వరశేషము వధూశేషము కంటే తక్కువ అగునెడల దంపతులలో ముందు పురుషునకు మరణంకలుగును. వరశేషమధికమాయెనేని ముందు స్త్రీకి మరణం కలుగును అని తెలియవలెను.

9. ఆయవర్గఃll

తూర్పు	–	ధ్వజ	అశ్విని	ఆశ్లేష	అనూరాధ	పూర్వాభాద్ర
ఆగ్నేయం	–	ధూమ	భరణి	మఖ	జ్యేష్ఠ	ఉత్తరాభాద్ర
దక్షిణం	–	సింహ	కృత్తిక	పుబ్బ	మూల	రేవతి
నైఋతి	–	శునక	రోహిణి	ఉత్తర	పూర్వాషాఢ	
పడమర	–	వృషభ	మృగశిర	హస్త	ఉత్తరాషాఢ	
వాయవ్యం	–	ఖర	ఆర్ద్ర	చిత్త	శ్రవణం	
ఉత్తరం	–	గజ	పునర్వసు	స్వాతి	ధనిష్ఠ	
ఈశాన్యం	–	కాక	పుష్యమి	విశాఖ	శతభిషం	

ఫలంll వధూవరుల జన్మనక్షత్రములలో పురుష జన్మనక్షత్రము ఏ ఆయముగల నక్షత్రములలో నున్నదో తెలుసుకొని ఆ ఆయమునకు అయిదవ ఆయమునగల నక్షత్రముల యందు స్త్రీ జన్మనక్షత్రముండెనేని నిత్యము వధూవరులు కలహములు కలిగియుందురు.

10. వశ్యవర్గఃll

మేషరాశికి	సింహ-వృశ్చికరాశులు	వశ్యములు	తులారాశికి	మకర-కన్యారాశులు	వశ్యములు
వృషభరాశికి	కటక-తులారాశులు	వశ్యములు	వృశ్చికరాశికి	కటకరాశి	వశ్యము
మిథునరాశికి	కన్యారాశి	వశ్యము	ధనూరాశికి	మీనరాశి	వశ్యము
కటకరాశికి	వృశ్చిక-ధనూరాశులు	వశ్యము	మకరరాశికి	మేష-కుంభరాశులు	వశ్యములు
సింహరాశికి	తులారాశి	వశ్యము	కుంభరాశికి	మేషరాశి	వశ్యము
కన్యారాశికి	మీన-మిథున రాశులు	వశ్యము	మీనరాశికి	మకరరాశి	వశ్యము

శ్లోll "వశ్యయోగాచ్ఛుభం ప్రోక్తం స్త్రీరాశేఃపురుషస్య చ"

ఫలం. తాll స్త్రీ రాశికి పురుషరాశికి వశ్యయోగము కలుగుట వలన శుభమని తెలియదగినది.

11. దినవర్గఃll **శ్లోll కన్యాదివరఋక్షాన్తం గణయేన్నవభాజితమ్। శిష్టం సమంయది శుభం విషమంచేదరిష్టదమ్॥**

ఫలం. తాll వధూనక్షత్రం మొదలుకొని వరనక్షత్రం వరకు లెక్కించి 9చే భాగించగా శేషం 1 మృత్యువు, 2 ప్రేమ, 3 ఆపద, 4 సుఖం, 5 పీడ, 6 పశులాభం, 7 రోగప్రాప్తి, 8 ప్రజావృద్ధి, 9 శత్రువృద్ధి గాన సరిసంఖ్య శుభదాయకమనియు విషమ సంఖ్య అశుభదాయకము అనియు తెలియవలెను.

12. జాతివర్గః॥

కటకరాశి	మీనరాశి	వృశ్చికరాశి	–	**బ్రాహ్మణజాతి**
సింహరాశి	ధనూరాశి	మేషరాశి	–	**క్షత్రియజాతి**
తులారాశి	మిథునరాశి	కుంభరాశి	–	**వైశ్యజాతి**
వృషభరాశి	కన్యారాశి	మకరరాశి	–	**శూద్రజాతి**

శ్లో॥ న దద్యాద్వర్ణహీ నస్య వర్ణశ్రేష్ఠాం తు కన్యకామ్॥

ఫలం. తా॥ వధూవరుల రాశులొకవర్గము కలవైయున్న శుభకరం, వరరాశికంటె వధూరాశి అధికవర్గము కలదైయున్న అశుభకరం, హీనరాశియైయున్న మధ్యమఫలము అని తెలియదగి యున్నది.

13. వేధావర్గః॥ అశ్విని–జ్యేష్ఠ, భరణి–అనూరాధ, కృత్తిక–విశాఖ, రోహిణి–స్వాతి, ఆర్ద్ర–శ్రవణం, పునర్వసు–ఉత్తరాషాఢ, పుష్యమి–పూర్వాషాఢ, ఆశ్లేష–మూల, మఖ–రేవతి, పుబ్బ–ఉత్తరాభాద్ర, ఉత్తర–పూర్వాభాద్రా, హస్త–శతభిషం.

ఫలం॥ ఈ జంట నక్షత్రములు పరస్పర విరోధములు కలవి. చిత్త, మృగశిర, ధనిష్ఠ ఈ ద్విపాన్నక్షత్రములు మూడు అన్యోన్య విరోధములు కలవి కాన ఈ నక్షత్రముల జంటలలో నొకజంట దంపతుల జన్మనక్షత్రద్వయమై యుండెనేని దంపతులకు సదా విరోధము సిద్ధమై యుండును.

14. పక్షివర్గః॥ **1. గరుడ పక్షి, 2. పింగళపక్షి, 3. కాకి, 4. కోడి, 5. నెమలి – ఇవి అయిదు పక్షులు.**

అశ్విని	భరణి	కృత్తిక	రోహిణి	మృగశిరకు		–	**గరుడపక్షి అధిపతి**
ఆర్ద్ర	పునర్వసు	పుష్యమి	ఆశ్లేష	మఖ	పుబ్బకు	–	**పింగళపక్షి అధిపతి**
ఉత్తర	హస్త	చిత్త	స్వాతి	విశాఖ	అనూరాధకు	–	**కాకి అధిపతి**
జ్యేష్ఠ	మూల	పూర్వాషాఢ	ఉత్తరాషాఢ	శ్రవణం		–	**కోడి అధిపతి**
ధనిష్ఠ	శతభిషం	పూర్వాభాద్ర	ఉత్తరాభాద్ర	రేవతి		–	**నెమలి అధిపతి**

ఫలం॥ వధూవరుల జన్మనక్షత్రములు, ఒక పక్షి అధిపత్యములో యున్న అన్యోన్యము, ప్రీతికలవారై యుందురు. ఆ నక్షత్రములు వేరువేరు పక్షుల ఆధిపత్యములలో యున్న నిత్యము కలహముకలవారై యుందురు.

15. రజ్జువర్గః॥

అశ్విని, ఆశ్లేష, మఖ, జ్యేష్ఠ, మూల, రేవతి	–	ఈ ఆరు పాదరజ్జు నక్షత్రములు
భరణి, పుష్యమి, పుబ్బ, అనూరాధ, పూ.షా. ఉ.భా.	–	ఈ ఆరు కటిరజ్జు నక్షత్రములు
కృత్తిక, పునర్వసు, ఉత్తర, విశాఖ, ఉ.షా. పూ.భా.	–	ఈ ఆరు ఉదరరజ్జు నక్షత్రములు
రోహిణి, ఆర్ద్ర, హస్త, స్వాతి, శ్రవణం, శతభిషం	–	ఈ ఆరు కంఠరజ్జు నక్షత్రములు
మృగశిర, చిత్ర, ధనిష్ఠ	–	ఈ మూడు శిరోరజ్జు నక్షత్రములు

శ్లో॥ ఏకరజ్జుర్మృత్యుకరీ భిన్నరజ్జుశ్శుభావహా॥

ఫలం. తా॥ స్త్రీ పురుష నక్షత్రములు, శిరోరజ్జువు యందున్న భర్తను, కంఠరజ్జువుయందున్న భార్యను, ఉదరరజ్జువు యందున్న కుమారులను నశింపచేయును. కటిరజ్జుపుయందున్న దారిద్ర్యమును, పాదరజ్జుపుయందున్న వ్యభిచారమును కలుగచేయును అని తాత్పర్యము.

16. యోగినీవర్గః॥ బ్రాహ్మణి, 2. కౌమారీ, 3. వారాహీ, 4. సిద్ధా, 5. వైష్ణవీ, 6. మాహేంద్రీ, 7. చాముండీ, 8. మాహేశ్వరీ అను యెనిమిది దిక్పక్తులు కలవు.

బ్రాహ్మణీ	: తూర్పు	–	అశ్విని	ఆశ్లేష	అనూరాధ	పూర్వాభాద్ర
కౌమారీ	: ఆగ్నేయం	–	భరణి	మఖ	జ్యేష్ఠ	ఉత్తరాభాద్ర
వారాహీ	: దక్షిణం	–	కృత్తిక	పుబ్బ	మూల	రేవతి
సిద్ధా	: నైఋతి	–	రోహిణి	ఉత్తర	పూర్వాషాఢ	

వైష్ణవీ	:	పడమర	–	మృగశిర	హస్త	ఉత్తరాషాఢ
మాహేంద్రీ	:	వాయవ్యం	–	ఆర్ద్ర	చిత్ర	శ్రవణం
చాముండీ	:	ఉత్తరం	–	పునర్వసు	స్వాతి	ధనిష్ఠ
మాహేశ్వరీ	:	ఈశాన్యం	–	పుష్యమి	విశాఖ	శతభిషం

ఫలం॥ వధూవరుల జన్మనక్షత్రములు ఒకే శక్తి నక్షత్రములలో యున్న యెడల అన్యోన్య ప్రేమ కలవారై యుందురు. భిన్న శక్తుల నక్షత్రములలో యున్న యెడల పరస్పరము కలహము కలవారై యుందురు.

17. లింగవర్గః॥ భరణి, ఆర్ద్ర, ఆశ్లేష, మఖ, పుబ్బ, ఉత్తర, చిత్ర, స్వాతి, విశాఖ, జ్యేష్ఠ, పూర్వాషాఢ, ఉత్తరాషాఢ, ధనిష్ఠ, రేవతి – ఈ 14 నక్షత్రములు స్త్రీ లింగములు.

మృగశిర, మూల, శతభిషం – ఈ 3 నక్షత్రములు నపుంసకలింగములు.

అశ్విని, కృత్తిక, రోహిణి, పునర్వసు, పుష్యమి, హస్త, అనూరాధ, శ్రవణం, పూర్వాభాద్ర, ఉత్తరాభాద్ర ఈ పది నక్షత్రములు పుంలింగములు.

ఫలం॥ వధూవరుల జన్మనక్షత్రములు ఏకలింగము కలవైయున్న పరస్పరము ప్రేమకలవారై యుందురు. భిన్న లింగము కలవైయున్న పరస్పరము కలహము కలవారై యుందురు.

18. భూతవర్గః॥

పృథివీ	–	అశ్విని	భరణి	కృత్తిక	రోహిణి	మృగశిర	
జలం	–	ఆర్ద్ర	పునర్వసు	పుష్యమి	ఆశ్లేష	మఖ	పుబ్బ
అగ్ని	–	ఉత్తర	హస్త	చిత్ర	స్వాతి	విశాఖ	అనూరాధ
వాయువు	–	జ్యేష్ఠ	మూల	పూర్వాషాఢ	ఉత్తరాషాఢ	శ్రవణం	
ఆకాశం	–	ధనిష్ఠ	శతభిషం	పూర్వాభాద్ర	ఉత్తరాభాద్ర	రేవతి	

ఫలం॥ వధూవరుల జన్మనక్షత్రములలో నొకటి జలవర్గములోను, మరియొకటి అగ్నివర్గములోను చేరిన వధూవరులకు మరణము సంభవించును. మిగిలిన నక్షత్రములు శుభకరంబులగును.

19. చంద్రయోగ వర్గః॥

తూర్పు	– **ఇంద్రుడు**	పాడ్యమి	–	నవమి	అశ్విని	ఆశ్లేష	అనూరాధ	పూర్వాభాద్ర	సూర్యుఁ
ఆగ్నేయం	– **అగ్ని**	విదియ	–	దశమి	భరణి	మఖ	జ్యేష్ఠ	ఉత్తరాభాద్ర	చంద్రుఁ
దక్షిణము	– **యముడు**	తదియ	–	ఏకాదశి	కృత్తిక	పుబ్బ	మూల	రేవతి	కుజుఁ
నైఋతి	– **నిర్ఋతి**	చవితి	–	ద్వాదశి	రోహిణి	ఉత్తర	పూర్వాషాఢ		బుధుఁ
పశ్చిమం	– **వరుణుడు**	పంచమి	–	త్రయోదశి	మృగశిర	హస్త	ఉత్తరాషాఢ		గురుఁ
వాయవ్యం	– **వాయువు**	షష్ఠి	–	చతుర్దశి	ఆర్ద్ర	చిత్ర	శ్రవణం		శుక్రుఁ
ఉత్తరం	– **కుబేరుడు**	సప్తమి	–	పూర్ణిమ	పునర్వసు	స్వాతి	ధనిష్ఠ		శనిఁ
ఈశాన్యం	– **ఈశానుడు**	అష్టమి	–	అమావాస్య	పుష్యమి	విశాఖ	శతభిషం		రాహుఁ

ఫలం॥ వధూవరుల జన్మనక్షత్రములలో పురుషుని జన్మనక్షత్రము ఏ దిక్కున యున్నదో ఆ దిక్కున గల దినాధిపతిని, నక్షత్రాధిపతిని, గ్రహాధిపతిని, దిక్పతిని తెలుసుకొని వారికినీ, స్త్రీ జన్మనక్షత్రమే దిక్కున యున్నదో, ఆ దిక్కునగల దినాధిపతిని, నక్షత్రాధిపతిని, గ్రహాధిపతిని, దిక్పతిని తెలుసుకొని వీరికిని, మిత్రత్వమున్న దంపతులకు మిత్రత్వమును, శత్రుత్వమున్న దంపతులకు శత్రుత్వమును, సమత్వమున్న దంపతులకు సమత్వమును ఉండునని తెలియవలెను.

20. గోత్రవర్గః॥	మరీచిః	అశ్విని	భరణి	కృత్తిక	రోహిణి
	అత్రిః	మృగశిర	ఆర్ద్ర	పునర్వసు	పుష్యమి
	వశిష్ఠః	ఆశ్లేష	మఖ	పుబ్బ	ఉత్తర
	అంగిరాః	హస్త	చిత్ర	స్వాతి	విశాఖ
	పౌలస్త్యుః	అనూరాధ	జ్యేష్ఠ	మూల	పూర్వాషాఢ
	పులహుః	ఉత్తరాషాఢ	అభిజిత్	శ్రవణం	ధనిష్ఠ
	క్రతుః	శతభిషం	పూర్వాభాద్ర	ఉత్తరాభాద్ర	రేవతి

అశ్విన్యాది నాలుగు నక్షత్రములు మరీచి గోత్రమునకు చెందియున్నది. మృగశీర్షాది నాలుగు నక్షత్రములు అత్రిగోత్రమునకు చెందియున్నవి. ఇటులనే పై నక్షత్రముల గోత్రములను కూడా తెలియవలెను.

ఫలం॥ వధూవరుల జన్మనక్షత్రములు ఒక గోత్రమునకు చెందియున్న యెడల వధూవరులు నిత్యము కలహము కలవారై యుందురు. భిన్నగోత్రములకు చెందియున్న యెడల శుభప్రదము.

ఈ పైన వివరింపబడిన వింశతి వర్గములు వధూవరుల పొంతనములను గూర్చి ముఖ్యములైనవి. ఈ ఇరువది వర్గములయందు అనుకూల్యమును చూచి స్త్రీ పురుషులకు దాంపత్యమును సమకూర్చుట ఉత్తమోత్తమము అయియున్నది. ఇది దుర్లభము. అదృష్టాయత్తము కూడ అయియున్నది. మొదటి ఆరువర్గములు వివాహ సమయమున ముఖ్యతరములనియు, మిగిలిన 14 వర్గములు అముఖ్యులైనను అభ్యుచ్చయములుగా కాలజ్ఞులు చెప్పుచున్నారు. గాన ఆ ఆరు వర్గములయందు అనుకూల్యమును చూచి దాంపత్యమును నిర్ణయించుట ఉత్తమము.

శ్లో॥ గ్రహమైత్రం ద్విజాతీనాం క్షత్రియాణాం గణస్తథా ।
కన్యాదూరం తు వైశ్యానాం శూద్రాణాం యోనిరేవ చ ॥ ఇత్యాది

తా॥ ప్రమాణముచే బ్రాహ్మణులు గ్రహమైత్రవర్గమును, క్షత్రియులు గణవర్గమును, వైశ్యులు స్త్రీ దీర్ఘ వర్గమును, శూద్రులు యోనివర్గమును నియతముగా విచారించి స్త్రీ పురుషులకు దాంపత్యమును నిర్ణయించవలెను. ఇతర వర్గములు అప్రధానములు, అభ్యుచ్చయ సాధనములుగా భావించవలెను. ఇతర వర్గములు దేశభేదముచే ప్రత్యేకముగా ప్రాధాన్యము నొందుచూ సాఫల్యమును గడించుచునే యున్నవి. వైఫల్యమే మాత్రమును లేదు అని సమయశాస్త్ర పారదృశ్యులు చెప్పుచున్నారు.

పంచక రహితమును చేయుట

పంచకము॥ ప్రతిపదాతి తిథులు, భానువారాది వారములు, అశ్విన్యాది నక్షత్రములు, మేషాది లగ్నములను జేర్చి ఆ సంఖ్యను తొమ్మిదితో భాగించగా మిగిలిన సంఖ్య 1 మృత్యు, 2 అగ్ని, 4 రాజ, 6 చోర, 8 రోగపంచకములు అనబడును. ఇవి అశుభములు. చోర రోగములు రాత్రియందును, రోగాగ్నులు పగటియందును, మృత్యువు దివారాత్రములయందును పనికిరానేరవు. అవసరమై ఆచరించ వలసి వచ్చినప్పుడు 1-2-4-6-8 పంచకములకు క్రమముగా రత్నములు, చందనము, నిమ్మపండ్లు, దీపము, దాన్యము దానముచేసిన దోషపరిహారమగును అని కొందరిమతము.

పంచకరహితములో విశేషములు

1. పక్షాదిగా పంచకరహితం 2. మాసాదిగా పంచకరహితము 3. మార్తాండరీత్యా పంచకరహితము 4. ధ్రువకరీత్యా పంచకరహితము.

సుముహూర్త నిర్ణయమునందు తిథి, వార, నక్షత్రలగ్నములు కాక ధ్రువకమును కూడా చేర్చిన పంచకమగును. అప్పుడు పంచకరాహితమును చేయవలెను అని కొందరి మతము.

ధ్రువకమనగా- శ్రుతిః బాణః ఋతుః పంచ వేద త్రీణి ద్వి చంద్రమాః ।
గగనేందు ద్వయం త్రీణి ధ్రువకంచే త్యనుక్రమాత్ ॥ ఇతి

తా॥ ధ్రువక సంఖ్య మేషమునకు 4, వృషభమునకు 5, మిథునమునకు 6, కటకమునకు 5, సింహమునకు 4, కన్యకు 3, తులకు 2, వృశ్చికమునకు 1, ధనుస్సుకు 0, మకరమునకు 1, కుంభమునకు 2, మీనం 3 గా తెలియవలెను. పై నాలుగు సంఖ్యలతో ధ్రువకసంఖ్యను కూడా చేర్చి పంచకరాహిత్యము చేయవలెను.

వసు శైల పురారంధ్ర గజ వేదార్కశైలయోఃా, నాగాబ్ధి వసునేత్రాణాం మేషాద్యాఃా ధ్రువకం క్రమాత్.

8-7-3-8-8-4-12-7-8-4-8-2 అని మేషాదిగా సంఖ్యను చేర్చి పంచకరహితము చేయుచున్నారు.

గమనే కృషి వాణిజ్యే తటాకే ధననిక్షిపే శివలింగ ప్రతిష్ఠాయాం రహితం ధ్రువకాన్వితం.

తారాబలమును చూచుట

శ్లో॥ జన్మనక్షత్రమారభ్య నిత్యభాంతం చ గణ్యతే । నవసంఖ్యాహృతంభాగం నవతారాఃా ప్రకీర్తితాఃా ।
జన్మభం దేహనాశాయ సంపత్సంపద ఏవ చ । విపచ్చ కార్యనాశాయ క్షేమం క్షేమకృతోభవేత్ ।
ప్రత్యక్చ కార్యనాశాయ సాధనం కార్యసాధనే । నైధనం నిధనే-పిస్యాన్మిత్రం చ సుఖసంపది ॥
పరమమైత్రం సుఖే విద్యాత్తారాబలమితి క్రమాత్ ॥

తారాబలము॥ జన్మనక్షత్రము (లేక నామనక్షత్రము) మొదలు దిననక్షత్రము వరకు లెక్కించి ఆ సంఖ్యను తొమ్మిదిచే భాగించగా మిగిలిన సంఖ్య 1. జన్మతార 2. సంపత్తార 3. విపత్తార 4. క్షేమతార 5. ప్రత్యక్తార 6. సాధనతార 7. నైధనతార 8. మిత్రతార 9. పరమమైత్రతార.

పై చెప్పబడిన తొమ్మిది తారలలో జన్మతారవలన దేహనాశమును, సంపత్తారవలన సంపదయును, విపత్తారవలన కార్యనాశమును, క్షేమతారవలన క్షేమమును, ప్రత్యక్తార వలన కార్యహానియు, సాధనతార వలన కార్యసాధనమును, నైధనతార వలన మరణమును, మిత్రతారవలన సుఖసంపద్వృద్ధియు, పరమమైత్రతార వలన దేహ సౌఖ్యమును కలుగును.

శుభతారలు : సంపత్ - క్షేమ - సాధన - మిత్ర - పరమమైత్రములు

అశుభతారలకు దానములు : జన్మతారకు శాకము, విపత్తారకు గుడము, ప్రత్యక్తారకు లవణము, నైధనతారకు తిలసహిత కాంచనము. అశుభతారలయందు మిక్కిలి క్రూరకాలము - జన్మతారయందు 3 పాదము, విపత్తారయందు 1 పాదము, ప్రత్యక్తారయందు 4 పాదము, నైధనతారయందు 2 పాదము.

శ్లో॥ ప్రథమే ప్రథమం త్యాజ్యం ద్వితీయేతు తృతీయకం ।
తృతీయే పంచమం త్యాజ్యం నైధనం త్రిషువర్జయేత్ ॥

తా॥ పరిగణనమున 1వ పర్యాయము జన్మతారయు, 2వ పర్యాయము విపత్తారయు, 3వ పర్యాయము ప్రత్యక్తారయు, మూడు పర్యాయములయందు నైధనతారయు పనికిరానేరావు.

చంద్రబలమును చూచుట

చంద్రబలము॥ జన్మరాశి (లేక నామరాశి) మొదలు 1-3-6-10-11 రాశులయందు చంద్రుడు శుభుడు. 2-4-5-8-12 రాశులయందు అశుభుడు. శుక్లపక్షమున 2-5-9 రాశులయందును, కృష్ణపక్షమున 4-8-12 రాశులయందును శుభుడు.



కుజదోషము - అపవాదములు - పరిహారము

శ్లో॥ ధనేవ్యయేచ పాతాళే జామిత్రే చాష్టమే కుజే। స్త్రీణాం భర్తృవినాశాయ పుంసాం భార్యా వినాశనమ్ ॥
ఆరోఽగ్ని, క్రూరదృగ్వక్రీకుజఃా పాపఫలప్రదఃా। స్వాధిష్ఠితం స్వదృష్టంచ భావం నాశయతి ధ్రువం ॥

శ్లో॥ ద్వితీయే భౌమదోషస్తు యుగ్మకన్యకయోర్వినా। ద్వాదశే భౌమదోషస్తు వృషతౌళికయోర్వినా ।
చతుర్థే భౌమదోషస్తు మేష వృశ్చికయోర్వినా। సప్తమే భౌమదోషస్తు నక్ర కర్కటయోర్వినా ।
అష్టమేభౌమ దోషస్తు ధనుర్మీనద్వయోర్వినా। కుంభే సింహే న దోషస్స్యాత్ప్రత్యక్షం దేవకేరళే ॥

కటక సింహరాశులలోను, మకరరాశియందును, కుజునికి మిత్రక్షేత్రములందును జన్మించినవారలకు ఈ కుజదోషము లేదు

తా॥ కుజుడు రెండవస్థానమునందుండెడి కుజదోషము మిథున కన్యలలో నుండునప్పుడు లేదు. అటులనే పండ్రెండవ స్థానము వృషభతులలైనను, నాల్గవస్థానము మేషవృశ్చికములైనను, ఏడవ స్థానము మకర కర్కాటకములైనను, అష్టమస్థానము ధనుర్మీనములైనను కుజదోషము లేదు. కుంభసింహములందున్న కుజదోషము లేదు. కుజుడు బృహస్పతితో చేరినపుడును, చంద్రునితో చేరినప్పుడును కుజదోషము లేదు.

వధూవరులకు పైన చెప్పినట్లు 2-4-7-8-12. ఈ స్థానములలో ఉభయులకు కుజుడుండిన యెడల దోషము లేదు. దీర్ఘకాలము దాంపత్య సుఖమనుభవించి పుత్రపౌత్రాది ధన క్షేత్రాదులతో సుఖింతురు. ఒకరి జాతకమందే యుండిన యెడల కష్టనష్టములు కల్గును. ఇట్లని దేవ కేరళమందు చెప్పిబడినది.

పురుషులకు 2, 12 యందును స్త్రీలకు 4,7 యందును ఉభయులకు అష్టమమందును కుజుడుండెనేని కుజదోషము తప్పదని పెద్దల అభిప్రాయము.

వధూవరులకు కుజదోషము : వధూవరులు ఇద్దరి జాతకమందును లగ్నము నుండియు, చంద్రుని నుండియు, శుక్రుని నుండియు 1-2-4-7-8-12 స్థానములలో అంగారకుడు వున్నచో - ఆ దంపతులు దీర్ఘకాలము సుఖించెదరు. సంతాన సంపత్తి కల్గి యుందురు. కావున - కుజ దోషముగల వరునకు కుజదోషము గల కన్యనిచ్చి పెండ్లి చేసినచో శుభమగును. అట్లుగాక, ఒక జాతకమున కుజదోషముండి మరియొకరి జాతకము కుజదోషములేనిదైనచో ఆ దాంపత్యము వర్ధిల్లదు. పుత్రనాశనము, మరణభయము కల్గును. వధూవరు లిరువురకు కుజదోషమున్న శుభమే గాని - వివాహముహూర్తమునకు మాత్రము కుజుడు అష్టమమందుండరాదు. ఆ ముహూర్తం నిషిద్ధం.

1. వధూవరులకు చూడవలసిన నాడీకూటమి. వయస్సు: అశ్విని మొదలు మూడు వ్రేళ్ళయందు మూడేసి చొప్పున లెక్కించగా వధూవరుల నక్షత్రములు ఒకే వ్రేలివైకి రారాదు. వచ్చినచో అశుభమందురు. పురుషునకు 21వ సంవత్సరము నుండి తదుపరి బేసి సంవత్సరములు, కన్యకు 18వ సంవత్సరము నుండి సరి సంవత్సరములందు వివాహమునకు యుక్తవయస్సుగా చెప్పబడినది.

2. త్రిజ్యేష్ఠ: వివాహమున వధూవరులకు త్రిజ్యేష్ఠ శబ్దము రాకూడదు. అనగా వధూవరులిరువురు జ్యేష్ఠ సంతానములై జ్యేష్ఠ మాసముగాని, జ్యేష్ఠా నక్షత్రముగాని కారాదు. అట్లే ఇరువురకు జ్యేష్ఠ జన్మనక్షత్రమై - ఒకరు జ్యేష్ఠులైనచో త్రిజ్యేష్ఠ యగును. ఒకరి జన్మతార జ్యేష్ఠయై, ఇరువురును జ్యేష్ఠ జన్ములైన అదియు త్రిజ్యేష్ఠయే. అట్లే ఒక జన్మతార జ్యేష్ఠయై, మరొకరు జ్యేష్ఠులై, జ్యేష్ఠమాసమైననూ త్రిజ్యేష్ఠయే. ఈ విధముగా చూచుకొని త్రిజ్యేష్ఠను తప్పనిసరిగా వదలివేయవలెను. జ్యేష్ఠులనగా స్త్రీపురుష సంతానములలో తొలివారిగా లెక్కించవలెను. వీరికన్న ముందరివారు ఎవరైనను మృతులైనచో బ్రతికినవారిలో జ్యేష్ఠులుగా లెక్కించరాదు.

3. సగ్రహచంద్ర దోషము : చంద్రుడితర గ్రహములు వేనితోనూ కల్సియుండరాదు. ఏలననగా - ముహూర్త సమయమునకు చంద్రుడు రవితో కలిసినచో దరిద్రము, కుజుని కూడిన మృత్యుభీతి, బుధ సంబంధీకుడైన సంతానహీన కష్టములు, గురుసంయోగమున ధననష్టాదులు, శుక్రసంపర్కంవల్ల భార్యా విరోధము - ఎడబాటు, శనితో కలయికవలన దరిద్రము కలుగును. అందుచే చంద్రుడు ఏ గ్రహముతోటీ కలవకుండునట్లు చూడవలెను.

4. మిత్రస్థానం: ముహూర్త లగ్నమునకు సప్తమస్థానము శుద్ధిగా ఉండవలెను. వివాహ ముహూర్తమునకిది అత్యంత ప్రధానం.

5. పాప షడ్వర్గ : లగ్న, హోర, ద్రేక్కాణ, నవాంశ, ద్వాదశాంశ, త్రింశాంశాధిపతులు - శుభగ్రహయుతులైగాని - శుభస్థానములందుగాని యుండవలెను. పాపస్పర్శ మహాదోషము.

6. లగ్నచంద్ర దోషం : వివాహముహూర్త లగ్నమునకు 1-6-8-12 స్థానములలో చంద్రుడున్నచో అది చెరపు చేయును.

7. శుభతిథులు: ఉభయపక్షములందలి 2,3,5,7,10 తిథులను, శుక్ల 11,12,13,15 బహుళ పాడ్యమి తిథులును శ్రేష్ఠములు - ఉభయపక్షములలోని 4,6 తిథులు - శుక్ల 8,9 తిథులు రెండవ మతము.

8. శుభవారములు: బుధ, గురు, శుక్రవారములు శ్రేష్ఠము. తప్పనిసరియైనప్పుడు శని, ఆదివారములు కూడా అంగీకరింపబడుచున్నవి. మంగళవారము నిషిద్ధము. దూష్యము. సోమవారము పునర్వివాహప్రదము. కావున సోమ, మంగళ వారములలో పెండ్లి తలపెట్టరాదు.

9. శుభతారలు: రోహిణి, మృగ, మఖ, ఉత్తర, హస్త, స్వాతి, అనూరాధ, మూల, ఉత్తరాషాఢ, ఉత్తరాభాద్ర, రేవతి, ఈ పదకొండు తారలూ శ్రేష్ఠమైనవి. వీటికి పాపగ్రహ సంబంధము లేకుండ చూసుకొని ముహూర్తము నిర్ణయించుకొనవలెను. జన్మతారకు పదియవతార కర్మతార అనబడును. ఆ తారలో పెండ్లి జరుపరాదు. పై నక్షత్రములలో – ఏవైనా వధూవరులకు కర్మతారలైనచో ఆ నక్షత్రములు ఎంత గొప్పవైనను పనికిరానివని తెలియవలెను.

10. నిషిద్ధములు: పుట్టినతిథికి 30వ తిథినాడును, జన్మమాసమునకు ఎనిమిదవ మాసమందును, జన్మరాశికి 8వ రాశి యందును, జనన లగ్న రాశికి 8వ రాశి యందును వివాహము చేయరాదు. సూర్యుడు మీనమందున్న చైత్ర మాసములోను, మిథునమందున్న ఆషాఢములోను, కన్యయందున్న భాద్రపదములోను, ధనుస్సునందున్న పుష్యమాసమందును, పెండ్లి చేయరాదు.

ఒక వరునకు లేక యిరువురు అన్నదమ్ములకు అక్కచెల్లెండ్ర నీయకూడదని, ఒకే లగ్నమందు భిన్నోదరవరులకైనను కన్యకాద్వయము నియ్యకూడదనీయు, పుత్రికా పుత్రులకు వివాహము చేయకూడదనియు, ఒకనికి ఉపనయనము ఒకనికి వివాహము ఒకే గృహములో ఒకే లగ్నమందు చేయరాదనియు, భిన్నోదరులకైనను ఒక లగ్నవేదికయందు చేయకూడదని, శాస్త్రములో చెప్పిరి. ఆపత్కాల విషయమై మనువు మొదలైన కొందరు మాసాంతరమందు చేయవచ్చునని, కొందరు పుత్రికా వివాహానంతరమున పుత్రవివాహము చేయవచ్చుననియు చెప్పిరి.

ఏకకాలములో పుత్ర పుత్రికా వివాహము చేయవలసివచ్చినచో, ముందు పుత్రికావివాహముచేసి, అనంతరము పుత్రవివాహము చేయవలెను. పుత్ర వివాహానంతరము, పుత్రికా వివాహమైనను పుత్రోపనయనమైనను చేయకూడదు. పుత్రునికి వివాహము చేసిన తదుపరి ఆరు నెలలు పర్యంతము ఏకోదరున కుపనయనాదులు శుభకరము. మరియు వివాహాది కార్యములలో ఆ సంవత్సరములో ఆరు నెలలు చేయకూడదనియు చెప్పబడినను సంవత్సర భేదమైనచో చెప్పబడిన పరిమితి లేకయో వివాహాదులు చేయవచ్చును. అనగా ఫాల్గుణములో వివాహము చేసి చైత్రమాసమందు మరల వివాహ శుభకార్యములు చేయవచ్చును.



మాసాధిపతులు - దైవనామాలు

సం॥	మాసము	మగ శిశువు	ఆడ శిశువు
1.	చైత్రము	కృష్ణ	భూదేవి
2.	వైశాఖము	అనంత	కల్యాణి
3.	జ్యేష్ఠము	అచ్యుత	సత్యభామ
4.	ఆషాఢము	చక్రీ	పుణ్యవతి
5.	శ్రావణము	వైకుంఠ	రూపవతి
6.	భాద్రపదము	జనార్దన	ఇందుమతి
7.	ఆశ్వయుజము	ఉపేంద్ర	ఇంద్రావతి
8.	కార్తీకము	యజ్ఞేశ్వర	లక్ష్మి
9.	మార్గశిరము	వాసుదేవ	వాగ్దేవి
10.	పుష్యము	హరనాథ	పద్మావతి
11.	మాఘము	గోవింద	శ్రీదేవి
12.	ఫాల్గుణము	పుండరీకాక్ష	సావిత్రి

శిశు జననము - నక్షత్రపాద దోషములు

నక్షత్రములు	1వ పాదము	2వ పాదము	3వ పాదము	4వ పాదము
అశ్విని	తండ్రికి	మంచిది	మంచిది	మంచిది
భరణి	మంచిది	మంచిది	మంచిది	శిశువునకు
కృత్తిక	మంచిది	మంచిది	మంచిది	తల్లికి
రోహిణి	పితృ, మేనమామ	పితృ, మేనమామ	పితృ, మేనమామ	పితృ, మేనమామ
మృగశిర	మంచిది	మంచిది	మంచిది	మంచిది
ఆర్ద్ర	మంచిది	మంచిది	మంచిది	తల్లికి
పునర్వసు	మంచిది	మంచిది	మంచిది	మంచిది
పుష్యమి	మంచిది	పితృ, మాతృ	పితృ, మాతృ	మంచిది
ఆశ్లేష	మంచిది	శిశువునకు	తల్లికి	తండ్రికి
మఘ	తండ్రికి	తండ్రికి	మంచిది	మంచిది
పుబ్బ	మంచిది	మంచిది	మంచిది	తల్లికి
ఉత్తర	పితృ, మాతృ	మంచిది	మంచిది	మంచిది
హస్త	మంచిది	మంచిది	పితృ, మాతృ	మంచిది
చిత్త (చిత్ర)	తల్లికి	తండ్రికి	మంచిది	మంచిది
స్వాతి	మంచిది	మంచిది	మంచిది	మంచిది
విశాఖ	మంచిది	మంచిది	మంచిది	తల్లికి
అనూరాధ	మంచిది	మంచిది	మంచిది	మంచిది
జ్యేష్ఠ	తల్లికి	సోదరులు, మేనమామ	శిశువునకు	తండ్రికి
మూల	తండ్రికి	తల్లికి	ధనమునకు	మంచిది
పూ.షా.	మంచిది	మంచిది	తండ్రికి	మంచిది
ఉ.షా.	మంచిది	మంచిది	మంచిది	మంచిది
శ్రవణం	మంచిది	మంచిది	మంచిది	మంచిది
ధనిష్ఠ	మంచిది	మంచిది	మంచిది	మంచిది
శతభిషం	మంచిది	మంచిది	మంచిది	మంచిది
పూర్వాభాద్ర	మంచిది	మంచిది	మంచిది	శిశువునకు
ఉత్తరాభాద్ర	మంచిది	మంచిది	మంచిది	మంచిది
రేవతి	మంచిది	మంచిది	మంచిది	తండ్రికి



తల్లిదండ్రులు లేదా అన్నలు లేదా అక్కల జన్మ నక్షత్రమందు శిశు జననమయిననూ, వర్జ్యము, దుర్ముహూర్తము, రాహుకాలము, లేక గ్రహణములందుగాని, అమావాస్యనాడు గానీ జన్మించిననూ, ప్రేగులు మెడకు చుట్టుకుని పుట్టిననూ నక్షత్ర జపము, నవగ్రహశాంతి దానములు, హోమశాంతి, రుద్రాభిషేకము, సువర్ణదానము జరిపించినచో దోషము తొలగి ఆయురారోగ్య సుఖశాంతులతో వర్ధిల్లెదరు.

జనన ప్రకరణము

బాలారిష్ట దోషములు

జననకాల లగ్నమునకు చంద్రుడు 8టను, కుజుడు 7టను, రాహువు 9టను, శని 1టను, గురుడు 3టను, సూర్యుడు 5టను, శుక్రుడు 6టను కేతువు 4టను ఉన్నపక్షమున బాలారిష్టదోషములు సంభవించును.

శిశువు జన్మించిన లగ్నమునకు 1-5-6-7-8-12 రాశులయందు పాపగ్రహము లుండినను లేక పాపగ్రహములచే జూడబడినను, మరియు క్షీణచంద్రుడు 12వ రాశి యందుండినను బాలారిష్టదోషములు సంభవించును.

జన్మకాలమున అష్టమాధిపతి దశవచ్చిన బాలారిష్టము. లగ్నమందు శనియు, సప్తమమందు రవియు, అష్టమమందు కుజుడును ఉండి చంద్రుడు పాపగ్రహములచే చూడబడిన బాలారిష్టము.

కుజుడు లగ్నమందును శని షష్టమమందుగాని అష్టమమందుగాని ఉన్నయెడల బాలారిష్టము.

చంద్రుడు శనిరాహువులతో కలసి లగ్నమందుండి అంగారకుడష్టమ మందున్న యెడల బాలారిష్టము.

బాలారిష్ట దోష భంగములు

శిశు జన్మలగ్నమునకు పై రాశులందు ఆయా గ్రహములుండినను, ఆయా రాశులను బలమగు శుభగ్రహములు చూచినను, కేంద్రములందు ఒక శుభగ్రహముండినను దోషము లేదు.

లగ్నాధిపతి బలవంతుడై శుభగ్రహ వీక్షణము కలిగియున్న బాలారిష్టము లేదు.

పూర్ణచంద్రుడు శుభాంశయం దుండి శుక్రునిచే చూడబడిన బాలారిష్టము లేదు.

గురు శుక్రులు కేంద్రముల యందున్న బాలారిష్టము లేదు.

శుక్ల పక్షమున రాత్రియందైనను, కృష్ణపక్షమున పగటియందైనను జన్మించిన బాలారిష్టము లేదు.

జననమందు దుష్టకాల ఫల నిర్ణయము

తిథులు : కృష్ణచతుర్దశి, అమావాస్య, అశుభకరములు

సాదృష్టేందు స్సినీవాలీ సానష్టేందు కలాకుహూ

వివరణము : అమావాస్యా అనునది సినీవాలీ, కుహూ, దర్శ అని మూడు విధములుగా నున్నది. ఈ అమావాస్య యొక్క 8 ఝాముల కాలములో (1) మొదటి ఝాము సినీవాలీ, చివర 7-8 ఝాములు రెండు కుహూ, మధ్యగల 5 ఝాములు దర్శ అని కొందరు అభిప్రాయపడుచున్నారు.

అమావాస్య యొక్క వృద్ధి యందు మధ్య దినమందు గల 60 ఘడియల కాలము దర్శ – కృష్ణచతుర్దశీతో కూడిన అమావాస్య పూర్వకాలము సినీవాలి – ప్రతిపత్తుతో కూడిన అమావాస్యా ఉత్తర కాలము కుహూ అనియు అమావాస్యా క్షయ సమయమున అంతయు దర్శ అనియు మయూఖమునందు తెలియవచ్చుచున్నది.

శిశుజననము : దర్శయందైన తల్లితండ్రులకు దారిద్ర్యము, సనీవాలీయందైన మహాదోషము. అనగా అకాలమునందు తన ఇంటగల ఆవు, ఎనుము, దాసి, కుక్క, పక్షి మొదలగునవి యేవి ప్రసవించిన తనకు ఇంద్రైశ్వర్యమున్నను నశింపచేయును. కుహు యందైన సర్వదోషములు కలుగును గాన, గ్రహశాన్తి గోముఖ ప్రసవశాన్తి వెంటనే చేయవలయును.

ఆశ్లేషాన్తం మఘాత్పూర్వం, జ్యేష్ఠాన్తం మూల పూర్వకం, రేవత్యశ్వనయోర్మధ్యే శాంతింకుర్యాద్యదావిధి, ఉత్తరే ప్రథమపాదే పుష్యేచైవ తృతీయకే, పూర్వాషాఢా త్రిపాదే చ, చిత్రార్ధం పూర్వమేవచ. ఏషుజాతకుమారస్యపితా హాన్తి న సంశయః.

నక్షత్రములు : చిత్ర 1-2 పాదములు, పుష్యమి 2-3, పూర్వాషాఢ 3, ఉత్తర 1, మఖ 1, రేవతి 2-3-4, అశ్విని 2-3 పాదములు అశుభప్రదములు.
ఆశ్లేష 1వ పాదము శుభము 2 ధనహాని 3 మాతృహాని 4 పితృహాని
స్త్రీ పురుష శిశువులు ఎవరైనను అత్తగారికి హాని కలుగజేయుదురు.

జ్యేష్ఠా పురుషుడైన అన్నగారికి, స్త్రీ అయిన భర్త అన్నగారికి హానిని కలుగజేయును.

జ్యేష్ఠా నక్షత్ర కాలమును పదిభాగములు చేసిన 1 భాగమున జననము మాతామహికి, 2 మాతా మహునకు, 3 మేనమామకు, 4 తల్లికి, 5 తనకు, 6 గోత్రస్తులకు, 7 ఉభయకులములకు, 8 తన అన్నగారికి, 9 తన మామకు, 10 సర్వమునకు హానిని కలుగజేయును.

మూల 1వ పాదమునందు తండ్రికి, 2 తల్లికి, 3 ధనమునకు, 4 కులమునకు హానిని కలుగజేయును.

స్త్రీ జననము : మూలయందు మామగారికిని, ఆశ్లేషయందు అత్తగారికిని, జ్యేష్ఠయందు భర్త అన్నగారికిని, విశాఖయందు భర్త తమ్మునకు హానిని కలుగజేయును. ఈ నక్షత్రముల యందు యథాశాస్త్రముగా శాన్తి చేయవలయును.

మూలా నక్షత్ర కాలమును 15 భాగములు చేయగా 1 తండ్రికి, 2 పినతండ్రికి, 3 సోదరులకు, 4 పితామహికి, 5 తల్లికి, 6 పినతల్లికి, 7 మేనమామకు, 8 పెద్దమామకు, 9 మామకు, 10 పశువులకు, 11 దాసీజనమునకు, 12 శిశువునకు, 13 సోదరులకు, 14 తోబుట్టువులకు, 15 జననీజనమునకు సర్వధా దోషకరము గాన శాన్తిని వెంటనే చేయవలయును.

గండాన్త దోషములు మూడు విధములుగా నున్నవి. 1 లగ్నగండాన్తము 2. తిథిగండాన్తము 3. నక్షత్ర గండాన్తము

1.లగ్నగండాన్తము: 12-1 లగ్నముల యొక్క 4-5 యొక్కయు, 8-9 యొక్కయు సంధికాలముల యందు (½+½) ఒక గడియకాలము అశుభదాయకము.

2.తిథిగండాన్తము: 5-6 తిథులయొక్కయు, 10-11 యొక్కయు 15-1 తిథుల యొక్కయు సంధి కాలము (4+4) 8 ఘడియల కాలము అశుభదాయకము.

3.నక్షత్రగండాన్తము: రేవతి అశ్వినుల యొక్కయు, ఆశ్లేష మఖల యొక్కయు, జ్యేష్ఠ మూలల యొక్కయు, సంధికాలము (2+2) 4 ఘడియల కాలము అశుభదాయకము.

ఈ జ్యేష్ఠా మూలల యొక్క సంధి కాలమును అబుక్తమూలము అని శాస్త్రములు చెప్పుచున్నవి. ఈ సంధికాల పరిమాణము (½+½) 1 ఘడియ అని బృహస్పతి, (1+1) 2 ఘడియలు అని వశిష్ఠుడు, (2+2) 4 ఘడియలు అని నారదుడు, (4+4) 8 ఘడియల కాలము అని కాలామృతకారుడు చెప్పుచున్నారు.

యోగములు : విష్కంభము, వ్యతీపాత్, శూలం, వజ్రం, అతిగండం, వ్యాఘాతం, పరిఘా పూర్వార్ధం, వైధృతి ఈ యోగములు అశుభదాయకములు.

కరణములు : భద్ర - శుభదాయకము, విష్టి - అశుభదాయకము.

విశేషములు : నాళవేష్టనము, సంక్రమణము, గ్రహణము, విషఘడియలు, రాహుకాలము, యమగండము, అపమాత్రిద్యుస్పృక్, వై-ప్ర, వ్య-ప్ర, వేధ, క్రాన్తి మొదలగు దుష్ట కాలములందు జన్మించిన అశుభదాయకము మరియు యమల జననము, త్రికప్రసవము, ప్రసవ వైకృతి, సదంత జననము నాళవేష్టనము మొదలగు వికృత ప్రసవములు అశుభదాయకములు. ఇవి సామాన్య దోషములు.

ఏకనక్షత్ర జననదోషము : తండ్రి, తల్లి, అన్న వీరల నక్షత్రమందు శిశుజననము అశుభదాయకము గాన యథాశాస్త్రముగా శాన్తి జేయవలెను. **"శాన్తిర్వాపుష్కలాస్యాచ్ఛేత్తర్హి దోషో న విద్యతే"** అని శాస్త్రములు చెప్పుచున్నవి. గాన శాన్తి అవసరము.

ఆశ్లేష, జ్యేష్ఠ, మూలాది నక్షత్రముల యందు కొన్ని పాదములయందు దోషము లేదన్నను ఉగ్రనక్షత్రములగుట చేత తప్పక నవగ్రహ శాన్తిని చేయుట యుక్తముగా భావించవలెను.

విశేషం : ఉత్తర నక్షత్రమందు జన్మించిన రెండు మాసములును, పుష్యమి నక్షత్రమున జన్మించిన మూడు మాసములును, చిత్రా నక్షత్రమందు జన్మించిన ఆరు మాసములును, పూర్వాషాఢ నక్షత్రమందు జన్మించిన యెనిమిది మాసములును, ఆశ్లేషా నక్షత్రమునందు జన్మించిన తొమ్మిది మాసములును, జ్యేష్ఠా నక్షత్రమందు జన్మించిన పదునైదు మాసములును, మూలా నక్షత్రమందు జన్మించిన 8 సంవత్సరములును తండ్రి పుత్ర దర్శనము మానివేయవలయును అని కూడా శాస్త్రములు చెప్పుచున్నవి. అందుచే శాస్త్రోక్తముగా నవగ్రహశాన్తి సర్వధా చేయతగియున్నది.

నిత్యకృత్యములలో ఆచరింపదగినవి

1. వెండి, బంగారు పాత్రలు వాడుటకు : బుధ, గురు, శుక్రవారములు – అశ్వి, రో, మృగ, పున, పుష్య, ఉత్తరాత్రయం, హ,చి,స్వా, అనూ, శ్ర, శత, రేవతీ తారలుండగా – అమృతయోగ ఘడియలలో భుజించుట ఆరంభించవలెను.

2. యజ్ఞోపవీతధారణ: శ్రావణ పౌర్ణమి, గ్రహణమోక్షం, జాతామృతాశౌచానంతరం, నూతన యజ్ఞోపవీతములు నాలుగు మాసములకొకసారి ధరించాలి.

3. ఉద్యోగంలో చేరుటకు : బుధ, గురు, శుక్రవారాలు – అశ్వి, హ, పుష్య, మృగ, చి, అనూ, రేవతి తారలు – రవి కుజులు 10, 11 స్థానాలలో వున్న మంచి లగ్నాలలో చేరవలెను.

4. యజమాని, సేవకుల అచ్చుబాటు : యజమాని నామ నక్షత్రము మొదలు, సేవకుని నామనక్షత్రము వరకు లెక్కించి, 4చే గుణించి, దానిని 7చే భాగించగా మిగిలిన సంఖ్య ధనమగును. సేవకుని నామ నక్షత్రము నుండి, యజమాని నామ నక్షత్రము వరకు లెక్కించి 4చే గుణించి 7చే భాగించగా మిగిలిన సంఖ్య ఋణమగును. ధనము ఎక్కువైన మేలు. ఋణము హెచ్చయిన లాభము.

5. క్రొత్త వాహనములు వాడుట ప్రారంభించుటకు : 2,3,5,7,10,11,13 శు. తిథులును, సోమ, బుధ, గురు, శుక్రవారాలు – రో, పున, పుష్య, ఉత్తరాత్రయం, హ, చి, స్వా, అనూ, శ్ర, రేవతి తారలు – అష్టమ శుద్ధిగల వృష, మిథు, కట, కన్యా, తులా, ధనుర్మీన లగ్నాలు మంచివి.

6. మంచములు, కుర్చీలు వగైరా ఫర్నీచర్ వాడుటకు : 1,2,3,5,7,10 తిథులు – బుధ, గురు, శుక్రవారాలు అశ్వి, రో, మృగ, పున, పుష్య, ఉత్తరాత్రయం, హ,చి, అనూ, శ్ర, రేవతి తార లు శ్రేష్ఠము.

7. ఋణవిషయం : హస్తాయుక్త ఆదివారం, సంక్రమణం నాడు, మంగళవారం నాడు అప్పు ఇవ్వకూడదు. పుచ్చుకోకూడదు. అశ్వి, పున, పుష్య, స్వా, వి, శ్ర, ధ, శతభిషా తారలుండి అష్టమశుద్ధి కలిగి 5,9 స్థానాల్లో శుభులున్న చరలగ్నమైతేనే ఋణమీయవలెను. ఇవన్నీ కలిసొచ్చినా సరే – బుధవారంగాని, బుధహోరలోగాని అప్పీయకూడదు.

8. తలంటు, నేత, నూతన వస్త్రధారణలకు వారఫలములు :

వారము	తలంటు	మంచంనేత	వస్త్రధారణ
ఆదివారము	కళాహీనం	పీడ	చిరుగుట
సోమవారము	శాంతి	సౌఖ్యం	చింతన
మంగళవారము	అల్పాయువు	దుఃఖం	శుభహాని
బుధవారము	ధనలాభం	ధనలాభం	ధనప్రాప్తి
గురువారము	ధననష్టం	సౌఖ్యం	జ్ఞానవృద్ధి
శుక్రవారము	సౌఖ్యం	రాజ్యలాభం	మిత్రప్రాప్తి
శనివారము	సర్వలాభం	నాశనం	మాలిన్యత

9. క్రొత్తస్టీలు పాత్రలు, కంచములు వాడుటకు : శుభతిథులు సోమ, బుధ, గురు, శుక్రవారాలు అశ్వి, భరణి, రో, మృ, పున, పుష్య, ఉత్తర, హ, చి, స్వాతి, అనూరాధా, రేవతి నక్షత్రములు – శుభలగ్నములు మంచివి.

10. క్రొత్తబట్టలు తడుపుటకు : శ్రాద్ధదినములు – పంచపర్వములు పనికిరావు. శుభతిథులలో బుధ, గురు, శుక్రవారములు – అశ్వి, పున, పుష్య, హ, చి, స్వా, అనూ, ధనిష్ఠా తారలందును క్షేమము.

11. గ్యాస్‌స్టౌ, ఫ్రిజ్, మిక్సీలవంటి ఆధునిక పరికరాలవాడకం మొదలు పెట్టుటకు : 2,3,5,7,10,11,13 తిథులూ బుధ, గురు, శుక్రవారములు వర్జ్య, దుర్ముహూర్తాలు లేని కుజహోరలో మంచివి.

12. పరామర్శకు : ద్విపాద త్రిపాద తారలు, ధనిష్ఠా పంచకం పనికిరావు. సంఘటించినదాది సంవత్సరం లోపల ఏదో ఒక బేసి నెల మంచిది. మంగళ, శుక్రవారాలు కూడవు.

కరిదినములు

1. కనుమలు : మరణం, శవదహనం, సపిండీకరణం, జాతర, సంక్రమణం, గ్రహణం – ఇవి జరిగిన మరుసటి రోజును 'కనుమ' అంటారు.

2. కరిదినములు : 1. హోళి పండుగ, 2. గ్రహణ దినము, 3. భావుక దినము, 4. అయన దినములు, 5. ప్రేత దాహ దినములు పైన తెల్పిననాటి మరుదినములు కరిదినములు సకల శుభకర్మలకు పై దినములు నిషిద్ధములు.

3. నిషిద్ధనవమీత్రయం : ఏదైనా ఒక ప్రయాణం చేసిన 9వ రోజునగాని, ఆ తిథికి 9వ తిథినిగాని, ప్రవేశము చేయరాదు. ప్రవేశించిననాటి 9వ నాడుగాని, 9వ తిథిని గాని – అటునుండి బయలుదేరరాదు. వీటినే ప్రయాణనవమి, ప్రవేశనవమి, ప్రత్యక్షనవమి అంటారు. ఈ మూడు నవములు నిషిద్ధములు.

4. సిద్ధియోగములు : శుక్రవారం 1,6,11 తిథులు – బుధవారం 2,7,12 తిథులు – మంగళవారం 3,8,13 తిథులు – శనివారం 4,9,14 తిథులు – గురువారం 5,10,15 తిథులు – వీటిని సిద్ధియోగము లంటారు. కార్యానుకూలత – విశేష ఫలప్రదాయకత వీటి లక్షణం.

5. పక్షబ్ధిద్ర తిథులు : 4,6,8,12,14 – తిథులు.

6. త్రిస్ఫోటకం : మార్గశిర, పుష్య, మాఘ, ఫాల్గుణము 4 మాసములోనూ – కృష్ణపక్షాన వచ్చే 7,8,9 తిథులతో కూడిన దినములను త్రిస్ఫోటకము లందురు. ఇవి అనాధ్యాయములు.

7. విసర్జించవలసిన వేళలు: గ్రహణాది 7 రోజులు, లగ్నాత ½ ఘడియ, నక్షత్రాంత 2½ ఘ॥లు మాసాంత 3 రోజులు, సంవత్సర ప్రారంభమున 15 రోజులు సంవత్సరాంతమున 15 రోజులు వర్జనీయాలు. శుభకార్యములు చేయరాదు.

శుభశకునములు

సువాసినీ, వేశ్య, ఇద్దరు బ్రాహ్మణులు, దండధరుడగు శూద్రుడు, మంగళవాద్యము, ఫలములు, పుష్పములు, ఛత్రము, చామరము, అశ్వము, ఏనుగు, వృషభము, పూర్ణ జలకుంభము, చెఱకు, అన్నము, పాలు, పెరుగు, మాంసము, కల్లుకుండ, పొగలేని అగ్ని, తేనె, చలువ వస్త్రములు, అక్షతలు, వీణ, మద్దెల, శంఖము, వధూవరులు, ఘంటానాదము, జయశబ్దము మంగళ వస్తువులు, అభిముఖముగా వచ్చిన మృదుశీతలవాతము, అనుకూలమగు పశ్చాద్వాతము మొదలగునవి శుభశకునములు శుభ ఫలములను ఇచ్చును.

అశుభశకునములు

ఒంటి బ్రాహ్మణుడు, విధవ, కాషాయ వస్త్రధారి, కట్టెలు మోపు, పాము, కొత్తకుండ, నూనె కుండ, బిచ్చగాడు, కుంటికుక్క, ముక్కులేనివాడు, రోగి, అంధుడు, కుంటివాడు, రజస్వల, ఒంటితుమ్ము, సకిలించుట, వస్త్రాధికము జారిపడుట, దురుక్తులు వినుట, భుజించి పొమ్మనుట, నేను కూడా వచ్చెదననుట, ఈ పూట వద్దనుట, ప్రధాన వస్తువులు మరచుట, వెతికిన దొరకక పోవుట, ఎదురుదెబ్బ తగులుట మొదలగునవి అశుభశకునములు అశుభ ఫలములను ఇచ్చును.

సుస్వప్నములు

మేడలు, పర్వతములు, ఫల వృక్షములు, రథము, గుర్రము, ఏనుగులను చూచుట, ఎక్కుట, ప్రభువు, బంగారము, ఎద్దు, ఆవు, పండ్లు, పూలు, గోక్షీరము, గోఘృతము, కన్య, వేశ్య, రత్నములు, ముత్యములు, శంఖము, దేవతా విగ్రహములు, చందనము, పుణ్య స్థలములను చూచుట, పాలు, పెరుగు, నెయ్యి, తేనె, భక్ష్యములను భక్షించుట, పీతాంబరమును ధరించుట, ఆభరణములు ధరించుట, జయములను పొందుట ఈ మొదలగు స్వప్నములు శుభస్వప్నములు శుభపలములనిచ్చును.

దుస్వప్నములు

సర్పము, దున్నపోతు, నూనె, ఆముదము, బురదలో దిగుట, సముద్రములో దిగుట, బండినుంచి పడుట, మృతవార్త వినుట, ప్రలాపము చేయుట, ఖైదుపడుట, వైద్యుని చూచుట, విధవను చూచుట, క్షౌరము చేయించుకొనుట, ముండ్ల పొదలోపడుట, తన గొంతుకు ఉరివేయుట, తన చేతిలోని ఫలములను ఇతరులు లాగికొనుట, తనను కొట్టుట, గాడిదను ఎక్కుట, దున్నపోతును ఎక్కుట, కాకిని చూచుట మొదలగు స్వప్నములు దుస్వప్నములు దుష్ఫములనిచ్చును.

రాత్రి 1వ ఝాములో వచ్చిన కల 1 సం॥నకు, 2వ ఝాములో కల 6 నెలలకు, 3వ ఝాములో కల 1 నెలలోను, 4వ ఝాములో కల శీఘ్రముగను ఫలించును. పగలు నిద్రించునపుడు వచ్చు స్వప్నములకును, పైత్యము, అజీర్ణము, వాత దోషములవలన వచ్చు స్వప్నఫలములకు ఫలితములుండవు. దుస్వప్నములు వచ్చినచో లేచి శిరఃస్నానము చేసి శివుని ఎదుట దీపముంచి ప్రార్థించవలెను. మంచి కల వచ్చినప్పుడు మెలకువ వచ్చినయెడల తిరిగి నిదురించరాదు.

వింశోత్తరీ దశాన్తర్దశా చక్రము

భుక్తులు	సూర్య మహాదశా సం॥ 6			భుక్తులు	చన్ద్ర మహాదశా సం॥ 10			భుక్తులు	కుజ మహాదశా సం॥ 7		
	సం.	మా.	ది.		సం.	మా.	ది.		సం.	మా.	ది.
రవి	0	3	18	చన్ద్ర	0	10	0	కుజ	0	4	27
చన్ద్ర	0	6	0	కుజ	0	7	0	రాహు	1	0	18
కుజ	0	4	6	రాహు	1	6	0	గురు	0	11	6
రాహు	0	10	24	గురు	1	4	0	శని	1	1	9
గురు	0	9	18	శని	1	7	0	బుధ	0	11	27
శని	0	11	12	బుధ	1	5	0	కేతు	0	4	27
బుధ	0	10	6	కేతు	0	7	0	శుక్ర	1	2	0
కేతు	0	4	6	శుక్ర	1	8	0	రవి	0	4	6
శుక్ర	1	0	0	రవి	0	6	0	చన్ద్ర	0	7	0
భుక్తులు	రాహు మహాదశా సం॥ 18			భుక్తులు	గురు మహాదశా సం॥ 16			భుక్తులు	శని మహాదశా సం॥ 19		
రాహు	2	8	12	గురు	2	1	18	శని	3	0	3
గురు	2	4	24	శని	2	6	12	బుధ	2	8	9
శని	2	10	6	బుధ	2	3	6	కేతు	1	1	9
బుధ	2	6	18	కేతు	0	11	6	శుక్ర	3	2	0
కేతు	1	0	18	శుక్ర	2	8	0	రవి	0	11	12
శుక్ర	3	0	0	రవి	0	9	18	చన్ద్ర	1	7	0
రవి	0	10	24	చన్ద్ర	1	4	0	కుజ	1	1	9
చన్ద్ర	1	6	0	కుజ	0	11	6	రాహు	2	10	6
కుజ	1	0	18	రాహు	2	4	24	గురు	2	6	12
భుక్తులు	బుధ మహాదశా సం॥ 17			భుక్తులు	కేతు మహాదశా సం॥ 7			భుక్తులు	శుక్ర మహాదశా సం॥ 20		
బుధ	2	4	27	కేతు	0	4	27	శుక్ర	3	4	0
కేతు	0	11	27	శుక్ర	1	2	0	రవి	1	0	0
శుక్ర	2	10	0	రవి	0	4	6	చన్ద్ర	1	8	0
రవి	0	10	6	చన్ద్ర	0	7	0	కుజ	1	2	0
చన్ద్ర	1	5	0	కుజ	0	4	27	రాహు	3	0	0
కుజ	0	11	27	రాహు	1	0	18	గురు	2	8	0
రాహు	2	6	18	గురు	0	11	6	శని	3	2	0
గురు	2	3	6	శని	1	1	9	బుధ	2	10	0
శని	2	8	9	బుధ	0	11	27	కేతు	1	2	0

ప్రశ్న ప్రకరణము

1. **ప్రశ్న విషయము:** ప్రశ్నించిన వేళకు లగ్నము మేషమైనచో మానవ విషయము, వృషభమైన పశు విషయము, మిథునమైన ధన పరము, కటకమైన వ్యవహారము, సింహమైన రాజకీయము, కన్యయైన వధూ ప్రసక్తి, తులయైన లోహ విషయం, వృశ్చికమైన వ్యాధి, ధనుస్సయిన ధనపరము, మకరము మనోచింత, కుంభం గృహ విషయము, మీనమైన ప్రయాణ విషయము అని తెలుపవలెను.

2. **పనియగునా? కాదా?:** ప్రశ్నించినవేళకు లగ్నము మీన మిథున కన్యలైన శ్రీఘ్రముగా పని యగును. తులా, కుంభ, వృషభములైన కార్యసాఫల్యము. మేష ధనుస్సింహము లందు కార్యాలస్యము, మకర, వృశ్చిక, కటకము లందు కార్య నాశనమని ఎరుగవలెను.

3. **పుట్టబోవునది స్త్రీ శిశువా? పురుష శిశువా?:** ప్రశ్న లగ్నం నుండి 9-5-7-3 స్థానములందు రవి, కుజ, గురులున్నచో పుత్రుడని, 2-4-6 స్థానములలో చంద్ర, శుక్రులున్నచో పుత్రికయని, 2-4-6-8 స్థానములలో శని, బుధులున్నచో నపుంసకులని చెప్పవలెను. లగ్నాత్తు చతుర్థమున ఎన్ని గ్రహము లుండిన అందరు సంతానమని అనగా 2 వున్న కవలలని, 3 వున్న ముగ్గురని చెప్పుటకూడా కలదు.

4. **మరియొక పద్ధతి:** గర్భిణీ స్త్రీ యొక్క నామాక్షరముల సంఖ్యను 7చే గుణించి దానికి ఆనాటి తిథి సంఖ్యను కలిపి, 9చే, బాగించవలెను. వచ్చిన శేషము సరి సంఖ్యయైన స్త్రీ శిశువని, బేసియైన పురుష శిశువని తెలియవలెను.

5. **ప్రయాణ లాభాలాభములు:** తన నీడ వల్ల కలిగిన పాదచ్ఛాయల సంఖ్యను 3చే గుణించి 13 కలిపి 8చే భాగించగా శేషం 1 అయిన ధనలాభం, 2 ధన నాశనం, 3-4-7 లయిన ప్రమాదం, 5-6 లయిన శుభం, 8 అయిన ప్రాణాపాయ మని చెప్పవలెను.

6. **దేశాంతర మేగినవారు ఎప్పుడు వత్తురు?:** ప్రశ్న లగ్నమున బుధ, చంద్ర, కేతువులున్నచో తిరుగు మార్గమందున్నాడని, గురు, శుక్రులున్న చేరువకు చేరినాడు, ఒకటి రెండు నాళ్ళలో రాగలడని, కుజ, రవులున్నచో ఇంకా అక్కడనే ఉన్నాడని, శని, రాహువులున్నచో అనారోగ్యము వలన రాలేకపోయినాడని తెలియవలెను.

మరియొక్క పద్ధతి : ప్రశ్నించిన వానిని 27 అంకె లోపల ఒక అంకె చెప్పమని అది అశ్విన్యాది నక్షత్రములలో ఏ నక్షత్రమగునో చూచి, ఆరుద్ర మొదలు ఆ నక్షత్రము వరకు లెక్కించి దానిని 7చే భాగించగా శేషం 1 అయిన శ్రీఘ్రముగా వచ్చునని, 2 అయిన అక్కడనే వున్నాడనీ, 3 అయిన యింటికి వచ్చుచున్నాడని, 4 సమీపమునకు చేరుకున్నాడని, 5 మార్గ మధ్యమందున్నాడని, 6 జబ్బుపడి యున్నాడని, 7 మృత్యుగతమని తెలియవలెను.

7. **నష్టద్రవ్య ప్రశ్న:** కేంద్ర, త్రికోణ, అష్టమ, ధన (4,7,10,11,9,8,2) స్థానములందు శుభ గ్రహసంబంధము లేనివీ, పాపగ్రహ సంబంధముతో యున్న పాపులున్న యెడల పోయిన సొమ్ము దొరకదనియు, ఆ ప్రయత్నమందు మరికొంత ద్రవ్యము ఖర్చు అగునేగాని ప్రయోజన ముండదని తెలుపవలెను. మరియు 1,5,9,2,3,10,11 స్థానములలో శుభ గ్రహములు బలవంతులై యుండగా 1,5,9,4,7,10,8,11 స్థానములలో పాప గ్రహములు లేని యెడల పోయిన సొమ్ము తిరిగి దొరుకునని చెప్పవలెను.

8. **నక్షత్రమును బట్టి చోర ప్రశ్న:** 1. రోహిణి, పుష్యమి, ఉత్తర, విశాఖ, పూర్వాషాఢ, ధనిష్ఠ, రేవతి అను ఈ 7ను అంధక నక్షత్రము లనబడును. ఈ తారల యందు దొంగిలింపబడిన వస్తువులు తిరిగి లభించునని చెప్పబడినది. 2. మృగశిర, ఆశ్లేష, హస్త, అనూరాధ, ఉత్తరాషాఢ, శతభిషం, అశ్విని - ఇవి 7ను మందాక్షములన బడును. ఈ తారలలో పోయిన సొమ్ము కొంచెము ప్రయత్నముపై లభించును. 3. ఆర్ద్ర, మఖ, చిత్ర, జ్యేష్ఠ, అభిజిత్, పూర్వాషాఢ, భరణి ఈ 7ను మధ్యమములు. ఈ తారలందు పోయినవి తిరిగి లభించుట కష్టం. మిక్కిలి ప్రయాసము పై లభించిన లభించవచ్చును. 4. పునర్వసు, పుబ్బ, స్వాతి, మూల, శ్రవణం, ఉత్తరాభాద్ర, కృత్తిక - ఈ 7ను సులోచనము లనబడును. ఈ తారలలో పోయిన వస్తువులు తిరిగి దొరుకుట అరుదు అని రత్నమాలావచనము.

9. **ఉద్యోగ ప్రశ్న:** ప్రశ్న లగ్నమునకు 7,10 స్థానములలో శుభ గ్రహములున్నను లేదా శుభగ్రహ వీక్షణమున్నను త్వరలో ఉద్యోగము లభించునని చెప్పవలెను. రాహువు 7,10 స్థానములలో వున్న ఉద్యోగ భంగముండవచ్చునని చెప్పవలెను.

10. **పెండ్లి ఎప్పుడు జరుగును:** ప్రశ్న లగ్నము మేషము లగాయితు సమరాశు లందుండి, శుక్రుడు సమరాశులలో యున్నచో త్వరలోనే పెండ్లి జరుగునని చెప్పవలెను. గురు వీక్షణమున్న, గురుడు కేంద్రమందున్న త్వరలో సూచించును.

ప్రథమార్తవమున దుష్టమాసాది నిర్ణయము

1. **మాసములు:** చైత్రము, జ్యేష్ఠము, ఆషాఢము, భాద్రపదము, కార్తీకము, పుష్యము – ఈ ఆరుమాసములు స్త్రీ ప్రథమ రజస్వలయైన అశుభదాయకము.

2. **తిథులు:** ప్రతిపత్, చవితి, షష్ఠి, అష్టమి, నవమి, ద్వాదశి, చతుర్ధశి, పూర్ణిమ, అమావాస్య, అవమాత్రిద్యస్పృక్ – ఈ తిథులు అశుభప్రథములు

3. **నక్షత్రములు:** భరణి, కృత్తిక, పునర్వసు, ఆశ్లేష, మఖ, పూ.ఫ., పూర్వాషాఢ, పూర్వాబాద్ర, విశాఖ, జ్యేష్ఠ – ఈ నక్షత్రములు అశుభప్రదములు. మరియు భర్తృనక్షత్రము తనకు నైదనతార, భర్తకు అష్టమ చంద్రుడు అశుభప్రదములు.

4. **వారములు:** ఆదివారము, మంగళవారము, శనివారము అశుభప్రదములు.

5. **యోగములు:** విష్కుంభము, గండము, అతిగండము, శూలము, వ్యాఘాతము, పరిఘ పూర్వార్ధము, వ్యతీపాత్, వైధృతి – ఈ యోగములు అశుభప్రదములు.

6. **కరణములు:** (విష్టి) అశుభప్రదము, భద్ర మంగళప్రదము.

7. **లగ్నములు:** మేషము, సింహము, వృశ్చికము, మకరము, కుంభము – ఈ లగ్నములు అశుభప్రదములు.

8. **విశేషములు:** సంక్రమణము, గ్రహణకాలము, సూర్యోదయము, సూర్యాస్తమయము, అపరాహ్ణము, అర్ధరాత్రి, అపరరాత్రి, వర్జ్యకాలము, రాహు కాలము, యమగండము, నిద్రాసమయము, ఆర్తి సమయము వ్య.ప్ర.వై.ప్ర. వేధలు, క్రాన్తలు మొదలగు కాలములు అశుభప్రదములు.

9. **వస్త్రములు:** నీల వస్త్రము, రక్తవస్త్రము, చిత్రావస్త్రము, జీర్ణవస్త్రము, దిగంబరత్వము అశుభదాయకములు.

10. **స్థానములు:** పరగృహము, గ్రామాన్తరము, మార్గమధ్యము, అపవిత్రార్ధములు అశుభప్రదములు.

11. **సంనివేశము:** సంమార్జనీ, కాష్టము, తృణము, అగ్ని, చేట, కత్తి హస్తములో ధరించియున్న అశుభప్రదములు.

12. **బిందుఫలము:** వస్త్రమునందు ఒకటి రెండు బిందువులు శుభప్రదము, అనేక బిందువులు అశుభప్రదములు, కొందరు బేసి బిందువులు శుభప్రదములు, పుత్ర ప్రదములు, సరిబిందువులు రోగ ప్రదములు పుత్రికా ప్రదములు అనియు చెప్పుచున్నారు.

13. **ప్రథమార్తవ శుభకాలపు నిర్ణయము:** అశ్విని, రోహిణి, మృగశిర, పుష్యమి, ఉత్తర, హస్త, చిత్ర, స్వాతి, విశాఖ, అనూరాధ, మూల, ఉత్తరాషాఢ, శ్రవణం, ధనిష్ఠ, శతభిషం, ఉత్తరాభాద్ర, రేవతి ఈ 17 నక్షత్రముల యందును, సోమ, బుధ, గురు, శుక్రవారము లయందును, ఈ గ్రహముల యొక్క లగ్నముల యందును, ఆర్తవ లగ్నమునకు శుభ గ్రహములు 2,4,5,7,9,10,11 ఈ స్థానముల యందుండగాను పాప గ్రహములు 3,6,11 స్థానముల యందుండగాను, చంద్రహోరయందును ప్రథమార్తవము జరిగెనేని సౌఖ్యము, సౌభాగ్యము, సంతానము, సంపద, ఆయుష్యము, అర్థలాభము, ఆరోగ్యము, ఆనందము, ప్రియవాల్లభ్యము, యశస్సు మొదలగు శుభఫలములు లభించును.

రాహుకాలము			యమకంటక కాలము			గుళిక కాలము		
వారములు	ఘంటలు మొదలు	ఘంటలు వరకు	వారములు	ఘంటలు మొదలు	ఘంటలు వరకు	వారములు	ఘంటలు మొదలు	ఘంటలు వరకు
ఆది	4½	6	ఆది	12	1½	ఆది	3	4½
సోమ	7½	9	సోమ	10½	12	సోమ	1½	3
మంగళ	3	4½	మంగళ	9	10½	మంగళ	12	1½
బుధ	12	1½	బుధ	7½	9	బుధ	10½	12
గురు	1½	3	గురు	6	7½	గురు	9	10½
శుక్ర	10½	12	శుక్ర	3	4½	శుక్ర	7½	9
శని	9	10½	శని	1½	3	శని	6	7½

సోమోశనిర్బృగుశ్చై వ,
సౌమ్యోజీవః కుజోరవిః ।
ఆదిలోపశ్చతుర్నాద్యుః
రాహుకాలః ప్రకీర్తితః ॥

గురుస్సామ్యుః కుజస్సోమః,
భానుర్మందశ్చ భార్గవః ।
అన్త్యలోపః చతుర్నాద్యుః
కాలోఽయం యమకంటకః ॥

శనిశ్శుక్రో గురుస్సామ్యుః
కుజస్సోమోదివాకరః ।
అన్త్యలోప శ్చతుర్నాద్యుః
కాలోయం గుళికస్స్మృతః ॥

ఉదయం 6 గంటల మొదలు కాలం 1 కి 1½ గంట వంతున సాయంకాలం 6 గంటల వరకు 8 కాలములు ప్రతిదినము ఆ వారాధిపతి మొదలు రవి కుజ గురు బుధ శుక్ర శని చంద్ర రాహువులు క్రమంగా 8 కాలములకు అధిపతులు. పాపగ్రహాధిపత్య కాలములు, రాహువునకు నిర్ణయించబడిన కాలము రాహుకాలమనియు శుభకార్యములకు మిక్కిలి వర్జింపతగినవి అందురు. ఉదయాస్తమానముల వృద్ధి క్షయములను బట్టి కాలముల నిర్ణయింపదగి యున్నవి.

అశౌచ నిరూపణమ్

ధర్మశాస్త్రములు

కూటస్థుని దగ్గరనుంచి యేడుగురు పురుషుల వరకు సపిండులు, తరువాత యేడుగురు పురుషుల వరకు (14) సమానోదకులు, తరువాత యేడుగురు పురుషుల వరకు (21) సగోత్రులు అనియు చెప్పుచున్నవి. మరియు సాపిండ్యము పురుష జనన విషయములో సప్తపూరుషము – స్త్రీ జనన విషయములో త్రిపూరుషమనియు చెప్పుచున్నవి. ఈ సాపిండ్యాదులను సరించియే అశౌచము ప్రవర్తించుచున్నది. ఈ అశౌచము, 1 జాతా శౌచము, 2 మృతాశౌచము అని రెండు విధములుగా నున్నది.

జాతాశౌచము

జననమందు: జ్ఞాతులందరకు పది దినములు జాతా శౌచము, గర్భస్రావము 4వ మాసమున జరిగిన తండ్రికి మాత్రము స్నానము. 5,6 మాసములయందు జరిగిన తండ్రికి జ్ఞాతులకు స్నానము, 7,8,9 మాసములయందు జరిగిన అందరకు 10 దినముల అశౌచము.

తల్లికి పురుష ప్రసవమునందు 30 దినములు – స్త్రీ ప్రసవమునందు 40 దినములు అశౌచమ అనంతరము శుద్ధియగును. దీనిని నెలపురుడు అందురు.

10 దినముల వరకు – అనిరీక్ష్యత్వాది (చూడకుండుట) రూపమగు అశౌచము.

అనంతరము – అస్పృశ్యత్వ (తాకకుండుట), కర్మానర్హత్వ (కర్మలకు పనికిరాకుండుట) రూపమగు అశౌచము.

కుమార్తె ప్రసవించిన మొదట పుత్రజననమైతే ఆ కుమార్తె యొక్క తల్లిదండ్రులకు (3) మూడు దినములు జాతాశౌచము.

మృతాశౌచము

జననము మొదలు 10 దినములలోగా శిశువు మరణించిన తండ్రికి జ్ఞాతులకు అందరకు జాతాశౌచ శేషముతో శుద్ధియగును – మృతాశౌచము లేదు.

పది దినములకు పైన 6 మాసములకు లోగా శిశువు మరణించిన జ్ఞాతులకు స్నానమాత్రము. 6 మాసములకు పైన 3 సంవత్సరములకు లోగా శిశువు మరణించిన తల్లిదండ్రులకు, జ్ఞాతులకు బాల మరణమున 1 దినమును, బాలికా మరణమున సద్యశ్శౌచము.

3 సంవత్సరములకు పైన ఉపనయనమగు వరకు జ్ఞాతులకు త్రిరాత్రము అశౌచము.

ఉపనయనానంతరము పటువు మరణించిన తల్లిదండ్రులకు, భ్రాతలకు, అందరు జ్ఞాతులకు దశరాత్రము అశౌచము.

3 సం॥లకు పైన, వివాహములోపల బాలికా మరణమునందు, తల్లిదండ్రులకు భ్రాతలకు దశరాత్రాశౌచము. జ్ఞాతులకు దినము అశౌచము.

దశరాత్రాశౌచము

జ్ఞాతి (సపిండుని) మరణమునందు జ్ఞాతులకు దశరాత్రాశౌచము.

త్రిరాత్రాశౌచము

శిశు జననమందును, ఉపనీతుని మరణమందును సమానోదకులకు మూడు దినములు అశౌచము, సగోత్రులకు అహస్సు అశౌచము, అనుపనీతుని మరణమునందు స్నానమాత్రము.

సపిండుడు, సమానోదకుడు, సగోత్రుడు మొదట వివరించబడియున్నారు. అశౌచ విషయములో ప్రమాణము.

దశాహే న స పిండానాం శుద్ధి స్యాత్తు త్రిరాత్రతః సమానోదక జాతానాం, గోత్రజానా మహస్స్మృత్యం ॥

భగినీపుత్ర (తోబుట్టువు కుమారుని) మరణమందు తల్లితో బుట్టువులకు, తల్లిసోదరులకు త్రిరాత్రం అపరోక్షమున పక్షిణీ – అనుపనీత మరణమునందు స్నానమాత్రము.

పినతల్లి అనూఢ అయిన మేనమామ అనుపనీతుడైన స్నానమాత్రము.

మాతామహి మాతామహుల యొక్క మరణమునందు దౌహిత్రునకు త్రిరాత్రము పక్షిణి.

అత్త, మామల మరణమునందు – అల్లునకు తన భార్యా జీవించియున్న త్రిరాత్రము.

పక్షిణ్యాశౌచము

వివాహితయగు స్త్రీకి : 1. తల్లితండ్రి, 2. తల్లితల్లి, 3. మేనమామ, 4. ఆయన కొడుకు, 5. కూతురు, 6. తల్లితోబుట్టువు, 7. ఆమె కొడుకు, 8. కూతురు, 9. తనతోబుట్టువు, 10. ఆమె కొడుకు, 11. కూతురు, 12. తనతోబుట్టినవాడు, 13, ఆయన కొడుకు, 14. కూతురు, 15. తండ్రితోబుట్టువు, 16. ఆమె కొడుకు, 17. కూతురు, 18. తండ్రితోబుట్టినవాడు, 19. ఆయన కొడుకు, 20. కూతురు, 21. కొడుకు, కూతురు, 22. కూతురి కూతురు, 23. తండ్రి తండ్రి, 24. తండ్రి, తల్లి.

ఈ పై తెల్పిన 24 మంది యొక్క మరణమునందు వివాహిత యగు స్త్రీకి పక్షిణీ అశౌచము సంభవించును.

పురుషునకు: 1. మేనమామ కొడుకు 2. కూతురు 3. తల్లితోబుట్టువు కొడుకు 4. కూతురు 5. తండ్రితోబుట్టువు కొడుకు 6. కూతురు 7. తనతోబుట్టువు 8. ఆమె కొడుకు 9. కూతురు 10. తన సోదరుని కూతురు 11. తండ్రి సోదరుని కూతురు 12. కుమారుని కూతురు 13. కూతురి కూతురు.

ఈపై తెల్పిన 13 మంది మరణమునందు పురుషునకు పక్షిణీ అశౌచము సంభవించును. ఈ పక్షిణీ అశౌచము వివాహితలగు స్త్రీల యొక్కయు, ఉపనీతులగు పురుషుల యొక్కయు మరణమునందే సంభవించును. అంతకు పూర్వమైన స్నానముచేతనే శుద్ధియగును. పక్షిణి అనగా అశౌచము విన్న పగలుభాగము, ఆ రాత్రి భాగము మరుదినము పగలుభాగము, 3 భాగములు కలసిన పక్షిణి అనబడును. రాత్రి విన్నను ఇటులనే రాత్రి పగలు రాత్రి మూడు భాగములు పక్షిణీ అనబడును.

ఏకదినాశౌచము

సవతి కూతురు యొక్క మరణమునందు సవతి తల్లికి, సవతి తల్లియొక్క మరణమునందు సవతి కూతురునకు, ఏకదినము. భిన్నోదరమాతుల మరణమునందు ఒక దినము రాజుయొక్క మరణమునందు సన్నిధానమున ఒక దినము.

అతిక్రాంతాశౌచము

జనన విషయములో అతిక్రాన్తాశౌచము లేదు అని చెప్పబడినది.

మరణ విషయములో దశాహాశౌచము కలవారికి 10 దినములు అతిక్రమించిన తరువాత స్నానమాత్రము.

త్రిరాత్రా శౌచము అతిక్రమించిన యెడల ఒక దినము అశౌచము.

ఏకదినాశౌచము అతిక్రమించిన యెడల స్నానమాత్రం.

పక్షిణ్యాశౌచము అతిక్రమించిన యెడల దశహ మధ్యమందైన ఏక కాలము, అనగా పగలు విన్న పగలు రాత్రి విన్న రాత్రి అశౌచము, దశాహానంతరమందైన స్నానమాత్రము.

ఆశౌచసాంకర్యమునందు

జాతాశౌచకాలములో సమాన పరిమాణము గల మరియొక జాతాశౌచము వచ్చిన అదిపూర్వాశౌచ శేషము తోడనే శుద్ధియగును.

మృతాశౌచకాలములో సమపరిమాణము గల మృతాశౌచముకాని జాతాశౌచముగాని వచ్చిన యెడల రెండును పూర్వాశౌచము శేషముతోడనే శుద్ధియగును.

సూతకాదుల ప్రారంభ నిర్ణయము: జాతాశౌచ, మృతాశౌచ, రజస్వలాదులందు అవిరాత్రి జరిగినచో రాత్రిఘడియలు 3 భాగములు చేసి తొలి రెండు భాగములందైన పూర్వదినముగనూ, తుదిభాగమందైన పరదినముగాను గణింపవలెను. తల్లిదండ్రులు 1 సంవత్సరము సూతకము. తానే కర్తయైన సవతితల్లి మృతి విషయములో 6 నెలలు సూతకము. స్వభార్యమృతికి 3 నెలలు ఇతరులు యందు సూతక ప్రసక్తిలేదు.

తర్పణక్రమం: ముందుగా తల్లిదండ్రులకు, సవతి తల్లి, మాతామహ, పితామహ, ప్రపితామహాదులు, తన భార్య, కుమారులు, పినతండ్రి. పెదతండ్రులు, మేనమామ, కూతురు, బావలు, మరదులు, అత్తమామలు, ఆచార్యుడు, గురువు, ప్రభువు, స్నేహితుడు ఈ క్రమమందే తర్పణాలీయవలెను. మాతామహ్యాదులకు పితృపితామహ్యాదులలో కలపకుండగా వేరుగా తర్పణములిచ్చుట, భార్యలు పోయినవారికి సభార్యానాం అనియు, బిడ్డలు పోయినవారికి ససంత తేయనియు, భర్తలు పోయినవారికి సభర్తృణం అనియు గోత్రపూర్వకముగా తర్పణ మిచ్చుట. ఇందలి గొప్ప విశేషము. సవతి తల్లికి వలెనే సాపత్న్య సోదరులకు కూడా తర్పణమీయవలెను.

మృత విషయమై గృహవర్జన

1-2-3-6-9-12-14-30 తిథులు, ఆది, మంగళ, శుక్రవారములు దోషములు, చిత్ర, మృగశిరానక్షత్రము లందలి మృతి విషయమై 3 నెలలు, కృత్తిక, ఉత్తర, ఉత్తరాషాఢ, విశాఖా పునర్వసులందైనచో 4 నెలలు, రోహిణి, మఖ, ధనిష్ఠ, శతభిషము, పూర్వాభాద్ర, ఉత్తరాభాద్ర, రేవతులందైనచో 6 నెలలు, భరణీ నక్షత్రమైన 1 నెల, ఆ గృహమును విసర్జించవలెను. చెడు తిథి, చెడువారము అయి-నక్షత్రము బాగున్నచో అర్ధ దోషమగును. తిథి వారములతో నక్షత్రము కలిసినచో పూర్ణదోషము. తిథికంటే వారదోషము ఎక్కువ. శుక్రవారముకంటే మంగళవారము కీడు కల్గించును. ఈ వారములతో ద్వి-త్రిపాద-ధనిష్ఠా పంచక నక్షత్రములు కల్సినచో ఒక మరణముతో మరొక మరణము సూచ్యము. కాన గృహమును విసర్జించుట మంచిది.

నక్షత్ర శూలలు

శ్లో॥ పూర్వే జ్యేష్ఠాధనిష్ఠే చ శ్రోణాశ్విన్యౌ చ దక్షిణే ।
పశ్చిమేపుష్య రోహిణ్యాపుత్తరేహస్త ఫల్గుని ఏత
న్నక్షత్ర శూలాసు యాత్రా న పునరాగమః ॥

తా॥ జ్యేష్ఠ ధనిష్ఠ తూర్పు దిక్కునకును, శ్రవణాశ్వినులు దక్షిణ దిక్కునకును, పుష్యమీ రోహిణులు పశ్చిమ దిక్కునకును, హస్త పుబ్బ ఉత్తరలు ఉత్తర దిక్కునకును శూల సంజ్ఞలు గలవి. కనుక ఈ నక్షత్ర శూలలలో ప్రయాణము చేసిన వారు తిరిగి రారు అని తాత్పర్యము. వీనికి శాంతులు.

శ్లో॥ నక్షత్ర శూలాశాంత్యర్థం దధితైలం గుడం తథా ।
పాయసం చ ప్రదాతవ్యం దిక్షుప్రాగాదిషు క్రమాత్ ॥

తా॥ తూర్పుదిక్కునందు శూలలుగల నక్షత్రములకు పెరుగును, దక్షిణ దిక్కునందు శూలలుగల నక్షత్రములకు తైలమును, పశ్చిమ దిక్కునందు శూలలుగల నక్షత్రములకు బెల్లమును, ఉత్తర దిక్కునందు శూలలుగల నక్షత్రములకు క్షీరాన్నమును దానము చేయవలెను.

తిథి సమీక్ష

శ్లో॥ ద్వితీయా చతృతీయా చ పంచమీ సప్తమీ తథా ।
దశమ్యేకాదశీ చైవ యాత్రాసిద్ధిం త్రయోదశీ ॥
కృష్ణే వా యదివా శుక్లే వర్జనీయా చతుర్దశీ ।
పౌర్ణమాస్యామమాయాంచ న గంతవ్యం కదాచన ॥

తా॥ కృష్ణ పక్షమునందును, శుక్ల పక్షమునందును విదియ, తదియ, పంచమీ, సప్తమీ, దశమీ, ఏకాదశీ, త్రయోదశీ, అను యీ తిథులు కార్యసిద్ధిని గలిగించును. శుక్ల, కృష్ణ పక్షములయందు చతుర్దశిని విడువవలయును. పూర్ణిమ, అమావాస్యా తిథులలో ఎప్పుడును ప్రయాణము చేయరాదు.

కాల సమీక్ష

ఉషఃకాలము ప్రయాణమునకు శుభదాయకము.

ఉషఃకాలము అనగా సూర్యోదయమునకు పూర్వ ముహూర్తము, శన్యుషఃకాలము ప్రయాణమునకు ముఖ్యతమము అని గర్గమహర్షి మతము.

అమృతాదియోగములు

నక్షత్రములు	అ	సి	మం	బు	గు	శు	శ
అశ్విని	సి	సి	సి	మృ	అ	అ	సి
భరణి	ప్ర	సి	సి	సి	సి	సి	సి
కృత్తిక	సి	మృ	సి	అ	మృ	సి	అ
రోహిణి	సి	అ	అ	సి	మృ	మృ	అ
మృగశిర	సి	అ	సి	సి	మృ	సి	సి
ఆర్ద్రా	సి	సి	మృ	సి	మృ	సి	సి
పునర్వసు	సి	అ	సి	సి	అ	సి	సి
పుష్యమి	సి	సి	సి	సి	అ	మృ	సి
ఆశ్లేష	సి	సి	సి	సి	సి	మృ	మృ
మఖ	మృ	మృ	సి	సి	అ	మృ	అ
పూ.ఫ.	సి	సి	సి	అ	సి	సి	సి
ఉ.ఫ.	అ	సి	అ	అ	మృ	సి	మృ
హస్త	అ	సి	సి	మృ	సి	అ	మృ
చిత్త	సి	ప్ర	సి	సి	సి	సి	మృ
స్వాతి	సి	అ	సి	సి	అ	సి	అ
విశాఖ	మృ	మృ	మృ	సి	సి	సి	సి
అనూరాధ	మృ	సి	సి	సి	సి	సి	సి
జ్యేష్ఠ	మృ	సి	సి	సి	ప్ర	మృ	సి
మూల	అ	సి	అ	మృ	సి	అ	సి
పూ.షా.	సి	ప్ర	సి	అ	సి	ప్ర	సి
ఉ.షా.	అ	మృ	ప్ర	అ	సి	సి	సి
శ్రవణం	అ	అ	సి	సి	సి	మృ	సి
ధనిష్ఠ	మృ	సి	సి	ప్ర	సి	సి	సి
శతభిషం	సి	సి	మృ	సి	మృ	సి	అ
పూ.భా.	సి	మృ	మృ	అ	సి	సి	మృ
ఉ.భా.	అ	సి	అ	సి	సి	సి	సి
రేవతి	అ	సి	సి	మృ	సి	అ	ప్ర

అ. - అమృతయోగము
సి. - సిద్ధయోగము
ప్ర. - ప్రబలారిష్టయోగము
మృ. - మృత్యుయోగము

ప్రయాణము చేయువారు శకునమును చూచి కార్యసిద్ధిని నిర్ణయించుకుని ప్రయాణము చేయవలయును గాన శుభశకున కాలమే ప్రయాణకాలము అని బృహస్పతి మతము.

"జగామలంకాం మనసా మనస్వీ" అను హనుమధ్యాన న్యాయముచే కార్యసిద్ధి త్వరాభినివేశములుగల మానసిక వేగము కల కాలమే ప్రయాణ కాలము అని మాండవ్యమతము.

నమోస్తురామాయ స లక్ష్మణాయ
దేవ్యైచ తస్యై జనకాత్మజాయై ।
నమోస్తు రుద్రేంద్రయమానిలేభ్యః
నమోస్తు చంద్రార్కమరుద్గణేభ్యః ॥

అని కార్యసిద్ధి సాధక దేవతాధ్యాన కాలమే ప్రయాణ శుభకాలము అని సంప్రదాయవేత్తలు చెప్పుచున్నారు.

ఏల్నాటి శని ప్రభావము

జన్మరాశికి - 12,1,2 రాశులలో శని సంచరించుటనే ఏల్నాటి శని యందురు. ఒక్కొక్క రాశిలో 2½ సం॥లు చొప్పున మొత్తం 7½ సం॥లు దోషమగును. 12వ రాశిలోనికి రాగానే ధనవ్యయముపై దెబ్బతీయును. దరిద్రము, ఇంటిపోరు, కష్టములు, మానహాని, వ్యవహార చిక్కులు కలుగును. జన్మ (1) రాశిలోనికి రాగానే గతంలో మిగిలిన దేమైనా వుంటే అదికూడా ఖర్చు చేయించి శరీరమును బాధించును. బంధు అరిష్టము, కళత్రపీడ, గుర్తించలేని వ్యాధులు, మతిభ్రమణం, కళాకాంతులు లేకపోవుట కలిగించును. 2వ రాశికి రాగానే - ఎనలేని ఆశలు కల్పించును. కాని నిందలుపడుట, నిత్యదుఃఖము కలుగును. మానసికముగా క్రుంగదీయును. 3వ రాశిలోనికి ప్రవేశించగానే సర్వ శుభములూ కలిగించును. 12,1,2 రాశులలో శని సంచారమిట్లుండును.



	సం॥	నె.	రో.
1.	0	3	10
2.	1	1	00
3.	1	8	10
4.	1	4	20
5.	1	1	10
6.	0	10	00
7.	0	6	20
8.	0	6	20
	7	6	00

ముఖమునందు	-	హాని, పీడ
దక్షిణభుజము	-	జయం, లాభం
పాదములు	-	త్రిప్పుట, బెంగ, అశాంతి
హృదయస్థానం	-	ధనప్రాప్తి, గౌరవం
వామభుజం	-	రోగము, దుఃఖము
శిరోభాగం	-	సంతోషం, లాభం
కన్నులు	-	మర్యాద, మన్నన, సంతోషం
గుదము	-	గొప్ప దుఃఖం, మానహాని

మొత్తం మీద శని సంచారవేళ - 'గురుబలం' కొంత ఉపయుక్తమౌతుంది. ఏది యేమైనా ఈ 7½ సం॥లు శనిస్తోత్రం, జపం, దాన, ధ్యాన - శాంత్యాదులు మృత్యుంజయ మంత్ర జపం చేయాలి.

శని పీడా పరిహారార్థమై శ్రీ శనీశ్వరస్వామివారికి తైలాభిషేకము, హోమాదులు జరుపుట శ్రేయస్కరం మరీ చిక్కులుపడేవారు తంత్రశాస్త్రం ప్రకారం కాలిమట్టి, పాతమేకు, గ్రహించి నల్లగుడ్డలో శనీశ్వరయంత్రం లిఖించి కాల్వలో వర్జించవలెను. నువ్వులు, నూనె, బెల్లము, నవధాన్యాలు మున్నైన పదార్థాలు అభిషేకమునకు వినియోగించదగును.

ఈ సంవత్సరములలో కొద్దిమందికి విశేష అష్టైశ్వర్యములు, స్థిరాస్తులు ఈ శని కల్గించును.

నవరత్నముల ఉంగరము

సర్వగ్రహానుగ్రహములకు, పీడాపరిహారమునకును, చాలామంది ధరించదగినది నవరత్నముల ఉంగరము. ఇందులో ఏఏ రత్నము ఎచ్చట నుండవలెనో ఈ దిగువ చిత్రమునందు చూపబడినది.

ఈశాన్యం	తూర్పు	ఆగ్నేయం
బుధ పచ్చ	శుక్ర వజ్రం	చంద్ర ముత్యం
గురు పుష్యరాగం	సూర్య కెంపు	కుజ పగడం
కేతు వైఢూర్యం	శని నీలం	రాహు గోమేధికం
వాయువ్యం	పశ్చిమం	నైఋతి

ఉత్తరం — దక్షిణం

ఇట్టి ఉంగరము ధరించుటచే దీర్ఘరోగములు, శతృత్వములు, ఋణపీడలు తొలగిపోవును. ఆదాయము వృద్ధియగును, వ్యసనములు నశించును. సత్సాంగత్యము కల్గును. కుటుంబ సౌఖ్యం, సత్సంతానం, దైవభక్తి, సర్వ సంపద్వృద్ధి కలుగును. చంద్రబలాదులును చూచుకొని ఇష్ట దైవము వద్ద వుంచి పూజించి అనంతరము ధరించవలెను.

ఇది కొద్ది మందికి మాత్రము యోగ్యముకాదు.
జ్యోతిష్యులను సంప్రదించి ధరించండి

ప్రయాణమునకు ఆనందాది యోగములు

వారము/ యోగములు	ఆది	సోమ	మంగళ	బుధ	గురు	శుక్ర	శని	ఫలములు
ఆనందయోగము	అ	మృ	ఆశ్లేష	హ	అనూ	ఉ.షా.	శ	ద్రవ్యలాభము
కాలదండయోగము	భ	ఆర్ద్ర	మ	చి	జ్యే	అభి	పూ.భా.	విఘ్నము
ధూమ్రయోగము	కృ	పున	పూ.ఫ.	స్వా	మూ	శ్ర	ఉ.భా.	హాని
ధాతృయోగము	రో	పు	ఉ.ఫ.	వి	పూ.షా.	ధ	రే	కార్యసిద్ధి
సౌమ్యయోగము	మృ	ఆ	హ	అనూ	ఉ.షా.	శ	అ	సుఖము
ధ్వాంక్షయోగము	ఆర్ద్ర	మ	చి	జ్యే	అభి	పూ.భా.	భ	విఘ్నము
ధ్వజయోగము	పున	పూ.ఫ.	స్వా	మూ	శ్ర	ఉ.భా.	కృ	రాజ్యలాభము
శ్రీవత్సయోగము	పు	ఉ.ఫ.	వి	పూ.షా.	ధ	రే	రో	లక్ష్మీప్రదము
వజ్రయోగము	ఆ	హ	అనూ	ఉ.షా.	శ	అ	మృ	కలహము
ముద్గరయోగము	మ	చి	జ్యే	అభి	పూ.భా.	భ	ఆర్ద్ర	మరణము
ఛత్రయోగము	పూ.ఫ.	స్వా	మూ	శ్ర	ఉ.భా.	కృ	పున	రాజ్యలాభము
మిత్రయోగము	ఉ.ఫ.	వి	పూ.షా.	ధ	రే	రో	పు	కార్యసిద్ధి
మానసయోగము	హ	అనూ	ఉ.షా.	శ	అ	మృ	ఆ	స్త్రీలాభము
పద్మయోగము	చి	జ్యే	అభి	పూ.భా.	భ	ఆర్ద్ర	మ	ఐశ్వర్యము
లంబయోగము	స్వా	మూ	శ్ర	ఉ.భా.	కృ	పున	పూ.ఫ.	కార్యహాని
ఉత్పాతయోగము	వి	పూ.షా.	ధ	రే	రో	పు	ఉ.ఫ.	ద్రవ్యనాశనము
మృత్యుయోగము	అనూ	ఉ.షా.	శ	అ	మృ	ఆ	హ	హాని
కాలయోగము	జ్యే	అభి	పూ.భా.	భ	ఆర్ద్ర	మ	చి	కార్యహాని
సిద్ధయోగము	మూ	శ్ర	ఉ.భా.	కృ	పున	పూ.ఫ.	స్వా	కార్యసిద్ధి
శుభయోగము	పూ.షా.	ధ	రే	రో	పు	ఉ.ఫ.	వి	శుభకార్యసిద్ధి
అమృతయోగము	ఉ.షా.	శ	అ	మృ	ఆ	హ	అనూ	స్త్రీ సంతోషము
ముసలయోగము	అభి	పూ.భా.	భ	ఆర్ద్ర	మ	చి	జ్యే	భోజనహాని
గదాయోగము	శ్ర	ఉ.భా.	కృ	పున	పూ.ఫ.	స్వా	మూ	అశుభము
మాతంగయోగము	ధ	రే	రో	పు	ఉ.ఫ.	వి	పూ.షా.	స్వర్ణలాభము
రాక్షసయోగము	శ	అ	మృ	ఆ	హ	అనూ	ఉ.షా.	క్లేశము
చరయోగము	పూ.భా.	భ	ఆర్ద్ర	మ	చి	జ్యే	అభి	దుర్వార్తాశ్రవణము
స్థిరయోగము	ఉ.భా.	కృ	పున	పూ.ఫ.	స్వా	మూ	శ్ర	కార్యసిద్ధి
వర్ధమానయోగము	రే	రో	పు	ఉ.ఫ.	వి	పూ.షా.	ధ	అధికలాభము
విషయోగము *	**కృ** ౫౫	**చి** ౨౨	**రో** ౧౫	**భ** ౩	**అనూ** ౧౩	**శ్ర** ౬	**రే** ౮	

* కృత్తికాది నక్షత్రములకు ఆయా తిథులతో యోగమేర్పడిన విషయోగము

గొలిపతన (బల్లిపాటు) ఫలములు

స్థానములు	ఫలములు	స్థానములు	ఫలములు
చెవిమీద	దుర్వార్తవినుట	పాదమందు	కల్యాణము
కనుబొమ్మలమీద	ధనలాభము	నడుము వెనుక	వస్త్రలాభము
కనుబొమ్మలమధ్య	కలహసూచకము, దైవికభయము	పిరుదున	శయ్యాలాభము
కుడికన్నున	పరాజయము	తొడవెనుక	విషభయము
ఎడమకన్నున	అవమానము	ముందొడమీద	సుఖము
ముక్కుమీద	కార్యహాని	స్త్రీకి తొడమీద	వ్యభిచారము
ముక్కుకొనయందు	పరాజయము	తొడ మొదట	బలహీనము
ముక్కు ప్రక్కన	మిత్రలాభము	శిశ్నమందు	సంతానము
మీసముమీద	అధికారలాభము	శిశ్నాగ్రమున	దాంపత్యభంగము
పై పెదవిమీద	భూలాభము	శిశ్నరోమములందు	దేశభ్రమణము
కింది పెదవిమీద	సుభోజనము	వృషణములయందును	
నాలుకయందు	విద్యాలాభము	దానికి దిగువను	చోరత్వము
గడ్డము మీద	అపమృత్యువు	గుదమందు	ఆయుధ భయము
గండస్థలము మీద	భూమినష్టము	మోకాలియందు	వాహనలాభము
గడ్డము వెంట్రుకల మీద	కారాగృహప్రాప్తి	మోకాలి సందియందు	వాహనభ్రంశము
వెనుక మెడయందు	మరణభయము	మోకాలిక్రింద	వాతరోగము
ముందువైపు కంఠమందు	బుద్ధినాశనము, ఆత్మహత్య, భయము	మోకాలి క్రింద నరముల యందు	రోగమూలాద్ధనవ్యయము
గొంతుయెముకమీద	ఉభయసంకటములు	పిక్కలయందు	కార్యానుకూలము
రొమ్మున	జయము	మోకాలి క్రింది యెముకమీద	వ్యాపారలాభము
గుండెలోన	అధైర్యము	పాదముల యెముకమీద	కార్యహాని
పైకడుపున	పుత్రలాభము	పాదసంధియందు	రోగము
బొడ్డున	భయము	పాదములవెనుక	కారాగృహప్రవేశము
బొడ్డునకు దిగువున	రోగము	పాదమున	ప్రయాణము
కడుపు ప్రక్కన	ఆరోగ్యము	వ్రేళ్ళయందు	రోగము
భుజములయందు	సహాయము	అరికాలియందు	రాజ్యలాభము
రెట్టలయందు	యత్నకార్యభంగము	తలమీద బ్రహ్మరంధ్రమునకు వెనుక బల్లిపడిన	లక్ష్మీకరము
అరచేతియందు	ద్రవ్యలాభము	నడినెత్తిమీద	రోగము
మోచేతియందు	సహాయనాశము	కుడినెత్తి మీద	సోదరునికి భయము
మణిబంధమున	గర్వభంగము	నెత్తివెనుక	తమ్మునికరిష్టము
గోళ్లయందు	జంతుభయము	బ్రహ్మరంధ్రమునకు ముందు	మేనమామకు చేటు
చంకలో	ప్రేతభయము	బ్రహ్మరంధ్రమున	మృత్యుభయము
వెన్నున	శత్రుభయము	ముఖమునకు యెగువ	ధనలాభము
వెన్ను ఎముకయందు	పిశాచభయము	గండస్థలమందు పురుషులకు	బంధువులు వత్తురు
ముంగురుల మీద	హాని	గండస్థలమందు స్త్రీలకు	అశుభము
కేశాంతమందు	అనాయాస మరణము	స్త్రీలకు చెవిదగ్గర చెంపమీద	శుభము
జుట్టుమీద	కష్టము	తలమునుగుల మీద	కీడుసంభవించును
జడమీద	పతికి మృత్యువు	తలముసుగు స్త్రీ కైతే	వైధవ్యసూచకం
ముచ్చిలిగుంటలో	భారముమోయుట		

గౌరీ పంచాంగము

			ఆది	సోమ	మంగళ	బుధ	గురు	శుక్ర	శని
పగటి ముహూర్తములు	ఒక్కొక్కటి 1½ గం॥ ప్రమాణం	1	ఉద్యోగం	అమృతం	రోగం	విషం	ఉద్యోగం	రోగం	విషం
		2	లాభం	విషం	ఉద్యోగం	అమృతం	విషం	జ్వరం	అమృతం
		3	విషం	ఉద్యోగం	జ్వరం	శుభం	జ్వరం	అమృతం	జ్వరం
		4	అమృతం	లాభం	లాభం	ఉద్యోగం	లాభం	కలహం	ఉద్యోగం
		5	శుభం	జ్వరం	అమృతం	రోగం	అమృతం	లాభం	శుభం
		6	ధనం	అమృతం	ఉద్యోగం	శుభం	విషం	సుఖం	లాభం
		7	అమృతం	లాభం	విషం	ధనం	కలహం	ధనం	ధనం
		8	విషం	ధనం	లాభం	అమృతం	జ్వరం	అమృతం	లాభం
			ఆది	సోమ	మంగళ	బుధ	గురు	శుక్ర	శని
రాత్రి ముహూర్తములు	ఒక్కొక్కటి 1½ గం॥ ప్రమాణం	1	శుభం	రోగం	జ్వరం	లాభం	శుభం	అమృతం	విషం
		2	అమృతం	లాభం	ఉద్యోగం	రోగం	రోగం	జ్వరం	ఉద్యోగం
		3	జ్వరం	ఉద్యోగం	కలహం	విషం	కలహం	కలహం	శుభం
		4	రోగం	ధనం	లాభం	ఉద్యోగం	లాభం	లాభం	అమృతం
		5	కలహం	రోగం	రోగం	శుభం	ఉద్యోగం	శుభం	కలహం
		6	లాభం	అమృతం	లాభం	లాభం	జ్వరం	ధనం	రోగం
		7	ఉద్యోగం	విషం	ఉద్యోగం	ధనం	లాభం	అమృతం	అమృతం
		8	జ్వరం	జ్వరం	ధనం	లాభం	ఉద్యోగం	విషం	లాభం

శ్లో॥ న తిథిర్న చ నక్షత్రం న యోగం కరణం తథా।
న హోరా యోగినీచక్రం న లగ్నం స తమోగుణః॥
వ్యతీపాతే చ సఙ్క్రాన్తౌ భద్రాయామశుభే దినే।
దేవదేవార్చనం కృత్వా సర్వత్ర విజయీభవేత్॥

పుర:శుక్ర దోషములు

గర్భిణీ స్త్రీ, శిశుసహిత స్త్రీ, నూతనవధువు, వీరలు శుక్రుడు తూర్పు దిక్కున నున్నప్పుడు పశ్చిమదిక్కు నుండి వాయవ్య దిక్కునకు, ఉత్తరమునకు, ఈశాన్యమునకు, తూర్పు దిక్కునకు ప్రయాణము చేయకూడదు. పశ్చిమదిక్కున శుక్రుడున్నప్పుడు తూర్పు దిక్కునుండి ఆగ్నేయము, దక్షిణము, నైఋతి, పశ్చిమములకు ప్రయాణము చేయకూడదు. ఏక గ్రామమందు ఈ దోషము లేదు. దుర్భిక్ష, రాజవిద్వర, వివాహ తీర్థయాత్రలలో ఈ దోషము వర్తింపదు.

వాస్తుపురుషస్థితి

భాద్రపద, ఆశ్వయుజ, కార్తీక మాసములందు తూర్పు శిరస్సు గలిగి ఎడమప్రక్కను శయనించును. గాన ఈ మాసములందు పశ్చిమ సింహద్వారము, దక్షిణ సింహద్వారము గల గృహములకు శంకుస్థాపన చేయవలెను. మార్గశిర, పుష్య, మాఘ మాసములందు దక్షిణ శిరస్సుగ శయనించును. ఈ మాసములందు పడమర సింహద్వారము, ఉత్తర సింహద్వారము గల గృహములకు శంకుస్థాపన చేయవలెను. ఫాల్గుణ, చైత్ర, వైశాఖ మాసములందు పశ్చిమ శిరస్సుగ శయనించును. ఇందు తూర్పు సింహద్వారము, ఉత్తర సింహ ద్వారము గల గృహములకు శంకుస్థాపన చేయవలెను. జ్యేష్ఠ, ఆషాఢ, శ్రావణ మాసములందు ఉత్తర శిరస్సుగ శయనించును. ఇందు దక్షిణ సింహద్వారము, తూర్పు సింహద్వారము గల వాటికి శంకుస్థాపన చేయవలెను. వాస్తుపురుషునికి గల దృష్టికి అభిముఖ సింహ ద్వార గృహములను పాదములకు అభిముఖ సింహద్వార గృహములకు ఆ యా మాసములందు శంకుస్థాపన చేయరాదు. ఇదియే బహుదేశాచార సిద్ధమున్నూ, వశిష్ఠ, నారద సంహితాది మూలగ్రంథ ప్రమాణ సిద్ధమున్ను అయియున్నది. ఇది త్రైమాసిక వాస్తు పురుష స్థితి పద్ధతి.

క్షణిక వాస్తు నిర్ణయము

వాస్తు పురుషుడు ప్రతి దినము నందును పగలు మొదటి జామునను, రాత్రి మొదటి జామునను ఉత్తర శిరస్సు తూర్పునకు దృష్టియు గలిగి శయనించును. గావున 1 జామున తూర్పునకు సింహద్వారము దక్షిణమునకు సింహద్వారము గల వాటికి శంకుస్థాపన చేయవలెను. 2 జామున తూర్పు శిరస్సు దక్షిణ దృష్టి గలిగియుండును. 2 జామున దక్షిన సింహద్వారము పశ్చిమ సింహద్వారము గల గృహములకు శంకుస్థాపన చేయవలెను. 3 జామున దక్షిణ శిరస్సు పడమర దృష్టి గలిగియుండును. 3 జామున పడమర సింహద్వారము, ఉత్తర సింహద్వారము గల వాటికి శంకుస్థాపన చేయవలెను. 4 జామున పడమర శిరస్సు, ఉత్తరమునకు దృష్టియు గలిగియుండును. గావున 4 జామున తూర్పు సింహద్వారము, ఉత్తర సింహద్వారము గల వాటికిని శంకుస్థాపన చేయవలెను. పైన చెప్పబడిన త్రైమాసిక వాస్తు పురుష స్థితిని బట్టి గృహమునకు శంకుస్థాపన చేయుకాలము లభించని సమయమున ఈ క్షణిక (యామ) వాస్తు నిర్ణయమును అనుసరించి గృహములను నిర్మించుటయు ఆచార సిద్ధము అయివున్నది. మరియు నాల్గువైపులకు సింహద్వారములు గల (చతుశ్శాల) మండువా లోగిలికి శంకుస్థాపనము అన్ని మాసములందును చేయవచ్చును. మరి ఒక విశేషము సూర్యుడు స్థిరరాశులగు వృషభ, సింహ, వృశ్చిక, కుంభరాశులలో సంచరించు కాలమున ఏకశాలా (వంటి గర్భము) సర్వముఖ గృహములకును శంకుస్థాపన చేయవచ్చును. 1వ పద్ధతిచే శంకుస్థాపన కాలమును నిర్ణయించుటకు అవకాశము లేనప్పుడు 2,3 పద్ధతుల బట్టియు ఆచరించుట అత్యవసర పరిస్థితిని బట్టి ఆచారసిద్ధమయి వున్నది.

దేవాలయారంభము

ఉత్తరాయణము – చైత్ర, వైశాఖ, జ్యేష్ఠ, ఫాల్గుణ మాసములు ఉత్తరము, శ్రావణ, కార్తీక మాసములు మధ్యమము, శుక్ల పక్షము ఉత్తమము, అన్యపంచకమును వదలిన కృష్ణపక్షము మంచిది. సోమ, బుధ, గురు, శుక్రవారములు ప్రశస్తము – రోహిణి, పునర్వసు, ఉత్తర, హస్త, స్వాతి, అనూరాధ, శ్రవణము, శతభిషము ఈ నక్షత్రములు ఉత్తమములు, స్థిరలగ్నము ముఖ్యము – పాపులు 3-6-11 రాశుల యందును శుభులు కేంద్ర త్రికోణముల యందును ఉండగా స్థిరలగ్నమున ప్రారంభించుట ఉత్తమోత్తమము.

దేవాలయ ప్రతిష్ఠ

ఉత్తరాయణము – చైత్రము, వైశాఖము, జ్యేష్ఠము, ఫాల్గుణ మాసములు ఉత్తమము – శ్రావన, ఆశ్వయుజ, కార్తీక మాసములు మధ్యమము, మార్గశీర్ష మాఘమాసములు పనికిరానివి. అశ్విని, రోహిణి, పునర్వసు, పుష్యమి, ఉత్తర, హస్త, చిత్త, స్వాతి, అనూరాధ, శ్రవణము ఈ పది నక్షత్రములు – శుక్లపక్షము, సోమ, బుధ, గురు, శుక్రవారములు ప్రశస్తములు, స్థిరలగ్నము ఉత్తమము. చరలగ్నము పనికిరాదు – శుభులు కేంద్ర త్రికోణముల యందును పాపులు త్రిషడాయముల యందును ఉండగా స్థిరలగ్నమున దేవాలయము నందు పరమేశ్వర అర్చా రూపమును ప్రతిష్ఠించుట ఉత్తమోత్తమము.

విశేషము : శ్లో॥ మాతృభైరవ వారాహ నారసింహ త్రివిక్రమాః,
మహిషాసురహంత్రీ చ స్థాప్యా వై దక్షిణాయనే.

గృహారంభము

